హాయిగా
గత వారం బజ్జి చేస్తే

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-10-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 259, పేజీలు : 10+6 వెల : 6.50

**శివకాశిలో భారీ పేలుళ్లు: 10 మంది మృత్యువాత**
5లో

**హిజ్బుల్లా లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడులు**


మంగళవారం న్యూఢిల్లీలో జాతీయ ఉత్తమ నటుడు అవార్డు రాష్ట్రపతి ముర్ము నుంచి అందుకుంటున్న అల్లు అర్జున్, దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం అందుకుంటున్న వహీదా రెహ్మాన్

# సినీ శిఖరంపై అర్జున్, వహీదా

జాతీయ ఉత్తనటుడు పురస్కారం అందుకున్న అల్లు అర్జున్
దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారగ్రహీత వహీదా రెహ్మాన్
పలువురు నటీనటులకు జాతీయ చలనచిత్ర పురస్కారాలు అందించిన రాష్ట్రపతి ముర్ము
ఆర్ఆర్ఆర్ చిత్రానికి స్పెషల్ అవార్డు స్వీకరించిన రాజమౌళి
ఉత్తమనటిగా అలియాభట్, ఉత్తమ గేయరచయితగా చంద్రబోస్

**హైదరాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** 69వ జాతీయ ఫిలిం అవార్డుల ప్రదానోత్సవం మంగళవారం అట్టహాసంగా జరిగింది. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ వేదికగా సాగిన ఈ వేడుకలలో వివిధ కేటగిరీలలో అవార్డులు పొందిన నటీనటులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ ఉత్త ≫2

# ఆరోగ్యాంధ్ర టార్గెట్

అందుకే 'జగనన్న ఆరోగ్య సురక్ష' అమలు
ఆరోగ్యశ్రీ కింద ప్రతిదీర్ఘకాలిక రోగికి వైద్యం
ఇప్పటిదాకా 6867 'సురక్ష' హెల్త్‌క్యాంప్‌లు
అసాధారణమైన 53 ల్యాబ్ పరీక్షలు: సిఎం జగన్



**విజయవాడ, అక్టోబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత విజయవంతంగా జరుగుతుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఎట్టి పరిస్థితిల్లో ప్రతి దీర్ఘకాలిక రోగికి ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆరోగ్య సురక్ష శిబిరాలపై సీఎం జగన్ అధికారులతో సమీక్షను నిర్వహించారు. శిబిరాల నిర్వహణ ఎంతమంది వైద్యసేవలు అందాయనే అంశంపై సీఎం జగన్ అప్డేట్ సమాచారం తీసుకున్నారు. తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న ఆరోగ్యశిబిరాలను విజయ వంతంగా నిర్వహిస్తున్నామన్నారు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు, వైద్యసిబ్బంది ప్రతి గడపకు వెళ్ళి ప్రజలకు వైద్యపరీక్షలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికి 7 కీలక వైద్య పరీక్షలు చేసి అనారోగ్య సమస్యలుంటే వైద్యసహాయానికి సూచనలు ఇస్తున్నారన్నారు. గతనెల 30వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయాల వారీగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించి చికిత్స అందిస్తున్నారని వివరించారు. ఇప్పటివరకు నిర్వహించిన మొత్తం శిబిరాలు 6867 అన్నారు. మొత్తం 30లక్షల వరకు ఈ శిబిరాలకు వైద్యపరీక్షలు నిమిత్తం హాజరైనట్లు తెలిపారు. ఉచితంగా వైద్యులను సంప్రదించిన వారు 27లక్షల మందికిపైగా ఉన్నారన్నారు. ఇంటి వద్దకే ఆరోగ్య కార్యకర్తలు వెళ్ళి 5.83కోట్లమందికి రాపిడ్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నవారు 3.46 కోట్లుపైగా ఉన్నారని తెలిపారు. సురక్ష శిరాలు అధునాతన ల్యాబ్ పరీక్షలు, ఉచిత మందులతో ఆరోగ్య రక్షణను పునర్నిర్వచించాయి. ఒక విప్లవాత్మకమైన ఆంధ్రప్రదేశ్ యొక్క జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో అసాధారణమైన ల్యాబ్ పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆరోగ్య సంరక్షణలో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పాయి. అన్నీ ఉచితంగా అందించబడ్డాయి. ఈ సమగ్ర విధానం కమ్యూనిటీలకు అధికారం ఇవ్వడం జరిగిందన్నారు. ఆరోగ్య సంరక్షణ యాక్సెస్‌లో విప్లవాత్మక మార్పులు చేయడం మరియు ఆరోగ్య సంరక్షణ సేవల కోసం ఒక నమూనాను ఏర్పాటు చేయడం. కోవిడ్-19 మహమ్మారి నీడల నుండి ప్రపంచం బయటపడుతోంది. ప్రాథమిక మరియు ద్వితీయ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడానికి ప్రపంచ విధాన రూపకర్తలను ప్రేరేపిస్తుంది. విపత్తు వ్యాధులను ముందుగానే గుర్తించడం మరియు వాటి మూలంలో నియంత్రించడంపై ఇప్పుడు దృష్టి సారిస్తోంది. ఈ ప్రయత్నంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యక్తులను పరీక్షించడానికి మరియు వారి ఆరోగ్య రికార్డులను నిర్వహించడానికి ఒక వినూత్న లక్ష్య వ్యూహాన్ని ప్రవేశపెట్టింది. ప్రతి ఒక్కరికి సకాలంలో మరియు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడమే లక్ష్యం. సురక్ష క్యాంపైన్ కింద వ్యాధి స్క్రీనింగ్ నుండి చికిత్స వరకు ఆరోగ్య సంరక్షన కోసం రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర బాధ్యత తీసుకుంటోంది. ప్రతి ఇంటికి ≫2

'కోడికత్తి' కేసు విచారణపై

# 8వారాలు 'స్టే'

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ విపక్షనేతగా ఉన్న సమయంలో ఆయనపై విశాఖ విమానాశ్రయంలో ఒక యువకుడు కోడి కత్తితో హత్నాయత్నం చేసాడు. విశాఖ ఎన్ఐఏ కోర్టు పరిధిలో విచారణలో ఉన్న ఈ కేసులో మంగళవారం ఏపీ హైకోర్టు కీలకాదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణపై స్టే విధించింది. విచారణను ఎనిమిది వారాల పాటు నిలిపివేయాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసును విజయవాడ ఎన్ఐఏ కోర్టు పరిధి నుంచి విశాఖకు మార్పు చేసారు. ఈకేసులో ఎటువంటి రాజకీయ కుట్రకోణం లేదని ఎన్ఐఏ విచారణ నివేదికను కోర్టు అందజేసింది. ఈ కేసులో లోతైన విచారణ జరపాలన్న పిటిషన్‌ను సీఎం జగన్ విజయవాడ ఎన్ఐఏ కోర్టు పిటిషన్‌ను దాఖలు చేసారు. ఎన్ఐఏ కోర్టు ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది, ఈ అంశాన్ని ఉటంకిస్తూ సీఎం జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు, తనపై హత్యాయత్న ఘటనపై లోతైన విచారణ జరపాలని కోరారు, విశాఖ విమానాశ్రయంలో తనపై కోడికత్తితో దాడి ఘటన కేసులో లోతైన దర్యాప్తు కోసం చేసిన అభ్యర్ధనను ఎన్ఐఏ కోర్టు తిరస్కరించడాన్ని సీఎం జగన్ తన పిటిషన్‌లో కీలకంగా ప్రస్తావించారు. కోడికత్తితో తనపై జరిగిన దాడిలో కుట్రకోణం ఉందని, లోతైన దర్యాప్తు జరపాలని విజయవాడలోని ఎన్ఐఏ కోర్టులో పిటిషన్ వేసారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే ఎన్ఐఏ అభియోగపత్రం దాఖలు ≫2



చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై

# 'సుప్రీం' తీర్పు రిజర్వు

ఎపి ప్రభుత్వం తరఫున ముకుల్ రోహత్గీ,
బాబు తరఫున హరీష్ సాల్వే సుదీర్ఘ వాదనలు

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కామ్ కేసును కొట్టివేయాలంటూ ఏపీ విపక్షనేత చంద్రబాబు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం,త్రివేదలతో కూడిన ధర్మాసనం ఎదుట చంద్రబాబు,సీఐడీ తరపు న్యాయవాదుల వాదనలు ముగిసాయి. ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, చంద్రబాబు తరపున హరీష సాల్వే వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే వర్చువల్‌గా వాదనలు విన్పిస్తూ చట్టసవరణను ముందు నుంచి వర్తింపచేసే అంశంపై పలు తీర్పులను ఉటంకించారు. 2019 నాటి శాంతి కండెక్టర్స్ కేసు, 1964 నాటి రతన్‌లాల్ కేసును ప్రస్తావించారు. ఎన్నికల ముందు రాజకీయ కక్షసాధింపులకు అవకాశం ఉంటుంది. రాజకీయ కక్షసాధింపులను నిరోధించేందుకు 17ఏ ఉంది. ఈ సెక్షన్ లేకపోతే రాజకీయంగా వేధించే అవకాశం ఉంటుంది. ఆధారాల సేకరణ కూడా సరైన పద్ధతిలో జరుగుతుందన్న నమ్మకం లేదన్నారు. రిమాండ్ రిపోర్టు, కౌంటరు అఫిడవిట్లు మొత్తం ఆరోపణలతో నిండి ఉన్నాయి. విపక్ష నేతలను విచారించడం తమ హక్కుగా ప్రభుత్వ భావిస్తోందన్నారు. కోర్టు సెలవుల దృష్ట్యా చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. సీఐడీ తరపు న్యాయవాది రోహత్గి వాదిస్తూ అవినీతి నిరోధక చట్టం కిందకేసులు పెట్టినప్పుడు ఐపీసీ సెక్షన్ ప్రకారం కూడా విచారించే అధికారం ప్రత్యేక కోర్టులకు ఉంటుందన్నారు. అవినీతి కేసులనువిచారించేందుకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసారు. అవినీతి నిరోధం కోసం ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు, అందుకే ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసారు. న్యాయ పరిధికి సంబంధించి వివాదం లేదు, ప్రత్యేక కోర్టుకు సంపూర్ణ న్యాయపరిధి ఉందన్నారు. రూ.100ల కోట్లు అవినీతి జరిగినట్లు ఆరోపణలు ఉన్నప్పుడు సెక్షన్ 422 సీఆర్పీసీ కింద ఏలా కేసు క్వాష్ చేయగలమని వాదించారు, ఇరువైపుల వాదనలు విన్న తరువాత ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేస్తున్నట్లు వెల్లడించింది.

**ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబును విచారణ జరిగే వరకు అరెస్ట్ చేయకండి:** ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌పై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈకేసును శుక్రవారానికి వాయిదా ≫2

**బెయిలు పిటిషన్‌పై హైకోర్టు విచారణ 19కి వాయిదా** 2లో

# 160..దాటి ముందుకు

## 2024లో మరింతగా పెరగనున్న వైఎస్సార్సీ మెజారిటీ: విజయసాయి

**అమరావతి, అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** సాంకేతికంగా విడిపోయాక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకు రెండోఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎపిలో వైకాపా మెజారిటీ ఇంకా ఎంత పెరుగుతుందనే అంశంపైనే అందరి దృష్టి ఉందని రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా మంగళవారం ఈ అంశానికి సంబంధించి పూర్తి వివరాలతో విశ్లేషణాత్మక కథనం అందించారు. తెలుగు ప్రాంతం సాంకేతికంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణగా 2014 జూన్ 2న విడిపోయాక రెండుచోట్లా శాసనసభ ఎన్నికలు 6నెలల తేడాతో నిర్వహించటం ఐదేళ్ల క్రితం మొదలైందన్నారు. తెలంగాణ అసెంబ్లీకి రెండోఎన్నికలు దాని పదవీకాలం ముగియటానికి ఆరు నెలలు ముందు 2018 డిసెంబర్ 7న జరిగాయన్నారు.. పాలకమైన తెలంగాణ రాష్ట్ర సమితి బలం మొత్తం 119 అసెంబ్లీ సీట్లలో 63నుంచి 88 స్థానాలకు పెరిగిందన్నారు. ఓట్ల శాతాన్ని కూడా ఈ ఎన్నికల్లో 46.9శాతంకు పెంచుకోగలిగిందన్నారు. ఆరు నెలల తర్వాత 17వ లోక్‌సభ ఎన్నికలోపాటు జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఎన్నికల్లో ప్రజలు వినూత్న, చరిత్రాత్మక తీర్పు ఇచ్చారన్నారు. 2019 ఏప్రిల్ మే మాసాల్లో జరిగిన ఈ ఎన్నికల్లో ఎపిలో నాటి పాలకపక్షాన్ని తొలగించి, ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ సార్టీని మునుపెన్నడూ కనీవినీ ఎరుగని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించారన్నారు. మొత్తం 175 సీట్లకుగానూ, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ఈ పార్టీకి 151 సీట్లలో విజయాన్ని



అందించారన్నారు. పాలక టిడిపికి కేవలం 23 సీట్లే ఇచ్చి అసెంబ్లీలో, రాష్ట్రంలో ఓమూలన కూర్చోబెట్టరన్నారు. ఐదేళ్ల అడ్డగోలు పరిపాలనకు తెలుగుదేశం చెల్లించిన మూల్యం ఇది అని పేర్కొన్నారు. నూతన రాజధాని అమరావతి పేరుతో , ఇంకా ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ వంటి పేర్లతో చేసిన కుంభకోణాలపై ఆంధ్రా ప్రజలు ఇలా స్పందించారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పనె న్నండేళ్ల ఉద్యమాల ద్వారా సాధించిన తెలంగాణ రాష్ట్రసమితి తన నాలుగున్నరేళ్ల పాలన తర్వాత జరిపించిన 2018 డిసెంబర్ ఎన్నికల్లో తన బలాన్ని 26 సీట్లు పెంచుకుని మరో ఐదు సం వత్సరాలు అధికారంలో ఉందన్నారు.. 2022 అక్టోబర్‌లో భారత రాష్ట్ర సమితిగా (బిఆర్ఎస్) మారిన టిఆర్ఎస్ ఇపుడు మూడోసారి తనకు పరిపాలించే అవకాశం ఇవ్వాలని జనం ముం దుకు వెళుతోందన్నారు. తొమ్మిదిన్నరేళ్లుగా ప్రతి పక్షంలో ఉన్న కాంగ్రెస్, మరో జాతీయ పార్టీ భాజపా తెలంగాణ ఎన్నికల్లో పాలన ప్రాంతీ యపక్షంతో పోటీపడుతున్నాయన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలోని పార్టీకి మూడోసారి పరిపాలించే అవకాశం ఇవ్వాలా? అనేది తెలం గాణ ఓటర్ల ముందున్న ప్రశ్న అని విజయ సాయిరెడ్డి విశ్లేషించారు.

**వైకాపా సీటు 151 నుంచి ఎంతవరకు పెరుగాయనేదే ప్రశ్న:** వైఎస్సార్ కా ంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రగతికోసం ప్రజా సంక్షేమంపై అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి దృష్టిపెట్టిం దన్నారు. వృద్ధాప్య పెన్షన్లను దశలవారీగా పెంచుతూ పోయే ఫైలుపైనే కొత్త సిఎం జగన్ 2019 మే 30న లక్షలాది మంది ప్రజానీకం ముందు సంతకం చేశారని పేర్కొన్నారు. నవరత్నాలు పేరుతో ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన అన్ని హామీలను నెరవేర్చే ≫2



యశ్వంతపూర్-బీదర్ మధ్య

# కొత్త ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాల మీదుగా, (కొత్తగా నిర్మించిన గుల్బర్గా-బీదర్ రైలు మార్గం మీదుగా) యశ్వంతపూర్- బీదర్- యశ్వంతపూర్‌ల మధ్య కొత్తగా రైలు సర్వీసులను నిర్వహించేందుకు రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. యశ్వంతపూర్ నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 16577 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి శనివారంరాత్రి 11:15 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, ధర్మవరం తెల్లవారు జామున 3:55/4:00 వాడి ఉదయం 12:25/30, గుల్బర్గా 11:10/15, బీదర్‌కు ఆదివారం మధ్యాహ్నం 1:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బీదర్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే నెంబర్ 16578 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 2:30 గంటలకు బీదర్ నుంచి బయల్దేరి, గుల్బర్గా సాయంత్రం 5:00/05, వాడి 05:50/55, ధర్మవరం అర్థరాత్రి 12:05/10, యశ్వంతపూర్‌కు సోమవారం తెల్లవారుజామున 4:00 గంటలకు చేరుకుంటుంది. అత్యాధునిక జర్మనీ యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బి బోగీలతో ప్రారంభం కానున్న ఈ రైళ్ల మార్గ మధ్యంలో యలహంక, గౌరీబిదనూరు, హిందూపురం, అనంతపురం, గుం ≫2

సిఎం జగన్ ఆస్తుల కేసు

# విచారణ డిసెంబర్ 11కు వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్16:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసుకు సంబంధించి ఈడీ(ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) అస్తుల అటాచ్‌పై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. విచారణలో భాగంగా న్యాయస్థానం పలు కీలకఅంశాలపై విచారణ జరిపింది. అందులో మొదటగా వాన్‌పిక్ కేసులో జగన్, నిమ్మగడ్డ ప్రసాద్ తదితరుల ఆస్తుల అటాచ్ ఉత్తర్వులను సవరిస్తూ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై అప్పీళ్లపై విచారణ జరిగింది. అనంతరం ఈడీతోపాటు నిమ్మగడ్డ ప్రసాద్ కంపెనీలు వేసిన అప్పీళ్లపై హైకోర్టు విచారణ జరిపింది. ఈ క్రమంలో వాన్‌పిక్ కేసులో ఆస్తి జప్తుపై సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉందని, నవంబర్ 6న సుప్రీంకోర్టులో ఇదే కేసుపై విచారణ ఉందని తెలంగాణ హైకోర్టుకు న్యాయవాదులు తెలిపారు. దీంతో వాన్‌పిక్ కేసులో ఆస్తుల జప్తుపై విచారణను హైకోర్టు డిసెంబర్ 11కు వాయిదా వేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. ఈలోగా సుప్రీం కోర్టులో తేలితే మెన్షన్ చేయాలని న్యాయ వాదులపై హైకోర్టు సూచించింది. మరోవైపు జగన్‌పై సిబిఐ, ఈడీ కేసుల విచారణ వెంటనే చేపట్టేలా సిబిఐకోర్టును ఆదేశించాలని కోరుతూ హరిరామ జోగయ్య ఇటీవలదాఖలు చేసిన ప్రజాప్రయోజన పిటీషన్‌కు సంబంధించి తెలంగాణ హైకోర్టుకీలకఆదేశాలు జారీ చేసింది. ఏపీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులను అసెంబ్లీ ఎన్నికల్లోగా తేల్చాలన్నపిటీషన్‌నుసవరించి మరిన్ని వివరాలతో మళ్లీ దాఖలుచేయాలని మాజీ ఎంపీ చేగొండి హరిరామజోగయ్యకు హైకోర్టు ఆదేశించింది. పిటీషన్‌లో అవసరమైన మార్పులు, చేర్పులు చేస్తే పరిగణనలోకి తీసుకుంటామని తెలిపింది.

# 'ములాఖత్‌ల కుదింపు అక్రమం'


మంగళవారం జైళ్లశాఖ డిఐజి రవి కిరణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నేతలు


జైళ్లశాఖ డిఐజికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టిడిపి నేతల వినతిపత్రం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,అక్టోబర్ 17, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి ఇచ్చే లీగల్ ములాఖత్‌లను కుదించడంపై టిడిపి నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చంద్రబాబు తన కేసుల్లో సరైనవిధంగా న్యాయ పోరాటం చేయకుండా చూడటం కోసమే ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తెచ్చి లీగల్ ములాఖత్‌పై ఆంక్షలు పెట్టింద ≫2

సంక్షుభిత ఇజ్రాయెల్‌కు

# నేడు బైడెన్

**వాషింగ్టన్, అక్టోబరు 17:** హమాస్ దాడులతో దద్దరిల్లిన ఇజ్రాయెల్‌లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పర్యటించనున్నారు. బుధవారం ఆయన ఆ దేశ పర్యటనకు వెళ్లనున్నట్లు శ్వేతసౌధం ప్రకటించింది. అనంతరం ఆయన జోర్డాన్‌కూ వెళ్లనున్నట్లు తెలిపింది. అక్కడ ఈజిప్ట్, పాలస్తీనా, జోర్డాన్ దేశాధినేతలతో సమావేశం కానున్నట్లు తెలిపింది. హమాస్ క్రూరమైన తీవ్రవాద దాడిని ఎదుర్కొంటున్న ఇజ్రాయెల్‌కు తన బలమైన మద్దతును ప్రదర్శించడమే బైడెన్ పర్యటన ప్రధాన ఉద్దేశమని శ్వేతసౌధం అధికారిక ప్రకటనలో పేర్కొంది. అలాగే తదుపరి చేపట్టాల్సిన చర్యలపైనా ఇజ్రాయెల్‌తో చర్చించనున్నట్లు వెల్లడించింది. అక్కడి నుంచి అధ్యక్షుడు జోర్డాన్ రాజధాని అమ్మన్‌కు వెళతారనితెలిపింది. అక్కడ జోర్డాన్ రాజు అబ్దుల్లా, ఈజిప్ట్ అధ్య క్షుడు అబ్దెల్‌ఫతే అల్-సిసీ, పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌తో సమావేశమవుతారని వెల్లడించింది. పాలస్తీనా ప్రజల గౌరవం, స్వీయనిర్ణయాధికారాన్ని హమాస్ ప్రతిబింబించదని బైడెన్ ఈ భేటీలో పునరుద్ఘాటించనున్నట్లు తెలిపింది. అలాగే గాజాలోని మానవతా సంక్షోభ నివారణ



గురించీ చర్చిస్తారని పేర్కొంది. అంతకుముందు బైడెన్ ఈజిప్ట్ అధ్యక్షుడితో పాటు ఇరాక్ ప్రధాని మహమ్మద్ శియా అల్-సుడానీతో ఫోన్‌లో మాట్లాడారు. హమాస్ దాడి తర్వాత ఆ ప్రాంతంలో పరిస్థితులపై ఆరా తీశారు. పరిస్థితులు మరింత దిగజారకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయా దేశాధినేతలు వెల్లడించారు. గాజాలో మానవతా సంక్షోభం, దాని నివారణకు ఐక్యరాజ్యసమితి సమన్వయంతో చేపడుతున్న చర్యలపైనా చర్చించారు. మరోవైపు హమాస్ మిలిటెంట్లకు అండగా నిలు స్తున్న ఇరాన్‌కు మాత్రం బైడెన్ పర్యటన తీవ్ర ఆగ్రహం తెప్పించే అంశంగా మారింది. మరోవైపు గాజాలో బందీలను విడిచిపెట్టాలని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ హమాస్‌కు విజ్ఞప్తి చేశారు.

**8 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు** 2లో

18-10Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:24 AM Page 1





ఎంపి విజయసాయిరెడ్డి మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి సీతారామన్‌తో భేటీ దృశ్యం

# సినీ శిఖరంపై అర్జున్, వహీదా

మ నటుడిగా ఎంపికైన అల్లు అర్జున్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. పుష్ప సినిమాకు గాను ఆయన ఈ అవార్డును స్వీకరించారు. తెలుగు సినీ చరిత్రలో ఈ పురస్కారం దక్కించుకున్న తొలి తెలుగు నటుడిగా చరిత్ర సృష్టించారు. అలాగే, ఉప్పెన చిత్రానికి గాను బుచ్చిబాబు, ఉత్తమ సంగీత దర్శకుడుగా పుష్ప సినిమాకు గాను దేవిశ్రీ ప్రసాద్, జీబీఎం విభాగంలో ఆర్‌ఆర్‌ఆర్ సినిమాకు గాను నేపథ్య సంగీతానికి కీరవాణి, ఉత్తమ కొరియోగ్రఫీకి ప్రేమ్ రక్షిత్, ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్‌కి ఆర్‌ఆర్‌ఆర్ సినిమాకు గాను శ్రీనివాస్ మోహన్, ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్‌గా ఆర్‌ఆర్‌ఆర్ సినిమాకు గాను కాలభైరవ, స్టంట్ కొరియోగ్రఫీకి కింగ్ సోలమన్ అవార్డులు అందుకున్నారు. అంతేకాకుండా బెస్ట్ పాపులర్ సినిమా కేటగిరీలో ఎంపికైన ఆర్‌ఆర్‌ఆర్ సినిమాకు గాను రాజమౌళి స్పెషల్ అవార్డును అందుకున్నారు. అలాగే, కొండపొలం పాటకు ఉత్తమ గేయ రచయితగా చంద్రబోస్ జాతీయ అవార్డు అందుకున్నారు. ఉత్తమ విమర్శకుడిగా ఎంపికైన తెలుగు సాహితీవేత్త పురుషోత్తమాచార్యులు కూడా ఇదే వేదికగా అవార్డు అందుకున్నారు. ఇక ఉత్తమ నటి కేటగిరీలో గంగూభాయి సినిమాకు ఆలియా భట్, మిమీ సినిమాకు కృతి సనన్ సంయుక్తంగా అవార్డులు అందుకున్నారు. ఉత్తమ సహాయ నటి విభాగంలో ద కశ్మీర్ ఫైల్స్ సినిమాకు పల్లవి జోషి, ఉత్తమ సహాయ నటుడుగా మిమి సినిమాకు పంకజ్ త్రిపాఠి, ఉత్తమ దర్శకుడు విభాగంలో గోదావరి సినిమాకు నిఖిల్ మహాజన్ అవార్డులు అందుకున్నారు. బెస్ట్ ఫీచర్ ఫిలింగా రాకెట్రీ, దనంబీ, ఉత్తమ పిల్లల చిత్రంగా గాంధీ అండ్ కో, ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్‌గా గంగూబాయి కతియావాడి సినిమాకు గాను ప్రీతిశీల్ సింగ్ డిసౌజా అవార్డులు అందుకున్నారు. అలాగే, బెస్ట్ ఫీమేల్ ప్లేబ్యాక్ సింగర్ విభాగంలో ఇరవిన్ నిహాల్ సినిమాకు గాను శ్రేయా ఘోషల్, ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ కేటగిరీలో వీరా కపూర్, ఉత్తమ ఎడిటింగ్ విభాగంలో సంజయ్ లీలా భన్సాలీ అవార్డులు అందుకున్నారు. కాగా, జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డును రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా అందుకోవడం తనకెంతో గర్వంగా ఉందని అవార్డును స్వీకరించిన అనంతరం అల్లు అర్జున్ పేర్కొన్నారు. అలాగే, జాతీయ ఫిలిం అవార్డుల ప్రదానోత్సవం వేదికగా దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును సీనియర్ నటి వహీదా రెహమాన్ అందుకున్నారు. స్టాండింగ్ ఒవేషన్ నడుమ ఆమెకు రాష్ట్రపతి ఈఅవార్డును అందజేశారు. దీంతో వహీదా భావోద్వేగానికి గురయ్యారు.

# ‘కోడికత్తి’ కేసు విచారణపై 8వారాలు ‘స్టే’

చేసిందని పిటిషన్‌లో జగన్ పేర్కొన్నారు. నిందితుడు శ్రీనివాసరావుకు నేర చరిత్ర ఉన్నా ఆ విషయాన్ని పట్టించుకోకుండా క్యాంటిన్ నిర్వాహకుడు విధుల్లోకి తీసుకున్నారన్నారు. కుట్ర కోణం తేల్చేందుకు మరింత లోతైన విచారణజరపాలని కోరారు. ఎన్‌ఐఏకోర్టు జూలై 25న ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ నేపథ్యంలో ఆయన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణను చేపట్టిందిఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని ఎన్‌ఐఏకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణను ఆరువారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

# ఆరోగ్యాంధ్ర టార్గెట్

నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం, ప్రతి గ్రామంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించబడ్డాయి. అవసరమైన సంప్రదింపులు మరియు మందులను సంతృప్త ప్రాతిపదికన అందచేస్తారు. కుటుంబ వైద్యులు ఈ మిషన్‌కు కేంద్రంగా ఉన్నారు. వారు గ్రామాన్ని మ్యాప్ చేస్తారు. ప్రజలకు మార్గనిర్దేశం చేసే బాధ్యతను తీసుకుంటారు మరియు శిబిరాల్లో అవసరమైన చికిత్సలను అందిస్తారు. రోగులు ఆరోగ్యవంతమైన స్థితికి చేరుకునే వరకు పౌష్టికాహార సప్లిమెంట్లను అందించే గర్భిణీ మరియు పాలిచ్చే తల్లులపై ప్రత్యేక దృష్టి సారించి, కాలానుగుణ తనిఖీలు మరియు మందుల సదుపాయం ద్వారా వారు నిరంతర సహాయాన్ని అందిస్తారు. జెఎఎస్ క్యాంపుల్లో ఉచిత క్యాంపుల్లో ఉచిత సేవలు 53 రకాల పరీక్షలు సంప్రదింపులు మరియు 172 మందులు ఆరోగ్య సురక్ష శిబిరాల వద్ద హాజరైనవారు అనేక ముఖ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను పొందవచ్చునన్నారు. శిబిరానికి హాజరయ్యే వరు ఏడు ముఖ్యమైన ఆరోగ్య పరీక్షలతో సహా స్పాట్ హెల్త్ సర్వేలకు లోనవుతారు. పాల్గొనేవారు వారి ఆరోగ్య ప్రొఫైల్‌ను కలిగి ఉన్నప్రింటెడ్ కేస్ షీట్‌లను అందుకుంటారు. భవిష్యత్తు ఆరోగ్య సంరక్షణ ప్రణాళికకు పునాదిగా ఉపయోగపడుతుంది. రినల్ ఫంక్షన్ టెస్ట్‌లు, లివర్ పంక్షన్ టెస్ట్‌లు, లిపిడ్ ప్రొఫైల్‌లు మరియు సీరం ఎలక్ట్రోలైట్ మూల్యాంకనలు వంటి క్లిష్టమైన మదింపులను కలిగివున్న విశేషమైన 53రకాల ల్యాబ్ పరీక్షలు ప్రత్యేకమైన లక్షణం. సేకరించిన నమూనాలు ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ద్వారా ఖచ్చితమైన ఫాలోఅప్ కోసం సహాయక నర్స్ మిడ్‌వైవ్‌లతో భాగస్వామ్యం చేయబడతాయి. ఇంకా శిబిరాలు దృశ్య ఆరోగ్యాన్ని అంచనా వేయ. ఈ జీవితాన్ని మార్చే విధానాలను ఉచితంగా అందుకుంటారు. ప్రజా ఆరోగ్యవైద్యరంగంలో అనేక మౌలిక సంస్కరణలు చేపట్టామన్నారు. ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని గత ప్రభుత్వాలు నిర్వీర్యం చేసిన పరిస్థితుల్లో తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీలో పలు మార్పులు తెచ్చిందన్నారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు ఆస్పత్రులకు గత ప్రభుత్వం చెల్లించాల్సి బకాయిలన్నింటిని చెల్లించామన్నారు. పొరుగు రాష్ట్రాల ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ సేవలను అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఒక అడుగు ముందుకు వేసి, దేశచరిత్రలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్య ఆసరా కార్యక్రమం ద్వారా ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా చికిత్స పొంది ఇళ్ళకు వెళ్ళిన రోగులకు రూ.అయిదు వేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. దీర్ఘకాలిక రోగులకు రూ.10వేలు ఇస్తున్నామన్నారు. గ్రామాల్లో, వార్డుల్లో విలేజీ/వార్డు క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఈ క్లినిక్కుల్లో నిరంతరం వైద్యసేవలు అందుబాటులో వుంటాయన్నారు. 24గంటల పాటు ఇక్కడ ఒక ఎఎన్ఎం అందుబాటులో ఉంటారన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యుల పర్యవేక్షణలో ఉండే ఈ క్లినిక్‌లో 56రకాల మందులు అందుబాటులో ఉండటమే కాకుండా, ఇవి రిఫరల్ ఆస్పత్రులుగాను వ్యవహరిస్తాయన్నారు. రాష్ట్రంలో టెలిమెడిసిన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. దీని ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే మందులు అందుబాటులోకి వస్తాయన్నారు. చిన్న మిస్ట్‌కాల్ టెలిమెడిసిన్ సెంటరు నెంబరు 14410కి ఇస్తే చాలు తిరిగి అక్కడ వైద్యబృందం ఫోన్ చేసి అవసరమైన వైద్య సలహాలు ఇస్తారన్నారు. 24గంటల లోపుగా అవసరమైన మందులను అందజేస్తారన్నారు.

# 160..దాటి ముందుకు

పనిని రాష్ట్ర సర్కారు కృతనిశ్చయంతో మొదలుపెట్టిం దన్నారు. పేద, దిగువ మధ్య తరగతి ప్రజల అభ్యున్నతికి రూపొందించిన అనేక నగదు బదిలీ పథకాలను వైకాపా ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలుగా పకడ్బందీగా అమలు చేస్తోందని తెలిపారు. మతం, కులం, పార్టీ బేధం లేకుండా ఆంధ్రా ప్రజలంతా రాష్ట్ర సర్కారు పనితీరుపై పూర్తి సంతృప్తితో ఉన్నారన్నారు. ప్రధాన ప్రతిపక్షం టిడిపి మాత్రం తన అనుకూల మీడియా సాయంతో పాలక పక్షంపై దుష్ప్రచారం చేసే కార్యక్రమాన్ని 2019 వేసవి నుంచి నిరాటంకంగా కొనసాగస్తోం దన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ చివరల్లో ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ అవినీతి కుంభకోణంలో తెలుగు దేశం అగ్రనేత చంద్రబాబు నాయుడు అరెస్టు అయినప్పటి నుంచి ఓ పక్క కోర్టుల్లో న్యాయవిచారణ ప్రక్రియ కొనసాగుతోం దన్నారు. మరో పక్క టిడిపి నేతలు చంద్రబాబు కుటుంబ సభ్యులు అబద్ధాలు, అర్ధసత్యాలతో చంద్రబాబు అరెస్టు అన్యాయమంటూ.. గావుకే కలు పెడుతూ, రోడ్లెక్కుతున్నారని పేర్కొన్నారు. ఎపిలో జనం నుంచి తమ నాయకుడి అరెస్టుపై సానుభూతి వర్షం కురవకపోవటంతో టిడిపి కొత్త వ్యూహానికి తెర తీసిందన్నారు.



మంగళవారం మిజోరం పర్యటనలో రాహుల్‌గాంధీ ఓ బైక్‌పై ఎక్కి ప్రయాణించిన దృశ్యం

# ‘సుప్రీం’ తీర్పు రిజర్వు

వేసింది. ఈ కేసులో కీలక నిందితునిగా ఉన్న చంద్రబాబును విచారణ జరిగే వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది, గతంలో చంద్రబాబును అరెస్ట్ చేయవద్దని సుప్రీం కోర్టు ఆదేశించింది. తాజా ఈ కేసు వాయిదా పడినందున చంద్రబాబును అరెస్ట్ చేయవద్దని ఆయన తరుపు న్యాయవాది సిద్దార్ద్ లూథ్రా ధర్మాసనాన్ని అభ్యర్ధించారు. అందుకు అంగీకరించిన సుప్రీం కోర్టు చంద్రబాబు అభ్యర్ధనను అంగీకరించాలని సీఐడీకి సూచించింది.

# బెయిలు పిటిషన్‌పై హైకోర్టు విచారణ 19కి వాయిదా

**విజయవాడ, అక్టోబరు17, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కామ్ కేసులో చం ద్రబాబు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణను ఈ నెల19 గురువారానికి వాయిదా వేసింది. ఈ కేసులో చంద్రబాబుకు బెయిల్ ఇవ్వొదని సీఐడీ తరపు న్యాయవాదులు మంగళవారం విచారణ సందర్భంలో వాదించారు, అయితే నేటి విచారణ సందర్భంలో చంద్రబాబు తరపు న్యాయవాదులు రాజమండ్రి కేంద్ర కారాగారం రిమాండ్‌లో అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిపారు. ఆయనకు బెయిల్ ఇవ్వాలని కోరారు. అయితే చంద్రబాబు ఆరోగ్యం బాగానే ఉందని ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు ఆరోగ్య బులిటెన్ విడుదలవుతుందని తెలిపారు. ఆయనకు చల్లని వాతావరణం ఉండాలంటే ఆ దిశలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ అంశంలో చంద్రబాబు తరపు న్యాయవాదుల నుంచి హైకోర్టు స్పష్టతను కోరింది. ఇందుకు సంబంధించిన అంశాలపైన, ఇతరంశాలపై చంద్రబాబు న్యాయవాదుల అభ్యర్ధన మేరకు ఏపీ హైకోర్టు కేసు విచారణను గురువారానికి వాయిదా వేసింది. చంద్రబాబు స్కిల్ స్కామ్ కేసులో గత నెల9న అరెస్ట్ అయ్యారు. అదే రోజున ఆయనను రాజమండ్రి సెంట్రల్ జైలు రిమాండ్‌కు ఆదేశించింది. అప్పటి నుంచి ఆయన రిమాండ్‌లో ఉనా న్నరు. అప్పటి నుంచి ఆయన రిమాండ్‌లో ఉన్నారు. ఆయన బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు కొట్టి వేసింది. ఈ క్రమంలో ఆయన హైకోర్టులో బెయిల్ పిటిషన్ వేసారు. ప్రస్తుతం ఈ బెయిల్ పిటిషన్ హైకోర్టు విచారణ పరిధిలో ఉంది.

**ఆవుల మునిశంకర్ ముందస్తు బెయిల్ పిటిషన్ వియారణ ముగింపు**

అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్ కేసులో మాజీ మంత్రి నారాయణ బావమరిది ఆవుల మునిశంకర్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సీఐడీ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. పిటిషనర్‌ను అరెస్ట్ చేయబోమని ఏపీ హైకోర్టుకు తెలిపారు. నిందితుని విషయంలో 41ఏ సీర్పీసీ నిబంధనలను అనుసరిస్తామని కోర్టుకు వివరించారు. దీంతో మునిశంకర్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను ముగిస్తున్నట్లు హైకోర్టు వెల్లడించింది.

# యశ్వంతపూర్-బీదర్ మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్

తకల్లు, మంత్రాలయం రోడ్, రాయచూరు, యాద్గీర్, షాబాద్, కమలాపూర్, మస్నాబాద్ రైల్వే స్టేషన్ల లో నిలుస్తాయి. ఇదిలా ఉండగా రైల్వే బోర్డు ఆమోదించిన ఈ రైళ్లను ఎప్పటి నుంచి, ఎక్కడి నుంచి ఎవరితో ప్రారంభించాలనే తదితర విషయాలపై రైల్వే శాఖ ప్రోటోకాల్ విభాగం సమాలోచనలు, చర్చలు జరుగుతున్నట్లు రైల్వే మార్గాల సమాచారం.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:17/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 358474
2nd Prize Rs.7000/- 35991
3rd Prize Rs.3500/-
00567 08952 12505 29651 37594
42581 51558 61010 78924 95642
4th Prize Rs.200/-
0328 0363 0622 1847 3858 3913 4036
5903 8231 9400
5th Prize Rs.100/-
0796 1211 3197 5104 5280 6523 7160
7608 7733 7965
6th Prize Rs.50/-
0049 1821 3424 4256 6572 8580 9520
0244 1832 3536 4505 6980 8591 9661
0398 2023 3542 4738 7003 8702 9665
0470 2071 3553 4801 7105 8878 9704
0550 2133 3568 4840 7242 8955 9715
0591 2255 3726 4869 7463 8966 9806
0836 2483 3830 5029 7720 9041 9816
0916 2550 3930 5048 7832 9057 9946
1064 2729 3941 5366 8100 9072 9959
1101 2986 3946 5450 8220 9145 9973
1293 3074 3981 5575 8241 9247
1352 3112 3990 5698 8249 9248
1557 3170 4004 6212 8296 9326
1632 3189 4052 6342 8319 9459
1780 3410 4236 6352 8436 9500

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 426980
2nd Prize Rs.7000/- 44402
3rd Prize Rs.3500/-
05468 16079 21482 24379 27851
32853 41037 74026 87091 92461
4th Prize Rs.200/-
2516 2791 5069 5222 5471 5586 5752
7147 7727 8603
5th Prize Rs.100/-
0197 0933 2000 2258 3497 6113 6230
7309 7493 8783
6th Prize Rs.50/-
0041 1322 2729 4375 5991 7215 9078
0118 1377 2797 4592 6007 7253 9149
0131 1390 2877 4699 6035 7726 9459
0368 1524 2994 4709 6051 7868 9541
0434 1616 3094 4762 6190 7902 9716
0503 1677 3305 4765 6211 8025 9744
0574 1710 3644 4807 6274 8038 9768
0586 1827 3714 5118 6367 8058 9835
0774 1912 3728 5170 6447 8256 9917
0929 2126 3850 5486 6464 8388 9935
1002 2183 4016 5497 6577 8403
1007 2211 4154 5599 6631 8471
1129 2455 4182 5634 6671 8742
1154 2502 4201 5748 6830 8878
1176 2520 4281 5848 6831 9073

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:17/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 164242
2nd Prize Rs.7000/- 53456
3rd Prize Rs.3500/-
07517 13631 23202 41630 44505
46538 56917 58148 81672 89115
4th Prize Rs.200/-
0744 0864 1663 1808 2495 2669 3338
3926 8308 8440
5th Prize Rs.100/-
0971 2502 2524 4086 5419 5664 6876
7222 7798 9931
6th Prize Rs.50/-
0037 1537 2999 4061 5750 7212 8641
0073 1713 3043 4101 5766 7274 8642
0251 1758 3048 4185 5791 7357 8745
0288 1869 3171 4241 5845 7388 8851
0335 1944 3178 4273 5850 7750 8972
0400 1957 3218 4277 5983 7873 9098
0433 2026 3224 4781 6015 7941 9163
0483 2251 3384 4902 6056 7984 9335
0503 2285 3505 4942 6137 8000 9904
0509 2548 3695 4999 6262 8034 9928
0692 2695 3843 5136 6629 8087
0725 2697 3846 5269 6641 8128
0922 2794 3946 5301 6864 8142
1137 2909 4040 5626 6946 8396
1425 2997 4056 5677 6971 8454

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 683935
2nd Prize Rs.7000/- 24627
3rd Prize Rs.3500/-
01134 06839 09490 46099 55197
77413 90660 93183 93317 95933
4th Prize Rs.200/-
0109 1256 2195 2431 5670 5694 5865
7457 9732 9793
5th Prize Rs.100/-
1868 2210 2299 2939 7723 8065 8494
9256 9272 9519
6th Prize Rs.50/-
0164 1714 3155 4811 5518 7157 8393
0178 1938 3175 4826 5597 7222 8458
0280 1976 3193 4926 5655 7248 8685
0437 1977 3506 4944 5665 7280 8763
0457 2152 3513 4990 5682 7304 8897
0566 2322 3606 5040 5997 7575 9267
0577 2358 3688 5119 6219 7662 9361
0725 2366 3712 5135 6341 7751 9453
0872 2606 3845 5185 6428 7781 9667
0948 2614 3903 5282 6488 7878 9846
0985 2618 4011 5345 6544 8101
1070 2640 4036 5392 6782 8327
1179 3035 4363 5417 7014 8332
1212 3046 4690 5441 7081 8348
1217 3149 4696 5458 7085 8381

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:17/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 464100
2nd Prize Rs.7000/- 14978
3rd Prize Rs.3500/-
05305 30336 35364 37534 56703
86449 87228 88095 90708 93946
4th Prize Rs.200/-
0968 3112 4244 4349 6262 7535 7592
8195 9151 9301
5th Prize Rs.100/-
0159 2858 2877 4009 4299 4965 5074
5823 6477 9517
6th Prize Rs.50/-
0033 1315 2725 4445 5831 7506 9180
0107 1323 3030 4519 5857 8160 9232
0167 1417 3041 4552 5901 8183 9283
0341 1453 3196 4602 5910 8197 9326
0445 1561 3480 4686 5969 8266 9395
0542 1648 3522 4778 6150 8268 9407
0766 1672 3655 4848 6157 8380 9486
0927 1938 3746 4968 6243 8395 9616
0932 2052 3917 5006 6906 8621 9922
0940 2146 4030 5138 7035 8763 9990
0980 2270 4089 5265 7204 8792
1069 2360 4092 5331 7226 8928
1100 2411 4215 5602 7283 8952
1286 2472 4352 5640 7396 9066
1303 2689 4390 5649 7499 9128

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 527421
2nd Prize Rs.7000/- 30305
3rd Prize Rs.3500/-
08591 21303 24969 34116 37724
63687 76471 84636 95474 98834
4th Prize Rs.200/-
1662 2897 2902 4415 5985 6945 7649
7742 7964 8813
5th Prize Rs.100/-
0228 0323 1930 2079 3086 3550 6027
7246 7429 9737
6th Prize Rs.50/-
0095 1624 2828 4028 5359 7215 9061
0172 1637 2895 4097 5457 7239 9208
0331 1778 2947 4241 5554 7278 9286
0412 2299 2950 4313 5613 7382 9466
0529 2354 3002 4384 5758 7423 9488
0599 2357 3062 4460 5994 7444 9568
0645 2370 3254 4508 6095 7548 9615
0648 2434 3335 4518 6149 7707 9677
0728 2454 3359 4523 6259 7814 9793
0841 2471 3502 4666 6262 8141 9890
0925 2479 3553 4974 6356 8195
1070 2639 3609 5011 6542 8274
1319 2670 3645 5013 6565 8497
1426 2703 3656 5028 6652 8605
1474 2806 3900 5159 6894 8971

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:17/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 813814
2nd Prize Rs.7000/- 99081
3rd Prize Rs.3500/-
02975 13654 14952 24144 36902
45070 63361 63371 68313 73792
4th Prize Rs.200/-
1463 1956 2518 3750 5281 5611 5780
6122 8252 9168
5th Prize Rs.100/-
1567 2188 2799 3815 4081 4286 6441
7051 7939 8054
6th Prize Rs.50/-
0021 2044 4195 5273 6056 7373 9182
0209 2121 4210 5286 6072 7463 9229
0318 2222 4335 5362 6294 7527 9230
0502 2280 4336 5475 6351 7585 9391
0503 2700 4455 5505 6504 7661 9425
0964 2701 4563 5566 6736 7763 9484
1015 2715 4622 5574 6868 7800 9605
1025 2868 4638 5586 6901 7969 9711
1070 3184 4753 5626 6937 8247 9770
1494 3392 4823 5638 6941 8307 9778
1644 3431 4831 5800 6944 8426
1677 3443 4879 5859 7009 8697
1731 3976 4960 5865 7072 8703
1740 4066 5231 5886 7119 8894
1903 4097 5265 6042 7237 9066

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 351386
2nd Prize Rs.7000/- 42592
3rd Prize Rs.3500/-
01098 21249 28480 36770 62394
65772 72869 84373 88338 89113
4th Prize Rs.200/-
0497 0888 3820 6512 6537 6627 7146
7798 8145 9257
5th Prize Rs.100/-
1226 1489 1928 2798 3680 3911 4464
6122 7457 8816
6th Prize Rs.50/-
0006 1635 3269 4721 6576 7763 8970
0085 1883 3401 4757 6588 7866 9064
0184 1915 3489 4936 6591 8080 9242
0376 2047 3539 4951 6826 8112 9268
0377 2150 3715 4992 6892 8162 9341
0444 2242 3879 5077 7004 8165 9541
0583 2405 3929 5461 7052 8168 9671
0746 2610 4106 5485 7101 8416 9713
0884 2629 4122 5522 7148 8430 9815
1082 2753 4142 6138 7249 8522 9874
1229 2763 4331 6170 7260 8624
1303 2777 4376 6201 7276 8667
1354 2814 4387 6401 7288 8722
1411 2892 4621 6531 7521 8743
1466 3003 4688 6572 7533 8820

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:17/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 746900
2nd Prize Rs.7000/- 34166
3rd Prize Rs.3500/-
05488 21391 48859 49288 57395
58934 63232 72631 75476 80871
4th Prize Rs.200/-
0422 0433 1301 2053 2412 3741 4073
5168 7304 8770
5th Prize Rs.100/-
1295 1885 3436 3889 4224 4769 5288
5696 8077 8779
6th Prize Rs.50/-
0052 1139 2514 3936 5613 7225 8338
0132 1217 2641 4046 5875 7235 8586
0400 1289 2685 4082 5911 7275 8649
0426 1327 2812 4321 5972 7356 8753
0568 1387 2859 4365 6121 7497 8972
0695 1546 2990 4430 6199 7646 9097
0701 1554 3004 4519 6228 7862 9193
0773 1617 3092 4775 6332 7910 9483
0810 1684 3196 4800 6359 8036 9677
0830 2176 3225 4802 6412 8106 9714
0854 2206 3313 4999 6553 8112
0922 2279 3360 5091 6771 8124
0931 2470 3573 5100 6802 8178
0959 2484 3793 5402 7003 8258
0988 2505 3883 5609 7146 8335

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 538216
2nd Prize Rs.7000/- 63917
3rd Prize Rs.3500/-
03000 10936 28953 33821 34125
35390 44233 59012 69479 90602
4th Prize Rs.200/-
0110 1354 2153 4964 5269 5605 5702
8300 9208 9916
5th Prize Rs.100/-
0049 0184 0330 1798 2356 2409 2837
3213 6006 6915
6th Prize Rs.50/-
0040 1851 2858 4356 5623 7577 9243
0081 1989 2950 4357 5643 7627 9295
0295 2032 3016 4372 5845 7897 9353
0566 2069 3278 4565 5857 7966 9364
0638 2110 3306 4634 6231 8100 9449
0806 2117 3697 4744 6297 8343 9545
1044 2218 3862 4837 6310 8401 9868
1201 2263 3894 4901 6582 8484 9904
1427 2275 3938 5123 6695 8722 9923
1453 2424 4028 5158 6784 8929 9934
1468 2579 4083 5252 6880 8935
1586 2598 4110 5325 7057 8939
1675 2733 4162 5460 7172 9050
1748 2764 4281 5518 7208 9078
1785 2783 4282 5617 7231 9161

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:17/10/23

SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 241918
2nd Prize Rs.7000/- 85530
3rd Prize Rs.3500/-
17306 17644 39459 41435 52690
52916 63689 74499 96327 96636
4th Prize Rs.200/-
1654 2046 2477 4426 4843 5392 5486
6749 8278 8925
5th Prize Rs.100/-
1148 1436 2059 2277 4874 5154 7398
7957 8349 9707
6th Prize Rs.50/-
0005 1736 2831 4670 5890 7715 9206
0140 1898 3165 4861 6407 7720 9235
0174 1990 3355 4953 6468 7866 9396
0284 1992 3431 4991 6511 7894 9464
0301 1993 3457 5047 6596 7998 9654
0357 2051 3466 5052 6608 8276 9798
0362 2125 3480 5064 6630 8332 9821
0445 2130 3529 5291 6734 8379 9896
0463 2143 3540 5561 6810 8390 9914
0597 2303 3730 5609 7046 8500 9941
0690 2404 3836 5638 7060 8511
0797 2465 3901 5790 7150 8791
0967 2555 4006 5812 7169 8984
1629 2670 4265 5868 7202 9047
1635 2783 4270 5888 7692 9167

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 449130
2nd Prize Rs.7000/- 95411
3rd Prize Rs.3500/-
16741 27240 27483 38695 49569
49784 51623 62532 73923 84777
4th Prize Rs.200/-
1643 2017 3591 4339 5497 7295 7462
7847 8242 9518
5th Prize Rs.100/-
0070 0158 1382 2116 2472 3154 4090
4512 7289 8286
6th Prize Rs.50/-
0115 2096 3720 5180 6467 7583 8903
0317 2098 3821 5207 6469 7817 9041
0409 2130 3837 5307 6563 7826 9208
0597 2306 3892 5441 6639 7830 9429
0717 2580 3898 5490 6676 7924 9554
0746 2590 4073 5629 6693 8316 9590
1017 2787 4098 5798 6790 8404 9722
1282 2873 4188 5833 6820 8523 9793
1302 2998 4375 5990 6927 8600 9879
1329 3156 4449 6018 7205 8604 9976
1338 3162 4612 6116 7283 8651
1475 3239 4676 6119 7356 8662
1800 3240 4815 6250 7454 8694
1869 3639 4821 6389 7468 8722
1938 3651 4858 6452 7493 8846

# 8 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

## ఆరు ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం




ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి చూపుతున్న పోలీసులు

**తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** కడప జిల్లా ప్రొద్దుటూరు పరిధిలో ఆరు ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం చేసుకుని, 8 మంది స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. డిఎస్పి లు మురళీధర్, చెంచుబాబు ఆధ్వర్యంలో ఆర్ఐ చిరంజీవులకు చెందిన మురళీధర్ రెడ్డి టీమ్ సోమవారం పొద్దుటూరు, ఖాజీ పేట సెక్షన్‌లో కూంబింగ్ చేపట్టింది. పత్తూరు ఫారెస్ట్ బీటు పరిధిలో పత్తూరు సమాధులు దగ్గర కొంతమంది వ్యక్తులు కారులోకి ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టి అక్కడ ఉన్న ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. స్మగ్లర్లను తమిళనాడు తిరువన్నామలై జిల్లా పోలూరు తాలూకాకు చెందిన శక్తివేల్ చిన్నస్వామి (33), రాజేంద్రన్ (28), జమునామత్తూరు తాలూకాలోని భాస్కర్ (22), అజిత్ కుమార్ (25), ప్రవీణ్ కుమార్ (23), వేల్లియన్ (41), ఆనైకట్టు తాలూకాలోని రాజామణి ముత్తు (36), శేఖర్ చిన్న స్వామి (24)లుగా గుర్తించారు. వీరిని తిరుపతి టాస్కఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తీసుకుని వచ్చి కేసు నమోదు చేశారు. ఈ కేసును విచారిస్తున్న ఎస్ఐ రఫి రిమాండుకు తరలించారు.

# ‘ములాఖత్‌ల కుదింపు అక్రమం’

ని పార్టీ నేతలు ఆరోపించారు. 39 రోజులుగా జైల్లో ఉన్న చంద్రబాబును రోజూ రెండు సార్లు తన అడ్వకేట్లు కలుస్తున్నారని, నిన్నటి నుంచి రోజుకు ఒక్కసారి మాత్రమే ములాఖత్ ఉంటుందని అధికారులు తేల్చి చెప్పారని ఉద్యోగులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై కేసుల మీద కేసులు పెడుతున్నారని వీటిపై పోరాటం కోసం ఆయన నిత్యం న్యాయ వాదులతో సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని నేతలు చెప్పారు. ప్రభుత్వం లీగల్ ములాఖత్‌లను తగ్గ్గించడం ద్వారా లీగల్ ఫైట్‌లో చంద్రబాబు ముందుకు వెళ్లకుండా చూడాలన్న కుట్రతో వైఎస్ఆర్ ప్రభుత్వం ఈ విధంగా చేసిందని నేతలు ఆరోపించారు. లీగల్ ములాఖత్‌ల సమయంలో ఆంక్షలు తొలగించి రోజుకు రెండుసార్లు ములాఖత్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన టిడిపి ముఖ్య నేతలు, ఇంచార్జ్‌లు మంగళవారం జైళ్లశాఖ డిఐజి రవి కిరణ్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. చంద్రబాబు భద్రత, కుటుంబ సభ్యులకు మెడికల్ నివేదిక ఇవ్వకపోవడం వంటి అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని డిఐజి కోరారు. డిఐజిని కలిసిన వారిలో పార్టీ నేతలు నిమ్మకాయల చినరాజప్ప, కెఎస్ జవహర్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జ్యోతుల నెహ్రూ, వేగుళ్ళ జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బూరుగుపల్లి శేషారావు, ఎస్వి ఎస్ఎన్ వర్మ, బొడ్డు వెంకటరమణ చౌదరి, మద్దిపాటి వెంకట రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రూ.130 కోట్ల ఎన్నికల నగదు జప్తు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్16:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో స్వాధీనం చేసుకున్న డబ్బు, మద్యం, ఆభరణాలు, కానుకలు, మాదక ద్రవ్యాల విలువ మొత్తం రూ.130 కోట్ల మార్కును దాటింది. అక్టోబర్ 9 నుంచి 17వ తేదీ వరకు మొత్తం 130 కోట్ల 26లక్షల 91వేల 531 నగదును ఎన్నికల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 16వ తేదీ ఉదయం నుంచి 17వ తేదీ ఉదయం వరకు 12,58,59,177 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం రూ.71,55,58,094 నగదు, 52,091 లీటర్ల మద్యం, 1280 కిలోల నల్లబెల్లం, 530 కిలోల ఆలం స్వాధీనం చేసుకోగా వాటి విలువ మొత్తం రూ. 7,55,79,917. ఇప్పటి వరకు రూ.45,84,720 విలువైన 1694కేజీల గంజాయి పట్టుబడింది. ఇప్పటివరకు 72 కిలోలకు పైగా బంగారం, 429కిలోలకు పైగా వెండి, 42 క్యారెట్ల వజ్రాలు స్వాధీనం చేసుకోగా... వాటి విలువ మొత్తం రూ.40,08,44,300లుగా ఉంది. స్వాధీనం చేసుకున్న ల్యాప్‌టాప్‌లు, వాహనాలు, కుక్కర్లు, చీరలు, క్రీడా సామిగ్రి మొదలైన కానుకల విలువ రూ.6,29,04,500లుగా ఉందని అధికారులు వెల్లడించారు. ఎన్నికల నిబంధలను పురస్కరిం చుకుని చేబట్టిన తనిఖీల్లో గత నాలుగైదు రోజుల్లో 55 కోట్ల 99 లక్షల 26 వేల 994 రూపాయల నగదు, 38 కోట్ల 45 లక్షల 44 వేల 526 రూపాయల బంగారు, వెండి నగలు, రెండు కోట్ల 60 లక్షల 57 వేల రూపాయ ల అక్రమ మద్యం, మూడు కోట్ల 42 లక్షల 84 వేల 275 రూపాయల గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, 70 లక్షల నాలుగున్నర వేల రూపాయల ఇతర వస్తువులు జప్తు చేసినట్లు డిజిపి అంజనీ కుమార్ తెలిపారు. ఈ మేరకు మం గళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 18-10-2023, బుధవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
చవితి రా.1.12, అనూరాధ రా.9.00,
వ.రా.2.37-4.13,
దు.ఉ.11.29-12.16, చిత్త కార్తె
శుభసమయం ఉ.6.00-6.50
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వాహన యోగం.

**వృషభం :** సోదరుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మిథునం :** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. వివాదాలకు కోపతాపాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం :** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలిగిస్తుంది. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు.

**సింహం :** శ్రమపడ్డా ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**కన్య :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో జాగ్రత్త అవసరం. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**తుల :** బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. ఆర్థికంగా అనుకూలంగా వుండును.

**వృశ్చికం :** పరిచయాలు పెరుగుతాయి. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**ధనుస్సు :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. పనులు నిదానంగా సాగుతాయి.

**మకరం :** ఉద్యోగులకు కొత్త హోదాలు దక్కుతాయి. ఉద్యోగాలలో స్థానచలనాలు.

**కుంభం :** చేపట్టిన వ్యవహారాలలో పురోగతి పొందుతారు. భూవివాదలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మీనం :** వృత్తి వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

18-10Pg3exHMNWJQEP:Layout 1 1/1/02 6:24 AM Page 1





## సనాతన ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాల వ్యాధులు నయం: డాక్టర్ రేణుదీక్షిత్

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన వైద్యవిధానమైన ఆయుర్వేదానికి టిటిడి ఊతమిస్తోందని, పంచకర్మద్వారా దీర్ఘకాల రోగాలను శాశ్వతంగా నయం చేయవచ్చని తిరుపతి ఎస్వీ ఆయుర్వేద ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రేణుదీక్షిత్ తెలిపారు. శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన ఆయుర్వేద వైద్యం అందిస్తున్నామని చెప్పారు. తిరుమలేశుని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆయుర్వేద వైద్యసేవలను మీడియాసెంటర్‌లో వివరించారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అందిస్తున్న ఆయుర్వేద వైద్యసేవలకు విశేష ఆదరణ లభిస్తోందన్నారు. ఆయుర్వేద ప్రదర్శన ఆకట్టుకుంటోందన్నారు. తిరుమలలో ప్రత్యేక వైద్యశిబిరాల వద్ద రోజుకు 1000మంది వరకు భక్తులకు వైద్యసేవలందిస్తున్నామన్నారు.ఎస్వీ ఆయుర్వేద ఫార్మశీలో మొత్తం 314 రకాల ఫార్ములాలకు ఆయుష్‌శాఖ నుండి అనుమతి లభించిందన్నారు. వీటిలో 60రకాల మందులు మొదటి దశలో ఉత్పత్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. కోవిడ్ అనంతరం పరిణామాల నేపధ్యంలో ఆయుర్వేద వైద్యానికి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోందన్నారు. అలాగే పంచకర్మ చికిత్స విధానం ద్వారా 5రకాల మలినాలను శరీరం నుండి తొలగించేలా వైద్యసేవలందిస్తున్నామని డాక్టర్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఏపిఆర్ఓ నీలిమ పాల్గొన్నారు.



## సింహవాహనసేవలో ఆధ్యాత్మిక పుస్తకాలు ఆవిష్కరణ

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంతోరణపత్రినుండి జరిగే సేవల్లో సుప్రభాతసేవ భక్తులోకంలో ఎంతో విశిష్టత సంతరించుకుంది. సుప్రభాతంలో తొలిశ్లోకం రామాయణంలోనిది, రెండవ శ్లోకం విష్ణుపురాణంలోనిది. పరమాత్మను సుప్రభాతంతో మేల్కొలపడం ఒక అద్భుత ఫలితానిచ్చే వైదిక కర్మ.తిరుమలలో ధనుర్మాసంలో తప్పింది ప్రతిరోజు పఠించబడే సుప్రభాతం నేటి బాలబాలికలకు ,యువకులకు అర్థమయ్యే రీతిలో ఆకర్షణీయమైన శైలవర్ణచిత్రాలతో తాత్పర్యసహితంగా టిటిడి అందిస్తోంది. ఇదివరలో తెలుగు,కన్నడ భాషలలో అందించిన శ్రీవేంకటేశ్వర సుప్రభాతాన్ని ప్రస్తుతం తమిళభాషలో భక్తుల సౌకర్యార్థం టిటిడి అందిస్తున్నది. అలాగే ఎన్.తారకరామారావు రచించిన నిత్యప్రార్థనాశ్లోకాలు, కోదండపాణితుతుండం గ్రంధాలను టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్మన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సింహవాహనసేవలో ఆవిష్కరించారు.



## భక్తులకు అందుబాటులో టిటిడి 2024 సంవత్సర క్యాలెండర్లు, డైరీలు

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ముద్రించి భక్తులకు ఆంగ్ల నూతన సంవత్సరకానుకగా విక్రయించే పలు రకాల క్యాలండర్లు, డైరీలు అందుబాటులో ఉంచింది. ఇప్పటికే గతనెలలో సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆవిష్కరించిన ఈ క్యాలండర్లు, డైరీలు, పంచాంగం తిరుమల,తిరుపతిలో భక్తులకు విక్రయాలు జరుగుతున్నాయి. ఇప్పుడు దేశవిదేశాల్లోని భక్తులకు అందుబాటులో ఉంచింది. వీటిని ఆన్‌లైన్‌లో కూడా భక్తులు బుక్ చేసుకుంటే పలు రకాలుగా టిటిడి సరఫరా చేస్తుంది. టిటిడికి చెందిన 2024 సంవత్సరం 12పేజీల వివిధ రంగుల క్యాలండర్ 130రూపాయలు, పెద్ద డీలక్స్‌డైరీ 150రూపాయలు, చిన్నడైరీ 120రూపాయలు, టేబుల్‌టాప్ క్యాలండర్ 75రూపాయలు, ఆరుషీట్ల రంగుల క్యాలండర్ 450రూపాయలు, శ్రీవేంకటేశ్వరస్వామి పెద్దక్యాలండర్ 20రూపాయలు, స్వామి,పద్మావతిఅమ్మవార్లు ఉన్న క్యాలండర్ 15రూపాయలు, పద్మావతిఅమ్మవారి పెద్దక్యాలండర్ 20 రూపాయలు, తెలుగు పంచాంగం క్యాలండర్ 30రూపాయలుగా ధర నిర్ణయించారు. ఇవన్నీ కూడా తెలుగురాష్ట్రాల్లోని టిటిడిసమాచార కేంద్రాలతోబాటు చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, విజయావాడ, విశాఖపట్నం, ముంబై, న్యూఢిల్లీ నగరాల్లోని సమాచార కేంద్రాలు, తమిళనాడు వేలూరు,నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, కర్నూలు, కాంచీపురంలోని టిటిడి కల్యాణమండపాల్లో ఇవి అందుబాటులో ఉన్నాయి.

## ఈ ప్రభుత్వానికి ఆ హక్కు ఎక్కడిది?: భువనేశ్వరి ట్వీట్



**అమరావతి, అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** తన భర్త చంద్రబాబుకు మద్దతుగా రాజమండ్రిలో ఉన్న తనను కలిసి నాకు మనోధైర్యాన్ని ఇవ్వటానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంఘీభావయాత్ర చేపడితే అందులో తప్పేముంది? అని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి మంగళవారం ట్వీట్ చేశారు. పార్టీ కార్యకర్తలు, మా బిడ్డల్లాంటి వారని, బాధలో ఉన్న అమ్మను కలిస్తే చర్యలు తీసు కుంటామని పోలీసులు నోటీసులు ఇవ్వటం ఏంటి? అని పేర్కొన్నారు. ప్రజలు, మద్దతుదారులు నన్ను కలవకూడదని చెప్పటానికి ఈ ప్రభుత్వానికి హక్కెక్కడిది? అని భువనేశ్వరి ట్వీట్‌లో పేర్కొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్య సమాచారాన్ని తక్షణమే బహిర్గతం చేయాలి

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకట్రావు



**అమరావతి, అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబును మానసికంగా, భౌతికంగా దెబ్బతీయాలన్నదే తాడేపల్లి ప్యాలెస్ కుట్ర అని టిడిపి అధినేత ఆరోగ్య సమాచారాన్ని ప్రభుత్వం తక్షణమే బహిర్గతం చేయాలని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు కిమిడి కళావెంకట్రావు డిమాండ్ చేశారు. చంద్రబాబుకు వైద్య పరీక్షలు చేసిన వెంటనే, వాటికి సంబంధించిన నివేదికలను జైలు అధికారులు ఎందుకు బయటపెట్టలేదని అన్నారు. మంగళవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు. తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాల ప్రకారమే చంద్రబాబు ఆరోగ్య సమస్యల్ని జైలు సిబ్బంది తొక్కిపెడుతున్నారని అన్నారు.. చంద్రబాబు ఆరోగ్య సమాచారం కోసం ఆయన కుటుంబం కోర్టుల్ని ఆశ్రయించాలా? అని ప్రశ్నించారు.. జగన్‌మోహన్‌రెడ్డి పాకిస్థాన్‌లోకూడ లేని ఆంక్షలను ఏపిలో అమలు చేస్తున్నారన్నారు.సిఎం, ప్రభుత్వం ఎన్నిక ఆం క్షలు పెట్టినా ప్రజలు భువనేశ్వరిని కలవటం, ఆమె వారితో మాట్లాడటం ఖాయం అన్నారు.. జగన్‌మోహన్‌రెడ్డి రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి, చంద్రబాబును తక్షణమే ఆయన వ్యక్తిగత వైద్యులతో వైద్యసేవలు అందించాలన్నారు. మాజీ సిఎంకి కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు ప్రభుత్వమే అందించాలన్నారు. చంద్రబాబుకు జైలులో అక్టోబర్ 14వ తేదీన వైద్యపరీక్షలు నిర్వహించినవారు నేటికీ ఈ పరీక్షల వివరాలను ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. చర్మ సంబంధిత సమస్యతో బాధపడుతున్న వ్యక్తికి వైద్యపరీక్షలు నిర్వహిస్తే, వాటికి సంబంధించిన రిపోర్టులు బయటపెట్టక పోవటాన్ని కుట్ర అనక ఏమనాలని ప్రశ్నించారు. సిఎం తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని కుట్రలకు నాంది పలుకు తుంటే, సకలశాఖల మంత్రేమో వాటిని అమలు చేయటంపై దృష్టిపెడు తున్నారని అన్నారు. వారిద్దరి మాటలు, చేతలు చూస్తుంటే వారు పూర్తిగా తాము ఉన్న స్థానాలు,వాటి తాలూకా బాధ్యతల్ని పూర్తిగా విస్మరించారని అర్థం అవుతోందన్నారు. తమ కుట్రల కోసం రాజ్యాంగ వ్యవస్థలనే వినియోగించుకునే స్థాయికి వారు దిగజారారని అన్నారు. కోర్టు చెప్పకముందు చంద్రబాబుని పరీక్షించిన వైద్యులు చెప్పిన అంశాలను జైలు అధికారులు ఎందుకు పెడచెవినపెట్టారని ప్రశ్నించారు. చంద్రబాబు బరువు తగ్గటంపై వైద్యులు ఏం చెప్పారు. జైలు అధికారులు ఆ సమాచారం ఎందుకు దాచారనిఅన్నారు. చంద్రబాబునాయుడు గురించి సిగ్గులేకుండా మాట్లాడేవా రంతా ఆత్మపరిశీలన చేసుకోవాలని కళావెంకట్రావు హితవు పలికారు.

## మరో మూడేళ్లలో శేషాచలంలో పులుల ఉనికి

### 570 హెక్టార్లలో అరుదైన వృక్షజాతులు: టిటిడి డిఎఫ్ఓ శ్రీనివాస్



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** దట్టమైన అటవీప్రాంతంగా 6 హెక్టార్లలో విస్తరించి ఉన్న శేషాచలం అడవిలో 2,635 హెక్టార్లు దట్టమైన అడవి అని, ఇందులో ఇప్పుడున్న పరిస్థితుల్లో పెద్దపులులకు ఆవాసంగా అనుకూలంగా ఉందని టిటిడి డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్ తెలిపారు. రానున్న రెండు మూడేళ్లలో శేషాచలంలో తిరుపతి- తిరుమల,కడపజిల్లాల మధ్య పెద్దపులులు సంచారం ఉండే అవకాశం ఉం దన్నారు. ఇప్పటికే పులుల కారిడార్‌ను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. శేషాచలంలో జీవవైవిధ్య పరిరక్షణతోబాటు స్వదేశీ అటవీవృక్షసంపదను ఏర్పాటుచేసి, తిరుమలను హరితశోభితంగా తీర్చిదిద్దే పనులు చేపడుతు న్నామన్నారు. శాఖాహార జంతువుల సంతతి పెరుగుతున్న నేపథ్యంలో మాంసాహార జంతువులు కూడా సంచారం ఉందిన్న ఆ అవకాశం ఉంటున్నారు. ప్రస్తుతం తిరుమల,తిరుపతి అటవీప్రాంతంలో చిరుతపులులు, ఎలుగుబంట్లు సంచారం ఎక్కువగా ఉందన్నారు. దీనివల్ల ఇటీవల రెండుమూడునెలల కాలంలో కాలినడక మార్గాల్లో చిరుతపులుల సంచారం ఎక్కువగా నడకమార్గాన తిరుమలకు వచ్చే భక్తులకు ఆందోళన కలిగించేలా మారిందన్నారు. ఏకంగా ఓ బాలుడిపై దాడిచేయడం, మరో బాలికపై దాడిచేసి చంపి తినడం వంటి విషాద ఘటనలు జరిగాయన్నారు. ఆ తరువాత శేషాచలంలో అలిపిరి నడక మార్గంలో, శ్రీవారిమెట్టు నడక మా ర్గంలో 330 సిసికెమెరా లు నిరంతరం నిఘా ఉండేలా ఏర్పాటుచేశా మన్నారు. అడవిలో ట్రాఫ్ కెమెరాల ద్వారా ఆరు చిరుత పులులు పట్టి బంధించామని, అందులో ఒకటిని వదలిపెట్టామన్నారు. ఆ చిరుతపులి దంతాలు కూడా రాలిపోయాయన్నారు. ఇక ఐదింటిలో మూడు మగచిరుతలు, రెండు ఆడవి అన్నారు. ఇవన్నీ కూడా ఎస్వీజూలో ఉం చామన్నారు. అయితే చిన్నారి రక్షితపై దాడిచేసిన చిరుతను గుర్తించేందుకు నమూనాల ఫలితాలు రావాల్సి ఉందన్నారు. పెద్దపులులకు ఆవాసంగా శేషా చలం మారిందన్నారు. 570 ఎకరాల్లో ఉన్న అకేషియా చెట్లను తొలగించి ఆ స్థానంలో ఔషదమొక్కలు, అరుదైన అటవీ సంపద అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అకేషియా చెట్ల తొలగింపు ద్వారా టన్ను 3,036 రూపాయలు విక్రయించగా ,అరుదైన వృక్షజాతులు, ఔషద మొక్కలు ఎకరాకు ఇంకా తక్కువ ధరకే నాటడం జరుగుతుందన్నారు. దేవుని నిత్యకైంకర్యాలకు అవసరమైన శ్రీగంధం వనాలు కూడా వంద హెక్టార్లలో అభివృద్ధిచేయడం జరిగిందన్నారు. ఇప్పటికే టిటిడి వద్ద 13లక్షలు శ్రీగంధం నిల్వలు ఉన్నాయని డిప్యూటీ సిఎఫ్ తెలిపారు. 10 ఎకరాల విస్తీర్ణంలో పూలమొక్కలు పెంపకం జరుగుతోందన్నారు. శేషాచలంలో అరుదైన 50రకాల వృక్షజాతులు ఉన్నాయన్నారు. ఈ మీడియా సమావేశంలో ఏపిఆర్ఓ నీలిమ పాల్గొన్నారు.

## గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇష్టానుసారంగా పోలింగ్‌బూత్‌ల మార్పిడి

### రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి టిడిపి శ్రేణుల ఫిర్యాదు
### కొత్త ఓటర్ల జాబితా రాగానే అభ్యంతరాలపై పునరాలోచన చేస్తామని హామీనిచ్చారని వెల్లడి
### అధికార పార్టీకి నచ్చినట్టు ఎన్నికలు జరిపిస్తామంటే చూస్తూ ఊరుకోం
### మీడియా సమావేశంలో టిడిపి ఎమ్మెల్సీలు అశోక్‌బాబు, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి



**అమరావతి, అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికార పార్టీ ఇష్టానుసారం పోలింగ్ బూత్‌లు మార్చేసి తమకు నచ్చినట్టు ఎన్నికలు జరిపిస్తామంటే చూస్తూ ఊరుకోమని టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు అన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతంలో పోలింగ్ బూత్‌లు మార్చి, అధికార పార్టీ నేతలు తమకు నచ్చినట్టు పోలింగ్ చేసుకోవాలనుకునే ప్రయత్నానిన కచ్చితంగా అడ్డుకుంటామన్నారు. మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గురజాల నియోజకవర్గంలో ప్రతిపక్షపార్టీలను సంప్రదించకుండా, ఓటర్లకు తెలియకుండా స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు ఏకపక్షంగా పోలింగ్ బూత్‌లను మార్చేశారన్నారు. ఈ సమస్యను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి దృష్టికి తీసుకెళ్లామన్నారు. కొత్త ఓటర్ల జాబితా వచ్చాక సమస్యను పరిష్కరిస్తామని వారు చెప్పారన్నారు. గురజాల నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌ల మార్పుపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. ఆ నియోజకవర్గంలో ఫ్యాక్షన్ ప్రభావం అధికమని, ఇప్పటికే ఆ ప్రాంతంలో ఫ్యాక్షన్ ప్రభావంతో ఊళ్లకు ఊళ్లే ఖాళీ అయ్యాయన్నారు.. అలాంటి నియోజకవర్గంలో ఇష్టానుసారంగా పోలింగ్ బూత్‌లు మారిస్తే, ఎన్నికల వేళ పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని అన్నారు. 2021 అక్టోబర్‌లో గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తన నియోజకవర్గం లోని మూడు పోలింగ్ బూత్‌లను మార్చాలని అప్పటి జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారని, సదరు లేఖను కలెక్టర్ ఆర్డీఓకు పంపితే, ఆర్డీఓ ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి, స్థానికంగా ఉన్న పార్టీలతో సంప్రదించాకే నిర్ణయం తీసుకోవాలని, కానీ అవేమీ చేయకుండా ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులు, పోలింగ్ బూత్‌లను మార్చేశారన్నారు.. అధికారులు చేసిన దానిపై స్థానిక టిడిపి నాయకత్వం కూడ అభ్యంతరం వ్యక్తం చేసిందని, ఈ సమస్యను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. అలాగే 2023 సెప్టెంబర్‌లో గురజాల నియోజకవర్గంలోని దాచేపల్లిటౌన్‌తోపాటు, మరో రెండు చోట్ల పోలింగ్ బూత్‌లను మార్చేశారన్నారు. దీనిపై తాము ఫిర్యాదు చేయటం జరిగిందని, మరలా కొత్త ఓటర్ల జాబితా వచ్చాక వచ్చిన అభ్యంత రాలపై పునరాలోచిస్తామని అపుడు కేంద్ర ఎన్నికల సంఘంతో సంప్రదించి లేవనెత్తిన సమస్యలపై చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారి చెప్పారని అశోక్ బాబు తెలిపారు. ఈనెల 27,28 తేదీల నాటికి ఓటర్ల జాబితా వస్తుంది కాబట్టి, అపుడు కొత్త ఓటర్ల జాబితా ప్రకారం మా అభ్యంతరాలను మరలా ఎన్నికల కమిషన్ ముందు ఉంచుతామన్నారు. గురజాల ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి బూత్‌లు ఎక్కడ పెట్టినా, ఎన్నికలు ఆయన అనుకున్నట్టు జరవగవని అన్నారు. ఈవిషయంపై అవసరమైతే కేంద్రఎన్నికలసంఘాన్ని కూడా సంప్రదిస్తామన్నారు. పోలింగ్‌బూత్‌లను ఇష్టానుసారంగా మార్చేసి,తమకు అనుకూలంగా ఓటింగ్ సరళిని మార్చుకుందామని అధికారపార్టీ ఆలోచిస్తే చూస్తూఊరుకోమన్నారు. మీడియా సమావేశంలో టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యంతో చెలగాట మాడుతున్న సర్కార్

### ప్రతిపక్షాలను ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కొనలేకే కుట్రలు: మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**శ్రీసత్యసాయి జిల్లా, అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంతో జగన్ సర్కార్ చెలగాట మాడుతోందని, ఆయనకు ఎదైనా జరిగితే రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉంటాయో ఒక సారి ఊహించుకోవాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం బాబు కోసం మేముసైతం కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి నియజోకవర్గంలోని ఓడిసి మండలం అల్లాపల్లి పంచాయతీ పగడాలవారిపల్లి గ్రామంలో ఆయన విస్తృతంగా పర్యటించి స్థానిక, నాయకులు, కార్యకర్తలతో కలసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ,చిన్న పిల్లాడి నుండి పండు ముసలి వరకు చంద్రబాబు అరెస్ట్‌ను ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారని, అయినా ఈ గుడ్డి ప్రభుత్వానికి కనిపించడం లేదన్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై రోజుకో మాట చెబుతూ, టిడిపి కార్యకర్తలను ఆందోళనలకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు అన్ని చోట్ల చంద్ర బాబు అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ నిరసనలు తెలియజేస్తున్నారని, చంద్ర బాబును అరెస్ట్ చేసి ఇప్పటికే 39రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్కఆధారం కూడా చూపలేకపోయారన్నారు. ఏదో ఒక అడ్డంకి వేసి చంద్రబాబు బయటకు రాకుండా చూడాలన్నదే జగన్ సర్కాల్ లక్ష్యమని, వారి ఆగడాలు ఎక్కువ కాలం సాగవన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

## వైఎస్సార్సీలో మొదలైన భయం

### డిప్యూటీ సిఎం హోదాలో నారాయణస్వామి అనరాని మాటలా?, రాష్ట్రంలో మంటగలుస్తున్న మానవత్వం

### సిఎం, మంత్రులు, వైకాపా నేతలకు బుద్ధిచెప్పటానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు: మీడియా సమావేశంలో నన్నపనేని రాజకుమారి



**అమరావతి, అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** డిప్యూటీ సిఎం స్థానంలో ఉండి నారాయణస్వామి బుద్ధి, జ్ఞానం లేకుండా మతిలేనివ్యక్తిలా మాట్లాడారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి ఆరోపించారు. దివంగత ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు కుటుంబాలను ఉద్దేశించి అనరాని మాటలు అనేవారు అసలు మనుషులేనా?అన్న సందేహం కలుగుతోందని పేర్కొన్నారు. మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలో రాజకుమారి మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ మరణించింది 1996లో అయితే, చంద్రబాబు, భువనేశ్వరిల వివాహం 1981లో జరిగిందన్నారు. ఇంత చిన్న విషయం తెలియకుండానే నారాయణస్వామి మతిలేకుండా మాట్లాడారా? అని ప్రశ్నించారు. పవిత్రమైన దేవాదాయశాఖ మంత్రిగా ఉన్న కొట్టు సత్యనారాయణ అసభ్యంగా మాట్లాడి అపవిత్రుడయ్యారన్నారు. చంద్రబాబుకు మద్దతుగా భువనేశ్వరి, బ్రాహ్మణి చేపట్టిన నిరసన కార్యక్రమాలన్నీ విజయవంతం కావడంతో పాలకుల్లో భయం మొదలైందన్నారు. చంద్రబాబుకు మద్దతుగా, గళం విన్పిస్తున్న వారికి, ఆయన సతీమణి భువనేశ్వరికి,కుటుంబ సభ్యులకు అండగానిలుస్తూ, ధైర్యం చెప్పేవారికి చేతులెత్తి నమస్కరిస్తున్నానని అన్నారు. చంద్రబాబు త్వరగా జైలు నుంచి బయటకు రావాలని, ఆరోగ్యంగా ఉండాలని దైవాన్ని ప్రార్థిస్తున్నవారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఎప్పటికైనా కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారని,కానీ రాష్ట్రంలో మానవత్వం రోజురోజుకీ మంట గలిసిపోతోందనే బాధకలుగుతోందని రాజకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ సిఎంగా ఉన్న నారాయణస్వామి ఇంగితంలేకుండా మాట్లాడతారని అసలు ఊహించలేదన్నారు.ఆయన తనస్థాయిని మరిచి, విజ్ఞత కోల్పోయి మాట్లాడారని అన్నారు. ఆయన తనకు తానే మాట్లాడారా? లేక ఎవరైనా ఆయనతోమాట్లా డించారా? అర్థం తెలిసే ఆయన మాట్లాడారా? అని అన్నారు. ఎన్టీఆర్ కుటుంబం, చంద్రబాబు ఎప్పటి నుంచి ఉన్నారు. తండ్రిని చంపిన వ్యక్తిని భువనేశ్వరి పెళ్లిచేసుకుందని, తన భర్తను చంపటానికి ఆమే ఆహారంలో ఏదో కలుపుతోంది అని అనటానికి నారాయణస్వామికి నోరెలా వచ్చిందన్నారు. ఎన్టీఆర్ మరణానికి కారకులెవరో? వారిని తమ పార్టీలో చేర్చుకుని ఎన్టీఆర్ కుటుంబాన్ని, చంద్రబాబు కుటుంబాన్ని ఎవరు తిట్టిస్తున్నారో నారాయణస్వామికి తెలియదా? అని నిలదీశారు. భువనేశ్వరిని కలవటానికి వెళ్లేవారిని అడ్డుకోవటం పాలకుల భయానికి నిదర్శనమని అన్నారు. భువనేశ్వరి వ్యక్తిత్వం, మనస్థత్వం తెలిసిన వారు ఎవరూ ఆమెను తప్పుపట్టరని అన్నారు. భువనేశ్వరిని కలవటానికి వెళ్లేవారిపై ఈ ప్రభుత్వం ఎందుకు అంత కర్కశంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్రను అన్యాయంగా అరెస్టు పేరుతో నిర్బంధిస్తారా? అని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డిలా జైలులో రాజభోగాలు కావాలని చంద్రబాబు అడిగారా? కనీస సౌకర్యాలు కల్పించమని కోరటం కూడ తప్పేనా? అని అన్నారు. సభ్యత , సంస్కారం, బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడుతున్న సిఎం, మంత్రులు, వైకాపా నేతలకు బుద్ధిచెప్పటానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.

## నవరాత్రి బ్రహ్మోత్సవాలు

### సింహ వాహనంపై 'యోగ'నరసింహుడు



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్త ప్రతినిధి:** 'యోగ నరసింహస్వామి' రూపంలో అనంతతేజోమూర్తి శ్రీమలయప్పస్వామి మంగళవారం ఉదయం వేళ సింహ వాహనాన్ని అధిరోహించి భక్తులకు అభయమిచ్చాడు. ఏడు కొండల్లో కన్నుల పండువగా జరుగు తున్న నవరాత్రిబ్రహ్మోత్స వాల్లో మూడవరోజు మంగళవారం ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న తరువాత శ్రీమలయప్పస్వామి యోగ నరసింహుడు అలంకారంలో భక్తులను బ్రోవడానికి వాహనంపై వేంచేపుచేశారు. ఆలయం నుంచి వాహన మండపం చేరుకున్న మలయప్పను ఉదయం 8గంటలకు అర్చకులు కర్పూర హారతులిచ్చి ఆలయ నాలుగు మాఢ వీధుల్లో ఊరేగించారు. తనకోసం వేచివుచి ఉన్న భక్తుల నుంచి పూజలందుకున్నారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహవాహనంపై కూర్చుని ఊరేగారు. తిరుమల ఆలయంలో యోగ నరసింహుడు యోగముద్రలో వున్నాడు. తిరుమల దారిలో లక్ష్మీనరసింహుడై కొలువు దీరాడు. ఉదయం వాహనసేవలో జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తించారు. సింహ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డు సభ్యులు జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.



## ముత్యపుపందిరిపై మలయప్ప

**తిరుమల,అక్టోబర్ 17 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంలోని సప్తగిరుల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు మంగళవారం రాత్రి మలయప్పస్వామి విశేషఅలంకారంలో ముత్యపుపందిరిపై ఊరేగి భక్తులను కటాక్షించారు. స్వామిచల్లనిదేవుడు.భక్తులపాలిట కొంగుబంగారంగా విరాజిల్లు తున్నాడు. రాత్రి 7గంటలకు వాహనమండపంవద్ద ముత్యపుపందిరిపై వేంచేపు చేశారు. స్వామివారి వాహనం బయలుదేరి ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహ రిస్తూ భక్తులను కటాక్షించారు. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మా రెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.




## సింహవాహనసేవలో ఆకట్టుకున్న తమిళనాడు కళాబృందాల ప్రదర్శనలు

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల్లో జరుగుతున్న వేంకటేశ్వరుని నవరాత్రిబ్రహ్మోత్సవాల్లో మంగళవారం ఉదయం సింహవాహనంసేవ ముందు తమిళనాడుకు చెందిన కళాకారుల బృందాలు అద్భుతంగా ప్రదర్శనలిచ్చారు. దేవదేవుని అనుగ్రహంతో ఆలయ మాఢవీధుల్లో ప్రదర్శనలిచ్చామని కళాకారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. తమిళనాడు శ్రీరంగానికి చెందిన రాజీబృందం మొయిళ్ళాట్టం నృత్యాన్ని ప్రదర్శించారు. చెన్నైకి చెందిన పుష్కల బృందం శ్రీనివాస పద్మావతిఅమ్మవారి నృత్యంతో కనువిందు చేశారు. ఈరోడ్డుకు చెందిన చిత్రాశివకుమార్ నేతృత్వంలో భరతనాట్యాన్ని ప్రదర్శించారు. చెన్నైకి చెందిన లత బృందం మీనాక్షి అమ్మవారి నృత్యంతో అలరించారు. సేలానికి చెందిన రాజా బృందం గోపికీ నృత్యాలతో అలరించారు. పాండిచ్చేరికి చెందిన విచిత్ర బృందం భరతనాట్యంతో ఆకట్టుకున్నారు. బెంగుళూరుకు చెందిన అభిరామి బృందం ఆద్వర్యంలో చంద్రచూడా నృత్యంతో కనువిందు చేశారు. విజయవాడ, విశాఖపట్నంకు చెందిన కళాకారులు పరమేశ్వర బృందం కోలాటలతో ఆడిపాడి అభినయించారు. శ్రీవారి అనుగ్రహంతో ఆలయమాఢవీధుల్లో వాహనసేవలో అద్భుత నృత్య ప్రదర్శనలిచ్చామని కళాకారులు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం కల్చరల్ ఇన్‌ఛార్జి పూర్ణపుష్కల మాట్లాడుతూ సింహవాహనసేవలో స్వామివారి అనుగ్రహంతో తమ పూర్వజన్మసుకృతంగా మాఢవీదుల్లో ప్రదర్శనివ్వగలిగామన్నారు. చెన్నై, సేల,తిరుచ్చి, శ్రీరంగం, ఈరోడ్డులకు చెందిన 6 కళాబృందాలు 150మంది కళాకారులు ఈ రోజు ప్రదర్శనలో పాల్గొన్నట్లు తెలిపారు. ఇందులో 10నుండి 30సంవత్సరాల వయస్సుగల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇంజనీర్లు, డాక్టర్లు, న్యాయవాదులు ఉన్నట్లు చెప్పారు. టిటిడి చక్కటి వసతి, భోజన ఏర్పాట్లుచేసిందని కళాకారులు తెలిపారు.

## ఎన్‌డిడిబి సహకారంతో రూ.46కోట్లతో ఎస్వీ గోశాలలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** దేశవాళీ గోజాతుల అభివృద్ధికి, జన్యుపర మైన సామర్థ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో తిరుపతిలోని ఎస్వీగోసంరక్షణశాలలో జాతీయ డెయిరీ డెవపల్‌మెంట్ బోర్డు, టిటిడి సంయుక్తంగా సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటుచేస్తోందని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. మత్స్య పశుసంవర్ధక శాఖలు గోవుల జన్యు పరిరక్షణకు 46కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసింద న్నారు. ప్రతిరోజూ శ్రీవేంకటేశ్వర స్వామి అన్ని సేవలకు 60నుండి వందకిలోల నెయ్యి, 3వేలలీటర్ల పాలు దేశవాళీ గోజాతుల నుండి ఉత్పత్తి చేయడానికి దేశవాళీ గోవులను అభివృద్ధిచేయడమే లక్ష్యంగా టిటిడి పనిచేస్తున్నట్లు తెలిపారు. మంగళ వారం సాయంత్రం తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలోని సమావేశపు హాలులో శ్రీజ మిల్క్‌ప్రొడ్యూసర్ ఛైర్‌పర్సన్ శ్రీదేవి, ఎన్‌డిడిబి ఎండి డాక్టర్ దేవానంద్, టిటిడి జెఇఓ సదాభార్గవి, ఎఫ్ఎసిఎఓ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డి, ఎస్వీపశువైద్య విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ సర్జన్‌రావు, డాక్టర్ వెంకటనాయుడు పాల్గొన్న ఈ సమావేశంలో జన్యుమార్పిడి ప్రక్రియ వేగవంతం చేసేందుకు, కృత్రిమ గర్భధారణ, పిండ బదిలీ వంటి అధునాతన పునరుత్పత్తి సాంకేతికతలపై కేంద్రం దృష్టి సారిస్తోందన్నారు. జాతీయ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు, డెయిరీసర్వీసెస్, రాష్ట్రీయ గోకుల్ మిషన్ క్రింద ఎన్‌డిడిబి విడుదల చేసి నిధుల ద్వారా ఈ ప్రాజెక్టు అమలు చేయబడుతుందన్నారు. దేశవాళీ గోవుల పెంపకం, అభివృద్ధి దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఇఓ ధర్మారెడ్డి తెలిపారు.

18-10Pg4 :Layout 1 1/1/02 6:25 AM Page 1



వార్త

నిజమైన సహాయకుడు
సుఖ దుఃఖాలలో సమానంగా
ఆదుకుంటాడు.

-చాణక్యుడు

# అవయవాల వ్యాపారం!


ఆశ జీవితాన్ని ఆటపట్టిస్తుంది. ఆశయం జీవితానికి విలువ నేర్పుతుంది. కానీ సమాజంలో ఆశయం, నైతిక విలువలు, మానవత్వం వంటివి రానురాను అడుగంటిపోతున్నాయి. ఆశ దురాశగా రూపాంతరం చెందుతున్నది. కష్టపడకుండా తెల్లవారేసరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశ చేయరాని, చేయకూడని పనులు చేయిస్తున్నది. ఈడబ్బు సంపాదనలో మంచి చెడులు పట్టించుకోవడం లేదు. ఏమి చేసి అయినా డబ్బు సంపాదించాలనే ఆరాటం పెరిగిపోతున్నది. మానవ అవయవాల వ్యాపారం అంతకంతకు విస్తరిస్తున్నది. దీనిద్వారా డబ్బు సంపాదన ఆరాటంలో రకరకాల మార్గాలు అనుసరిస్తున్నారు. ఏకంగా ఇన్సూరెన్స్ చేయించి వ్యక్తులను హతమార్చి డబ్బుకాజేసే కార్యక్రమం గతంలో వెలుగుచూసినప్పుడు పలువురు ప్రజాస్వామ్యవాదులే విస్తుపోయారు. అమాయక నిరుపేదలను మాయ మాటలతో నమ్మించి లక్షలాది రూపాయలకు బీమా (ఇన్సూరెన్స్)చేయించి ఆ తర్వాత కొన్నాళ్లకు ఒకవ్యూహం ప్రకారం వారిని హత్య చేసి అది ప్రమాదంగా సృష్టించి ఇన్సూరెన్స్ డబ్బును దిగ మింగుతున్న వైనం గతంలో నిజామాబాద్ జిల్లాలో వెలుగు చూసింది. రోజువారీ కూలి చేసుకొనే ఒక వ్యక్తికి లక్షలాది రూపాయల ఇన్సూరెన్స్ చేయించారు. ఆ తర్వాత ఆయన ప్రమాదంలో చనిపోయినట్లు రికార్డులు సృష్టించారు. ఇన్సూరెన్స్ డబ్బు భోంచేసేందుకు రంగంసిద్ధం చేసుకున్నారు. ఇన్సూరెన్స్ అధికారులకు అనుమానం రాలేదు. రోజువారీ కూలీతో బతికే వ్యక్తి అలా ఏకంగా లక్షలాది రూపాయల ఇన్సూరెన్స్ ఎలా చేయగలి గాడు? ఎవరు చేయించారు? తదితర ప్రశ్నలు పట్టించు కోలేదు. పోలీసులకు సమాచారం అందడంతో కూపీలాగారు. అది సహజమరణం కాదని, ప్రమాదం కూడా కాదని వెల్లడి కావడంతో పోలీసులు దర్యాప్తు లోతుగా చేయడంతో వాస్తవాలు బయటకు వచ్చాయి. ఇదొక్కటే కాదు దేశంలో ఇలాంటి సంఘటనలు అనేకం జరుగుతు న్నట్లు వార్తలు అందుతున్నాయి. మనుషుల ప్రాణాలను అత్యంత కిరాతకంగా తీసి దాన్ని డబ్బుగా మార్చుకోవడం కంటే దుర్మార్గం మరొకటిలేదు. ఇక మానవ అవయవాల వ్యాపారంకూడా తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా కూడా క్రమేపీ విస్తరిస్తున్నది. కొన్ని మృతదేహాలను మెడికల్ కాలేజీలకు గుట్టుచప్పుడు కాకుండా అమ్ముకుంటున్నారు. గతంలో ఆరోపణలు వచ్చాయి. అందుకు తగ్గట్టుగా ఒక రోడ్డుప్రమాదంలో మృతదేహాలను తీసుకువెళ్తున్న వాహనం ప్రమాదానికి గురైై శవాలు బయటపడడంతో భాగోతం వెలుగుచూసింది. ఇదంతా ఒక ఎత్తైతే కిడ్నీల అమ్మకాలు కూడా వెలుగు చూశాయి. గతంలో శ్రీలంక రాజధాని కొలంబో కేంద్రంగా ఈ కిడ్నీ రాకెట్ కొనసాగు తున్న విషయం బయటపడింది. కిడ్నీలు ఇస్తే లక్షలాది రూపాయలు ఇస్తామని ఆశచూపి యువకుల జీవితాలతో ఆటలాడుకుంటున్న ముఠాలు ఒక్క హైదరాబాద్‌లోనే కాదు అటు బెంగళూరులోనూ, ఆంధ్రప్రదేశ్‌లోనూ విశాఖపట్నం, విజయవాడ, పొరుగున్న తమిళనాడు తదితరప్రాంతాల్లో ఈ కార్యకలాపాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అవసరాన్ని బట్టి ఒక్కొక్క కిడ్నీకి పదిలక్షల నుంచి ఇరవై లక్షల వరకు చెల్లిస్తున్నట్లు సమాచారం. కిడ్నీల మార్పిడికి భారతదేశంలో కొన్ని నిర్దిష్టమైన కఠినమైన నిబంధనలు ఉన్నాయి. అందుకే ఏజెంట్లు కొందరు శ్రీలంకలోని కొలంబో కేంద్రంగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. గతంలోహైదరాబాద్‌కు చెందిన ఒక యువకుడు కొలంబోలో మృతి చెందడంతో ఈవ్యాపారం గుర్చిబయటపడింది. పట్టభద్రులైన ఆ యువకుడు ఉద్యోగ అన్వేషణలో విశాఖపట్నం వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులతోచెప్పి ఇంటినుంచిబయలుదేరి వెళ్లాడు. ఆ మరుసటిరోజే తాను కొలంబోలో ఉన్నట్లు తనతోపాటు మరికొందరు వ్యక్తులున్నట్లు కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలిపాడు. ఉద్యోగం కోసం అక్కడికి వెళ్లినట్లు మరో రెండు, మూడు రోజుల్లో తిరిగివస్తున్నట్లు సమాచారం అందించాడు. కానీ మరో మూడు రోజుల తర్వాత కొలంబోలోని ఒక ఆస్పత్రి నుంచి ఆ యువకుడు మరణించినట్టు ఫోన్‌రావడంతో కుటుంబమంతా దిగ్భ్రాంతికి గురైంది. ఏం చేయాలో పాలుపోక కుటుంబసభ్యులు భారత్ హైకమిషన్ అధికారులను ఆశ్రయించారు. వారు సానుకూలంగా స్పందించి మృతదేహాన్నితెప్పించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అంత్యక్రియలు పూర్తయిన తర్వాత కుటుంబ సభ్యులకు అనుమానాలు వచ్చాయి. వైజాగ్ వెళ్తున్నట్లుచెప్పి కొలంబో ఎందుకువెళ్లినట్లు? ఎలావెళ్లాడు? ఎవరు తీసుకువెళ్లారు? తదితర ప్రశ్నలు తలెత్తడంతో ఆ యువకుడికి సంబంధించి ఈమెయిల్స్ చెక్ చేయడంతో కిడ్నీలు కొనుగోలుచేసే ఏజెంట్లతో సంప్రదింపులు జరిపినట్లు వారి దృష్టికివచ్చింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసు కేసునమోదు చేశారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో కిడ్నీలు కొనుగోలు వ్యాపారం జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా కరవు కాటకాలు సంభవించి ఆర్థిక ఇబ్బందులు శృతిమించినప్పుడు గత్యంతరం లేకకొందరు అన్నదాతలు కూడా ఈ కిడ్నీలు అమ్ముకుంటున్నారు. కిడ్నీలకు డిమాండ్ కూడా పెరుగుతున్నది. కొన్ని సందర్భాల్లో కిడ్నీలు యాభైలక్షల రూపాయలకుపైగా చెల్లించిన సంఘటనలు కూడా ఉన్నాయంటున్నారు. కిడ్నీ వ్యాధులబారిన పడి రోజురోజుకు కృంగికృశిస్తూ నరకయాతన అనుభవి స్తూ యమలోకానికి పయనం కడుతుంటే ఏమీచేయలేని నిస్సహాయక స్థితిలో ఉన్న కుటుంబాలుపడుతున్న వేదన అంతాఇంతాకాదు. ఆ పరిస్థితుల్లో తలతాకట్టుపెట్టిఅయినా కిడ్నీలు కొనేందుకు కొందరు ముందుకురావడంతో ఈవ్యాపారులు వారి అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని దగాచేస్తున్నారు. పాల కులు ఈ విషయంలో శ్రద్ధతీసుకొని ఈ అవయవాల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తెలివి తక్కువ వారు తమకు అనుకూలంగా సమాజాన్ని మార్చాలని చూస్తారే కాని, దానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నించరు.



ఏంగెల్స్

కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు కాని, నటించే మిత్రుడు శత్రువు కన్నా ప్రమాదకరం.



జాన్‌గే

## ప్రజావాక్కు



### ఎవరి కోసం ఆసరా?

టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన ఆసరా పథకంప్రజలకోసం కాకుండా ప్రభుత్వానికే ఆసరాగా మారిందనిపిస్తోంది. తాజాగా బిఆర్ఎస్ ప్రకటించినమేనిఫెస్టోలో ఆసరా పెన్షన్‌ని ఐదేళ్లలో 5016 రూపాయలు, వికలాంగులకు 6016 వరకు పెంచుతామని ప్రకటించడం ఆశ్చర్యం కలిగింది. ఇప్పటికే ఆసరాపథకంలో లక్షల సంఖ్యలో అనర్హులు లబ్ధిపొందడం వల్ల రాష్ట్రం అప్పుల కుప్పయింది. ఒక్క ఆసరా పథకం వల్లే ధనికరాష్ట్రం కాస్త దివాలా తీసిందనడంలో ఆశ్చర్యమేమి లేదు. రోజురోజుకి డబ్బులు పెంచుకుంటూపోతున్న ఆసరా పథకం ప్రజలకి మాత్రం ఆసరాగా ఉంటుందో లేదో కానీ ప్రభుత్వానికి మాత్రం రోజురోజుకి ఓటు బ్యాంకు పెంచుకుంటూ ఆసరాగా నిలుస్తోందని చెప్పొచ్చు. ప్రభుత్వానికి ఆసరాగా మారిన ఆసరా పథకంలోని లబ్దిదారుల్ని, పెన్షన్ డబ్బుల్ని ఇప్పటికైనా కుదించి అనర్హుల్ని వెలియవేయకపోతే అతిత్వరలో రాష్ట్రం దివాలా తీయక తప్పదు అనిపిస్తుంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### యుద్ధం వల్ల శాంతికి విఘాతం

యుద్ధాల వల్ల ప్రపంచ మానవాళి జీవితాలు అతలాకుతలం, చిన్నాభిన్నం, అస్తవ్యస్తంఅవుతున్నాయి. యుద్ధాల వల్ల ఆకలికేకలు, మృత్యుఘోష తప్పదు. అయినా మారని మానవత్వం బొత్తిగా మరచిన ఆయా దేశాల నియంతల మూలాన ప్రపంచ మానవాళికి పెనుముప్పు. యుద్ధం అనేది ఆధిపత్య ధోరణికి, అహంకారానికి రాజ్యాధికారానికి ఓ పరాకాష్ఠగా నిలుస్తున్న దయనీయ పరిస్థితి. అర్థం, పర్థం లేని మత చాంధసవాదాన్ని అడ్డంపెట్టుకొని ఒక సిద్ధాంతంఅంటూ లేకుండా టెర్రరిస్ట్ సంస్థలు అనుసరిస్తున్న దుర్మార్గపు ఆగడాలు, కిరాతక ఎత్తుగడలు ప్రపంచ మానవాళికి పెనుశాపంగా మారిన వైనం. ఇలా గతంలో జపాన్, ఇరాన్, అఫ్ఘానిస్థాన్, పాలస్తీనా, పాకిస్థాన్ ఈ మధ్య కాలంలో ఉక్రెయిన్, గాజా, హమాస్ వంటి పలు దేశాలు ఈ యుద్ధోన్మాదానికి బలిఅయినవే.

-బుగ్గన మధుసూదన రెడ్డి, నంద్యాలజిల్లా

### గీతకార్మికులను ఆదుకోవాలి

పల్లెల్లో గీత కార్మికులు ఈ వృత్తిని నమ్ముకుని ఎక్కువగా ఉన్నారు. పూర్వం ఈ వృత్తికి గౌరవ మర్యాదలు మెండుగా ఉండేవి. నేడు ఆ పరిస్థితులు భిన్నంగా మారి ఆరిపోతున్న ఇంటి దీపాన్ని కాపాడలేకపోవటమే కాక గీతన్నల బతుకులకు భరోసా కరవై వృత్తికి రక్షణలేకపోయింది. నేటి గీతకార్మికుల స్థితిగతులు ఛిద్రమై, అస్తవ్యస్తంగా ఉన్నాయి.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### సేంద్రియ సాగును చేపట్టాలి

దేశంలో ప్రస్తుతం వ్యవసాయరంగం అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. దీనికితోడు తెలంగాణలో రసాయనఎరువుల వాడకంవిపరీతంగా పెరిగింది. దేశంలో అత్యధికంగా క్రిమిసంహారక మందులను వినియోగించే రాష్ట్రాల్లో తెలంగాణ నాలుగో స్థానంలో నిలిచిందని ఇటీవల పలు సర్వేలు వెల్లడించాయి. దీనికి కారణం సేంద్రియ సాగువల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకుఅవగాహన లేకపోవడం, ఇలాంటి సాగును అవలంభిస్తున్న కర్షకులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహకాలు అందకపోవడం మరో కారణం. తెలంగాణ ఏర్పడ్డాక సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. అలాగే పంటలను పండించడానికి రసాయన ఎరువుల వాడకం కూడా అధిక మొత్తంలో ఉంది. విషపూరిత క్రిమిసంహారక పురుగు మందులను ఉపయోగించడం వల్ల ప్రాణాలకే ప్రమాదముంది. కావునా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సేంద్రియ సాగును చేపట్టి రైతులను ఆదుకోవాలి.

-కూరపాటి శ్రావణ్, జనగామ జిల్లా

### నేటి భారతంలో బాగోతం

అక్షరాస్యతతో విజ్ఞానస్పృహ పెరిగినప్పుడే సత్పౌరులుగా మారినప్పుడేఅవినీతిని అంతంచేయవచ్చు. మూఢనమ్మకాలను తరిమికొట్టవచ్చు. ఓటు ఆయుధాన్ని సరైన రీతిలో వాడుకోకుంటే తోడేలును గొర్రెల మందలకు కాపలా పెట్టినట్లే ఉంటుంది. చట్టాలు చుట్టాలైనప్పుడు ఆచరణలోఅసలే లేనప్పుడు రాష్ట్రపతి ఆమోద ముద్రఎన్నింటికివేస్తే మాత్రం ఏమిలాభం. ఆదాయానికి మించి ఖర్చుపెట్టి ఖజానా ఖాళీ చేసి అడ్డగోలుగా అప్పులు చేయడం కాదు. పన్నులమీద పన్నులువేసి ప్రజల నడ్డి విరచడం సరైంది కాదు. ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడమే ఆర్థిక మాంద్యానికి కారణం. సంక్షేమ కార్యక్రమాల పేరుతో ప్రభుత్వ ఖజానాకు గండికొట్టడం బాగాతెలుసు. దారిద్ర్య దిగువరేఖలో ఉన్న వారందరికీ సంక్షేమ ఫలాలు అందని ద్రాక్ష పళ్ల అయ్యాయి. లక్షల కోట్లకు లెక్కలు లేవు. ఆడిట్ అంతకన్నా లేదు.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

### సభ్యసమాజానికే మాయని మచ్చ

ఈమధ్యకాలంలో కొందరు నాయకులు వాడుతున్న అనారోగ్యకర, వికృత పదజాలం, వ్యక్తిగత దూషణలు శృతిమించిపోతున్నాయి. ముఖ్యంగా మహిళలను కించపరిచేలా, వారి హోదాకు, కీర్తి, ప్రతిష్టలకు భంగం కలిగేలా కొందరు నాయకులు చేస్తున్న వెకిలి చేష్టలు అసభ్యకరమైన విమర్శలు, తిట్ల పురాణాలు యావత్తు మహిళా లోకానికి ఒక మాయని మచ్చ వంటివి.

-బి.మధుపాళి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అన్ని పార్టీలకు రైతే ప్రధాన అజెండా!

**గతంలో కంటే తెలంగాణ వ్యవసాయ రంగంలో కొంత మార్పు వచ్చిన మాట వాస్తవం. పెట్టుబడి సహాయం కింద నేరుగా రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు చొప్పున నగదును అందిస్తున్న పథకం. దాదాపు సంవత్సరానికి 1500 కోట్ల రూపాయలు సుమారు కోటి 40 లక్షల ఎకరాలకు రైతు బంధువు అందిస్తుంది. కానీ రైతుబంధుకు పరిమితి లేకపోవడంతో భూమి ఎంత ఉన్నా, సాగు చేసినా, చేయకున్నా ప్రభుత్వం రైతుబంధు ఇవ్వడంతో సంవత్సరానికి సుమారు 700 కోట్ల రూపాయలు సాగుచేయని భూములకు, ఆర్థికంగా అభివృద్ధి చెందిన పట్టాదారులకు ఇస్తున్నట్లు అంచనా. కేవలం 10 ఎకరాలలోపు సాగు చేసిన భూములకు మాత్రమే వర్తింపచేయాలి.**

పులిరాజు

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. నవంబర్ 30వ తేదీన రాష్ట్రంలో ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. అన్ని రాజకీయ పార్టీలు ఓట్లు అడిగే పనిలోపడ్డాయి. ఓట్లను ఆకర్షించే వివిధ రకాల పథకాలను ప్రకటిస్తున్నాయి. అది ఆచరణ సాధ్యమా? కాదా? అని కూడా చూడడం లేదు. అన్ని పార్టీలకు అధికారమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నాయి. దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ నూటికి 70శాతం మంది వ్యవసాయంమీద ఆధారపడి జీవిస్తున్నారు. ఈ డబ్బైశాతం మంది ఓట్లు ప్రధానమైనవి. రాష్ట్రంలో సుమారు 70లక్షల మంది పట్టా రైతులు ఉన్నారు. సుమారు 20 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. కాబట్టి 90 లక్షల కుటుంబాల ఓట్లు ప్రభుత్వ ఏర్పాటుకు కీలకం కానున్నాయి. కాబట్టి అన్ని రాజకీయ పార్టీలు పోటాపోటీగా హామీలు ఆకర్షణీయమైన పథకాలతో రైతులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా వ్యవసాయ రంగం పరిస్థితి ఎక్కడవేసిన గొంగళి అక్కడ ఉంది. దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా 1995 నుండి 2021 వరకు 3,86,250 మంది రైతులు, తెలంగాణ వ్యాప్తంగా 1995 నుంచి 2021 వరకు 32,460 మంది రైతులు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారని ఎన్‌సిఆర్‌బి వెల్లడించింది. కానీ 2022 సంవత్సరం రైతు ఆత్మహత్య వివరాలు ఇప్పటివరకు వెల్లడించలేదు. ప్రతిరోజు దాదాపుగా రెండువేల మంది వ్యవసాయరంగాన్ని వదిలిపెట్టి ఇతర రంగాలకు వలసపోతున్నారు. మిగతావారు కూడా ఇతర మార్గాలు లేక వ్యవసాయం కొనసాగిస్తున్నారు. ఇతర రంగాల్లో పనిచేసే వారందరూ వారి పిల్లలు అదే రంగంలో కొనసాగాలని కోరుకుంటారు. కానీ వ్యవసాయదారులు మాత్రం వారి పిల్లలు వ్యవసాయంలో కొనసాగవద్దని కోరుకుంటారు. రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల ముందు 'రైతే రాజు రైతు లేనిదే రాజ్యం లేదు' అని తూతూ మంత్రంగా ఆయా పార్టీలు వ్యవసాయ రంగ సమస్యలన్నీ మా ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తామని వారి వారి మేనిఫెస్టోలో పెడుతూ ఉపన్యాసాలు ఇస్తూ ఎన్నికల ముందు వాగ్దానాలు చేస్తూ తర్వాత మేనిఫెస్టోలోని అంశాలను, ఎన్నికల వాగ్దానాలను, ఉపన్యాసాలు మరిచి పార్టీ ప్రయోజనాలు, వ్యక్తిగత ప్రయోజనాలకు మాత్రమే ప్రాధాన్యతనిస్తూ రైతులను, రైతులకు ఇచ్చిన హామీలను మర్చిపోతుండడం సహజంగా మనకు ప్రతిసారి కనబడుతున్న దృశ్యం. దేశంలోగాని, రాష్ట్రంలో గాని ఇప్పటివరకు వ్యవసాయ విధానం లేకపోవడం చాలా బాధాకరం. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా అదేవిధంగా దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన స్వామినాథన్ కమిషన్ లాంటి కమిషన్ సిఫారసులు అమలు చేయకపోవడం దురదృష్టకరం. తెలంగాణ నూతన రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర సమితి ప్రస్తుతం (భారత రాష్ట్ర సమితి) వ్యవసాయ రంగంలో కొన్ని పథకాలు ప్రవేశపెట్టింది. ఉదాహరణకు రైతుబీమా, రైతుబంధు, 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పంట కొనుగోలు కేంద్రాలు, రైతు రుణమాఫీ లాంటి పథకాలు ప్రవేశపెట్టడంతో గతంలో కంటే తెలంగాణ వ్యవసాయ రంగంలో కొంత మార్పు వచ్చిన మాట వాస్తవం. పెట్టుబడి సహాయం కింద నేరుగా రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు చొప్పున నగదును అందిస్తున్న పథకం. దాదాపు సంవత్సరానికి 1500 కోట్ల రూపాయలు



సుమారు కోటి 40 లక్షల ఎకరాలకు రైతు బంధువు అందిస్తుంది. కానీ రైతుబంధుకు పరిమితి లేకపోవడంతో భూమి ఎంత ఉన్నా, సాగు చేసినా, చేయకున్నా ప్రభుత్వం రైతుబంధు ఇవ్వడంతో సంవత్సరానికి సుమారు 700 కోట్ల రూపాయలు సాగు చేయని భూములకు, ఆర్థికంగా అభివృద్ధి చెందిన పట్టాదారులకు ఇస్తున్నట్లు అంచనా. కేవలం 10 ఎకరాలలోపు సాగు చేసిన భూములకు మాత్రమే వర్తింపచేయాలి. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలలోపు పట్టా పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతుకు ఏ కారణం చేతనైనా చనిపోతే ఐదులక్షల రూపాయలు బీమా సంస్థలు చెల్లిస్తున్నాయి. కానీ తెలంగాణ జిల్లాలో చిన్నసన్నకారు రైతుల భూములు కుటుంబ పెద్ద అయినా తండ్రి లేదా తల్లి పేరు మీదనే భూముల పట్టాలు ఉంటాయి. వాళ్ల కొడుకులు వ్యవసాయం చేస్తూ అప్పుల బాధతో ఆత్మహత్యలు, వివిధ కారణాల చేత చనిపోయిన వీరికి బీమా వర్తించదు. కాబట్టి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకొని కుటుంబంలో అర్హులైన ప్రతి వ్యవసాయదారునికి రైతు బీమాను వర్తింపచేయాలి. బీమా వయస్సు 18 నుంచి 75 సంవత్సరాలకు పెంచాలి. బ్యాంకులలో వ్యవసాయ కోసం చేసిన పంట రుణాలను ప్రభుత్వాలు ఏకకాలంలో మాఫీ చేయకపోవడంతో చాలా మంది రైతులు డిఫాల్టర్‌గా మిగలడంతో ఇవాళ బ్యాంకులు రైతులకు రుణాలు ఇవ్వడానికి ససేమిరా అంటున్నాయి. ఏ ప్రభుత్వమైనా పంట రుణాలను ఏకకాలంలో మాఫీచేసి వడ్డీలేని రుణాలనుఇవ్వాలి. దేశవ్యాప్తంగా సుమారు 600 రకాల పంటలు పండిస్తున్నా కేవలం 22 రకాల పంటలకు మాత్రమే నామమాత్రంగా మద్దతు ధరను ప్రకటిస్తున్నాయి. ఈ మద్దతు ధరతో కనీసం పెట్టుబడులు కూడా రాకపోవడంతో అప్పులపాలై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంగతి మనం నిత్యం పత్రికలలో చూస్తూనే ఉన్నాం. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధరకు, రాష్ట్రప్రభుత్వంబోనస్ రూపంలో ఇచ్చే అవకాశం మన రాజ్యాంగం కల్పించింది. అన్ని పంటలకు మద్దతు ధరతోపాటు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు వెయ్యి రూపాయల చొప్పున బోనస్ రూపంలో ఇస్తే రైతులకు లాభం జరుగుతుంది. వాస్తవ సాగుదారులకు మాత్రమే ఇది వర్తిస్తుంది. ప్రతి వస్తువుకు బీమాపథకం ఉన్న మనదేశంలో ఎండనక, వాననక, కుటుంబం అంతా ఆరుగాలం కష్టపడి పండించిన పంట ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయినప్పుడు ఆ రైతును ఆదుకునే బీమా వ్యవస్థ లేకపోవడంతో రైతులు ప్రతి సంవత్సరం ఏదో ఒక రూపంలో పంట నష్టపోయిన ఒక నెలలోపు ఆ పంట నష్టాన్ని అంచనా వేసి రైతు యూనిట్‌గా నష్టపరిహారం చెల్లించే ఒక సమగ్రమైన వ్యవస్థను రూపొందించాలి. అలాగే రాష్ట్రవ్యాప్తంగా సుమారు20 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. వీరు వాస్తవ సాగుదారులు. వీరిని రైతులుగా గుర్తించి అన్ని రకాల ప్రభుత్వ స్కీములను వర్తింపచేయాలి. కౌలు రేటును నియంత్రించాలి. టిఆర్ఎస్ మాత్రం రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్రరైతులందరు తమ వైపే ఉన్నారని ధీమాతో ఉంది. కానీ రైతుబంధు దశలవారీగా 16వేల రూపాయలకు పెంచుతామని, రైతుబీమా తరహాలో అర్హులైన పేదలకు ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామని, గతంలో కొనసాగించిన పథకాలను యథావిధిగా కొనసాగిస్తామని వారి మేనిఫెస్టోలో ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ 10 ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉంది. ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని పట్టుదలతో రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని, రైతుభరోసా కిందయేడాదికి 15వేలరూపాయలు చెల్లిస్తామని అలాగే కౌలు రైతులకు కూడా ఈ భరోసా పథకాన్ని వర్తింపచేస్తామని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తామని, 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని, పంటల బీమా పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. బిజెపి పార్టీ మాత్రం ఇప్పటివరకు మేనిఫెస్టో విడుదల చేయలేదు. అన్ని రాజకీయ పార్టీలు ఎవరికి వారే మేమే అధికారంలోకి వస్తామంటూ రైతుల ఓట్లమీద భరోసాతోఉన్నాయి. రైతులకు అత్యధికంగా ఉపయోగపడే పథకాలు ఆ పథకాలను నెరవేర్చగలిగే పార్టీలకే ఓట్లువేస్తామని రాష్ట్రరైతాంగం ఆలోచనలో ఉన్నారు. రాష్ట్ర రైతాంగం ఏపార్టీకిపట్టం కట్టనుందో వేచిచూడాలి. ●

# లద్దాక్ ఎన్నికలు బిజెపిపై ప్రతికూల ప్రభావం?


డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

మొన్న జరిగిన 'లద్దాక్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్' ఎన్నికల్లో బిజెపి చిత్తుగా ఓడిపోయింది. నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి విజయదుందుభి మోగించింది. మొత్తం 30 స్థానాల్లో నాలుగు నామినేటెడ్ స్థానాలు పోగా మిగిలిన26 సీట్లలో బిజెపి కేవలం రెండుస్థానాలను మాత్రమే గెలుచుకోగలిగింది. మిగతా 22స్థానాలను కాంగ్రెస్ కూటమి గెలుచుకొని విజయబావుటా ఎగరవేసింది. ఇది రానున్న ఎన్నికలకు శుభసూచకం కానుందని విపక్షాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఇప్పటికే ఈప్రాంతంలో బిజెపికి ఒక యంపి కూడా ఉన్నారు. అయినా ఏ మాత్రం ఎన్నిక ఫలితాలపై ప్రభావం చూపించలేకపోవడం విచిత్రం. లేదా బిజెపిమాటలను స్థానికులు విశ్వసించలేదని అనుకోవచ్చా? బిజెపి ప్రభుత్వం 2019లో జమ్మూకాశ్మీర్‌కు ఉన్న ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసింది. ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా పార్లమెంటులో తనకున్న తిరుగులేని మెజార్టీతో బిజెపి విడదీసింది. ఇప్పటికే నాలుగేళ్లు గడిచిపోయింది. అయినా బిజెపి స్థానికప్రజల్లో విశ్వాసాన్ని పొందలేకపోయింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వెలువడిన ఫలితాలను బట్టి చూస్తే స్థానికులకు బిజెపిపై ఇంకా ఆగ్రహం చల్లారలేదని స్పష్టంగా అర్థమవుతుంది. కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాతే లద్దాక్‌లో అన్నిరంగాల్లో అభివృద్ధి చెందింది అని బిజెపి ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం కూడా చేసింది. కానీ స్థానిక ప్రజలు ఆర్టికల్ 370 రద్దుచేయడంతో తమకు న్యాయబద్ధంగా దక్కాల్సిన సహజ వనరులు, ఉద్యోగాల మీద తమహక్కులను అయిష్టంగా, బలవంతంగా వదులుకోవాల్సివచ్చిందని ఆవేదన చెందారు. ఇదే విషయాన్ని నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ కూటమి విస్తృతంగా ప్రచారం చేసింది కూడా. ప్రజలు ఈ వాదానికే ఎక్కువ విలువనిచ్చినట్లు ఫలితాలు వెల్లడిస్తున్నాయి. బిజెపి ఈ ఎన్నికల్లో గెలుపుకోసం అనేకమంది కేంద్రమంత్రులను ప్రచారంలోకి దించింది. గెలుపుకోసం అనేక వాగ్దానాలను చేసింది. కనీసం 10 స్థానాలైనా దక్కకపోతాయా అని బిజెపి అంచనా వేసింది. కానీ ఈ ఫలితాలు బిజెపిని తీవ్ర నిరాశకు గురిచేసింది. ఒకవేళ ఈ ఎన్నికల్లో బిజెపి గెలిచి ఉంటే ముస్లిం మెజార్టీ ఉన్న కార్గిల్ ప్రాంతంలోకి బిజెపి చొచ్చుకుని వచ్చి విజయ ఢంకా మోగించిన ఘనత దక్కించుకొనేది. ముస్లిం జనాభా అధికంగా ఉన్న కార్గిల్ ప్రాంతంతోపాటు బౌద్ధులు అధికంగాఉన్న ఇతరజిల్లాలతోకూడిన లద్దాఖ్‌లలో ఈ ఓటమి బిజెపికి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఇండియా కూటమి విజయం భవిష్యత్తు ఎన్నికలకు పునాదులు పడ్డట్టేనని విమర్శకులు భావిస్తున్నారు. ఈ ఎన్నికల కోసం దేశంలో వివిధ ప్రాంతాలలో బతకడానికి వలసపోయిన స్థానికులు సైతం తిరిగివచ్చి తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. తమ ప్రజాభీష్టాన్ని ఓట్లద్వారా స్పష్టంగా వ్యక్తంచేశారు. ఓటింగ్ 78 శాతం నమోదు కావడం స్థానికులు ఈ ఎన్నికలను ఎంత సవాల్‌గా తీసుకున్నారో అర్థమవుతుంది. ఇక్కడ జరిగిన ఓటింగ్ శాతం, అలాగే ఓటింగ్ సరళిని పరిశీలిస్తే ఈ ప్రాంతంలో ఎంతో కాలంగా స్థిరనివాసంగా ఉంటున్న ముస్లింలు, బౌద్ధులు, షియా మతస్తులు, సున్ని మతస్తులు ఎటువంటి జాతి విభేదాలు లేకుండా ఐక్యంగా తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజలు ఉమ్మడిగా ఒక్కటే బలంగా కోరుతున్నారు. తమభూములు స్థానికులకు మాత్రమే దక్కాలి. అలాగే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు స్థానికులకే దక్కాలి. తమదైన విలక్షణ సంస్కృతిని, పర్యావరణాన్ని పరిరక్షించాలి. అందుకు అవసరమైన రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో చెప్పినట్లుగా తమకు ప్రత్యేక ప్రతిపత్తిని ఇవ్వాలని గత నాలుగేళ్లుగా బౌద్ధులు, ముస్లింలు, కలిసి ఇక్కడ ఐక్యంగా ఉద్యమాలు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం వారి ఆకాంక్షలను పట్టించుకోవడం లేదు. తిరిగి తమను జమ్మూకాశ్మీర్‌లోకలపాలి. లద్దాకు పూర్తిస్థాయిలో రాష్ట్రహోదా కల్పించాలని వారు ఎడతెగకుండా ఉద్యమాలు చేస్తున్నారు. ఈ స్థానిక అవసరాలు, ఆకాంక్షలతోపాటు అనేక ఇతరఅంశాలు ఎన్నికల ముందు ఓటర్ల ప్రవర్తనా తీరులపై విభిన్నంగా పనిచేసిఉండవచ్చు. బిజెపి ఏలుబడిలో గతనాలుగేళ్లలో శాంతిభద్రతల పరిస్థితులలో పెద్దగా మార్పులు రాలేదని స్థానికులు అంటున్నారు. ఇటీవల జమ్మూకాశ్మీర్‌లో చోటుచేసుకున్న అతిపెద్ద ఉగ్రవాద చర్యలతో సహా అన్ని సంఘటనలు శాంతిభద్రతలు సజావుగా లేవని స్పష్టంగా చెబుతున్నాయి. ఈ ప్రాంతంలో ఉగ్రవాదుల చొరబాట్లు కూడా పూర్తిగా ఆగలేదు. ఇంటర్‌నెట్‌ను నెలల తరబడి నిలిపివేయడం, సైనికుల భారీ బందోబస్తుతో అడుగడుగునా కంచెల నిర్మాణాలతో పాక్షిక, దీర్ఘకాల కర్ఫ్యూలతో ఈ ప్రాంతంలో శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయని చెప్పలేం. దేశ, విదేశీ జర్నలిస్టులపై అనేక ఆంక్షలు ఇప్పటికే కొనసాగుతున్నాయి. సాధారణ పరిస్థితుల్లో స్థానిక ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా సంచరించగలిగే వాతావరణం, అవకాశాలు ఉన్నప్పుడు మాత్రమే శాంతి నెలకొనినట్లుగా భావించాలి. గత ఐదేళ్లుగా కేంద్రపాలనలో ఉన్న జమ్మూకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం లేదు. ఈ అంశంలో ఎప్పుడు ప్రధాన ఎన్నికల కమిషనర్ నిర్ణయం తీసుకుంటారో తెలియదు. ఇప్పటికే డీలిమిటేషన్ ప్రక్రియ ముగిసింది. రెండుసార్లు ఓటర్ల జాబితాలు సవరణలు చేసినప్పటికీ అసెంబ్లీని పునరుద్ధరించే విషయంలో కేంద్రం ఎందుకు జాప్యం చేస్తున్నదో అర్థం కావడం లేదు. ●

# విద్యావ్యవస్థను వెంటాడుతున్న నిధుల కొరత

డా.ముచ్చుకోట సురేష్ బాబు

విద్య అనేది దేశం అభివృద్ధిలో కీలకమైన అంశం. భారతదేశం వివిధ ఆర్థిక విధానాల ద్వారా దాని విద్యావ్యవస్థను మెరుగుపరచడానికి కృషిచేస్తోంది. భారత ప్రభుత్వం తన వార్షిక బడ్జెట్‌లో గణనీయమైన భాగాన్ని విద్యకు కేటాయిస్తుంది. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లలో ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్యకు సంబంధించిన కేటాయింపులు ఉన్నాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధ్యాయుల వేతనాలు, ఇతర విద్యా కార్యక్రమాలకు నిధుల కోసం ఈ కేటాయింపులు అవసరం. దేశంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 12,94,793 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా, రెండు తెలుగు రాష్ట్రాల్లో 1,18,128 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. భారతదేశం మొత్తం 9,30,531 మంది బడి బయట పిల్లలున్నారు. విద్యపై మొత్తం ప్రభుత్వ వ్యయం సరిపోదు. వనరుల నిబద్ధత కంటే చాలా వెనుకబడి ఉంది. విద్యాకమిషన్ సిఫార్సు తర్వాత కొన్ని విధాన పత్రాలలో విద్యపైమొత్తం ప్రభుత్వ వ్యయం జిడిపిలో ఆరుశాతం నిబంధనను పునరుద్ఘాటించారు. విద్యపై కేంద్ర బడ్జెట్‌లో ప్రస్తుతం శాతం 2.5, అలాగే విద్యపై జిడిపి శాతం 0.37కంటే తక్కువగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విద్యారంగానికి బడ్జెట్‌లో యేడాదికి కోత విధిస్తున్నాయి. ఆర్టీఈ సరిగా అమలు చేయకపోవడానికి ఇదే ప్రధాన కారణం. సర్వశిక్షా అభియాన్ అనేది నాణ్యమైన ప్రాథమిక విద్యకు సార్వత్రిక ప్రాప్యతను అందించడానికి ఉద్దేశించిన ఒక ప్రధాన కార్యక్రమం. పాఠశాలల నిర్మాణం, ఉపాధ్యాయుల నియామకంతోసహా ప్రాథమిక విద్యలో ఎస్ఎస్ఏ గణనీయమైన మెరుగుదలకు దారితీసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలునిధులు సమకూర్చి మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమం, పాఠశాల విద్యార్థులకు సక్రమంగా హాజరుకావడానికి పోషకాహారాన్ని మెరుగుపరచడానికి ఉచిత భోజనాన్ని అందిస్తుంది. మధ్యాహ్న భోజన పథకం డ్రాప్ అవుట్ రేట్లు తగ్గించడంలో, విద్యార్థుల ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ అనేది సెకండరీ విద్య నాణ్యత పెంపొందించడంపై దృష్టి సారించే కేంద్ర ప్రాయోజిత పథకం. ఇది మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధ్యాయ శిక్షణ, పాఠ్యాంశాల మెరుగుదల కోసం నిధులను అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర సహకారంతో కేంద్ర ప్రాయోజిత పథకం పాఠశాలల్లో మధ్యాహ్న భోజన జాతీయ కార్యక్రమం అమలు చేయబడుతోంది. సమగ్ర శిక్ష కింద మద్దతు పొందిన ప్రాథమిక తరగతుల్లో చదువుతున్న ప్రతి చిన్నారికి, ప్రతిపాఠశాల రోజు సూచించిన శక్తి ప్రోటీన్‌లతో కూడిన వేడిగా వండిన మధ్యాహ్న భోజనం అందించబడుతుంది.



1 నుంచి 8వ తరగతి వరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఉచితంగా ఆహారధాన్యాలను అందచేస్తుంది. వంటఖర్చు, వంటసిబ్బందికి గౌరవవేతనం చెల్లింపు, కేంద్రం, రాష్ట్రాలు 60:40 నిష్పత్తిలో పంచుకుంటాయి. డిఈవోలు, ఎంఈవోలు, హెచ్‌ఎంలు రేషన్ పంపిణీకి సంబంధించిన సమయపాలన, అర్హతలను నిర్ధారించడానికి ఉన్న మార్గదర్శకాలను పాటించలేదని కాగ్ రిపోర్టు చెబుతుంది. ఇది మహమ్మారి కాలంలో అర్హులైన విద్యార్థులందరికీ పొడి రేషన్ సరఫరా, పంపిణీలో జాప్యానికి దారితీసింది. సరఫరా చేయబడిన పొడి రేషన్ నాణ్యతను నిర్ధారించానికి నాణ్యత నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేయబడలేదు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో పిల్లలకు అవసరమైన పౌష్టికాహారాన్ని ఆలస్యం చేసింది. విద్యావ్యవస్థ అంతటా ఖాళీలు ఉన్నాయి. సామర్థ్యం, ప్రేరణ కలిగిన అధ్యాపకులు లేకుండా ఉపాధ్యాయ విద్య శిక్షణ మెరుగుపడుతుందని ఆశించలేం. నిర్ణయాధికారాన్ని, వికేంద్రీకరించడానికి నిధుల పంపిణీ, నిజమైన నిర్ణయాధికారం అవసరమని ప్రపంచ బ్యాంకు విస్మరించింది. ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీని అధికంగా ఉపయోగించడం, సాంకేతి కత పాలనసవాళ్లను పరిష్కరించలేదు. కానీ అది వాటిని దాట వేసింది. ప్రామాణిక మదింపుల ద్వారా కొలతపై అతిగా ఆధార పడటం, సమయం వనరులను వృధా చేసే ప్రామాణిక అంచనాల కోసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని పరీక్షించడానికి ప్రోగ్రామ్ డబ్బును ఖర్చు చేస్తుంది. యూజిసి, ఎఐసిటిఐతోసహా వివిధ కార్యక్రమాల ద్వారా భారత ప్రభుత్వం ఉన్నత విద్యకు మద్దతు ఇస్తుంది. స్కాలర్‌షిప్ లు, గ్రాంట్లు, పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమాలు వివిధ ఉద్యోగ వర్గాల కోసం వ్యక్తులకు శిక్షణ అవగాహన కల్పించడానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తాయి. భారత దేశంలో ఆర్థిక విధానాలలో విద్య ప్రైవేట్‌రంగ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం కూడా ఉంటుంది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వాములు విద్యలో మౌలిక సదుపాయాలు, సామర్థ్యాన్ని పెంచడానికి ఉపయోగించబడతాయి. ఎస్సీ, ఎస్టీ, ఓబిసి వారితోసహా ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యాల విద్యార్థులకు మద్దతుగా ప్రభుత్వం వివిధ స్కాలర్‌షిప్‌లు ఆర్థిక సహాయ కార్యక్రమాలను అందిస్తుంది. పాఠశాలలు, కళాశాలలకు ల్యాప్‌టాప్ లు, టాబ్లెట్‌లు, ఇంటర్నెట్ కనెక్టివిటీని అందించడం వంటి సాంకేతిక మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టడంద్వారా ప్రభుత్వం డిజిటల్ విద్యను ప్రోత్సహించింది. విద్యారం గంలో పరిశోధన, అభివృద్ధిలో పెట్టుబడి కూడా ఆర్థికవిధానంలో ఒకభాగం. పరిశోధన ప్రాజెక్టులు, ఆవిష్కరణలు, కొత్త విద్యాసాంకేతికతల అభివృద్ధికోసం నిధులు కేటాయించబడతాయి. పరిశోధన, అభివృద్ధి కోసం స్పష్టమైన జాతీయ దృష్టి ఏర్పర్చుకోవడం, స్థిరమైన నిధులు, విధానాలు మద్దతుతో భారత దేశం వివిధ రంగాల్లో పురోగతి సాధించడంలో సహాయపడుతుంది. జిడిపిలో 2.7శాతం ఖర్చుచేస్తున్న యూఎస్‌తో పోలిస్తే భారత దేశం పరిశోధనపై ప్రభుత్వవ్యయం జిడిపిలో చాలా 0.9శాతం తక్కువ. అత్యాధునిక పరిశోధనా ఫలితాల్లో భారతదేశం చాలా వెనుకబడి ఉండడంలో ఆశ్చర్యం లేదు. ●

18-10Pg5:Layout 1 1/1/02 6:25 AM Page 1





## పరువునష్టం కేసులో బాంబే హైకోర్టును ఆశ్రయించిన రాహుల్‌గాంధీ

**ముంబయి, అక్టోబరు 17:** ప్రముఖ సామాజికవేత్త, సీనియర్ పాత్రికేయురాలు గౌరీలంకేష్ హత్యకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంస్థకు సంబంధం ఉందంటూ చేసిన వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ బాంబే హైకోర్టు తలుపు తట్టారు. గౌరీలంకేష్ హత్య నేపథ్యంలో 2017లో తనపై దాఖలైన పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ వేశారు. ఈ మేరకు 2019లో భోవండి మెజిస్ట్రేట్ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. సిపిఐ కార్యదర్శి సీతారాం ఏచూరితోపాటు తనను తప్పుగా ఈ కేసులో నిందితుడిగా చేర్చారని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. కాగా గౌరీలంకేష్ హత్య తర్వాత సీతారాం ఏచూరి వేరే వేరే సమయంలో ప్రకటన చేశారని విషయాన్ని ప్రస్తావించారు. కాగా, గౌరీలంకేష్ 2017 సెప్టెంబర్ 5న బెంగళూరులోని తన ఇంటి ముందే దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. మతసరమైన విమర్శలు చేస్తున్నారనే భావనతో గౌరీలంకేష్‌ను హిందూ అతివాద భావజాలం ఉన్న కొందరు కాల్చి చంపారు. ఈ హత్యలు జరిగిన 24 గంటల్లోనే రాహుల్ పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ భావజాలానికి వ్యతిరేకంగా మాట్లాడే వారెవరిపై ఒత్తిడి చేస్తారని దాడులు జరిపి చంపేస్తారని ఆరోపించారు. మరోవైపు ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న వ్యక్తులే జర్నలిస్టును హత్య చేశారని ఏచూరి ఆరోపించారు. గౌరీ లంకేష్ హత్యను బిజెపి, ఆర్ఎస్ఎస్ భావజాలంతో ముడిపెట్టారని ఆరోపిస్తూ ఆర్ఎస్ఎస్ కార్యకర్త, న్యాయవాది ధృతిమాన్ జోషి రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, సీతారాం ఏచూరిపై ఐపిసి సెక్షన్ 499, 500 ప్రకారం ఫిర్యాదు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి ప్రకటనలు చేయడం ద్వారా ప్రజల దృష్టిలో ఆర్ఎస్ఎస్ పరువును తగ్గించడమే అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా 2019 ఫిబ్రవరి 18న మజ్‌గావ్ జిల్లా కోర్టు గాంధీతోపాటు ఏచూరికి సమన్లు జారీ చేసింది. వీరిద్దరూ 2019 జులై 4న కోర్టుకు హాజరై బెయిల్ కోసం ప్రయత్నించారు. మరుసటి రోజే సీతారాం ఏచూరి వేర్వేరు ప్రదేశాలు, సమయాల్లో చేసిన వ్యాఖ్యలను బెయిలు, దీనిపై ఉమ్మడి విచారణ జరగడం సరికాదని అన్నారు. తనపై నమోదైన ఫిర్యాదును కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. అయితే నవంబర్ 23, 2019న మెజిస్ట్రేట్ రాహుల్, ఏచూరి పిటిషన్లను తోసిపుచ్చింది. వ్యక్తులు వేరైనా చేసిన ప్రకటనలు ఒకటేనని, నిందితుల ఉద్దేశం ఆర్ఎస్ఎస్‌ను కించపరచడమేనని కోర్టు పేర్కొంది. ఈ తీర్పును సవాల్ చేస్తూనే నేడు కాంగ్రెస్ నేత బాంబే హైకోర్టును ఆశ్రయించారు.

## శివకాశిలో భారీ పేలుళ్లు.. 10 మంది మృత్యువాత

**చెన్నై, అక్టోబరు 17:** విరుదునగర్ జిల్లా శివకాశీలోని రెండు బాణాసంచా తయారీ కేంద్రాల్లో వరుస భారీ పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా, 9 మంది పరిస్థితి విషమంగా ఉంది. గ్రామ శివార్లలో ఉన్న ఒక బాణాసంచా తయారీకేంద్రం, దానికి ఆనుకుని ఉన్న బాణాసంచా విక్రయ కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం ఈ అగ్నిప్రమాదం జరిగింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శివకాశీ సమీపంలోని రెంగపాలయంలో ఒక బాణాసంచా తయారీ కేంద్రం నడుస్తోంది. ఆ కేంద్రానికి ముందువైపు ఉన్న షాపులో బాణాసంచా అమ్మకాలు జరుతారు. దీపావళి పండుగ దగ్గర పడుతుండడంతో భారతీ బాణాసంచాను నిల్వ చేశారు. మంగళవారం మధ్యాహ్నం ఆ షాపులో బాణాసంచా కొనుగోలు చేసిన కొందరు ఆ షాపు ముందు వాటిని కాల్చడంతో ఒక క్రాకర్ మండుతూ ఆ షాపులోకి దూసుకెళ్లింది. దీంతో మంటలు వ్యాపించి బారీ పేలుళ్లు సంభవించాయి.



## 2040 నాటికి చంద్రుడిపైకి తొలి భారతీయుడు

## శాస్త్రవేత్తలకు మోడీ సూచన

**న్యూఢిల్లీ, అక్టోబర్ 17 :** మరో 17 ఏళ్లలో ఓ భారతీయుడు చంద్రుడిపై కాలుమోపేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని ప్రధాని మోడీ శాస్త్రవేత్తలకు సూచించారు. ఇక సొంతంగా భారత అంతరిక్ష కేంద్రాన్ని కూడా నిర్దేశించుకోవాలన్నారు. ప్రతిష్ఠాత్మక లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశ శాస్త్రవేత్తలను సూచించారు. మరో పదేళ్లలో భారత్ అంతరిక్ష కేంద్రం ఏర్పాటు, 2023 నాటికి చంద్రుడి తొలి భారతీయుడు అడుగు పెట్టాలన్న లక్ష్యం పెట్టుకోవాలని ప్రధాని దిశానిర్దేశం చేశారు. గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా మొట్టమొదటి వెహికల్ డెవలప్‌మెంట్ ఫ్లైట్(టీవీ-డీ1) క్రూ ఎస్కేప్ సిస్టమ్‌ను అక్టోబరు 21న పరీక్షించనున్నారు. ఆ కార్యక్రమ సన్నద్ధత, ప్రయోగ ఏర్పాట్లపై ప్రధాని మోడీ నేతృత్వంలో మంగళవారం ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భవిష్యత్ అంతరిక్ష పరిశోధనా ప్రయోగాల దిశగా శాస్త్రవేత్తలు కృషి చేయాలన్నారు.



' చంద్రయాన్-3, ఆదిత్య-ఎల్1 విజయాలు అందించిన ఉత్సాహంతో భారత్ అంతరిక్ష కేంద్రం ఏర్పాట, 2024 నాటికి చంద్రుడిపైకి తొలి భారతీయుడిని పంపిచే విధంగా ప్రయోగాలు చేపట్టాల్లి అని మోడీ శాస్త్రవేత్తలకు సూచించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. 2025 నాటికి గగయాన్‌లో మిషన్‌ను ప్రయోగించేందుకు జరుగుతున్నాయి. ఇందుకోసం 20 ప్రధాన పరీక్షలను నిర్వహించనున్నారు. మొట్టమొదటి క్రూ ఎస్కేప్ సిస్టమ్ పరీక్షను అక్టోబరు 21న చేపట్టనున్నారు. పరీక్షలో భాగంగా మాడ్యూల్‌ను అంతరిక్షంలోకి పంపడం, దానిని సముద్రంలో పడేలా చేయడం అనంతరం మాడ్యూల్‌ను స్వాధీనం చేసుకుని పునర్వినియోగానికి సిద్ధం చేయడం వంటివి చేపట్టనున్నారు.నౌకదళం ఇప్పటికే మాడ్యూల్‌ను తిరిగి పొందేందుకు అవసరమైన మాక్ ఆపరేషన్లను చేపట్టంది. అంతరిక్షంలో వ్యోమనౌక సమస్యను ఎదుర్కొంటూసిబ్బందిని తిరిగి భూమికి తీసుకురావడంలో ఈ టెస్టు సాయపడనుంది. ఈ గగన్‌యాన్ మిషన్ విజయవంతమైతే.. భారత్ చేపట్టే మొదటి మానవసహిత అంతరిక్షయాత్ర ఇదే కానుంది. ఈ మిషన్‌తో ముగ్గురు వ్యోమగాములను అంతరిక్షంలో పంపి .. ఏడు రోజుల తర్వాత వారిని తిరిగి భూమికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో భారత్ తొలి వ్యోమగామి రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లినప్పటికీ రష్యాలోని రాకెట్ లాంచింగ్ సెంటర్ నుంచి ఆయన వెళ్లడం గమనార్హం.

## స్వలింగ జంటలపై వివక్ష వద్దు: సుప్రీం

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** స్వలింగ సంపర్కుల వివాహాల చట్టబద్ధత విషయంలో దాఖలైన పిటిషన్లపై దేశ సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం తీర్పు వెలువరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్



నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం, ఈ పిటిషన్లపై నాలుగు వేర్వేరు తీర్పులు ఇచ్చింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. స్వలింగ సంపర్కం అనేది కేవలం పట్టణాలు లేదా సమాజంలో ఉన్నత వర్గాలకు మాత్రమే పరిమితమైనదే అభిప్రాయాన్ని వీడాలని కోర్టు తెలిపింది. లైంగిక ధోరణి ఆధారంగా వ్యక్తుల పట్ల వివక్ష చూపకూడదని న్యాయస్థానం ఈ సందర్భంగా అభిప్రాయపడింది. ఈ కేసులో మొత్తం నాలుగు తీర్పులను ఇవ్వనున్నట్లు దేశ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తెలిపారు. కోర్టులు చట్టాలను రూపొందించవని, కానీ వాటిని అర్థం చేసుకుని అమలు చేస్తాయని సిజెఐ చెప్పారు. ఇక వివాహ వ్యవస్థ అనేది ' స్థిరమైనదని, దాన్ని మార్చలేమని' అనుకోవడం సరికాదన్నారు. స్వలింగ సంపర్కుల కోసం ప్రత్యేక వివాహ చట్టాన్ని తీసుకురాకపోతే, మనం మళ్లీ స్వాతంత్ర్యానికి పూర్వపు స్థితికి వెళ్లినట్లేనని అన్నారు. అయితే ప్రత్యేక వివాహ చట్టం అవసరమా లేదా అనేది పార్లమెంట్ నిర్ణయిస్తుందని, దీని చట్టపరిధిలోకి కోర్టు వెళ్లాలనుకోవట్లేదని చెప్పారు. లైంగిక ధోరణి కారణంగా ఆ వ్యక్తులు బంధంలోకి వెళ్లే హక్కును నియంత్రించకూడదని కోర్టు ఈ సందర్భంగా అభిప్రాయపడింది. ఇలాంటి బంధాలపై వివక్ష చూపకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సూచించింది. ఇక వివాహేతర జంటలతో పాటు స్వలింగ జంటలు కూడా బిడ్డలను దత్తత తీసుకోవచ్చని సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. భిన్న లింగాల జంటలే మంచి తల్లిదండ్రులుగా ఉంటారని చట్టం భావించట్లేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్లపై ఇంకా తుది తీర్పు వెలువడలేదు. ప్రస్తుతం రాజ్యాంగ ధర్మాసనంలోని మిగిలిన న్యాయమూర్తులు తమ తీర్పులను వెల్లడిస్తున్నారు. ఈ అంశంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం 10 రోజులు పాటు సుదీర్ఘ విచారణ చేపట్టి, మే 11న తన తీర్పును రిజర్వ్ చేసింది.

# హెజ్‌బుల్లా లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడులు

## హమాస్‌కు మద్దతు ఇవ్వడంతో లెబనాన్‌పై విరుచుకుపడుతున్న సైనం

**జెరూసలెం, అక్టోబరు 17:** లెబనాన్‌లోని హెజ్‌బోల్లాకు చెందిన కీలక లక్ష్యాలపై ఇజ్రాయెల్ వైమానిక దళం మంగళవారం దాడులు చేపట్టింది. ఈ విషయాన్ని ఐడిఎఫ్ ఎక్స్ ఖాతాలో కూడా ధ్రువీకరించింది. లెబనాన్ నుంచి గత కొన్నాళ్లుగా తరచూ దాడులు జరుగుతుండడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. లెబనాన్‌లో హెజ్‌బోల్లా, రాజకీయ, సైనిక, సామాజిక కార్యక్రమాల్లో చాలా బలంగా ఉంది. ఇప్పటికే ఇజ్రాయెల్‌లోని అమాయక ప్రజలపై దాడి చేసిన హమాస్‌కు ఇది మద్దతు ప్రకటించింది. కొన్నాళ్లుగా ఇజ్రాయెల్ సైనిక పోస్టులపై, ట్యాంక్‌లపై దాడులకు పాల్పడుతోంది. హమాస్ సైనిక లక్ష్యాలపై తమ దాడులు జరిగినట్లు ఇజ్రాయెల్ వాయుసేన ట్వీట్ చేసింది. దీంతోపాటు సరిహద్దుల్లో హెజ్‌బొల్లా చేపట్టిన శతఘ్ని దాడులను ఇజ్రాయెల్ బలగాలు తిప్పికొడుతున్నారు. మరోవైపు హమాస్‌పై కూడా ఇజ్రాయెల్ ఎడతెగని విధంగా దాడులు చేస్తోంది. సోమవారం రాత్రి గాజా పట్టీలోని 200 హమాస్ స్థావరాలను లక్ష్యంగా చేసుకొంది. ఈ దాడుల్లో హమాస్ హెడ్‌క్వార్టర్, ఆ సంస్థ ఉపయోగించే బ్యాంకు ఉన్నాయి. తమ నౌకాదళం కూడా హమాస్‌పై దాడులు మొదలుపెట్టిందని ఇజ్రాయెల్ వెల్లడించింది. ముఖ్యంగా హమాస్ కమాండ్ సెంటర్, ఆయుధాగారాలను లక్ష్యంగా చేసుకొందని పేర్కొంది. ఈ దాడుల్లో హమాస్ సురా కౌన్సిల్ అధిపతి ఒసామా మజిని మరణించినట్లు ఐడిఎఫ్ పేర్కొంది.



### 'నన్ను విడిపించండి ప్లీజ్' హమాస్ చెరలో బందీ వీడియో బయటకు!

హమాస్ చెరలో బందీగా ఉన్న ఇజ్రాయెల్, ఇతర దేశాల పౌరులకు సంబంధించి ఓ వీడియో బయటికొచ్చింది. అందులో ఓ మహిళ చేతికి తీవ్రగాయంతో బాధపడుతూ కనిపించింది. ప్రస్తుతానికి తాను బాగానే ఉన్నానని చెప్పిన ఆ యువతి, వీలైనంత త్వరగా తనను ఇక్కడి నుంచి విడిపించాలని ఇజ్రాయెల్ ప్రభుత్వాన్ని వేడుకుంది. ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచేందుకు హమాస్ మిలిటరీ విభాగమైన ఇజ్ అద్-దిన్ అల్-కస్సామ్ బ్రిగేడ్స్ ఈ వీడియోను టెలిగ్రామ్‌లో విడుదల చేసింది. అందులో 21యేళ్ల ఫ్రాన్స్-ఇజ్రాయెల్ మహిళ మియా షెమ్ చేతికి సర్జరీ జరగ్గా, ఓ వ్యక్తి ఆమెకు కట్టు కడుతున్నారు. ఆ తర్వాత మియా మాట్లాడింది.' నా పేరు మియా. మాది గాజా సరిహద్దులోని షోహమ్ అనే ప్రాంతం. ప్రస్తుతం నేను గాజాలో ఉన్నాను. ఆ రోజు నేను రీమ్ కిబుట్జ్‌లో జరిగిన సూపర్‌నోవా మ్యూజిక్ పార్టీకి వెళ్లా. నా చేతికి తీవ్ర గాయమైంది. గాజాలో నాకు మూడు గంటల పాటు సర్జరీ జరిగింది. వాళ్లు నన్ను బాగానే చూసుకుంటున్నారు. మందులు ఇస్తున్నారు. నేను అడుగుతున్నది ఒక్కటే, వీలైనంత త్వరగా నన్ను ఇక్కడి నుంచి విడిపించండి. మా అమ్మనాన్నల దగ్గరకు తీసుకెళ్లండి' అని మియా ఆ వీడియోలో అభ్యర్థించింది. అయితే ఆమె ఎలా గాయపడిందో మాత్రం మియా ఆ వీడియోలో వివరించకపోవడం విశేషం. ఈ వీడియోను హమాస్ మిలిటెంట్లు తమ సొంత టెలిగ్రామ్‌లో విడుదల చేయగా, ఆ తర్వాత ఆ సంస్థ మద్దతుదారులు కొందరు ఇతర సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. దీంతో ఈ వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇదిలా ఉండగా, మియా కిడ్నాప్‌ను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ కూడా ధ్రువీకరించింది. మియా కుటుంబాన్ని సంప్రదించి, ఆమె హమాస్ చెరలో ఉన్నట్లు చెప్పామని తెలిపింది. ' తమను తాము మానవత్వం ఉన్న మనుషులుగా చిత్రీకరించుకునేందుకే హమాస్ ఈ వీడియోను విడుదల చేసింది. కానీ అది ఓ భయంకరమైన ఉగ్రవాద సంస్థ. అనేక మంది పసిబిడ్డలు, చిన్నారులు, మహిళలు, వృద్ధులను అపహరించారు. పలువురిని హత్య చేశారు. మియాతో పాటు హమాస్ చెరలో బందీలుగా ఉన్న వారందరినీ విడిపించేందుకు మేం అన్ని విధాలా ప్రయత్నిస్తున్నాం' అని ఐడిఎఫ్ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చింది. కాగా ఇటీవల బందీల పిల్లలను ఆడిస్తున్న వీడియోను కూడా హమాస్ విడుదల చేసిన విషయం విదితమే. ఇజ్రాయెల్ పౌరులపై హమాస్ మిలిటెంట్లు పాల్పడిన మారణహోమంతో వారిపై వ్యతిరేకత పెరుగుతున్న వేళ, ఈ వీడియోలు బయటకు రావడం చర్చనీయాంశంగా మారుతోంది. ఇదిలా ఉండగా, హమాస్ చెరలో దాదాపు 200 మంది బందీలుగా ఉన్నట్లు ఐడిఎఫ్ ఇటీవల అధికారికంగా ప్రకటించింది. హమాస్ నెట్‌వర్క్‌ను ఛేదించి, బందీలను విడిపించేందుకు గాజాలో గ్రౌండ్ ఆపరేషన్‌కు సిద్ధమైంది.

### ఇజ్రాయెల్‌పై దాడిలో నిఘా వైఫల్యానికి మాదే బాధ్యత: షిన్‌బెట్ ప్రకటన!

అక్టోబరు 7వ తేదీన హమాస్ జరిపిన పాశవిక దాడుల్లో నిఘా వైఫల్యానికి పూర్తి బాధ్యత తమదేనని ఇజ్రాయెల్ అంతర్గత భద్రతా సంస్థ షిన్‌బెట్ అంగీక రించింది. ఈ దాడుల్లో 1,300 మంది ఇజ్రాయెల్ వాసులు సహా విదేశీయులు కూడా ప్రాణాలు కోల్పో యారు. షిన్‌బెట్ అధిపతి బార్ తొలిసారిగా ఈ దాడులపై స్పందించారు. ఈ మెరుపు దాడిపై ముందస్తు హెచ్చరికలు జారీ చేయడంలో తాము విఫలమయ్యా మని పేర్కొన్నారు.' చాలా చర్యలు తీసుకొన్నప్పటికీ అక్టోబరు 7వ తేదీ దాడిని ముందుగానే గ్రహించ లేకపోయాం. ఈ నేపథ్యంలో సంస్థ అధ్యక్షుడిగా ఈ వైఫల్యానికి పూర్తి బాధ్యత నాది' అని బార్ వెల్లడిం చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం దీనిపై దర్యాప్తు చురుగ్గా జరుగుతోంది. ఈ దాడులు జరిగిన మర్నాడే తాము ఐడిఎఫ్‌తో సమన్వయం చేసు కోవడానికి వీలుగా ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని బార్ పేర్కొన్నారు. అపహరణకు గురైనయ వారిని గురినతంచి రక్షించేందుకు వీలుగా దీనిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దేశ దక్షిణ భాగంలో తమ సభ్యులు ఉగ్రవాదులతో ధైర్యంగా పోరాడారని చెప్పారు. ఈ క్రమంలో పదిమంది సభ్యులను కూడా కోల్పోయామన్నారు. అంతేకాకుండా పట్టుబడిన హమాస్ సభ్యుల నుంచి కీలక సమాచారం రాబట్టినట్లు వెల్లడించారు. తాము యుద్ధంలో ఉన్నామని, కేవలం పరిస్థితి మార్పు వల్ల ఒక నిర్ణయంతోనే యుద్ధం ముగుస్తుందని చెప్పారు. దీనికి ఎటువంటి కాలవ్యవధి లేదన్నారు.





### హమాస్ దాడుల్లో కూతురు మాయం అమెరికా వ్యాపారి కన్నీటి గాథ

ఇజ్రాయెల్‌లో నోవా వేడుకపై హమాషన పాశవిక దాడి ఎందరో జీవితాలోలన చీకట్లు నింపింది.అయినవారిని పోగొట్టుకున్న బంధువుల ఆర్తనాదాలు ఆకాశాన్నంటుతున్నాయి. తమవారు ఎమయ్యారో..? చనిపోతే మృతదేహాలు ఎక్కడున్నాయో..? తెలియక ఆయోమయం కన్నీరు పెడుతున్నారు. ఈ క్రమంలో కూతురుని పోగొట్టుకున్న ఓ ఆమెరికా వ్యాపారి 'ధీనగాథ సదరు పాఠకుల హృదయాలను కలిచి వేస్తోంది. వాల్డ్‌మాన్ ఇజ్రాయెల్ ఆధారిత ఆమెరికా వ్యాపారి. కంప్యూటర్ నెట్‌వర్క్ బహుళజాతి సరఫరా సంస్థ మెల్లనాక్స్ వ్యవయస్థాపకుడు వాల్డ్‌మెన్. ఆయన కూతురు డేనియల్(24), ఆమె ప్రియుడు నోమ్‌షాయ్‌తో కలసి అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌లో జరిగిన నోవా వేడుకకు హాజరైంది. ఈ క్రమంలోనే హమాస్ దళాలు దాడులు జరిపాయి.తన కూతురు హమాస్ దళాలు బందీగా పట్టుకెళ్లి ఉంటాయని భావించిన వాల్డ్‌మెస్.. చనిపోయినవారి జాబితాలో తన కూతురు కూడా ఉందని తెలుసుకుని కుంగిపోయారు. తన వద్ద ఉన్న ఆపిల్ వాచ్‌తో కూతురు ఫోన్ ట్రాక్ చేయగా.. అక్టోబర్11న దిగ్భ్రాంతికర విషయాలు దర్శనమిచ్చాయి. అక్కడ తన కూతురు, ఆమె ప్రియున్ని హమాస్ దళాలు చంపినతీరు అతి క్రూరంగా ఉందని ఆయన వెల్లడించారు. కనీసం ఐదుగురు ఉగ్రవాదులుతన కూతురు ఉన్న కారును చుట్టు ముట్టి దాడి చేశారని వెల్లడించారు. కారులో తప్పించుకునే ప్రయత్నంలో ఈ దాడి జరిగిందని వెల్లడించారు. డేనియల్, ఆమె ప్రియుడు నోమ్ షాయ్ త్వరలో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారని కన్నీరు పెట్టుకున్నారు. ఇటీవలే ఇద్దరూ తమ కుక్కతో కలసి కొత్త ఫ్లాట్‌లోకి మారారని చెప్పారు. హమాస్ దాడులను ఖండించిన ఆయన.. డేనియల్, నోమ్ షాయ్‌కి ఒకే దగ్గర అంత్యక్రియలు జరిగినట్లు తెలిపారు.

### శరణు కోరుతున్న వేళ.. దక్షిణ గాజాలో భారీ షెల్లింగ్!

ఖాన్ యూనిస్‌తోపాటు రఫా పట్టణాలకు లక్షల సంఖ్యలో గాజా పౌరులు చేరుకున్న సమయంలో ఈ రెండు పట్టణాలపై ఇజ్రాయోల్ సైన్యం భారీ షెల్లింగ్ జరిపినట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు. గాజాపై ఇజ్రాయెల్ దాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. ఉత్తర గాజాలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాన్నా ఇజ్రాయెల్ బలగాల హెచ్చరికలతో దక్షిణ ప్రాంతంతో పాటు పొరుగు దేశాల శరణుకోరుతూ వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఖాన్ యూనిస్‌తోపాటు రఫా పట్టణాలకు లక్షల సంఖ్యలో గాజాపౌరులు చేరుకున్నారు. ఇదే సమయంలో ఈ రెండు పట్టణాలపై భారీ దాడులు జరిగినట్లు స్థానిక అధికారులు పెర్కొన్నారు. ఇపనపటి వరకు 49 మంది ప్రాణాలు కోల్పోయినట్లు వార్తలు వస్తున్నప్పటికీ కచ్చితమైన సమాచారం తెలియరాలేదు. ఖాన్ యూనిస్‌తోటు రఫా పశ్చిమప్రాంతంపై ఇజ్రాయెల్ సైన్యం భారీస్థాయిలో దాడులు జరిపినట్లు గాజా అంతర్గత వ్యవహారాల శాఖ వెల్లడించింది. రాత్రి జరిపిన ఈ దాడుల్లో 49 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. దీంతో నేక భవనాలు నేలమట్టమ య్యాయని.. వాటికింద చిక్కుకుపోయిన వారిని రక్షించే చర్యలు జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. గాజా నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తోన్న లక్షల మంది నిస్సహాయులు రఫా సరిహద్దుకు చేరుకుంటున్న సమయంలో ఈ పరిణామం చోటు చేసుకుంది.

## ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థులు రాహుల్‌గాంధీ, ఖర్గే: శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రధానిగా ఎవరిని ఎంపిక చేస్తారన్న దానిపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే లేదా, ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీని నామినేట్ చేసే అవకాశం ఉందని భావిస్తున్నట్లు చెప్పారు. కేంద్రంలోని అధికార ఎన్డీఎ కూటమికి వ్యతిరేకంగా దేశంలోని 28 ప్రతిపక్ష పార్టీలు కూటమిగా ఏర్పడి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఆయా పార్టీలన్నీ ఇండియా పేరుతో కూటమిని ఏర్పాటు చేశాయి. ఇందులో కాంగ్రెస్‌తో పాటుజనతాదళ్, ఆర్జేడీ, టిఎంసి, ఎన్సీపి, ఎస్పీ సహా పలు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే, సర్కార్‌ను ఎలాగైనా గద్దె దించాలని కంకణం కట్టుకున్నాయి. ఈ నేపథ్యంలోనే వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీయేని మట్టికరిపించి కేంద్రంలో విపక్షాల కూటమి ఇండియా అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని శశిథరూర్ అన్నారు. 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక పార్టీ కాతు. అందుకని ఫలితం వెలువడిన తర్వాత కూటమిలోని అన్ని పార్టీల నాయకులు కలిసి ఒకరిని ఎంపిక చేసుకోవాలి. ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థిగా కూటమిలోని అన్ని పార్టీలకు ఆమోదయోగ్యమైన అభ్యర్థిని ఎంపిక చేయాల్సి ఉంటుంది. కాబట్టి కాంగ్రెస్ అధిష్టానం మల్లిఖార్జునఖర్గే లేదా, రాహుల్ గాంధీలో ఎవరో ఒకరిని ప్రధాని అభ్యర్థిగా ఎంపిక చేస్తుందని నేను భావిస్తున్నాను అని థరూర్ వివరించారు. ఇక ప్రధానిగా ఖర్గేకి అవకాశం ఇస్తే దేశానికి తొలి దళిత ప్రధానిగా ఆయన రికార్డు సృష్టిస్తారని అన్నారు. ఖర్గే వైపు మొగ్గుచూపడానికి ఇది ప్రధాన కారణంగా నిలుస్తుందని చెప్పారు. అయితే, కాంగ్రెస్ పార్టీ కుటుంబ పార్టీ కావడంతో రాహుల్ గాంధీని ప్రధానిని చేసే అవకాశం లేకపోలేదని శశథరూర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.



## పాలస్తీనా ప్రజలకు జీవనాధారంగా మారిన రఫా బార్డర్ క్రాసింగ్

**టెల్అవీవ్, అక్టోబరు 17:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఈ నెల 7న మొదలైన భీకర యుద్ధం ఇంకా కొనసాగుతూనే ఉంది. హమాస్ మెరుపు దాడులు చేయడంతోపాటు తమ దేశ పౌరులను అపహరించడంతో.. ఇజ్రాయెల్ ప్రతీకారం తీర్చుకుంటోంది. హమాస్‌ను నామరూపాల్లేకుండా తుడిచిపెట్టేయాలన్న లక్ష్యంతో ఇజ్రాయెల్ సైన్యం ముందుకు దూసుకెళ్తోంది. గాజాస్ట్రిప్‌లో దూరి మరీ తలదాచుకున్న హమాస్ ఉగ్రవాదులను, వారి రహస్య స్థావరాలను ఖతం చేస్తోంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా.. గాజాస్ట్రిప్‌లో ఎన్నో ఆంక్షలు విధించింది. ఇంధన, ఆహార, విద్యుత్ సరఫరాలపై పూర్తిగా నిషేధం విధించింది. అంతేకాదు.. మానవతా సహాయం అందించేందుకు కూడా ఇజ్రాయెల్ నిరాకరించింది. దీంతో.. సామాన్యులు గాజాస్ట్రిప్ నుంచి సురక్షితంగా బయటపడేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఇలాంటి సంక్షోభ సమయంలో.. పాలస్తీనా ప్రజలకు 'రఫా సరిహద్దు క్రాసింగ్' ఒక జీవనాధారంగా మారింది. సరిహద్దు దాటి ఈజిప్టులో ప్రవేశించేందుకు గాను.. ఆ ప్రాంతంలో ప్రజలు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. ఇది గాజాస్ట్రిప్‌కు దక్షిణాన ఉన్న సరిహద్దు క్రాసింగ్. ఇది గాజాస్ట్రిప్, ఈజిప్టులోని సినాయ్ ఎడారి ప్రాంతాన్ని కులుపుతుంది. గాజాస్ట్రిప్ ప్రాంతంలో ఎరెజ్, కెరెమ్ షాలోమ్ అనే ఇతర సరిహద్దు పాయింట్లు కూడా ఉన్నాయి. అయితే.. అవి ఇజ్రాయెల్‌తో అనుసంధానించబడి, ఇజ్రాయెల్ నియంత్రణలో ఉన్నాయి. తన వాణిజ్య కార్యకలాపాల కోసం మాత్రమే ఇజ్రాయెల్ ఆ రెండింటిని తెరుస్తుంది. ఇప్పుడు హమాస్‌తో యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో.. ఈ నెల 7వ తేదీ నుంచి ఈ రెండు సరిహద్దులను ఇజ్రాయెల్ పూర్తిగా మూసేసింది. ఇలాంటి పరిస్థితుల్లో గాజా పౌరులకు రఫా సరిహద్దు ఒక్కటే ఏకైక జీవనాధారంగా మిగిలింది. దీని ద్వారానే వాళ్లు గాజాస్ట్రిప్ లోపలికి, బయటకు రావొచ్చు. గాజాస్ట్రిప్‌కు మానవతా సహాయం అందించడంలో నిమగ్నమైన అంతర్జాతీయ ఏజెన్సీలు.. తమ ట్రక్కులను ఈ సరిహద్దు నుంచి గాజాస్ట్రిప్‌కు తీసుకెళ్లే అవకాశం ఉండి. సహాయ సామాగ్రి, పెట్రోల్, డీజిల్‌తో నిండిన డజన్లకొద్దీ ట్రక్కులు.. రఫా సరిహద్దు క్రాసింగ్ వద్ద ఆగి ఉన్నాయి. సరిహద్దు తెరవగానే.. అవి లోనికి ప్రవేశించేందుకు సిద్ధంగా ఉన్నాయి. గాజా పౌరులకు జీవనాధారంగా మారిన ఈ రఫా సరిహద్దు క్రాసింగ్‌ను ప్రస్తుతానికి మూసేశారు. హమాస్ ఉగ్రవాదులు గాజా నుంచి తప్పించు కోవడానికి ఎలాంటి అవకాశం ఇవ్వకూడదని ఇజ్రాయెల్ కోరుతోంది. మరోవైపు.. ఈ రఫా సరిహద్దుపై నియంత్రణ కలిగిన ఈజిప్ట్ సైతం దీన్ని తెరిచేందుకు ఇష్టపడట్లేదు. పాలస్తీనా పౌరులు గాజాస్ట్రిప్ నుంచి సినాయ్ ఎడారిలో వచ్చి స్థిరపడతారేమోనని ఈజిప్ట్ చింతిస్తోంది. ఇదే సమయంలో. ఇస్లామిక్ తీవ్రవాదులు కూడా తమ దేశంలోకి వస్తారని ఈజిప్ట్ ప్రభుత్వం ఆందోళన చెందుతోంది.



## చైనాలో అడుగుపెట్టిన పుతిన్.. నేడు జిన్‌పింగ్‌తో భేటీ

**బీజింగ్, అక్టోబరు 17:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చైనాలో అడుగుపెట్టారు. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ పథకం (బిఆర్ఐ) ప్రారంభించి పదేళ్లయిన సందర్భంగా బీజింగ్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ శిఖరాగ్ర ఇటీవల తన 'ప్రియ మిత్రుడు' పుతిన్‌కు ఆహ్వానం పంపిన విషయం విదితమే. ఈ క్రమంలోనే మంగళవారం ఆయన బీజింగ్‌కు చేరుకున్నారు. పుతిన్ బుధవారం జిన్‌పింగ్‌తో భేటీ కానున్నారు. కాగా ఈ యేడాది మార్చిలో పుతిన్‌పై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు అరెస్ట్ వారెంట్ జారీచేసిన తర్వాత నుంచి ఆయన పర్యటించిన తొలి సోవియటేతర దేశం ఇదే కావడం విశేషం. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభిం చినప్పటి నుంచి పుతిన్ చాలా అరుదుగా దేశా న్ని వీడి బయటకు వస్తున్నా రు. ఇప్పటి వరకు గత సోవియట్ యూనియన్ దేశాలు, ఇరాన్ మినహా మరే దేశానికి ఆయన వెళ్లలేదు. ఈ యేడాది తొలి విదేశీ పర్యటనలో భాగంగా ఇటీవల కిర్గిస్థాన్‌లో పర్యటిం చప్పటికీ, అది కూడా గతంలో సోవియట్ యూనియన్‌లో భాగమే. ఈ యేడాది మార్చిలో పుతిన్‌పై ఐసిసి అరెస్టు వారెంట్ జారీచేసింది. అంటే ఐసిసిలో సభ్యత్వం ఉన్న దేశాల్లో ఆయన కనిపిస్తే అరెస్టు చేయా ల్సిన బాధ్యత ఆయా దేశాలపై ఉం టుంది. ఈక్రమంలోనే ఆయ న ఇటీవల దక్షిణా ఫ్రికా జరిగిన బ్రిక్స్ సదస్సు కు, భారత్‌లో జరిగిన జి20 శిఖరాగ్ర సమావేశానికి హాజరుకాలేదు. కాగా ఐసిసి లో చైనా సభ్య దేశంగా లేదు. అందువల్ల అరెస్టయ్యే ముప్పు లేదు పుతిన్ బీజింగ్ పర్యటనకు సమ్మతించినట్లు తెలుస్తోంది.



## 21న ఉదయం 8 గంటలకు క్రూ మాడ్యూల్ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 17 ప్రభాతవార** శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రం నుంచి గగన్‌యాన్ ముందస్తు పరీక్షలలో కీలక ప్రయోగానికి అంతా సిద్ధమైంది. ఈ నెల 21న ఉదయం 8 గంటలకు షార్ మొదటి ప్రయోగ వేదిక నుంచి టెస్ట్ వెహికల్ డిపార్ట్‌మెంట్ ఫ్లైట్ (టివిడి1)ను ప్రయోగిస్తున్నారు. మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగానికి ముందస్తుగా ఇటువంటి ప్రయోగాలను ఇస్రో చేపట్టింది. భూమి నుంచి 11 కిలోమీటర్ల దూరం దాకా ఈ ఒక్క దశ మాత్రమే కలిగిన రాకెట్ అంతరిక్ష యానం చేస్తుంది. ఆ తర్వాత ఇందులో ప్రవేశపెట్టిన క్రూ మాడ్యూల్ క్షేమంగా సముద్రంలో పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇస్రో ఉపయోగించే పారాచూట్లు, ఇతర సాంకేతిక పరికరాల వల్ల క్రూ మాడ్యూల్ క్షేమంగా సముద్రంలో పడితే, అనంతరం నావిగేషన్ సిస్టం ద్వారా దాన్ని గుర్తించి షిప్‌లలో వెళ్లి భూప్రాంతానికి చేరవేస్తారు. గతంలోనూ క్రూ మాడ్యూల్ తరహా పరీక్షను షార్ నుంచి విజయవంతంగా ప్రయోగించి ఉన్నారు. అయితే ప్రస్తుతం గగన్‌యాన్ ప్రయోగం చేపట్టడానికి ఇస్రో అత్యంత ప్రతిష్టాత్మక ముందస్తు పరిశోధనలు చేస్తోంది. దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాలతో పాటు కేంద్రప్రభుత్వం కూడా గగన్‌యాన్‌పై ఆసక్తి పెంచుకుంది. ఈ నేపథ్యంలో ఈ క్రూ మాడ్యూల్ ప్రయోగం విజయవంతం కావాలని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దీన్ని తిలకించడానికి షార్ ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానించింది.

18-10Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:26 AM Page 1



# ఆస్తుల వివాదాల చెర వీడెదెప్పుడు?

## కోర్టుల్లో అనుకూల తీర్పు వచ్చినా పట్టించుకోని ట్రిబ్యునల్- శివయ్య ఆస్తుల దుస్థితి

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 17 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరునికి పూర్వం పరిపాలించిన రాజులు ఎన్నో ఆస్తులు అందించారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరగణాలు అందించారు. ఇక ఈ ప్రాంతాలకు వచ్చేభక్తుల సదుపాయం కోసం ధర్మసత్రాలు, జనాన్ని విద్యావంతుల్ని చేయుటకు సంస్కృతపాఠశాలలు నిర్మించారు. అయితే దేవాదాయశాఖ పర్యవేక్షణ లేకపోవటంతో అవి పరాధీనమయ్యాయి. ఈ నేపథ్యంలో నేడు కోట్లు విలువ చేసే శివయ్య ఆస్తులు పట్టణ నడిబొడ్డులో ఉన్నా ఉపయోగించుకోలేని దుస్థితి చోటు చేసుకుంది. కొన్ని ఆస్తుల వివాదాలు దేవాదాయశాఖకు సంబంధించి ట్రిబ్యునల్‌లో ఫైళ్ళు కునుకు తీస్తుండగా మరి కొన్ని ఆస్తులకు సంబంధించిన వివాదాలు సుప్రీం కోర్టు స్టేటస్‌కోలో శిధిలావస్థకు చేరుకుంది. అయితే ఇక్కడ పని చేసే అధికారులు మాత్రం రాహుకేతుదోష నివారణ పూజలు ఆదాయాలు, బ్యాంకు డిపాజిట్లు తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఆర్‌జెసిలు వివాదాలు పరిష్కరించాల్సి ఉండగా ఇప్పటికి నలుగురు ఆర్‌జెసిలు శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఒలుగా వచ్చారు. కానీ ఏ ఒక్కరు కూడా తమ పరిధిలోని సమస్య జోలికి వెళ్ళక పోవటంలో అంతర్యమేమిటన్నది డాలర్లప్రశ్నగా మారింది. ఈ కోట్ల విలువ చేసే ఆస్తులకు సంబంధించి పట్టించుకుంటున్న పాపాన పోలేదు. దాంతో ఈ ఆస్తుల కథ కోర్డు గడపల్లో నలుగుతుంది.



నెహ్రూవీధిలో శిధిలావస్థలో ఉన్న రాణిపేట సత్రం

**ట్రిబ్యునల్ పరిధిలో సంస్కృతపాఠశాల,నాళ్వార్ మఠం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సదుపాయాలకు కొందరు దాతలు రాజులు ఏర్పాట్లు చేశారు. అయితే ఈ భూములకు సంబంధించి 1995లో అప్పటి దేవాదాయశాఖ శ్రీకాళహస్తిలోని దేవాదాయశాఖ ఆస్తులకు సంబంధించి విచారణ జరిపారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తిలో సుమారు 12 సత్రాల్ని దేవాదాయశాఖ పరిధిలో ఉన్నట్లు ధృవీకరించారు. అయితే కొన్ని ట్రస్టులు తమ లెక్కల్ని చూపి ట్రస్టుల్ని నిర్వహిస్తున్నట్లు తమ పరిధిలోనే ఉంచుకున్నారు. అయితే దేవాదాయశాఖ నిబంధనల ప్రకారం సత్రాలు అనేది భక్తుల సదుపాయాలకు కల్పించబడినవి కాబట్టి అవి దేవాదాయశాఖకు చెందినవిగా చట్టం చెబుతుందన్నారు. అయితే ఇక్కడి రూ.కోట్లు విలువ చేసే సత్రాల్ని కొందరు ఆక్రమించుకున్నారు. మరి కొందరు నిర్వాహకులు విచ్చల విడిగా అమ్ముకున్నారు. ఈ నేపథ్యంలో పట్టణ నడిబొడ్డులోని సంస్కృతపాఠశాలను చొక్కలింగం అనే కుటటుంబీకులు విక్రయించుకున్నారు. వీటిని ఇద్దరు ప్రముఖులు కొన్నారు. అయితే సత్రాలు అమ్మటం చెల్లదంటూ దేవాదాయశాఖ వదించింది. ఈ నేపథ్యంలో వివాదాలు మొదట కోర్టు మెట్లు ఎక్కింది. తరువాత రాష్ట్ర సమోన్నత న్యాయస్థానంకు వెళ్ళింది అక్కడ కూడా దేవాదాయశాఖకు అనుకూలమ వటంతో సమస్య సుప్రీం కోర్టుకు వెళ్ళింది అక్కడ వాదోపవాదాలు జరిగిన తరువాత సుప్రీం కోర్టు తీర్పు ఇస్తూ ఈ సమస్యలు ట్రిబ్యునల్‌కు సంబంధించినది కాబట్టి అక్కడ పరిష్కరించు కోవాలని తీర్పు చెప్పారు. దాంతో సంస్కృత పాఠశాలకు సంబంధించి'న ఫైలు దేవాదాయశాఖ ట్రిబ్యునల్ పరిధిలో వచ్చింది.

**ప్రభుత్వం నిర్లక్ష్యం:** శ్రీకాళహస్తీశ్వరునికి సంబంధించి సంస్కృత పాఠశాల, నాళ్వార్ మఠం ఆస్తుల వివాదాలు దేవాదాయశాఖ ట్రిబ్యూనల్‌లో నలుగుతుంది. ఇక్కడ సమస్య పరిష్కారమైతే భక్తుల సదుపాయాలకు కనీసం పట్టణ నడిబొడ్డులో వందల గదుల సత్రాలు వస్తాయి. గతంలో ఒక సారి ట్రిబ్యూనల్ దేవాదాయశాఖకు అనుకూలంగా తీరు ప్ప ఇచ్చింది. దీనిపై కొనుగోలు చేసిన వారు కోర్టును ఆశ్రయించారు. సుమారు పాతికేళ్ళుగా ఈ సమస్య పరిష్కారానికి నోచుకోవటం లేదు. ప్రభుత్వం స్పందించి ట్రిబ్యునల్‌కు జడ్జిని నియమిస్తే కోట్ల ఆస్తుల పరిరక్షణ సాధ్యమౌతుంది. ఎందుకో ఏళ్ళ తరబడి ప్రభుత్వం ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంది. చాలా కాలం తరువాత జడ్జిని నియమించారు. కానీ ఇంకా కేసులకు సంబంధించి పరిశీలిస్తే పరిష్కారమౌతాయి.

**నాళ్వార్ మఠం కథ:** శ్రీకాళహస్తిలోని దేవాలయానికి సమీపంలోని టూరిస్టుబస్టాండు కు సమీపంలో నాళ్వార్ మఠం ఉ ంది.' రికార్డుల ప్రకారం ఇది 1.14 ఎకరాలుండాలి. అయితే నేడు అతి ఆక్రమణలకు గురై 75 సెంట్లకు తగ్గింది. ఇది కూడా ప్రస్తుతం ట్రిబ్యునల్‌లో ఉంది. దానిని పరిష్కరించాల్సి న ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది. ఇక్కడి అధికారులు కూడా ఆ ఫైళ్ళను తాకటం లేదు. కారణం ఏమైనా కావచ్చు. కానీ శివయ్య ఆస్తులకుభద్రత కరువైంది. కోట్ల విలువ చేసే ఆస్తులున్నా అనుభవించలేని దుస్థితిలో శ్రీకాళహస్తీశ్వరాలయం ఉంది. సంస్కృత పాఠశాలలోని వినాయక విగ్రహాన్ని లోబావి వెళ్ళు దారిలో దేవాలయం కట్టారు.

**రాణిపేట సత్రం కథ:** పట్టణంలోని నెహ్రూవీధిలో రాణిపేట సత్రం ఉంది. అయితే దీనిని కొందరు తమ ఆధీనంలో ఉందని అమ్మారు. అయితే ఈ వివాదాలు కూడా కోర్టుకు కెక్కాయి. కింది కోర్టు నుంచి రాష్ట్ర కోర్టుకు అక్కడ నుంచి సుప్రీం కోర్టుకు వెళ్ళారు. కానీ సుప్రీం కోర్టు స్టేటస్ కో విధించింది. రాణిపేట సత్రానికి సంబంధించి ట్రిబ్యునల్‌లో జడ్జి శివశంకర్ చైర్మెన్‌గా ఉన్నపుడు దేవాలయానికి అనుకూలంగా తీర్పు కూడా ఇచ్చారు. కానీ కొనుగోలు చేసిన వారు రికార్డుల ప్రకారం కొనుగోలు చేశామంటూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అక్కడ స్టేటస్‌కో విధించారు. కానీ ఆ సత్రాలుశిధిలమయ్యాయి. పాడుబడ్డాయి. పనికి రాకుండా పోయాయి. పట్టణ నడిబొడ్డులో ఇంత విలువైన ఆస్తుల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారింది. మరి వీటికి మోక్షమెప్పుడు ముక్కంటీశా?

**ఇఓ వివరణ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబందించిన శివయ్య ఆస్తుల వివాదానికి సంబంధించి ప్రభాతవార్త ఆలయ ఇఒ కెవి సాగర్‌బాబును వివరణ కోరగా ఈ వివాదాలకు సంబంధించిన ఫైళ్ళ దుమ్ముదులుపి ఆస్తులను కాపాడటానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.



# శ్రీకాళహస్తీశ్వరాలయంలో వైష్ణవిదేవి అలంకరణలో కనకదుర్గమ్మ అమ్మవారు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 17 ప్రభాత వార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో ఆలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. అలంకారాలతో భక్తుల్ని ఆకట్టుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మూలవిరాట్టు జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ఎదురుగా బొమ్మల కొలువు ఆకర్షణీయంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ముత్యాలమ్మ గుడి, ఏడుగంగమ్మల ఆలయం ఉన్నాయి. అక్కడ దేవస్థానమే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దసరా సందర్భంగా నాలుగుమాడావీధులతో పాటు ముత్యాలమ్మగుడి పొడవునా విద్యుత్ దీపాల తోరణాలతో ముస్తాబు చేసారు. కాగా శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అమ్మవారికి చంద్రఘంటాదేవి అలంకారం నిర్వహించగా కనకాచలంపై వెలసిన కనక దుర్గమ్మకు వైష్ణవి దేవి అలంకారం చేపట్టారు. అనుబంధ ఆలయాలైన ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయాల్లో పూజలు వెలువెత్తుతున్నాయి. జగన్మాత ఆదిపరాశక్తి, ఏడు గంగమ్మల అమ్మవారు చంద్రఘంటాదేవి అలంకారంతో దర్శనం ఏర్పాటు చేసారు. ఉదయం నుంచి అమ్మవారి ఆలయాల్లో మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతున్నారు. పూజలు నిర్వహించుకుంటున్నారు. అలంకారాల్లో ఒక ఆలయం మించి మరో ఆలయంలో అలంకారాలు నిర్వహిస్తున్నారు. పట్టణ నడిబొడ్డులో ఉన్న ముత్యాలమ్మ ఆలయానికి భక్తుల తాకిడి అత్యధికంగా ఉంది. మంగళవారం మధ్యాహ్నం రాహుకాల సమయంలో ఆలయాల్లో భవాని మాలలు ధరించిన మహిళా భక్తుల తాకిడి అధికంగా ఉంది. ఆలయాల్లో ఏర్పాట్లుకూడా చక్కగా చేపట్టారు. వచ్చిన భక్తులకు అలంకారాలు అకట్టుకుంటున్నాయి.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై దుర్గమ్మ ఆలయంలో పూజలు ప్రత్యేక ఆకర్షణగా రూపొందిస్తున్నారు. మహిళా భక్తులకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఏ రోజు కా రోజు అలంకారాలు నిర్వహిస్తూ ఆకట్టుకుంటున్నారు. కాగా మహిళా భక్తులు కొండపైకి వెళ్ళటానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. మెట్లకు కూలింగ్ పెయింట్ చేయించారు. ఇక కొండపైకి వెళ్ళటానికి ఇబ్బంది పడే భక్తుల కోసం కొండ కింద కృష్ణారెడ్డి మండపంలో అమ్మవారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసారు.

ఉభయదారులుగా పట్టణానికి చెందిన ప్రముఖ జవులి వ్యాపారి గంజిమునస్వామిశెట్టి కుటుంబం ఉభయదాతలుగా కార్యక్రమాలు నిర్వహించారు. ఇక శ్రీకాళహస్తిలోని కొత్తపేటలోని శీతలాంబ ఆలయంలో పూజలు నిర్వహించారు. అలాగే సాంస్కృతిక వేదికను ఏర్పాటు చేసారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్నాడన్న నెపంతో యువకుని చితకబాదిన పోలీసులు

**గంగవరం, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** అక్రమంగా మద్యం తరలిస్తున్నారనే నెపంతో ఓ యువకునిపై పలమనేరు ఎక్సైజ్ పోలీసులు విచక్షణ కోల్పోయి తమ లారీలతో, బూటుకాళ్ళతో తన్ని కరాళ నృత్యం చేసి కాలు విరిచేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. తప్పు చేసిన వారిని శిక్షించాల్సిన న్యాయస్థానాన్ని కూడా ధిక్కరించి చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని థర్డ్ డిగ్రీ ఉపయోగించిన ఎక్సైజ్ పోలీసుల ఉదంతం ఇది. బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలా.. మండలంలోని పసుపత్తూరు పంచాయతీ కురప్పల్లెకు చెందిన రెడ్డెప్ప కుమారుడు కిరణ్(24), నాగేంద్ర మరో యువకుడితో కలిసి సోమవారం రాత్రి ద్విచక్రవాహనంలో కర్ణాటక మద్యం తరలిస్తూ పలమనేరు ఎక్సైజ్ పోలీసులకు పట్టుపడడంతో వారి నుండి కిరణ్ తప్పించుకుపోవడనికి ప్రయత్నించడంతో ఎక్సైజ్ పోలీసులు వెంబడించి కిరణ్‌పై విచక్షణ రహితంగా లాఠీలతో, బూటుకాళ్ళతో తమ జులూం ప్రదర్శించి కాలు విరిచేశారని ఆరోపించారు. అయితే ఈ విషయమై 'ప్రభాతవార్త' పలమనేరు ఎక్సైజ్ సిఐ ఎల్లయ్యను వివరణ కోరగా కిరణ్, ఇతని ఇద్దరు మిత్రులు ద్విచక్రవాహనంలో 570 టెట్రా ప్యాకెట్లును అక్రమంగా కర్ణాటక మద్యంను తరలిస్తూ నిఘా కాచిన తమ సిబ్బందిని చూసి పారిపోవడానికి ప్రయత్నించి ఓ గుంతలో పడిపోవడంతో కాలు విరిగిందని, ఈ విషయాన్ని తమ ఉన్నతాధికారులకు తెలిపి వారి సూచనల మేరకు తీవ్రంగా గాయపడ్డ యువకుని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో అంబులెన్స్‌లో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సను అందించినట్లు ఆయన పేర్కొన్నారు. నిందితులను పలమనేరు కోర్టులో హాజరు పరచగా జూనియర్ సివిల్ జడ్జి మదనపల్లె సబ్ జైలుకు రిమాండ్‌కు ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.



కాణిపాకం ఆలయ చైర్మన్‌గా నియమితులైన అగరం మోహన్‌రెడ్డి

# కాణిపాకం ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా మోహన్‌రెడ్డికే మళ్లీ పగ్గాలు

### - మరో 14 మంది సభ్యులు, ఒక ఎక్స్‌అఫిషియో మెంబర్

### - నూతన పాలకమండలి నియామకం

**కాణిపాకం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా అగరం మోహన్‌రెడ్డికే రెండవ దఫా మళ్లీ పగ్గాలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. చైర్మన్ మోహన్‌రెడ్డి చైర్మన్‌గా వున్న పాలకమండలి పదవీకాలం గత నెల(సెప్టెంబర్ 30)తో ముగియడంతో 16 రోజుల అనంతరం స్వల్ప మార్పులతో నూతన పాలకమండలిని రెండేళ్ల కాలానికి నియమిస్తూ ప్రభుత్వం సోమవారం రాత్రి ఉత్వర్వులు జారీ చేసింది. అయితే స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు ప్రధాన అనుచరుడిగా వున్న అగరంపల్లెకు చెందిన అగరం మోహన్‌రెడ్డికే రెండవ దఫా చైర్మన్ పదవి దక్కింది. అలాగే నూతన బోర్డులో స్వల్ప మార్పులు చేస్తూ గతంలో వున్న సభ్యుడు మారుతీశ్వరరావు స్థానంలో రవీంద్రుడుని, ప్రభుత్వ ఉత్వర్వుల మేరకు నాయీ బ్రాహ్మణ కోటాలో మరో సభ్యురాలిని నూతనంగా నియమిస్తూ నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈమేరకు బోర్డు సభ్యులుగా అగరం మోహన్‌రెడ్డి(అగరంపల్లె), పి.గోవర్ధన్(చెన్నై) వి.సుశీల(కుప్పం), దుడి కాంతమ్మ (పెనుమూరు), ముప్వల నరసింహులు శెట్టి(కల్లూరు), ఎ.ప్రతిమ(వడమాలపేట), రవీంద్రుడు(హిందూపురం), అట్లూరి సుబ్బలక్ష్మమ్మ(సికె.దిన్నె), జి.కొండయ్య(వేంపల్లె), గోదావెంకటరమణమ్మ(ఇందుకూరు, నెల్లూరు జిల్లా), జోగి రామసుబ్బమ్మ(డోర్నాల), బంగాని అనిత (పత్తికొండ), కె.గోపీ(బెంగుళూరు), ఎం.జయశ్రీ(నాయీ బ్రాహ్మణ కోటా, కాణిపాకం)లను ప్రభుత్వం నియమించింది. అలాగే శ్రీమణి కంఠేశ్వరాలయం ఉప ప్రధాన అర్చకుడు ఎన్.సోమశేఖర్ గురుకుల్‌ను ఎక్స్ అఫిసియో సభ్యులుగా ప్రభుత్వం నియమించింది. ఈమేరకు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్ ఉత్వర్వులు జారీ చేశారు.

# దక్షిణ మధ్య రైల్వే సహకార సొసైటీ పాలక మండలి ఎన్నికలు

### - మొత్తం నియోజకవర్గాల సంఖ్య 19

### - మొత్తం ఓట్లు 42,214 మంది

### - మొత్తం పోలింగ్ కేంద్రాలు 192

### - మొత్తం డెలిగేట్లు 210 మంది

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 17 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సహకార పరపతి సొసైటీ పాలక మండలి ఎన్నికలు మంగళవారం తొలి విడత పోలింగ్ ప్రారంభం కాగా, మలివిడత పోలింగ్ ప్రక్రియ ఈ నెల 19న, గురువారం సాయంత్రం 05 గంటల వరకు కొనసాగుతుంది. 01వ నియోజకవర్గంలో, 08 పోలీస్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 1,053 మంది సొసైటీ సభ్యులు/ఓటర్లు ఐదుగురు డెలిగేట్‌లను ఎన్నుకోనున్నారు. అలాగే 02వ నియోజకవర్గంలో 11 పోలింగ్ కేంద్రాల్లో 2,385 మంది ఓటర్లు 12 మంద డెలిగేట్‌లను, 03వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 11 పోలింగ్ కేంద్రాల్లో 1,524 మంది ఓటర్లు 08 మ ంది డెలిగేట్‌లను, 04వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 07 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,062 మంది ఓటర్లు, 10 మంది డెలిగేట్‌లను, 05వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 06 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 693 మందిఓటర్లు 03 డెలిగేట్‌లను ఎన్నుకోనున్నారు. 06వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 05 పోలింగ్ కేంద్రాల్లో 1,025 మందిఓ టర్లు ఐదుగురు డెలిగేట్‌లను, 07వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 06పోలింగ్ కేంద్రాల్లో 1,070 మంది ఓటర్లు 05 మంది డెలిగేట్‌లను, 08 నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 16 పోలింగ్ కేంద్రాల్లో 1,705 మంది ఓటర్లు 09 మంది డెలిగేట్‌లను, 09వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 04 పోలింగ్ కేంద్రాల్లో 2,002 మంది ఓటర్లు 10 మంది డెలిగేట్‌లను, 10వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 09 పోలింగ్ కేంద్రాల్లో 2,041 మంది ఓ టర్లు 10 మంది డెలిగేట్‌లను ఎన్నుకున్నారు. 11వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 07 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,629 మంది ఓటర్లు 13 మంది డెలిగేట్‌లను, 12వ నియోజవకర్గంలో ఏర్పాటు చేసిన 09 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,437 మంది ఓటర్లు 12 మంది డెలిగేట్‌లను, 13వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 10 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 1,595 మ ంది ఓటర్లు 08 మంది డెలిగేట్‌లను, 14వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 07 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 1,584 మంది ఓటర్లు 08 డెలిగేట్‌లను, 15వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 12 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,349 మంది ఓటర్లు 12 మంది డెలిగేట్‌లను ఎన్నుకున్నారు. 16వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 09 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 1,803 మంది ఓటర్లు 09 మంది డెలిగేట్స్ లను, 17వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 22 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 5,783 మంది ఓటర్లు 29 మంది డెలిగేట్‌లను, 18వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 12 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,889 మంది ఓటర్లు 14 మంది, 19వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 21 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 5,585 మంది ఓటర్లు 28 మంది డెలిగేట్‌లను ఎ న్నుకోనున్నారు. వెరసి మొత్తంగా 19 నియోజకవర్గాల్లో 192 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 42,214 మంది ఓ టర్లు 210 మంది డెలిగేట్‌లను ఎన్నుకోవాల్సి ఉంది.

**గుంతకల్లు నియోజకవర్గంలో :**

19వ నియోజకవర్గమైన గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 21 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 5,585 మంది ఓటర్లు 28 మంది డెలిగేట్‌లను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ ఎన్నికల్లో గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మజ్దూర్ యూనియన్ 28 మందిని డెలిగేట్ పోస్టులకు ఎన్నికల బరిలో దించగా, ఎంప్లాయీస్ సంఘ్-27 మందిని, రైల్వే ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సంఘం-10 మందిని అభ్యర్థులను నిలబెట్టింది. వెరసీ మొత్తం 65 మంది అభ్యర్థులు డెలిగేట్ పదవులకు పోటీ పడుతున్నారు.

# దుర్గమ్మ సన్నిధిలో కొనసాగుతున్న భక్తుల సందడి

### శ్రీ అన్నవరం సత్యనారాయణ స్వామి పట్టువస్త్ర సమర్పణ

### - మూడో రోజు ఆదాయం రు.25లక్షలు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 17, ప్రభాతువార్త' :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజైన మంగళవారం దుర్గమ్మ శ్రీ మాతా అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. సకల లోకాలను తన చల్లని చూపులతో కాచి కాపాడే దుర్గమ్మ దర్శనానికి అశేషంగా తరలి వస్తున్న భక్తజనానికి సులభరీతిలో దర్శనమయ్యేలా అధికారులు చేపట్టిన చర్యలు సఫలీకృతమవుతున్నాయి. ఇక దుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తులు దర్శన టికెట్టు, ప్రసాదాలు తదితరాల ద్వారా మంగళవారం రు.28 లక్షల ఆదాయం లభించినట్లు ఆలయ ఇఓ ఒక ప్రకటనలో తెలిపారు.

**- దుర్గమ్మకు శ్రీ అన్నవరం సత్యనారాయణ స్వామి పట్టువస్త్ర సమర్పణ:**

అన్నవరంలో భక్తుల కొంగుబంగారంగా వెలసిన శ్రీ సత్యనారాయణ స్వామి తరపున మంగళవారం దుర్గమ్మకు పట్టువస్త్ర సమర్పణ నిర్వహించారు. శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వార్ల దేవస్థానం ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ పట్టువస్త్రాలను దుర్గమ్మ ఆలయానికి తీసుకుని రాగా వేదపండితుల వేదనాదాలు, మంగళవాయిద్యాల నడుమ ఆయనను దుర్గమ్మ ఆలయంలోకి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ ఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు తోడ్కొని వచ్చారు. అక్కడ పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి దుర్గమ్మకు వేదపండితులు సమర్పించారు. అనంతరం పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రశేఖర్ ఆజాద్‌కు శ్రీ అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి తదుపరి వేదాశీర్వచనం, ప్రసాదాలు, శ్రీ అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలను అందజేశారు.

**- దుర్గమ్మ సేవలో విఐపిలు:** శ్రీ అన్నపూర్ణాదేవిగా అభయప్రదానం చేస్తున్న బెజవాడ దుర్గమ్మను మంగళవారం పలువురు విఐపిలు దర్శించుకున్నారు. రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు తదితర



విఐపిలు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు ప్రసాదం, శేషవస్త్రం, శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేశారు.

**- దుర్గమ్మ ఆలయంలో రాజకీయాలు తగవు: ఇఓ కెఎస్ రామారావు:** దుర్గమ్మ ఆలయంలో రాజకీయ ప్రస్తావనలు చేయడం మంచి సంప్రదాయం కాదని దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు హితబోధ పలికారు. మంగళవారం సాయంత్రం ఇఓ మీడియాతో మాట్లాడుతూ జనసేన విజయవాడ నేత పోతిన మహేష్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

# బిఆర్ఎస్ పాలనలో నెరవేరని ప్రజలు ఆకాంక్షలు, లక్ష్యాలు

### ● బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్.. పార్టీలో చేరిన పలువురు నేతలు



మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఈటల రాజేందర్ సమక్షంలో పార్టీలో చేరుతున్న నేరేడుచర్ల మున్సిపల్ వైఎస్ చైర్‌పర్సన్ శ్రీలతారెడ్డి తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఎన్నో ఆశయాలు, ఆకాంక్షలతో పోరాటం చేసి సాధించుకున్నామని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ సమక్షంలో సూర్యాపేట జిల్లా హుజుర్‌నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మున్సిపల్ వైఎస్ చైర్‌పర్సన్ శ్రీలతారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నాయకులు రంజిత్‌యాదవ్, పాశం గోపాల్‌రెడ్డి, కోదాడ నుంచి ఒరుగంటి కిట్టుతో పాటు అనుచరులు, వివిధ పార్టీ నాయకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఈటల రాజేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావులు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఎన్నికల నగారా మోగిన తరువాత వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆశావాహులు చాలామంది బిజెపిలో చేరుతున్నారు. ప్రజాక్షేత్రంలో బిజెపినే సరైన వేదిక అని భావిస్తు న్నారన్నారు. బిజెపి ఓటు వేయాలని కెసిఆర్‌ను ఒడగొట్టాలని ప్రజలు భావిస్తున్నారన్నారు. కెసిఆర్ డబ్బులతో ఎన్నికలు గెలవాలని చూస్తున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థులకు పోలీసు పహారాలో ఇప్పటికే డబ్బులు పంపించారన్నారు. బిజెపి నాయకులను వెలకట్టి కొనాలని చూస్తున్నారన్నారు. తల కింద పెట్టి, కాళ్లపైకి పెట్టినా ఈసారి కెసిఆర్‌కి ప్రజలు ఓటు వేయడానికి సిద్ధంగా లేరన్నారు. కాంగ్రెస్ గురించి తెలంగాణ సమాజానికి తెలుసునన్నారు. వారి పాలనో ఏం జరిగిందో అందరూ చూశారన్నారు. తొమ్మిది సంవత్సరాలలో అత్యధికంగా దోచుకున్న పార్టీ బిఆర్ఎస్ అన్నారు. కెసిఆర్ ఇచ్చిన అనేక హామీలు అమలు కాలేదన్నారు.

# వర్గీకరణ కోసం 29 యేళ్లుగా అలుపెరుగని పోరాటం

### ఎబిసిడి వర్గీకరణతోనే మాదిగలకు భవిష్యత్తు

### హామీలిచ్చిన పార్టీలన్నీ మోసం చేశాయి: మంద కృష్ణమాదిగ

**తలకొండపల్లి, అక్టోబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరుతూ కొన్నేళ్లుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్య మం కొనసాగిస్తున్నామని ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 29 యేళ్ల క్రితం ఎబిసిడి వర్గీకరణ కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పేరుతో ఎమ్మార్పీఎస్ అనేక ఉద్యమాలు, పోరాటాలు కొనసాగించి న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని అనేకసార్లు వినతిపత్రాలు అందజేశామన్నారు. ఈ నెలలో మాది గల విశ్వరూప మహాసభ పేరుతో జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ నుంచి పాదయాత్ర చేపట్టామని అనేక పట్టణాలు గ్రామాల్లో సైతం పాదయాత్ర చేపట్టి మాదిగల వర్గీకరణ ఉద్దేశాన్ని తెలియ జేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మిడ్జిల్ మండలం జగబోయినపల్లి గ్రామం పూర్తి చేసుకున్న పాదయాత్ర రాత్రి రంగారెడ్డి జిల్లా పరిధిలోని మాదాయపల్లి గ్రామానికి చేరుకుంది. మాదాయపల్లి, చౌదర్‌పల్లి, మెదక్‌పల్లి, జంగారెడ్డిపల్లి, తలకొండపల్లి గ్రామాల మీదుగా పడకల్ రావిచ్చాడు గ్రామాల మీదుగా పాదయాత్ర పెద్దఎత్తున కొనసాగింది. ఆయా గ్రామాల్లోని మహి ళలు, యువకులు పెద్దఎత్తున తరలివచ్చి మందకృష్ణకు కుంకుమ మంగళ హారతులతో స్వాగతం పలికారు. తలకొండపల్లి మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించిన మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని పార్టీలు మాదిగలకు మోసం చేశాయని వర్గీకరణ హామీలిచ్చి మరిచినట్లు ఆయన తెలిపారు. 16శాతం ఉన్న మాదిగలకు ఒక మంత్రి పదవి ఇవ్వకుండా కెసిఆర్ మోస పూరితంగా వ్యవహరిస్తు న్నాడన్నారు. అనంతరం నాగర్‌కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు, ఎస్సీ,ఎస్టీ మాజీ మెంబర్ చెలికమర్తి నర్సింహా, బిజెపి నాయకులు టి ఆచారి మంద కృష్ణమాదిగను కలిసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తీగల ప్రకాష్‌గౌడ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నరేష్ మాదిగ, జాతీయ అధికార ప్రతినిధి భిక్షపతి, ఎంఎస్‌పి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జీ టైగర్ జంగయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహా మాదిగ, సర్పంచ్ లలిత జ్యోతయ్య తదితరులు పాల్గొన్నారు.



మంద కృష్ణమాదిగకు సంఘీభావం తెలుపుతున్న ఎంపి రాములు, ఇతర నాయకులు

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం, 18 అక్టోబర్, 2023




మునిసిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త డాక్టర్ వై.వి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా విశాఖపట్నంలోని వారి నివాసంలో కలిసారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి మంగళవారం న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రానికి సంబంధించిన అనేక విషయాలు చర్చించారు. (విశాఖపట్నం- ప్రభాతవార్త)

### రానున్న ఎన్నికల్లో
# మరింత పెరగనున్న మెజార్టీ

**160 సీట్లు కంటే ఎక్కువ వస్తాయి -తెలంగాణలో టీడీపీ అన్ని సీట్లలో పోటీ చేయడం లేదు -ఏపీలో పచ్చపార్టీ పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది : ఎంపీ విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం,అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి

తెలుగు ప్రాంతం సాంకేతికంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ 2014 జూన్ 2 విడిపోయాక రెండు చోట్ల శాసన సభ ఎన్నికలు ఆరునెలలు తేడాతో జరిగాయని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా ద్వారా పలు అంశాలపై స్పందించారు. 17వ లోక్‌సభ ఎన్నికలతో పాటు జరిగిన రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో ప్రజలు వినూత్న, చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని, 2019 ఎన్నికల్లో ఏపీలో నాటి పాలకపక్షాన్ని తొలగించి, ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మున్నెన్నడూ కనీవినీ ఎరగని మిగతా 11లో

### పన్నెండు అడుగుల రహదారిలో
# పద్ధతి లేని భవన నిర్మాణం




**నిబంధనలకు నిలువెల్లా పాతర -దర్జాగా అదనపు అంతస్తు -గిఫ్ట్‌డీడ్ చేసిన స్థలాన్ని ఆక్రమించేసిన వైనం -కొమ్ము కాస్తున్న సచివాలయం ప్లానింగ్ కార్యదర్శి -నిద్ర నటిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది**

గోపాలపట్నం, అక్టోబరు 17, ప్రభాతవార్త

జివిఎంసి నిబంధనలకు కొందరు బిల్డర్లు పాతరేస్తున్నారు... ఇష్టారాజ్యంగా భవనాలను నిర్మించేస్తు స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు... వాస్తవ విరుద్ధంగా అంతస్తులను నిర్మించేస్తు రెండు చేతులా ఆర్జించేస్తున్నారు... చివరకు జివిఎంసికి చేసిన గిఫ్ట్ డీడ్ స్థలాన్ని కూడా ఆక్రమించేసి నిర్మాణాలు చేపట్టేస్తున్నారు... కొత్తగా వచ్చిన కొందరు సచివాలయ సిబ్బంది వీరికి కొమ్ముకాసేస్తున్నారు... దొరికినంత దండుకుని కల్లబొల్లి కబుర్లు చెబుతూ అక్రమ కట్టడాలకు వంతపాడుతున్నారు... వాటాలు దండుకుని కాకమ్మ కబుర్లతో జివిఎంసి సిబ్బంది కాలం గడిపేస్తున్నారు. మహావిశాఖ 90 వార్డు పరిధి బుచ్చిరాజుపాలెం గ్రామంలో ఒక బహుళ అంతస్తుల భవన నిర్మాణం తీవ్ర చర్చనీయాంశమయ్యింది. జివిఎంసి కనీస నిబంధనలు పాటించని సదరు బిల్డరు ఇష్టారాజ్యంగా నిర్మాణం చేపడుతున్నట్టు స్పష్టంగా నిర్ధారణవుతోంది. ముఖ్యంగా ఎక్కడ నిర్మాణం చేపట్టినా ఇదే రీతిన వ్యవహరిస్తారని, చివరకు సంబంధిత విభాగ సిబ్బందిని కూడామిగతా 11లో

# విశాఖను కొత్త హంగులతో తీర్చిదిద్దాలి



**రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్**

విశాఖపట్నం, అక్టోబర్ 17 , ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖ జిల్లా అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని రాష్ట్ర మున్సిఫల్ శాఖ మంత్రి అదిమూలపు సురేష్ అధికార్లును ఆదేశించారు. మంగళవారం వీఎంఆర్‌డిఏ సమావేశమందిరంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల ప్రగతికి సంబంధించిన అంశాలపై ఆయన సమీక్షించారు. విశాఖ నగరాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధికి అన్ని రకాల చర్యలు చేపట్టాలని అన్నారు. వీఎంఆర్‌డిఏ ద్వారా విశాఖలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల ప్రగతికి సంబంధించిన వివరాలను అధికార్లును అడిగి తెలుసుకున్నారు. నగరంలో గుంతలు లేని రోడ్లు, పరిశుభ్రత, సుందరీకరణ పనులు వంటివి చేపట్టాలన్నారు. అదే విధంగా వేస్ట్ మేనేజ్మెంట్ పనులు సవ్యంగా జరిగేటట్లు చూడాలని తెలిపారు. అమ్యూజ్మెంట్, థీమ్ పార్కుల ఏర్పాటు, వెంటర్టైన్మెంట్ కార్యక్రమాల రూపకల్పన చేయాలన్నారు. టీ 20, గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలు విశాఖ నగరంలో నిర్వహించామన్నారు. నగరానికి బీచ్ ప్రకృతి ప్రసాదించిన వరమని, పలు బీచ్‌లను సుందరంగా అభివృద్ధి మిగతా 11లో

# సిక్కు కార్పొరేషన్ చైర్మన్ ఆనంద్‌కు సత్కారం



విశాఖపట్నం అక్టోబర్ 17, ప్రభాతవార్త

వైసిపి సిక్కు కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన డిఎస్ ఆనంద్ వైసీపీ రాష్ట్ర మైనారిటీ శాఖ ప్రధాన కార్యదర్శి ఐహెచ్ ఫరుఖిని అక్కయ్యపాలెం కార్యాలయంలో మంగళవారం నాడుమర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతుల తెలిపారు. ఈమేరకు ఐహెచ్ ఫరుఖిని సిఖ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన డిఎస్ ఆనంద్‌ను శాలువాతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఫరూఖి మాట్లాడుతూ సిఖ్ మైనారిటీల సామాజిక అభివృద్ధికి కృషి చేసి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలి, విశాఖ గురుద్వారా కమిటీ సభ్యులు మైనారిటీ నాయకులు నవాబ్ మగ్భూల్ నిజాం బాషా అయుబ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసమే సంక్షేమ పథకాలు

**ఆరోగ్య సురక్ష ద్వారా వేల రూపాయల విలువ చేసే వైద్య పరీక్షలు ఉచితం -జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్లే అనురాధ**

విశాఖపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

ఇంటిల్లపాదీ సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలేనే ఆకాంక్షతో సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ తెలిపారు. మండలంలోని బోయిల కింతాడ గ్రామం కోటపాడు లోని చౌడువాడ గ్రామాలలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష శిబిరాలను ఆమె పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రులు మెరుగైన వైద్యం సేవలు అందిస్తున్నాయని తాను కూడా ప్రభుత్వ ఆసుపత్రి లోనే వైద్య సేవలు పొందుతనాని ఆమె తెలిపారు. వేల రూపాయల విలువ చేసే వైద్య సేవలను ఉచితంగా మారుమూల గ్రామాలలో కోట్ల మంది ప్రజలకు సైతం అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనాని సర్పంచ్ మిగతా 11లో



# ప్రజారోగ్య రక్షణే.... జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

**పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్**


11లో

### 13వ వార్డులో గడపగడపకు
# మన ప్రభుత్వం కార్యక్రమం

**రానున్న ఎన్నికలలో తిరిగి సీఎంగా జగన్మోహన్‌రెడ్డిని చేసే దిశగా పాటుపడాలి -విశాఖ ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి**


11లో

# ముంబైలో గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్

**పోర్టు అథారిటీ పలు ఎంవోయూలు -ఒప్పంద పత్రాలపై సంతకాలు -పోర్టులు నౌకా జలరవాణా శాఖ మంత్రి శర్భానంద్**


11లో

# జీవీఎంసీ ఉద్యోగులకు కమిషనర్ అభినందన


11లో

### గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించే సత్తా
# క్రీడాకారులకు మాత్రమే సాధ్యం

**శ్రీప్రకాష్‌లో జరిగిన సిబిఎస్ఈ క్లస్టర్-7ఖోఖో పోటీల ముగింపు సభలో జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ**




11లో

# ప్రజా సంక్షేమమే ధ్యేయం

**నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అందుబాటులో వుంటాను -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి**


11లో



# అందితే జుట్టు...లేదంటే కాళ్ళు...
### ఇదే 'లేళ్ళ' సీక్రెట్..?

**నిన్నమొన్నటివరకు వైసిపి....నేడు మరలా టిడిపీతో దోస్తీ -లేళ్ళ రాజకీయంతో కేడర్ అయోమయం**



గాజువాక అక్టోబర్17,ప్రభాతవార్త

తన రాజకీయ భవిష్యత్‌కోసం, అక్రమార్జన,అవినీతి సామ్రాజ్యాన్ని కాపాడడంకోసం అందితే జుట్టు... లేదంటే కాళ్ళు... పట్టుకోవడంలో 'లేళ్ళ'కు వెన్నతో పెట్టిన విద్య. తెరముందు నవ్వు, ఆ నవ్వు వెనుక గోయ్యి.. అదే ఆయన దినచర్య. ఇదీ రెండు పార్టీలపై సవారి చేస్తున్న 86వ వార్డు కార్పోరేటర్ లేళ్ళ కోటేశ్వర రావుపై ఆ వార్డులోని ప్రతీ నోట వినబడే మాటల తుటాలు. రెండు సార్లు వార్డు కార్పోరేటర్‌గా తెదేపా బి.పారంపై గెలిచిన 86వ వార్డు కార్పోరేటర్ లేళ్ళ మిగతా 11లో

# ఆంధ్రా- ఛత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో కాల్పులు
**మావోయిస్టు అగ్రనేత మృతి?** 11లో

## ఏ ప్రభుత్వం చేయలేని మహోత్తర కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష

### మండల వైకాపా కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ



రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త
గతంలో ఎన్నడూ ఏప్రభుత్వం చేయలేని కార్యక్రమమే జగనన్న ఆరోగ్య సురక్ష అని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల వైకాపా కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. మంగళ వారం చెరుకుంపాలెం సచివాలయం వద్ద జరిగిన జగన్నన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు ప్రారంబించారు. ఈసందర్బంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా వైకాపా బిసి సెల్ అధ్యక్షులు అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి ఇంటింటా సర్వే చేయించి కార్పోరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడానికి కృషి చేసారన్నారు. మండల సచివాలయాల కన్వీనరు కొంగర మురళీకృష్ణ మాట్లాడు తూ మన ఇంటివద్ధకే వైద్యసేవలను అందించడం ఒక వరమని అన్నారు. దోమతెరలను ప్రతీ ఒక్క రూ వినియోగించాలని సబ్‌యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్ అన్నారు. అంగన్వడీ కేంద్రాలు ద్వా రా అందిస్తున్న పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని గర్భవతులు, బాలింతలను సిడిపి ఓ దేవమణి సూచించారు. అనంతరం ఐసిడియస్ సూపర్‌వైజర్ నాగజయలక్ష్మి ఆద్వర్యంలో ఏర్పా టు చేసి పోషకాహారస్టాల్‌ను ప్రజాప్రతినిధులు చూసి వంటకాలను రుచి చూసారు. 313 మంది రోగులకు డా.యామినిప్రియ, డా.సుష్మ, గైనకాలజిస్టు డా.రహీమానస్రిమ్, జనరల్ వైద్యనిపుణులు డా.వి.మహీదర్ వైద్యసేవలను అందించారు. 105 మందికి కంటిపరీక్షలకు కంటివైద్య సహాయకులు నానాజీ పరీక్షలను చేసారు. సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, మండల వైకాపా కన్వీ నర్ శింగిరెడ్డి రామకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, జిల్లా వైకాపా బిసి సెల్ అధ్యక్షులు అధికారి సత్యనారాయణ, వైకాపా నాయకులు తుమ్మల వెంకట్రావు, పొడుగు లక్ష్మి (వార్డుమెంబరు), పిప్పల వెంకటరమణ, కుంచర్లపాటి రాజు, మడకం చిన్నాలుదొర, నెల్లిపూడి ప్రసాద్, అనుపోజు రాజా, వైబోయిన తాతబ్బాయి, అడ్డాల రాంబాబు, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, హెచ్‌వి వెంకట రమణ, యం.యల్.హెచ్‌పిలు సరస్వతి, మురళి, రమ్య, కుమారి, లక్ష్మి, ఎల్‌టి నాగేశ్వరరెడ్డి, హెల్త్‌అసిస్టెంట్లు శ్యామూల్, పద్ధరాజు, 104 డిఇఒ శ్రీనివాస్, శివకనకరాజు, అంగ న్‌వాడీ వర్కర్లు సూర్యకుమారి, బి.సునీత, పి.లక్ష్మి, వై.వరలక్ష్మి, కె.చిన్నతల్లి, ఆర్.రత్నకుమారి, డి. బుల్లమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగూర్‌వల్లీ, సచివాలయ ఉద్యోగులు, ఆశవర్కర్లు, వలంటీరు పాల్గొన్నారు.

## బలిజిపాడులో వైయస్ఆర్ బీమా సొమ్ములు అందజేత



రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వంచంగి పంచాయతీ బలిజిపాడు గ్రామానికి చెందిన మిరియాల సుబ్బారావు (48)సం. ఈనెల 9తేదీన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ మరణించడం జరిగింది. వైయస్ఆర్ భీమా సహాయంలో భాగంగా రూ.10వేలు ను మంగళవారం సర్పంచ్ కూంట్రు కాంతం మృతుని భార్య రాధకు అందించారు. ప్రభుత్వం అన్ని పధకాలను అమలు చేస్తుందని కాంతం అన్నారు. సర్పంచులు కూంట్రు కాంతం, తొంటా ఆదిరాజు, సచివాలయాల వైకాపా ఇన్‌చార్జులు కూంట్రు అర్జున్, మంపా నరసింహ, పంచాయతీ కార్యదర్శి విష్ణుమూర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ దూరిపూడి శ్రీనివాస్‌రెడ్డి, గృహసారధులు నల్లబ్బాయి, కె.రాజబాబు, కె.లక్ష్మణ్, పెద్ధలు డి.ప్రకాశం, కె.దేవుడు, వలంటీర్లు శ్యామ్, ఇజ్రాయిల్, స్థానిక పెద్ధలు పాల్గొన్నారు.

## విఓఏలకు ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ



రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త
అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో మంగళవారం మండల మహిళా సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి అద్యక్షతన విఓఏలకు ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణా కార్యక్రమం జరిగింది. మహిళా సంఘ సభ్యులు పొదుపుచేస్తూ ఖర్చులను తగ్గించుకుని ఆర్ధికంగా బలోపేతానికి చేయాల్సిన అంశాలపై ఆదినారాయణ వివరించారు. ఒక్కో మహిళ రూ.20లు నెలపొదుపు చేస్తే ఆసొమ్ముల్లో రూ.1,500లు యస్.హెచ్.జి. ఉంచి, రూ.500లను మండల సమైఖ్యకు పంపితే ఆసొమ్ములను తిరిగి రుణంగా పొందే అవకాశం ఉంటుందన్నారు. చిన్న సంఘాలకు రూ.3లక్షలు, విఒకు రూ.5లక్షలులోపు రుణంగా మాత్రమే ఇవ్వాలన్నారు. చిన్నసంఘ రుణసొమ్ములను 18 నుండి 24 వాయిదాల్లో చెల్లించాలన్నారు. మండలంలో 59 విఒల పరిధిలో 2సం.పూర్తయిన లీడర్లను మార్పు చేయాలన్నారు. నవంబరు 17 తేదీలోపు మండల మహిళా సమైఖ్య లీడర్లు మార్పు జరుగుతుందని ఏపియం ఆదినారాయణ వెల్లడించారు. ఈకార్యక్రమంలో మండల సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి, సెక్రటరీ పూసం లింగమ్మ, ట్రెజరర్ బీరబోయిన జోగారత్నం, సిసిలు పూర్ణిమ, గౌరమ్మ, నిర్మల, సూర్యనారాయణ, సింహాచలం, నానిబాబు, సిబ్బంది రాజశేఖర్, అనూష, 59 మంది విఒఏలు పాల్గొన్నారు.

## నేడు లోదొడ్డిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గ్రామంలో బుధవారం గన్నన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచ్ లోతా రామారావు అధ్యక్షతన జరుగుతుందని యంపిడిఓ. యల్.యాదగిరీశ్వరరావు తెలిపారు. లోదొడ్డి పంచాయితీలో గల లోదొడ్డి, కిండంగి, పూదేడు, పాపాలెట్టి, కేశవరం గ్రామాల్లో అనారోగ్య సమస్యలు ఉన్న వారంతా ఈవైద్యశిబిరానికి వచ్చి మెరుగైన వైద్యసేవలను పొందాలని యంపిడిఓ కోరుతున్నారు.

## అన్నపూర్ణదేవి అవతారంలో దుర్గాదేవి



రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త
దేవీశరన్నవరాత్రులు సందర్బంగా అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల అన్ని ఆలయా ల్లో అన్నపూర్ణదేవి అవతారంలో భక్తులు దుర్గాదేవి విని అలంకరించి పూజలను చేసారు. అమ్మవారిని సహస్ర కుంకుమార్చన, సహస్ర కలువపువ్వులు, పారిజాతాలతో అమ్మవారికి పూజలు చేసారు. అన్నపూర్ణాదేవికి నిత్యాన్నదాన స్వరూపిణి అనే పేరు ఉంది. అమ్మవారి వద్ద దాన్యం, బియ్యం ఉంచి పూజలను చేయడం జరుగుతుంది. పూజలు అనంతరం దాన్యం, బియ్యంను భక్తులకు పంపిణీ చేసారు. దాన్యాన్ని సాగు సమయంలో విత్తనాలు కలిపి జల్లుతారు. బియ్యంను రోజు వారే బియ్యంలో ఉంచి వినియోగించడం వలన వంటలు, ఆహారానికి కొరత లేకుండా అమ్మవారు చూస్తారని భక్తులు ప్రగాఢ విశ్వాసం. మండలంలో శరభవరం, సూరంపాలెం, రాజవొమ్మంగి, కిర్రాబు, కొత్తకొండ, లబ్బర్తి, లాగరాయి, దూసరపాము, తంటికొండ, గింజర్తి, వట్టిగెడ్డ, జెడ్డంగి, ఎబికాలని, చికిలింత, వాతంగి, చెరుకుంపాలెం, వైజంకరావుపేటలో గల దుర్గాదేవి ఆలయాల్లో ఉదయం నుండే భక్తులు పూజలను చేయడానికి బారులు తీరారు.

## జగనన్న ఆరోగ్య సురక్షలో 320 మందికి వైద్యసేవలు



రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 9 తేదీన రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి అధ్యక్షతన జరిగిన వైద్యశిబిరాన్ని జెడ్‌పిటిసి వదుగుల జ్యోతి ప్రారంభించారు. డా.లిఖిత, డా.యామినిప్రియ, డా.రెహమాన్‌నాశ్రి 321 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. 64 మందికి కంటి పరీక్షలను నానాజీ చేసారు. ఈసందర్బంగా సర్పంచ్ రమణి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. యంపిపి గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అందిస్తూ ఆరోగ్య పరిరక్షణ కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. ప్రజాసంక్షేమం కోసం ముఖ్యమంత్రి నిరంతరం శ్రమిస్తున్నారని జెడ్‌పిటిసి వదుగుల జ్యోతి అన్నారు. వైస్‌యంపిపి చప్పా సత్యచంద్రరాణి మాట్లాడుతూ మన ఆరోగ్యం మనచేతుల్లో ఉందని అన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో ప్రజలకు అత్యవసర వైద్యసేవలు అందించడానికి ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌భాస్కర్. ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి కృషి చేస్తున్నారని సొసైటీ అధ్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ వెల్లడించారు. అనంతరం ఐసిడియస్ సిడిపిఓ యల్.దేవమణి ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ అరుణలత పర్యవేక్షణలో శ్రీమంతాలను చేసారు. మహిళా ప్రజాప్రతినిధులు శ్రీమంతాల మహిళలను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల వైకాపా కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, దాట్ల వెంకటేశ్వర్‌రాజు, సర్పంచ్ గొల్లపూడి రమణి, జెడ్‌పిటిసి వదుగుల జ్యోతి, వైస్‌యంపిపిలు చప్పా సత్యచంద్రరాణి, జర్తా రాజేశ్వరి, జిల్లా వైకాపా బిసి సెల్ అధ్యక్షులు అధికారి సత్యనారాయణ, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, వైకాపి నేతలు చప్పా ప్రసాద్, వీడిపల్లి శాంతకుమారి, నాగులపల్లి కుశరాజు, కనిగిరి దుర్గాప్రసాద్, జర్తా జాన్‌బాబు, కనిగిరి వీరబాబు, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు, సిడిపిఓ యల్.దేవమణి, సిహెచ్ఓ పద్మావతి, వీడిపల్లి ప్రసాద్, రమాబాయి, లక్ష్మమ్మ, కె.లక్ష్మణరావు, వి.దేవి, సంపత్‌కుమార్, భవాని, మహేశ్వరి, సత్యవతి, రత్నకుమారి, 104 డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## మాతా, శిశు సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి

### -ఎంపిపి గోము వెంకటలక్ష్మి



రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త
మాతా, శిశు సంక్షేమానికి ప్రభుత్వం విశేషకృషి చేస్తుందని అల్లూరిజిల్లా రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. 9తేదీన రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచ్ గొల్లపూడి రమణి అద్యక్షతన జరిగింది. జెడ్‌పిటిసి వదుగుల జ్యోతి వైద్యశిబిరాన్ని ప్రారంబించారు. ఈసందర్భంగా రాజవొమ్మంగి ఐసిడియస్ సిడిపిఒ యల్.దేవమణి ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ పి.అరుణలత అద్యక్షతన శ్రీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీమంత మహిళలకు మహిళా ప్రజాప్రతినిధులు బొట్టుపెట్టి, నూతనవస్త్రాలు, గాజులు, పండ్లు అందించి అక్షింతలను వేసి ఆశీర్వదించారు. యంపిపి గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఈప్రభుత్వంలో గర్భవతులు, బాలింతలు పోషకాహారానికి అంగన్‌వాడీ కేంద్రాలకు రాకుండా నేరుగా ఇంటివద్ధకే ఇవ్వడం జరుగుతుందన్నారు. రక్తహీనత నివారణకు 12 రకాలు పోషక విలువల పదార్ధాలను ఇస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో ప్రసవానికి ముందే సకాలంలో వైద్యసేవలను పొందవచ్చునన్నారు. ప్రసవాంతరం తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనంలో ఇంటివద్ధకే చేర్చడం జరుగుతున్నట్లు యంపిపి వెల్లడించారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ యల్.దేవమణి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ,యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వదుగుల జ్యోతి,సర్పంచ్ గొల్లపూడి రమణి, వైస్‌యంపిపి చప్పా సత్యచంద్రరాణి, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, చీడిపల్లి శాంతకుమారి, అంగన్‌వాడీ వర్కర్లు పి.లక్ష్మి, కె.వెంకటలక్ష్మి, పి.వీరలక్ష్మి,సత్యవతి, గౌరీపార్వతి, చిన్ని కుమారి, నర్సివేణి, లక్ష్మి, రాజేశ్వరి, ఎర్రయ్యమ్మ, సుదంరమ్మ, నూకరత్నం, రమణి, ఎల్.వీరలక్ష్మి పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై కంచాలతో నిరసన



పాడేరు,అక్టోబర్17,ప్రభాతవార్త:
బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా పాడేరు మండలం చిలకలమామిడి చెక్‌పోస్టు సమీపంలో ఉన్న వేదపండితుల ఆశ్రమంలో టిడిపి అధినేత నారాచంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా జైలు నుంచి బయటకు రావాలని ప్రార్థిస్తూ శ్రీ బాలత్రిపుర సుందరీదేవి ఆలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే ఖాళీ కంచాలు పట్టుకొని చంద్రబాబు అక్రమ అరెస్టుకు పండితులతో కలిసి బొర్రా నాగరాజు నిరసన తెలియజేసారు.

## రాయిగడ్డ, పి.కొత్తూరులో బాబుతో నేను కార్యక్రమం



పాడేరు,అక్టోబర్17,ప్రభాతవార్త:
బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గం సీనియర్ల నాయకత్వం లో మాజీ మంత్రి మత్స్యరాసమణికుమారి,మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ,మాజీ జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుళ్లి సుబ్బారావు అధ్యక్షతలో పాడేరు మండలం ఇరడాపల్లి పంచాయితీ రాయిగడ్డ,పి.కొత్తూరు గ్రామాల్లో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ గ్రామాల్లో బాబుతో నేను కరపత్రాలను నాయకులు పంపిణీ చేసారు.నారాలోకేష్ పాదయాత్రకు ప్రజలనుంచి విశేషంగా ఆధరణ రావడంతో ఓర్వలేక జగన్ ప్రభుత్వం అక్రమ అరెస్టులను రాజకీయ కక్షతో పోలీసులతో రాజ్యాంగ చట్టాన్ని ఉల్లంఘిస్తూ దొంగ అరెస్టులు చేసి చంద్రబాబునాయుడును ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రజలకు మాజీ మంత్రి మణికుమారి,మాజీ జిల్లా చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ,మాజీ జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు కరపత్రాలను పంపిణీ చేస్తూ వివరించారు.2024 సంవత్సరంలో జరగనున్న ఎన్నికల్లో జగన్ కు బుద్దిచెప్పాలని వారు పిలుపు నిచ్చారు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హాయాంలో ఎన్నో గిరిజనాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిందన్నారు.అలాగే జైలులో ఉన చంద్రబాబునాయుడు త్వరగా విడుదల కావాలని దేవుళ్లను ప్రజలు ప్రార్థించాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎం.మణికుమారి,వంజంగి కాంతమ్మ,కొట్టగుల్లి సుబ్బారావులు కోరారు.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు కించే కొండబాబు,రేగం మత్స్యరాజు,కించే రమణ,లక్ష్మయ్య,లక్ష్మి,టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు వినోధ్,సత్యవతి,ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

## గంజాయిగుడలో దొన్ను దొర ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం

అరకులోయ, అక్టోబర్ 17, ప్రభాతవార్త:



అరకులోయ మండలంలోని పెదల బుడు మేజర్ పంచాయతీ పరిదిలోకి వచ్చే గంజాయి గుడ గ్రామం సమీపం లో మంగళవారం తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర ఆద్వర్యంలో పార్టీ కార్యకర్తల ప్రత్యేక సమావేశం జరిగింది. అరకులోయ నియోజకవర్గం కు చెందిన ఆరు మండలాలను నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు సుమారు వెయ్యి మంది వరకు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ వైసిపి పాలన లో టిడిపి నాయకులను అక్రమంగా అరెస్ట లు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస పాలన కొనసాగుతుందని చెప్పారు. తమ పార్టీ అదినాయకుడు చంద్రబాబు నాయుడు పై ఎటువంటి ఆదారాలు లేకుండా తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా అరెస్టు చేసినట్లు ఆయన ఆరోపించారు. వైసిపి చేస్తున్న దౌర్జన్యాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని నిర్న యం తీసుకున్నామన్నారు. ఈ మేరకు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపా రు. తమ పార్టీకి, నాయకుడికి జరిగిన అన్యాయంపై ప్రజల దగ్గరకు వెళ్ళి వివరిస్తామన్నారు. వైసిపి వచ్చిన దగ్గరనుండి గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందలేదని చెప్పారు. అభివృద్ధి 20 ఏళ్ళకు వెనకకు వెళ్ళిపోయిందని అన్నారు. ఇప్పటికీ డోలి మోతే గతవుతుందన్నారు. విద్య, రహదారి, తాగునీరు వంటి సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. వైసిపి ప్రభుత్వం గిరిజన యువతకు అన్యాయం చేసిందన్నారు. బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలన్న కుట్రను ఈ ప్రభుత్వం పన్నిందని చెప్పారు. వీటన్నింటిని ప్రజల వద్దకు తీసుకువెళ్తామని తెలిపారు. ఎన్నికలు దగ్గర పడుతున్నాయని, అరకులోయ నియోజకవర్గం లో టిడిపి ని గెలిపించుకుని, తమ నాయకుడికి గిఫ్ట్‌గా ఇస్తామన్నారు. రాష్ట్రంలో తిరిగి తెలుగుదేశం పార్టీ అదికారం లోకి వస్తుందని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, మాజీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ భూర్జ లక్ష్మి, కుమార్, ఇచ్ఛావతి, బొరి బొరి లక్ష్మి, కొర్ర నీరజ లక్ష్మి కుమారి, లకోయి మహదేవ్, శ్రీనివాసరావు, స్వాభి దొన్ను, అప్పలమ్మ, గొల్లోరి సుబ్బారావు, ఒనాది, కొర్రా దన్నేరావు, పాంగి సుబ్బారావు, పి సుబ్బారావు, సాకేరి అర్జున్, కుండయ్య, లకే అశోక్, బాస్కరావు, రామ్మూర్తి, లక్ష్మణ్, అప్పారావు, బొంజుబాబు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైటప్: మాట్లాడుతన్న కార్మిక సంఘం నాయకులు. 17 ఏఆర్‌కే 02.

## జిల్లా టూరిజం కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించండి

### సమస్య పరిష్కారం కాకపోతే ఈ నెల 22 తర్వాత సమ్మె బాట

అరకులోయ,అక్టోబర్ 17, ప్రభాతవార్త:





అల్లూరి జిల్లా పరిదిలో ఉన్న ఏపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లోని వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని ఏపిటిసి ఎండిడబ్ల్యూఈ అండ్ డబ్ల్యూ యు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి గంగరాజు, అల్లూరి సీతారామరాజు జిల్లా అద య్క్షులు ఆర్‌వి నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి వి అంజలి రావు, రాష్ట్ర సభ్యులు వి బాబురావు, కె ఒనాది డిమాండ్ చేసారు. మంగళవారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయం లో సిఐటియు ఆద్వర్యంలో టూరిజం కార్మికులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టూరిజం కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, లేకుంటే ఈనెల 22 తర్వాత సమ్మె బాట తప్పదని హెచ్చరించారు. ఏపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లోని వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై గతంలో అనేక సందర్భాల్లో టూరిజం యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చామని, అయినా నేటికి సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఈ నెల 22 తరువాత సమ్మె కు వెళ్తున్నట్లు తెలిపారు. టూరిజం కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, గతంలో యాజమాన్యం చేసిన ఒప్పందం అమలు చేయాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులందరికీ హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేసి, విద్యార్హతలను బట్టి కాం ట్రాక్టు , ఔట్ సోర్సింగ్ వారికి పదోన్నతి కల్పించాలని, అల్లూరి జిల్లా ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలని, పర్యాటక శాఖ లోని బ్యాక్ లాగ్ పోస్టులు గిరిజన కార్మికులతోనే భర్తీ చేయాలన్న తదితర డిమాండ్లను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఏ సంజీవ రావు, డి బుద్ద రాజు, జె సురేష్ కుమార్, దర్మ, సన్యాసమ్మ, జి గురు, సభ్యులు జి మహేష్, పి విజయ్, సదా శివ, కృప, చిరంజీవి, టి నగేష్, వై జి లింగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ సత్యవతి



కశింకోట,అక్టోబర్ 17 ప్రభాతవార్త
మండలంలో కొత్తపెల్లి గ్రామంలో హైస్కూల్‌ల్లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్యఅతిదిజగా ఎంపీ బీశెట్టి సత్యవతి పాల్గొన్నారు.డాక్టర్ తిరుమలరావు ఆధ్వర్యంలో డి.ఎం.ఎం.హెచ్.ఏ హేమంత్ పరిరక్షణలో డాక్టర్ రమేష్ గౌతమ్ డాక్టర్ రవితేజ జనరల్ వ్యాధి కంటి పరిక్షలు గర్భిణి స్త్రీలు పరీక్షలు సుమారు పది స్టాల్ తో ఏర్పాటు చేశారు.ఈ కార్యమ్రంలో ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్యనాయుడు మండల పార్టీ అధ్యక్షులు మలసాల లక్ష్మి కిషోర్,గొల్లవెల్లి శ్రీనివాసరావు,వైస్ ఎంపీపీ నమ్మి మీన పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు సర్పంచ్ అద్దిపల్లి శ్రీనివాసరావు కోన నాయుడు ఆశ వర్కర్స్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ ఆలయంలో టిడిపి నేతల ప్రత్యేక పూజలు

### 'చంద్రబాబు'ఆరోగ్యంకొరకు 108మెట్లుకు కొబ్బరికాయలు



కొయ్యూరు, అక్టోబర్17, ప్రభాతవార్త
టిడిపి అధినేత చంద్రబాబు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ నేతృత్వంలో మంగళవారం కొయ్యూరు కనకదుర్గ ఆలయంలో మండలం డిపినేతలు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయానికిగల 108 మెట్లుకి వందలాది కొబ్బరి కాయలుకొట్టి చంద్రబా బుపై పెట్టిన అక్రమకేసులు వీగిపోవాలని, చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారికి కుంకుమపూ జలుచేయించి వేడుకున్నారు. సర్పంచ్ మాకాడబాలరాజు, మేడిబోయినచిన్నా, మొట్టడం వీరయ్యదొర, మాజీఎంపిటిసి మాకాడసరస్వతి, ఉబ్బలరాజేష్, గాలిసత్య వతి, కివచె సత్య వతి, వాసంరాంబాబు, కొట్టేడిభాస్కర్రావు, మొట్టడం నాగార్జున, కార్యకర్తలు, భవానిభక్తులు, అభిమానులు పాల్గొన్నారు.

## తారురోడ్డు ధ్వంసం చేస్తే డ్రైవర్ల తాటతీస్తాం

### చీడిపాలెం సర్పంచ్ నత్తూరు సోమన్నదొర,వార్డుమెంబర్లు హెచ్చరిక



కొయ్యూరు, అక్టోబర్17, ప్రభాతవార్త
తమ పంచాయితీపరిధిలోని ఐటిడిఏకోలని నుండి చీడిపాలెం మీదుగా ఇటీవల నూతనంగా నిర్మించిన తారురోడ్డును దుక్కు,దమ్ముట్రాక్టర్ల డ్రైవర్లు ధ్వంసంచేస్తే తగిన నష్టపరిహారం వసూలుచేయడంతోపాటు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదుచేస్తామని చీడిపాలెంసర్పంచ్ నత్తూరుసోమన్నదొర, పంచాయితీ వార్డుమెంబర్లు హెచ్చరించారు. గతకొద్ది సంవత్సరాల క్రితం చీడిపాలెం గ్రామానికి నిర్మించిన తారురోడ్డుపై దుక్కు,దమ్ముట్రాకర్లు ఎక్కడంతో అనతికాలంలోనే రోడ్డు ధ్వంసమైందన్నారు. మరలా ఎన్నో వినతుల అనంతరం తమగ్రామానికి తారురోడ్డు నిర్మాణం జరిగిందన్నారు. ఈ రోడ్డును కాపాడు కోవాల్సిన బాధ్యత పంచాయితీప్రజలపై ఉందన్నారు. ట్రాక్టరు డ్రైవర్లు విజ్ఞతతో వ్యవహరించి తమకు సహకరించాలని, లేదంటే తగుచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వార్డుమెంబర్లు, కన్వీనర్లు, గృహసారధులు, చీడిపాలెంగ్రామప్రజలు వంతల నారాయణమ్మ, వంతలమణి, లక్ష్మణ్, లోవరాజు, పసాదులపెద్దమ్ములు, రాజమ్మ, తదితరపెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నా .. మా నక్కపల్లి డిగ్రీ కళాశాల

## శంకుస్థాపన మీ చేతులతో చేయాలి

### ముఖ్యమంత్రి జగన్ కోరిన వైకాపా రాష్ట్రనేత వీసంరామకృష్ణ



నక్కపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త
అన్నా జగనన్న పాదయాత్రలో మీరు ఏమైతే మాటిచ్చారో ఆమాటప్రకారం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న నక్కపల్లి డిగ్రీ కళాశాల కలను నేరవేర్చిన మీకు ఏమిచ్చినా పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలు రుణం తీర్చుకోలేరని రాష్ట్రపట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్, కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసంరామకృష్ణ ముఖ్యమంత్రి జగనన్నతో అన్నారు. అనకాపల్లిజిల్లా పర్యటనకు వచ్చిన సియం జగన్మోహన్‌రెడ్డిని వీసం రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసారు. దుశ్శాలువాతో జగనన్న సత్కరించారు. ఆసందర్భంలో నక్కపల్లి డిగ్రీకళాశాల శంఖుస్థాపన కార్యక్రమం మీచేతుల మీదుగా చేయాలని ముఖ్యమ ంత్రి జగన్మోహన్‌రెడ్డిని రామకృష్ణ కోరారు. స్పందించిన జగన్ తప్పనిసరిగా నక్కపల్లి వస్తానని చెప్పడంతో సంతోషం వ్యక్తంచేసారు. ఇదే సంధర్భంలో మెరకప్రాం తాలైన 18గ్రామాలలో లోవోల్టేజ్ సమస్య నుంచి ఉత్తరాంధ్రారీజినల్ కో-ఆర్డినేటర్ వైవిసుబ్బారెడ్డి ప్రత్యేక శ్రద్ధపెట్టి విముక్తికల్పించారని ఆసమస్య తీరిందని సియం జగన్మోహన్‌రెడ్డికి వీసం వివరించారు. అన్నా రామకృష్ణా కష్టపడు మంచి భవిష్యత్ ఉంటాదని ముఖ్యమంత్రి జగన్ వీసంరామకృష్ణను అభినందించినట్లు తెలిసింది.


### అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరుచేసి

## మీ చేతులమీదుగా శంఖుస్థాపనలు చేయాలి

### నక్కపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నారాయణరావు

నక్కపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త
గొడ్డిచెర్ల విద్యుత్‌సబ్‌స్టేషన్‌పరిది 18గ్రామాల విద్యుత్‌సమస్య, అలాగే నక్కపల్లిగ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన డిగ్రీకళాశాలభవననిర్మాణాలు మంజూరుచేసి తమచేతులమీదుగా శంఖుస్థాపనలు చేయాలని నక్కపల్లి మండలపరిషత్ ఉపాధ్యక్షులు, దొంకాడ ఎంపిటిసి వీసం నారాయణరావు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వినతిపత్రం ద్వారా విన్నవించారు. గొడ్డిచెర్ల గ్రామం పరిధిలో 18గ్రామాలకు సంభందించి విద్యుత్‌సబ్‌స్టేషన్ సుమారు 8ఏళ్ళక్రితం ఏర్పాటుచేసారని, గోడ్డిచెర్లస్టేషన్‌పరిధిలో వైఎస్సార్ మెరకగ్రామాలకు మధ్యలో రైల్వేట్రాకు ఉండటంతో ట్రాక్‌మీదుగా లైన్లువేయడానికి రైల్వేశాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంది. అండర్‌గ్రౌండ్ కేబుల్‌వేసి జగన్నాధపురం, దొంకాడ, రేబాక, కొత్తూరు, రమణయ్యపేట, దోసలపాడు, చీడిక, కొత్తూరు, తదితర గ్రామాలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాల్సి ఉంది. సదరు గ్రామాలకు విద్యుత్‌లైన్లు నిమిత్తం రైల్వేశాఖ వారినుంచి అనుమతి ఇప్పించవలసిందిగా కోరుతున్నట్లు తెలిపారు. నక్కపల్లి మండలం నక్కపల్లి గ్రామంలో ఇటీవల తమ ప్రభుత్వ డిగ్రీకళాశాల మంజూరుచేసి ఈచుట్టుప్రక్కల గ్రామాల విద్యార్ధులకు ఉన్నతచదువులు చదువుకునే విధంగా డిగ్రీ కళాశాల మంజూరుచేసారని తెలిపారు. సదరు డిగ్రీకళాశాల నక్కపల్లి గ్రామంలో మార్కెట్‌కు ఆనుకుని ఉన్న జాతీయరహదారి ఉన్న సుమారు 5కోట్ల విలువచేసే స్థలానికి డిగ్రీకళాశాల కేటాయించినట్లు తెలిపారు. సదరు కేటాయించిన భవనాలు నిర్మాణాలకు నిదులు మంజూరుచేసి తమచేతులమీదుగా శంఖుస్థాపన చేయాల్సిందిగా ఇచ్చిన వినతిపత్రంద్వారా కోరారు.

## పేట పోలీస్‌స్టేష తనిఖీ చేసిన ఎస్పీ మురళీకృష్ణ



పాయకరావుపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త
పాయకరావుపేట పోలీస్‌స్టేషన్‌ను అనకాపల్లిజిల్లా ఎస్పీ కెవిమురళీకృష్ణ తనిఖీ చేసారు. స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎస్పీమురళీకృష్ణ అక్కడ కార్యక్రమం అనంతరం పేటపోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసారు. పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు అలాగే క్రైమ్‌రేటు పరిశీలించారు. స్టేషన్‌ను పరిశుభ్రతగా ఉంచాలని ఆదేశించారు. పేటమండలపరిధిలో ఎలాంటి నేరాలు, చోరీలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని చెప్పారు. సిబ్బంది ఆర్ధిక ఇబ్బందులు జిల్లాఎస్పీ మురళీకృష్ణ తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సిఐఅప్పలరాజు, ఎస్ఐ రమేష్, ఏఎస్ఐ గోవిందరావు ఉన్నారు.

ప్రభాత వార్త

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

విశాఖపట్నం జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి,ముంచంగిపుట్టు, అనంతగిరి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 25-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

# ప్రజారోగ్య భద్రతే సీఎం లక్ష్యం

**-ఉత్తర నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కెకె రాజు**





విశాఖపట్నం అక్టోబర్ 17, ప్రభాతవార్త

ప్రజారోగ్య భద్రతే లక్ష్యంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డు ఎస్ఆర్ నగర్ డా వైయస్ ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యుపిహెచ్‌సి) వద్ద 49,50 వార్డుల సచివాలయం పరిధి, 24వ వార్డు సచివాలయం పరిధికి సంబంధించిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కె కె రాజు హాజరై మాట్లాడుతూ ఏపీ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి అనేక విధాలుగా కృషి చేస్తున్నారన్నారు. వైయస్ఆర్ ఆరోగ్య పథకం ద్వారా అనేక వ్యాధులను ఈ పథకంలోకి చేర్చడం జరిగిందని ఒక్క రూపాయి నుంచి ఎంత ఖర్చు అయిన కూడా అమలయ్యే విధంగా సమూల మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. కొవిడ్ ఆ వైద్యం ఆరోగ్యశ్రీ లోకి రాని ఎటువంటి హాస్పిటల్లో వైద్యం చేయించుకుని దానికి సంబంధించిన బిల్స్ సీఎం కార్యాలయానికి సబ్మిట్ చేస్తే సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆ ఖర్చులు రీయంబర్స్మెంట్ పెట్టుకునే విధంగా కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలోడిప్యూటీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు, 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి జిసిఎస్ మండల కన్వీనర్లు నీలి రవి, మురళీ క్రిష్ణ రెడ్డి, యన్ రవికుమార్, ఆదిరెడ్డి శ్రీను, సరస్వతమ్మ, కర్రి రామారెడ్డి, భూలోక శంకర్ 24, 49వ వార్డు కన్వీనర్లు సీనియర్ నాయకులు పెద్దలు జీవీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, వాలంటరీ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్రోమా వార్షిక ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ ప్రచారం ప్రారంభం

అల్లిపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

టాటా ఎంటర్‌ప్రైజ్ క్రోమా తమ వార్షిక, భారీ ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ ప్రచారంతో తిరిగి వచ్చింది క్రోమా స్టోర్స్, క్రోమా వెబ్‌సైట్ క్రోమా డాట్‌కామ్ అంతటా గృహోపకరణాలు టీవీలు, ల్యాప్ టాప్‌లు మొబైల్‌లు మరిన్ని విభాగాలలో డీల్‌లు, ఎంతో ఆసక్తిగా ఎదురుచుస్తున్న ఆఫర్‌లు 25 అక్టోబర్ 2023 వరకు అందుబాటులో ఉంటాయి. అదనంగా జీవితకాలంలో ఒకసారి మాత్రమే అన్నట్లుగా క్రోమా నుంచి కొనుగోలు చేసే కస్టమర్‌లు స్టోర్‌లలో లక్కీడ్రా ద్వారా కిక్ ఈవీ ద్వారా ఎలక్ట్రిక్ బైక్‌లను గెలుచుకునే అవకాశం ఉంది క్రోమా రాష్ట్రవ్యాప్తంగా 13ప్లస్ స్టోర్‌లు క్రోమా డాట్‌కామ్ నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. రాష్ట్రంలోని శక్తివంతమైన కమ్యూనిటీల నుంచి అందుతున్న అద్భుతమైన స్పందన ద్వారా మరింత విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు.

# కిండర్ షాకో-బాన్స్ క్రిస్పీని పరిచయం చేసిన ఫెర్రోరో ఇండియా

విశాఖపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

ఆహ్లాదకరమైన క్షణాలను ఒక చక్కని బంధంతో ఆచరించుకునేందుకు రుచికరమైన ట్రీట్ వైవిధ్యాన్ని వేడుక చేసుకునేలా ముగ్గురు ప్రసిద్ధ బ్రాండ్ రాయబారులతో కిండర్ భాగస్వామ్యం నటి కరిష్మా కపూర్, శభాశ్రీ గుంగూలీ ఇన్‌ఫ్లూయెన్సర్ స్నేహారెడ్డి చాకెట్ల తీపి ఉత్పత్తుల తయారీలో ప్రపంచంలోని ప్రముఖ తయారీదారులలో ఒకటైన ఫెర్రెరో గ్రూప్‌లో భాగమైన ఫెర్రెరో ఇండియా ప్రైవేటు లిమిటెడ్ కిండర్ షోకో బాన్స్ క్రిస్టీని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. వినియోగదారులకు వినూత్నమైన ఆఫర్‌లను పరిచయం చేసే వారసత్వంతో మహారాష్ట్రలోని బారామతి ప్లాంట్‌లో ముడి పదార్థాలతో స్థానికంగానే తయారు చేస్తోంది.ఒక అడుగు ముందుకు వేస్తోంది తన ఉత్పత్తుల శ్రేణి విస్తరణ భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న స్నాకింగ్ విభాగంలోకి పెర్రెరో ప్రవేశాన్ని సూచిస్తుంది. వృద్ధి చెందుతున్న అవకాశాలన మెరుగుపరుచుకుంటూ వుంది. ఈసందర్భంగా ఫెర్రెరో ఇండియా మేనేజింగ్ డైరెక్టర రుడాల్ఫ్ సెక్వేరా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఫెర్రెరోకు భారతదేశం ముఖ్యమైన మార్కెట్‌లలో ఒకటి భారతదేశంలో తన ఉత్పత్తుల విస్తరణకు దృష్టి సారించింది. భారతదేశంలో విజయవంతంగా తయారు చేయబడిన కిండర్ షాకో బాన్స్ క్రిస్పీలో ప్రత్యేకమైన ఆవిష్కరణతో కిండర్ పోర్ట్ఫోలియోను విస్తరించడం పట్ల మేము సంతోషిస్తున్నాము అని తెలిపారు.

# నేడు అప్పన్న దర్శనానికి వెళ్లనున్న కొమ్మినేని



జగదాంబ, అక్టోబర్ 17, ప్రభాతవార్త

ఒకరోజు పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ సి.రాఘవాచారి మీడియా అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు మంగళవారం విశాఖపట్నం చేరుకున్నారు. నరసింహస్వామి దర్శనం, ఇతర కార్యక్రమాల నిమిత్తం విశాఖ విచ్చేసిన ఆయన సింహాచలం దేవస్థానం పరిధిలోని ఆనంద నిలయంలో రాత్రికి బస చేసారు. ఈ క్రమంలో కొంతమంది మీడియా ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు. బుధవారం ఉదయం స్వామి వారి దర్శనం అనంతరం రోడ్డు మార్గం ద్వారా విజయనగరం వెళ్తారు.

# రొయ్యల చెరువులో విషప్రయోగం

**- 30 లక్షల విలువైన రొయ్యలు మృతి**



జగదాంబ, అక్టోబర్ 17, ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలంలోని జాలరి గ్రామమైన పూడిమడక శివారు కడపాలెం పరిధిలోని రొయ్యల చెరువులో విషం కలిసి 30 లక్షల రూపాయల రొయ్యలు మృతిచెందాయి.దీంతో సదరు రొయ్యల చెరువు లీజు వ్యాపారి కె.కాశీరావు పోలీసులు ఫిర్యాదుచేసారు. పూడిమడకకకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఈ దురాఘతానికి పాల్పడ్డారంటూ సదరు భాధితులు ఫిర్యాదులో పేర్కొ న్నారు. వాడనర్సా పురానికి చెందిన తాను జీవనం కోసం రొయ్యల వ్యాపారం చేసుకుంటు 12ఎకరాల ఎరువును లీజుకు తీసుకున్నానని తెలిపారు.పూడిమడకకు చెందిన ఒక వ్యక్తి కొన్నాళ్ళుగా వేధిస్తూ ఫిర్యాదులు చేసేవాడని, అతని ప్రోద్భలంతోనే విషం కలిపారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.సోమవారం రాత్రి సమయంలో ఇద్దరు వ్యక్తులు చెరువు వద్ద అనుమానాస్పదంగా సంచరించడం తన చెరువులో పనిచేసేవారు చూసారని, కానీ ఇలా చేస్తాడని తాను ఊహించలేదని ఆయన వాపోయారు. కుటుంబానికి న్యాయం చేయాలని, ఖశ్చితంగా విషం కలిపిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# పాకెట్‌లో అమరిపోయే ఫోల్డబుల్ కొత్త గెలాక్సీ స్మార్ట్‌ఫోన్

జగదాంబ, అక్టోబర్ 17, ప్రభాతవార్త

పండగసీజన్‌లో శామ్‌సంగ్ వారి ఐదవ తరానికిచెందిన ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ కొనుగోలుచేయడానికి ప్రయత్నించే వినియోగదారులకోసం పసుపురంగులో కొత్తగెలాక్సీ జెడ్ ఫ్లిప్5 గురించి శామ్‌సంగ్, భారతదేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీఈ రోజు ప్రకటించింది.ఈ ఏడాది పండగ సీజన్‌లో శామ్‌సంగ్ వారి ఉత్తమమైన పాకెట్‌లో మరిపోయే ఇవైజ్ కొనుగోలుచేయడానికి అన్వేసిస్తున్న వినియోగదారులకుకొత్త గెలాక్సి జెడ్‌ఫ్లిప్ఐ ఎల్లో మరిన్ని ఫ్షన్స్ అందిస్తుంది. ఇది నాలుగు రంగులలో లభిస్తుంది.పునరుత్తేజం కలిగించే ఎఒత్త ఓ్ల లాక్సీ జెడ్‌ఫ్లిప్ 5 చేరికతో తమ వ్యక్తిగత స్టైల్‌కి అనుకూలమైన మరిన్ని రంగుల ఎంపకలు వినియోగదారులకు అప్పుడు అందుబాటులో ఉంటాయి.


## రిపోర్టర్లు కావలెను

వార్త

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

విశాఖపట్నం జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు

భీమిలి, ఆనందపురం, తగరపువలస, పద్మనాభం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 25-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9052142215


# రొమ్ము క్యాన్సర్ తీవ్రమైన ఆరోగ్య సమస్య



జగదాంబ, అక్టోబర్ 17, ప్రభాతవార్త

రొమ్ముకాన్సర్ అనేది ప్రపంచ వ్యాప్తంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యగా మారిందని, దేశంలో ప్రతి 4 నిమిషాలకు ఒక మహిళకి రొమ్ముకాన్సర్ నిర్ధారణ అవుతుందని మహాత్మాగాంధీ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఎండి డాక్టర్ మురళీకృష్ణ వూన తెలిపారు. మంగళవారం నగరంలోని ఓ హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 50 శాతం మేరకు రొమ్ముక్యాన ్సర్‌లు ఆఖరి దశల్లో నిర్ధారణ అవుతున్నాయని, దీని ఫలితంగా మరణాల రేటు 45 శాతం వరకు పెరిగిం దన్నారు. మన దేశంలో 50 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న మహిళల్లో సంభవిస్తున్నా యన్నారు. చెడు ప్రోగ్నోస్టిక్ ట్రిపుల్-నెగటివ్ సబ్టైప్ రక్తము అధిక సంఖ్యలో ఉందన్నారు. దీన్ని నివారించడానికి ముందస్తుగా గుర్తించడం, సరైన చికిత్స కోసం అవగాహన కల్పించడం ముఖ్యమ న్నారు.జీవనశైలి మార్పులు, కౌమారదశ వివాహాలు,ఆలస్యంగా పిల్లల్నికనడం, వ్యాధిగురించి అవగా హన లేకపోవడం,స్క్రీనింగ్, ఇకిత్స పరిమితి గురించి అవగాహన లేకపోవడం, వయస్సు, లింగభేదం లేకుండా జన్యుపరమైన కారణాలు దోహదం చేసే అవకాశాలు న్నాయన్నారు. 3డి మామ్మోగ్రఫీతో క్రమం తప్పకుండా స్వీయ-రొమ్ము పరీక్ష, ప్రతి సంవత్సరం స్క్రీనింగ్ ద్వారా రొమ్ము పరీక్షలతో ముందస్తుగా గుర్తించవ చ్చున న్నారు.మహాత్మాగాంధీ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఎపి, ఒడిషా, చత్తీస్‌గఢ్‌రాష్ట్రాలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూఇన అతిపెద్ద సమగ్రవంతమైన క్యాన్సర్ హాస్పిటల్. ఇక్కడ వ్యాధి నివారణ నుండిఉపశమనము, సంరక్షణ వరకు సేవలను అందిస్తుందన్నారు. మన దేశంలో అన్ని ప్రీమియర్ ఇనిస్టిట్యూట్‌ల నుండి తర్ఫీదు పొందిన అంకాలజిస్టులు అందుబాటులో ఉన్నారన్నారు.తమ ఆసుపత్రిలో అతాగేధునిక కృతిమ మేధస్సు కలిగిన 1-బ్రెస్ట్ పరికరంతో గ్రామీణ ఔట్రీచ్ బ్రెస్ట్-క్యాన్సర్ స్క్రీనింగ్‌తో పాటు3డిమమోగ్రఫీ,స్టీరియోటాక్టిక్, టైం ఆఫ్ ఫ్లైట్‌పెట్ సిటి తదితర అత్యంత అధునాతన పద్దతులలో క్యాన్సర్ నివారణ జరుగుతుందని ఎండి డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు.

# జివిఎంసి హైస్కూల్ ఏర్పాటు చేయాలి

**-జివిఎంసి కమిషనర్‌కు ఎపిఎస్సీపిసిఆర్ విజ్ఞప్తి**



జగదాంబ, అక్టోబర్ 17, ప్రభాతవార్త

తాటిచెట్ల పాలెంలో మహా విశాఖ నగర పాలకసంస్థ (జివిఎంసి) సారధ్యాన హైస్కూల్ ఏర్పాటుచేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొందుసీతారాం కోరారు. మంగళవారం జివిఎంసి కమిషనర్ సాయిశ్రీకాంత్‌కు స్కూల్ ఏర్పాటు ఆవశ్యకతపై లేఖను అందించారు. ఈ లేఖలో పోర్ట్ యాజమాన్యం పరిధజలో గత కొన్నేళ్ళుగా హైస్కూళ్లను నిర్వహిస్తు వస్తున్నారన్నారు. గత కొన్నేళ్ళుగా పోర్టు యాజమాన్యం ప్రత్యక్ష, పరోక్ష చ్యలు చేపడుతున్నట్టు స్థానిక ప్రజలు, విద్యార్థులు కమిషన్ దృష్టికి తీసుకొస్తున్నారన్నారు. పేద, దుగు, బలహీన వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో నివసిస్తున్నందువల్ల హైస్కూల్ విద్యకు దూరమ వ్వడమే కాకుండా డ్రాపౌట్లుగా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇటీవలే తరలిన తాటిచెట్ల పాలెం, శాంతినగర్ మున్సిపల్ ఎలిమెంరీ స్కూలు సా ్థనంలో నూతన భవన నిర్మాణంచేపట్టి మున్సి పల్ హైస్కూల్ ఏర్పాటు చేసి బాలల హక్కుల పరిరక్షణకు పూర్తి చేయూతనందించి సహకరించాలని కోరారు.విజ్ఞప్తి లేఖను పరిశీలించిన కమిషనర్ సాయిశ్రీకాంత్‌వర్మ మాట్లాడుతూ కమిషన్ సభ్యులు సీతారాం చేసిన ప్రతిపాదన, లేఖపై జివిఎంసి కౌన్సిల్ దృష్టికి, రాష్ట్ర విద్యా , మున్సిపల్ శాఖల ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామన్నారు.

# గడపగడపకులో సంక్షేమం, సంతోషం

**-26వ వార్డులో గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కెకె రాజు**



విశాఖపట్నం అక్టోబర్ 17, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వ వార్డు శాంతిపురం సచివాలయం అక్కయ్యపాలెం సంకు వానిపాలెం ఎన్టి స్కూల్ రోడ్డు ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు 26వ వార్డు ఇంచార్జి పీలా వెంకటలక్ష్మీతో కలిసి పర్యటించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. కెకె రాజు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమం చేట్టలేదని ప్రజలే ప్రజా ప్రతినిధులు దగ్గరకు వెళ్లి సమస్యలు చెప్పుకునే వారని కానీ ఇప్పుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజా ప్రతినిధులే గడపగడపకి వెళ్లి ప్రజలను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాస రావు జెసిఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీష్,డైరెక్టర్ పాండవ శ్రీను, రామలింగేశ్వర స్వామి ఆలయం చైర్మన్‌బొడ్డేటి కిరణ్, 26వార్డు నాయకులు, నవాబ్ శేషు, అమ్మాజీ ఎం. సునీల్ శ్యామల హరికృష్ణ, బాబ్ జాన్, సుశీల, రమాదేవి, గౌస్య విజయ్‌పాల్, లలితా కామినాయుడు, సీనియర్ నాయ కులు, బొగవల్లి గోవింద్ కె.చిన్నా, రాము జీవీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సిసి టివిల కోసం వెస్టన్ డిజిటల్ పర్పుల్ పోర్ట్‌పోలియో తప్పనిసరి

జగదాంబ, అక్టోబర్ 17,ప్రభాతవార్త

2023-2028 నాటికి 20.9 శాతం సిఎఆర్జీ అంచ నాలతో భారతీయ సిసిటివి మార్కెట్ వృద్ధి చెందు తోందని, స్మార్ట్‌సిఈలు, సమర్థవంతమైన పాలనపై ప్రభుత్వం దృష్టిసారిస్తుందని మెర్డోర్ ఇంటెలిజెన్స్ నివేదికొలిపింది. ఈ వ్యవస్థల సామర్థ్యాన్ని నిర్ధారించడం అనేది సరైన నిల్వ పరిష్కారాన్ని ఎంచుకోవడంపై ఆధారపడి ఉంటుంది. సిసిటివి సిస్టమ్‌లకోసం నిల్వ పరిష్కారాన్ని ఎంచుకున్నప్పుడు అనేక అంశాలను పరిగణలోకి తీసుకోవ డం చాలా ముఖ్యం ఉదాహరణకు చురుకైన న్విహణ హెచ్చరికలతో కూడిన డబ్ల్యుడి పర్పుమైక్రో ఎస్డీకార్డ్ వంటి విపరీతమైన వాతావరణ పరిస్థితులను తట్టుకోవడానికి, నిర్వహణ, పనికిరాని సమయాన్ని తగ్గించడానికి అధిక ఓర్పుతో ఎంపికలను ఎంచుకోవాలన్నారు. స్మార్ట్ వీడియో నిఘా ద్వారా సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహన కోసం, సెంట్రలల్‌స్టోరేజ్‌కోసం హెచ్డీడీ వంటి నిల్వ పరిష్కారాలకు ప్రాధాన్య ఇవ్వండి.

# ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్లకు కొత్త ప్రమాణాన్ని నెలకొల్పిన ఓప్పో

విశాఖపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

దేశంలో ఫైన్డ్ ఎన్ 3 ఫ్లిప్ విడుదలతో ఫోల్డబుల్ స్మార్ట్ఫోన్‌లకు కొత్త ప్రమాణాన్ని నెలకొల్పిన ఒప్పో 40ప్లస్ థర్డ్ పార్టీ యాప్‌లకు మద్దతుతో నిలువ కవర్ స్కీన్‌ను కలిగి ఉంది ట్రిపుల్ కెమెరా సెటప్ పరిశ్రమలో అగ్రగామి, బ్యాటరీ,చర్జింగ్ వేగం ఇది రెండు రంగులలో లభిస్తుంది. క్రీమ్ గోల్డ్, స్లీక్ బ్లాక్ క్యాష్‌బ్యాక్‌లు, ప్రోత్సాహకాల అనంతరం తక్కువ ధరకు కొనుగోలు చేయవచ్చు.ఓప్పో ఇండియా తన సరికొత్త ఫోల్డబుల్ ఫైండ్ ఎన్ 3 అక్టోబర్ 22న మెయిన్‌లైన్ రిటైల్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో వస్తుంది. 198గ్రాముల బరువును మడతపెట్టినప్పుడు కేవలం 8.55 సెంమీ పొడవు ఉంటుంది. ఓప్పో చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ దమ్యంత్ షింగ్ ఖనోరియా మాట్లాడుతూ ఈ ఏడాది ప్రారంభంలో ఫ్రైండ్ ఎన్ 3 ఫ్లిప్‌ను పరిచయం చేసేందుకు సంతోషిస్తున్నాము. విజేత సూత్రాన్ని మరింత మెరుగుపరుస్తుంది. ఇతరులు సరికొత్త వాటిని చేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో సరికొత్త బెంచ్‌మార్కులను నెలకొల్పాము. కాంపాక్ట్ డిజైన్‌తో అందుబాటులోకి తసీఉకువస్తుండగా అటువంటి అద్భుతమైన ఫీచర్లు అద్భుతమైన రూపాలతో ఓప్పో ఫైండ్ ఎన్ 3 ఫ్లిప్ అని పేర్కొన్నారు.

# ప్రణాళికాయుతంగా గ్రామాల అభివృద్ధి : ఎంపి సత్యవతి



అనకాపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలను ప్రణాళికా యుక్తంగా అభివృద్ధి చేయాలని అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి అధికారులకు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులను కల్పించడం విద్యుత్తు తాగునీరు, రోడ్లు డ్రైనేజీ ప్రజల ఆరోగ్యం అభివృద్ధి వివిధ రంగాల అభివృద్ధితో పాటు అందరికీ సంపాదన ఉద్యోగ భద్రత ఎన్ఆర్ఈజీఎస్ ఆరోగ్యశ్రీ సంపూర్ణ బీమా కార్డులు పించన్లు మొదలైనవి కల్పించాలన్నారు. అదేవిధంగా మూర్తిమత్వం వికాసం ఆరోగ్యం విద్య సామాజిక అభివృద్ధి ఆర్థిక అభివృద్ధి పరిశ్రమల స్థాపన పర్యావరణ రక్షణకు చెట్లను నాటడం అడువుల పెంపకం ఇవన్నీ చేపట్టి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే వివిధ రకాల నిధులను ఉపయోగించి గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వివిధ శాఖల సమన్వయంతో అన్ని రంగాలలో గ్రామాన్ని అభివృద్ధి చేసి పూజ్య బాపూజీ చెప్పిన గ్రామ స్వరాజ్యాన్ని తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రవిపట్టన శెట్టి మాట్లాడుతూ వివిధ గ్రాంట్లతో చేపట్టే పనులు ప్రణాళికా యుంతంగా రూపొందించుకోవాలన్నారు. వివిధశాఖ అధికారులు సమన్వయంతో అవసరమైన వాటిపై తగిన దృష్టి కేంద్రీకరరించాలన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో ఆయన వివిధ మండలాలలో చేపట్టిన కార్యక్రమాలపై సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శ్రీరామ్మూర్తి సిపిఓజి రామారావు జిల్లా పరిషత్ ఈఈ వీరన్నాయుడు జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు, డిపిఓ శిరీష, రాణి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు, డా. ఏ హేమంత్ ఆర్ అండ్ బి ఈఈ రమేష్ డిఆర్‌డి ఎపిడి లక్ష్మీపతి జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మమ్మ ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాదీ మహోత్సవం



విశాఖపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

డాక్టర్ వియస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఖాదీ మహోత్సవ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ. విజయబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఖాదీ మహోత్సవం నిర్వహిస్తున్నామని ఈసందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు విధిగా ఖాదీ వస్త్రాలు ధరించాలని కోరారు. ఈ సందర్భంగా ఖాదీ వస్త్రాలను రేపు విక్రయం చదానికి కళాశాలలో అందుబాటులో ఉంచాయని ప్రిన్సిపాల్ తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు, డా. టి శ్యామ్యూల్ డేవిడ్‌రాజ్, డా. జివి ప్రతాప్ డా. కె లక్ష్మీ, వైస్ ప్రిన్సిపల్ డా. పి జయ, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాలతో కార్మిక సమస్యలు పరిష్కారం

**-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్యుత్‌రావు**



విశాఖపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

నగరంలో బాలాజీ ఫంక్షన్ హాల్‌లో డాక్‌యార్డ్ ఎన ఎ డి ఎం ఓ వి ఇతర రక్షన రంగ ఉద్యోగులు ఎదుర్కొంటున్న కార్మిక సమస్యలపై ఆల్ ఇండియా డిఫెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కి అనుభంధ సంస్థ అయిన ఈ ఎన్ సి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రతినిధుల సభ జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్జఎ అచ్యుత్‌రావు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు ఐక్య ఉద్యమాల ద్వారా కార్మికులతో పాటు యూనియన్ అధ్యక్షుడు సబ్బం కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఉడతా అప్పలరాజు, ఉపాధ్యక్షుడు మన్యాల ప్రసాద్ బాబు హెచ్ఎంఎస్ మాజీ అధ్యక్షుడు భాస్కరరావు బెనయ్ పాల్గొన్నారు.

# మాంసకృత్తులు తప్పనిసరిగా తీసుకోవాలి




జగదాంబ, అక్టోబర్ 17, ప్రభాతవార్త

మన శరీరం సక్రమంగా నడవాలంటే తీసుకునే ఆహారపదార్థాలలో మాంసకృత్తులు తప్పనిసరిగా వాడాలి. ఒక సర్వేప్రకారం భారతీయులలో 73శాతం మంది సరిపడినంత ప్రోటీన్ తీసుకోవడం లేదని తేలింది. 90 శాతం మందికి దీని ఆవశ్యకతపై అవగాహన లేదు. ఆహారంలో తగినంత ప్రోటీన్ తీసుకోవాల్సి న ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు ఆల్మండ్ బోర్డు ఆఫ కాలిఫోర్నియా ఆధ్వర్యంలో గేట్‌వేలో మంగళవారం భారతదేశం ప్రోటీన్ సమ్య-సహజ దృక్పథం'అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఓటీన్ ఏవిధంగా కూర్చుకోవాలో అనే దానిపై ప్రధానంగా చర్చించారు. ఆరోగ్య సంరక్షణలో దీని పాత్రపై కొన్ని సూచనలు చేసారు.దేశంలో చాలా మంది సరిపడినంత ప్రోటీన్ తీసుకోవడం లేదని గుర్తించారు. ప్రతి వ్యక్తి శరీర బరువుల కిలోకురోజు సగటున 0.8 గ్రాములు తీసుకోవాలని సూచించారు. అయితే భారతీయులు 0.6 గ్రాముల మాత్రమే తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా న్యూట్రిషన్ అండ్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ ఆహారంలో ప్రోటీన్‌పై చర్చినట్టయితే శరీరం ఆరోగ్యవంతంగా వుంటుందన్నారు. ఈ సందర్భంగా సెలబ్రిటీ ఫిట్‌నెస్‌కోచ్ సుచేతాపాల మాట్లాడుతూ ఒక ఫిట్నెస్ నిపుణురాలిగా డైట్ అనేది నా జీవితంలో ప్రాధాన్యత అంశమన్నారు. కండరాల పెరుగుదలకు, ఆరోగ్యంగా ఉండటానికి ప్రోటీన్లు కారణమని గుర్తించానన్నారు. కాలిఫోర్నియాలోని బాదంపప్పులు సహజమైన, ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహారం. కాలిఫోర్నియాలోని 7,600 కంటే ఎక్కువ బాదం సాగుదారులు, ప్రాసెసర్‌ల తరుపున మార్కెటింగ్, వ్యవసాయం ఉత్పత్తికి సంబంధించిన అన్ని అంశాలకు దాని పరిశోధన ఆధరిత విధానం ద్వారా బాదంను ప్రోత్సహిస్తుంది. అనూష ఇంటరాక్టివ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలిగా చొక్కాకుల జగదీశ్వరి

జగదాంబ,అక్టోబర్ 17, ప్రభాతవార్త

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం కాటకాపల్లిగ్రామానికి చెందిన చొక్కాకుల జగదీశ్వరికు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా జిల్లా అధ్యక్షుగు మేడపాటి రవీంద్రరెడ్డి నియమించారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ ప్రదాని నరేంద్రమోడీ నాయకత్వంలోను, నైతిక విలువలు లిగిన పార్టీలో పనిచేయడానికిఅవకాశం కల్పించిన బిజెపి రాజ్యసభ సభ్యుడు జివిఎల్ నరసింహారావుకి, కన్వీనర్ సిహెచ్ఆర్‌కే ప్రసాద్‌కు, జీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్‌కు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశిరాజుకి, పారీట ద్దలందరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని జగదీశ్వరి తెలిపారు. నా మీద నమ్మకం ఉంచినాకు ఉపాధ్యక్షురాలిగా నియమించినందుకు శృంగవరపుకోట నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమెడి అభివీద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని తెలియచేసారు.

# గీతం వేదికగా ఎన్‌ఎపి 33వ వార్షిక సమావేశాలు

**-మానసిక పరిశోధకులకు ఆహ్వానం**



విశాఖపట్నం అక్టోబర్ 17, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా నేషనల్ అకాడమి ఆఫ్ సైకాలజీ (ఎన్ ఎ సి) 33వ వార్శిక సమావేశాలకు 2024ఫిబ్రవరి నెలలో నిర్వహిసు_్తన్నట్లు గీతం స్కూల్ ఆఫ హ్యూమనీటిస్ అండ్ సోషల్ సైన్సెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ చిన్నయసూరి తెలిపారు. సమాజ సుస్థిర అభివృద్ధిలో మానసిక అంశాల పాత్రపై పరిశోధకులు ఈ సమావేశాలలో విస్తృత చర్చలు జరుపుతారని పేర్కొన్నారు. డవలప్‌మెంట్ సైకాలజీ సోషల్ సైకాలజీ కాగ్నిటివ్ సైకాలజీ సైబర్ సైకాలజీ అంశాలలో పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలను ఈ ఏడాది నవంబర్ 15వ తేదీలోగా పంపవలసి ఉంటుందన్నారు. అలాగే ఈసమావేశాలలకు ముందుగా తమ తమ ప్రాంతాలలో వర్క్‌షాప్‌లను నిర్వహించదలచిన వారు వివరాలను 33నాప్ అట్‌ది రేట్ ఆఫ్ గీతంఈడు మెయిల్‌కు పంపవలసిందిగా సూచించారు ఈ సమావేశాలలో ప్రతినిధులుగా పాల్గొని దలచినవారు ... ఈ ఏడాది డిసెంబర్ 28వ తేదీలోగా వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి సమాచారం కోసం సమావేశాలు వెబ్‌సైట్ నాప్33.గీతం.ఈడు పరిశీలించాల్సిందిగా సూచించారు.

# కొత్త ఆయుర్వేద శాండల్ గ్లోసోప్‌ను విడుదల చేసిన హిమాలయ

విశాఖపట్నం అక్టోబర్ 17, ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ వెల్‌నెస్ బ్రాండ్‌లలో ఒకటైన హిమాలయ వెల్‌నెస్ కంపెనీ చందనాది రోపనా తైలాన్ని కలిగిన తన కొత్త ఆయుర్వేద శాండల్ గ్లో సోప్ ను విడుదల చేసింది. ఈ సంప్రదాయక ఆయుర్వేద తైలం మన చర్మానికి అత్యంత ప్రత్యేకమైన పదార్థాలలో ఒకటి కాగా స్వచ్ఛమైన గంధం చర్మాన్ని మృదువుగా చేయడానికి మెరుపును పెంచేందుకు సహకరిస్తుంది ఈప్రత్యేకమైన సూత్రీకరణ చర్మాన్ని శుభ్రపరుస్తూ పోషణను అందించి పునరుజ్జీవాన్ని అందిస్తుంది. ఆయుర్వేద పద్ధతులను తిరిగి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాము నేటి కాలంలో వినియోగదారుల అవసరాలను పరిష్కరించేందుకు ఆధునిక ఫారా ్మట్ లను అనుసరిస్తున్నాము ఆయుర్వేధ శాండల్ సోప్ గంధపు నూనె అద్భుతమైన ప్రయోజనాలను మా సెల్ఫ్ కేర్ దినచర్యలలోకి తిరిగి అందించేందుకు ఆయుర్వేద జ్ఞానాన్ని ప్రభావితం చేస్తుంది అని పేర్కొన్నారు.శాండల్ గ్లో పోప్ ధర 75గ్రామలకు రూ. 44, 125గ్రాములకు రూ. 69, ఇది అన్ని రిటైల్ ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో లభిస్తుంది. మార్కెటింగ్ డివిజన్ జనరల్ మేనేజర్ సుశీల గోస్వామి మాట్లాడుతూ ఆయుర్వేద పర్సనల్ కేర్ ప్రొడక్ట్స్ సెగ్మెంట్‌లో అగ్రగామిగా హిమాలయ వెల్నెస్ కంపెనీలో మేము సాంప్రదాయ పద్దతులను తిరిగి తీసుకురావలని లక్ష్యంగా పెట్టుకున్నాము.

# లఘు చిత్రాల ప్రదర్శన ప్రారంభం



జగదాంబ, అక్టోబర్ 17, ప్రభాతవార్త

దసరా రెండు రోజుల లఘు చిత్రాల ప్రదర్శన కార్యక్రమం మంగళవారం వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో విశాఖ ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ప్రారంభమయ్యింది. అధ్యక్షులు ఎన్ఎడిల్ ప్రారంభించారు. కార్యదర్శి నరవ ప్రకాశరావుమాట్లాడుతూ దేశ విదేశాలలో అవార్డులు పొందిన లఘుచిత్రాలను మంగళవారం, బుధవారం పౌరగ్రంథాలయంలో ప్రదర్శిస్తున్నామని ప్రతిరోజు సాయంత్రం ప్రదర్శనలు ఉంటాయన్నారు. సృజనాత్మకకు ప్రతిరూపాలు లఘుచిత్రాలు అని ఒక పెద్ద ఆలోచనలు సూక్ష్మంగా చెప్పాలంటే లఘు చిత్రాల ద్వారా చెప్పవచ్చు. కార్యక్రమంంలో శ్రీమన్నా రాయణ, ఉషారాణి, ఇ.చిన్నారావు, మహమ్మద్‌హుస్సేన్.ఛాట్లాబాబురావు, డాక్టర్ బాబ్జి, తదితరులు పాల్గొన్నారు. వరగా ప్రదర్శించిన చిత్రాలపై సమీక్ష నిర్వహించారు. రేపు కూడా ప్రదర్శనలు ఉంటాయని నరవప్రకాశరావు తెలిపారు.

## జగనన్న కంటి వెలుగు కార్యక్రమం




పెదబయలు, అక్టోబర్ 17, ప్రభాతవార్త

పెదబయలు మండలం గంపరాయి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్యఅతిథి అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జగనన్న కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. వృద్ధులకు కంటి సమస్యలు పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిదంగా అధికశాతం 35 వయసు గల వారు బిపి డయాబిటీస్ వంటి వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. తగినటువంటి మందులు ఉపయోగించుకోవాలన్నా రు. ఈ కార్యక్రమం పెదబయలు ఎంపీపీ బోండా వరహాలమ్మ స్థానిక జడ్పీటీసీ కూడ బొంజుబాబు స్థానిక సర్పంచ్ బోర్గం అచ్చమ్మ పెదబయలు వైఎస్సార్సీపీ మండలపార్టీ అధ్యక్షులు వంతాల ఆనంద రావు వైస్ ఎంపీపీ కొర్రా రాజుబాబు మాజీ ఎంపీపీ సలాంగి ఉమామహేశ్వరావు మాజీ ఎంపీపీ జర్సింగి సూర్యనారాయణ వైఎస్సార్సీపీ మండలం కన్వినర్ కొర్రా కనకరాజు జేసీస్ మండల కన్వీనర్ గంపరాయి అజయ్ కుమార్ రూడా లక్ష్మణరావు సచివాలయం కన్వినర్ చెట్టి శివా బోర్గం అప్పారావు వైద్య అధికారి సింధూరం పాదల్ హెల్త్ సూపర్ జర్రే వెంకటరావు సింహచలం తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉజ్వల 2.0 పథకంతో ఉచిత గ్యాస్ పంపిణీ

### అర్హులైన ప్రతి ఒక్కరూ 23వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు : జీకేవీధి హెచ్‌పీ గ్యాస్ బ్రాంచ్ మేనేజర్

గూడెంకొత్తవీధి, అక్టోబర్ 17 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉజ్వల 2.0 పథకం ద్వారా ఉచిత గ్యాస్ పంపిణీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జీకేవీది హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ కృష్ణ ప్రకటనలో తెలిపారు. గతంలో ఎటువంటి గ్యాస్ కనెక్షన్లు లేని 18సం.లు నిండిన అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉచిత గ్యాస్ కనెక్షన్లు కావలసినవారు ఆధార్ కార్డు రేషన్ కార్డు రెండు పాస్ ఫోటోలతో సహా బ్యాంకు ఎకౌంటు జెరాక్స్ కాపీలతో సంబంధిత కార్యాలయలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఉచిత గ్యాస్ పంపిణీ గడువు 23వ తారీకు వరకు మాత్రమే ఉందని ఆయన కోరారు.

## నేను సైతం బాబు కోసం : జీకేవీధిలో టిఎన్ఎస్ఎఫ్ టిడిపి ఆధ్వర్యంలో జల దీక్ష

### బాబు ఆరోగ్యం ఆంధ్ర రాష్ట్ర ప్రజల భవిష్యత్తు : టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు గుంట బుజ్జిబాబు

గూడెంకొత్తవీధి,అక్టోబర్ 17 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆరోగ్యం ఆంధ్ర రాష్ట్ర ప్రజల భవిష్యత్తని జీకేవీది టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు గుంట బుజ్జిబాబు అన్నారు. మంగళవారం టిడిపి టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మేము సైతం బాబుకు కార్యక్రమంలో భాగంగా జలదీక్ష చేపట్టారు. అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని అణచివేయ లేరని ధైర్యంగా ఎదుర్కొనే రాజకీయాలు చేయాలని వైసీపీ ప్రభుత్వానికి సవాలు విసిరారు. దినదిన జనాధారణతో తెలుగుదేశం పార్టీ మరింత బలపడుతుందని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి వైపు ప్రజలు మొగ్గుచూపుతున్నారని మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్ పేర్కొన్నారు. రాక్షస పాలనకు స్వస్తి పలికేందుకు ప్రజలందరూ ఏకాభిప్రాయంతో ఉన్నారని టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంపురంగి ఈశ్వరరావు, మొట్టడం ప్రేమ్ కుమార్, బండిబి బుజ్జిబాబు, గెమ్మెలి ఈశ్వరరావు, బూత్ కన్వీనర్ మండిబి కృష్ణమూర్తి, అంపురంగి సత్య నారాయణ మాజీ జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## యాత్రికుల బస్ బోల్తా పలువురికి గాయాలు



ఎస్.రాయవరం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, ఎస్.రాయవరం మండలం, కొత్తపోలవరం గ్రామానికి చెందిన యాత్రికుల బస్సు బోల్తా పడినట్లు గ్రామస్థులు తెలిపారు. రెండురోజుల క్రితం కొత్తపోలవరం గ్రామానికి చెందిన 23 మందితో తీర్థ యాత్రలకు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో బయలుదేరగా, మంగళవారం తెల్లవారు ఝామున బస్ నెల్లూరు జిల్లా, నాయుడు పేట వద్ద బోల్తా పడినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న యాత్రికుల లో కొందరికి స్వల్ప గాయాలు కాగా, మరికొంతమందికి తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. క్షతగాత్రుల ను నాయుడుపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందిస్తున్నారన్నారు. యాత్రికులు బస్ ప్రమాదవార్త తెలిసిన స్థానిక యస్ఐపి ప్రసాదరావు అక్కడి పోలీసు అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు.

## అంబరాన్ని అంటుతున్న దుర్గమ్మ వారి పూజలు..



నక్కపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు నిర్వహిస్తున్న పూజలు అంబరాన్ని అంటుతున్నాయి. అమ్మ దుర్గమ్మ అంటూ ఆలయాల్లో అమ్మవారికి పూజలు నిర్వహించడంతోపాటు అమ్మవారి ప్రత్యేకతలతో మండపాలు హోరు ఎత్తుతున్నాయి. అమ్మ వారి మాలధారణ ధరించిన భక్తులు వారి వారి మండపాల వద్ద పూజలు నిర్వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా మండలంలోని పలుచోట్ల అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు చెల్లిస్తున్నారు. నక్కపల్లి పట్నంతో పాటు ఉపమాక గ్రామాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## నేడు కొరుప్రోలు సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎస్.రాయవరం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు సెక్షన్ పరిధిలోని గ్రామాలకు నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయమేర్పడనున్నట్లు కొరుప్రోలు సెక్షన్ ఏఈ బి.గోపి తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన తెలిపిన వివరాల ప్రకారం అనకాపల్లి డివిజనల్ ఇంజనీరు కె.రాజశేఖర్ ఆదేశాల మేరకు కొరుప్రోలు 33/11 కెవి సబ్ స్టేషన్ మెయింటనెన్స్ నిమిత్తం బుధవారం ఉదయం 8గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు కొరుప్రోలు సెక్షన్‌లోని బంగారమ్మపాలెం, చినఉప్పలం, రేవుపోల వరం, కొత్తరేవుపోలవరం, గుడివాడ, పెదఉప్పలం, గుర్రాజుపేట, కొరుప్రోలు, అడ్డురోడ్డు, కోనవాని పాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయమేర్పడుతుందని వినియోగదారులు గమనించి, సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## కాలినడకన దుర్గమ్మ వారి గుడికి



నక్కపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి మాలధారం ధరించిన నక్కపల్లి పట్నానికి చెందిన టిడిపి పట్టణ అధ్యక్షులు అద్దూరి లోవరాజుతోపాటు అద్దూరి రాకేష్, అద్దూరి లోకేష్, గంశెట్టి లోవరాజుతో కలసిన బృందం నక్కపల్లి నుంచి విజయ వాడకు కాలినడకన మంగళవారం బయలుదేరారు. అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకునేందుకు కాలినడకతో వెళ్తున్నామని లోవరాజు తెలిపారు.

## ప్రజా ఆరోగ్య రక్షణ....జగనన్న ఆరోగ్య సురక్ష : రాష్ట్ర వైకాపా నేత వీసం

### విజయవంతంగా జగనన్న సురక్ష



నక్కపల్లి, అక్టోబర్ 17,ప్రభాతవార్త

పేద బడుగు బలహీన వర్గాల ఆరోగ్య రక్షణే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మిని స్ట్రేటివ్ డైరెక్టర్ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. మంగళవారం నక్కపల్లి సచివాలయం పరిధిలో సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, పంచాయితీ కార్యదర్శి పీవీపీ రాజశేఖర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావులు చేతుల మీదుగా గుడిచర్ల పిహెచ్‌సి వైద్యాధికారి మురళీ కృష్ణారెడ్డి సమక్షంలో ప్రారంభించారు. ముందుగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండి,ఆర్థికంగా ఎదగా లనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం చేపడుతున్న ఆరోగ్య శిబిరంలో చికిత్స చేయించుకున్న వారికి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో తెలుసుకొని మరలా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. దేశంలోనే అత్యున్నతమైన ప్రజా సంక్షేమ పథకంలో ఒకటైన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలు నిత్యము సంతోషంతో సంపూర్ణమైన ఆరోగ్యంతో ఎటువంటి ఆర్థిక పరిస్థితులకు లోన్ కాకుండా ఉండాలనే ఏకైక లక్ష్యంతో ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలను దేశంలో ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రవేశపెడుతున్నారని అన్నారు. అనంతరం డాక్టర్ మురళీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ సుకన్య తో పాటు పలువురు వైద్యులు సిబ్బంది శిబిరంలో హాజరైన వందలాది మందికి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్, ఎంఈఓ నరేష్, పలువురు మండల స్థాయి అధికారులు, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు, సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, సురేష్, కొలనాటి నానాజీ, దుర్గాప్రసాద్, కర్రీ బాబ్జి, వైకాపా నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, దేవరపు వెంకట సత్తయ్య, ముద్దా శ్రీను, మహేష్, జిల్లా వైఎస్సార్ విభాగపు అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు తదితరులు ఉన్నారు.

## గ్రంథాలయంలో ఆకట్టుకున్న డ్యాన్సుల ఆటల పోటీలు



నర్సీపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో మంగళవారం చదవడం మాకిష్టమని కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయాధికారి పి. దమయంతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థుల చేత పుస్తకాలు చదివించి, కథలు చెప్పించారు. విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు కె.వి.సుబ్బారావు విద్యార్థులకు నీతివిద్య, శ్రావణకుమారుని కథ, తెలుగు నీతి పద్యాలు విద్యార్థులచే చెప్పించారు.

## పోషకాహార స్టాల్స్‌ను పరిశీలించిన వీసం రామకృష్ణ



నక్కపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

నక్కపల్లి సచివాలయం పరిధిలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం సందర్భంగా ఐసిడిఎస్ పిఓ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పోషకాహార స్టాల్స్‌ను రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పరిశీలించారు. అంగన్వాడి కార్యకర్తలు దుర్గారాణి, జయ, పద్మతో పాటు పలువురు ప్రతిరోజు తీసుకోవలసిన పోషకాహారానికి సంబంధించి విషయాలను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగు పల్లి రత్నం, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉప సర్పంచ్ వీసం రాజు, ఎండిఓ శ్రీనివాసరావు ఏవో దెందుకూరు సీతారామరాజు, తహాశీల్దార్ అంబేద్కర్, సచివాలయ కార్యదర్శి పివిపి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## 18న విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

నక్కపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

పాయకరావుపేట ఈపీడీసీఎల్ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద ఈనెల 18న విద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు అనకాపల్లి డివిజన్ కార్యాలయ ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. ఫోరం ఛైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో వినియోగ దారులు విద్యుత్ సమస్యలను వినియోగదారులు పరిష్కరించుకోవచ్చున్నారు.

## సర్వసిద్ధిలో పర్యటించిన మాజీ ఎమ్మెల్సీ అంగూరి

నక్కపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



జన సైనికులు పరిచయ వేదిక కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి పార్లమెంట్ జనసేన నాయకులు గడ్డం బుజ్జి ఆధ్వర్యంలో ఎస్.రాయవరం మండలం సర్వసిద్ధి గ్రామంలో జన సైనికులు వీర మహిళలతో మాజీ ఎమ్మెల్సీ జనసేన పార్టీ నాయకురాలు అంగూరి శివలక్ష్మి సమావేశం అయ్యారు. పార్టీ భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించారు. ఆమెతోపాటు జనసేన పార్టీ నాయకులు ఉన్నారు.

## గిరిజన ఆరోగ్యంపై చర్చించిన ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబెర్ డా.తమర్భ నర్సింగరావు



పాడేరు,అక్టోబర్17, ప్రభాతవార్త

విజయవాడలోని వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సాంబ శివారెడ్డి అధ్యక్షతన పాలకవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన వివిధ ఆరోగ్య శాఖ విషయాలు చర్చించారు. వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సె లర్ డాక్టర్ బాబ్జి, డీఎంఇ డైరెక్టర్ డాక్టర్ రామనరసింహ, ఏపీ వివిపి జాయింట్ కమిషనర్, రిజిస్టర్ ఆఫ్ మెడికల్ కౌన్సిల్ డాక్టర్ రమేష్ ఐఎంఎ మాజీ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి, మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్బ నర్సింగరావు పాల్గొని పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. వైఎస్సార్ హెల్త్ యూని వర్సిటీ ఆఫ్ సైన్స్ వైస్ చాన్సలర్ డాక్టర్ బాబ్జిని డా.నరసింగరావు మర్యాదపూర్వకంగా కలిసి గిరిజన ప్రాంతంలో నెల కొని ఉన్న సమస్యలపై చర్చించారు. గిరిజనులు ఎదుర్కొంటున్న వివిధ అనారోగ్య సమస్యలపై చర్చించారు. అలాగే పాడేరు మెడికల్ కాలేజ్‌కు సంబంధించిన ప్రోగ్రెస్‌ను వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ వైస్ చాన్సలర్ డా.బాబ్జికి వివరించినట్టు డా.నరసింగరావు తెలిపారు.

## అనారోగ్య సమస్యల పరిష్కార వేదిక జగనన్న సురక్ష: పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు,అక్టోబర్17, ప్రభాతవార్త



ఆసుపత్రులకు వెళ్లలేక ఇంటికే పరిమితం అవుతున్న అనేక మందికి ముఖ్యంగా మన గిరిజన ప్రాంతం వాసులకు వారి అనారోగ్య సమస్యల పరిష్కారానికి జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వేదికని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు మండలం గుత్తులపుట్టు గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ప్రజలతో జగన్ అన్న ఆరోగ్య సురక్ష గురించి ఆరా తీశారు. ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మనమంతా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో మన జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి ఈ తరహా అద్భుత కార్యక్రమం ఏర్పాటు చేయలేదన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో ఏడు రకాల పరీక్షలు ఉచితంగా చేసి, మందులు ప్రభుత్వమే అందిస్తుంద న్నారు. ఇవి కాకుండా మెరుగైన వైద్యం కోసం కానీ, ఆపరేషన్ అవసరమైన గాని ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ప్రభుత్వమే చేసేందుకు ఈ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు సిఫార్సు చేస్తాయని చెప్పారు. వీరి సిఫార్సు మేరకు ఆరోగ్యశ్రీ హాస్పిటల్స్‌లో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామన్నారు. వైద్యం పొందుతున్న సమయంలో కూడా ప్రభుత్వమే వైఎస్సార్ ఆరోగ్య ఆసరా కింద డబ్బులు కూడా ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. ఇక్కడ వచ్చినటువంటి నిపుణులు ఆధ్వర్యంలో మీ అనారోగ్య సమస్యలన్నింటికీ ఇక్కడే పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. ఇటీవల పెందుర్తిలో వైఎస్ఆర్సిపి కార్యకర్త జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సంబంధించిన ఏర్పాట్లు అన్నీ చేసిన తర్వాత అకస్మాత్తుగా కింద పడిపోయి మృతి చెందిన సందర్భాన్ని వివరిస్తూ ఆయనకు షుగర్ ఉండడం వల్లే చనిపోయారని ఇటువంటి పరిస్థితులు చాలా మందికి ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. అందువల్ల ఎవరికీ ఏ వ్యాధులు ఉన్నాయన్న విషయాన్ని ఈ కార్యక్రమం ద్వారా నిర్ధారించుకునే అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. వైద్య శిబిరంలో వైద్య సేవలు పొందిన అనంతరం వాడాల్సిన కోర్సుకు సంబంధించి ఆరోగ్య కార్యకర్తలు వారికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. స్థానిక సర్పంచ్ గొల్లోరి నీలకంఠం, సాగాని బాబురావు పడాల్, కిల్లో ఈశ్వరమ్మ, స్థానిక ఎంపీటీసీ దూసూరు సన్యాసిరావు, మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగళన్న దొర, సర్పంచులు పాంగి రాంబాబు, వంతాల రాంబాబు, సచివాలయ కన్వీనర్లు కూడా సుశీల, మాదల మోహన్రావు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు,అక్టోబర్17, ప్రభాతవార్త



జి.మాడుగుల మండలం కె.పెదబయలు నుండి బొడ్డపట్టు వరకు మూడు కిలోమీటర్ల రహదారి నిర్మాణ పనులకు పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మంగళవారం శంకుస్థాపన చేశారు. కోటి రూపాయల జాతీయ ఉపాధి హామీ నిధులతో ఈ రహదారి నిర్మాణం కానుంది. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలను మండలాలకు అనుసంధానం చేసే ప్రక్రియ వేగవంతంగా సాగుతుందన్నారు. గతంలో ఈ మాదిరి అభివృద్ధి గిరిజన ప్రాంతంలో జరిగిన పరిస్థితులు లేవని ఆమె చెప్పారు. ఇంత జరుగుతున్న ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు విమర్శలు చేయడం తగదన్నారు. స్వాతంత్రం వచ్చి 73కి ముందు 73 తర్వాత అనే పరిస్థితి ఈరోజు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధిని బట్టి చెప్పాల్సి వస్తుందని చెప్పారు. ఒకపక్క సంక్షేమానికి మరోపక్క అభివృద్ధికి సమ ప్రాధాన్య ఇస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ చిన్న కుమారి, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు నుర్మని మత్స్య కొండం నాయుడు, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, సొలభం సర్పంచ్ ఐసరం హనుమంతరావు, జెసిఎస్ మండల కన్వీనర్ లంకేల కళ్యాణ్, సొలభం ఎంపీటీసీ కే చిన్నారావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సురభంగి రామకృష్ణ, జి.సన్యాసి దొర, కోరాపల్లి వైఎస్సార్ సిపి నాయకులు ఎం బాలన్న, లువ్వా సింగి సర్పంచ్ ఎం గంగరాజు, వైఎస్సార్సీపి సీనియర్ నాయకులు ఎం వెంకటరమణ, సచివాలయ కన్వీనర్లు సూర్య ప్రకాష్, మహేష్, బి ఉమా కళ్యాణ్, కె చంద్రపతి, బి మత్స్య కొండబాబు, ఐసారం శివ, గొడవ రాజశేఖర్, రిమెల తిరుపతిరావు, జువాది కాసులమ్మ, రీమేలీ వరలక్ష్మి, ఇంకా గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

## 20న జరిగే వైవి.సుబ్బారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త



ఈ నెల 20న నర్సీపట్నంలో ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి.సుబ్బారావు పర్యటనను విజయవంతం చేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 20న నియోజకవర్గ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కారక్రమానికి ముఖ్య అతిధిగా వైవి.సుబ్బారెడ్డి హాజరవుతారన్నారు. కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. నియోజకవర్గలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి సుర్ల రాజేశ్వరి

నర్సీపట్నం, అక్టోబర్ 17,ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నర్సీపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి అన్నారు. మంగళవారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండి ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్రెడ్డి ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే ఆరోగ్య సేవలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఇన్నం రత్నం, రమణ, ఎంపిడిఒ జయమాధవి, వైద్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతానికి జగన్మోహన్ రెడ్డి అవసరం ఎంతో ఉంది

### 2024లో వైఎస్ఆర్సిపి ఘన విజయం ఖాయం : పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ

పాడేరు,అక్టోబర్17, ప్రభాతవార్త



గత నాలుగున్నరేళ్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చేసిన మేలును ఇంటింటికి వెళ్లి చెప్పాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి. మాడుగుల మండలం పెదలోచలిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ఈరోజు గిరిజన ప్రాంతానికి జరిగిన మేలు స్వతంత్రం వచ్చి 75 ఏళ్లలో ఇదివరకు ఎప్పుడూ జరగలేద న్నారు. గిరిజన ప్రాంతానికి రాజశేఖర్ రెడ్డి ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి చేసిన సాయాన్ని ప్రతి ఒక్కరికీ వివరించి జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించేలా చేసే బాధ్యత తీసుకోవాలని చెప్పారు. ప్రతి హామీని నిలబెట్టుకున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌దని ఇచ్చిన ప్రతి హామీని తుంగలోకి తొక్కిన ఘనుడు చంద్రబాబు అంటూ ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి మాటిస్తే శిలా శాసనం లాంటిదని అదే ప్రతిపక్ష నేత చంద్రబాబు మాత్రం అలవోకగా అబద్ధాలు చెబుతాడని అన్నారు. పార్టీ మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ గ్రామాలకు వెళ్లి వైఎస్ఆర్సిపి సంక్షేమ పాలనపై ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. గ్రామాల్లో బస చేయాలని సూచించారు. తాను కూడా ప్రతిరోజు ఒక్కో మండలానికి వచ్చి పాల్గొంటానని చెప్పారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తే 2024లో మరోసారి ఘన విజయం ఖాయం అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిన్న కుమారి, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు నుర్మని మత్స్య కొండం నాయుడు, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, సొలభం సర్పంచ్ ఐసరం హనుమంతరావు, జెసిఎస్ మండల కన్వీనర్ లంకేల కళ్యాణ్, సొలభం ఎంపీటీసీ కే చిన్నారావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సురభంగి రామకృష్ణ, జి.సన్యాసి దొర, కోరాపల్లి వైయస్సార్ సిపి నాయకులు ఎం బాలన్న, లువ్వా సింగి సర్పంచ్ ఎం గంగరాజు, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు ఎం వెంకటరమణ, సచివాలయ కన్వీనర్లు సూర్య ప్రకాష్, మహేష్, బి ఉమా కళ్యాణ్, కె చంద్రపతి, బి మత్స్య కొండబాబు, ఐసారం శివ, గొడవ రాజశేఖర్, రిమెల తిరుపతిరావు, జువాది కాసులమ్మ, రీమేలీ వరలక్ష్మి, ఇంకా గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిన 25 వైసిపి కుటుంబాలు



నర్సీపట్నం అక్టోబర్ 17, ప్రభాతవార్త

నాతవరం మండలం ఎస్ బి.పట్నం గ్రామానికి చెందిన 25 వైసిపి కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. జనసేన నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకట రమణ ఆధ్వర్యంలో మంగళవారం వీరంతా జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వా నించారు. పార్టీలో చేరిన వారిలో జోన్న మహేష్, అంబటి లోవరాజు, పెరట్ల గణేష్, అంబటి లోవరాజు, అంబటి రాంబాబు, అంబటి బచ్చుబాబు, అంటి కుషరాజు, కొంట్రు బన్ని, అంబటి బద్రి, అంబటి ప్రసాద్, అంబటి దాస్, మాసర్ల సతీష్ తదితరులు ఉన్నారు. సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, శ్రీపవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం అయిందన్నారు. పార్టీలో చేరిన వారు జనసేన పార్టీ బలోపేతంకు కృషి చేయాలన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురండి

నర్సీపట్నం అక్టోబర్ 17, ప్రభాతవార్త



ఎస్‌బి. పట్నం గ్రామంలో మధ్యలో నిలిచిపోయిన అంగన్వాడీ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూర్యచంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటించి మధ్యలో నిలిచిపోయిన అంగన్వాడీ భవనాన్ని పరిశీలించారు. ఇక్కడ అంగన్వాడీ భవనం బిల్లులు చెల్లించని కారణంగా కాంట్రాక్టర్ మధ్యలోనే పనులు నిలిపివేశారని, దీంతో అంగన్వాడీ కేంద్రాన్ని పంచాయతీ కార్యాలయంలో నిర్వహించాల్సిన పరిస్థితి ఉందన్నారు. గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. గ్రామంలో పేదలకు జగనన్న కాలనీ ఇళ్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. సిసి రోడ్లు కూడా లేవన్నారు. తక్షణమే గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పొన్నపు పోతురాజు, ఈరుడు బద్రి, మండల సీనియర్ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, చినరాజు, జనసైనికులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రునికి పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆర్థిక సాయం

నర్సీపట్నం అక్టోబర్ 17, ప్రభాతవార్త



చిన్ననాటి నుండి తమతో చదువుకుని ఆర్థికంగా చితికిపోయిన తమ సహచరునికి నర్సీపట్నం కళాశాలలో 1978-79. ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. 1వ తరగతి నుండి డిగ్రీ వరకు తమతో చదువుకున్న శ్రీ తిరుమలనేడి రామనారాయణ కుటుంబ సమస్యల నేపథ్యంలో ఏలూరులో స్థిరపడ్డారు. వ్యాపారంలో నష్టపోయి ఆర్థికంగా చిరిగిపోయిన ఆయన పరిస్థితిని గమనించిన స్నేహితులు మంగళవారం ఆయనకు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా 1976-79 ఇంట ర్మీడియట్ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ వ్యవస్థాపకులు చింతకాయల సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం పూర్వ విద్యార్థులందరూ కలిసి ఒక అసోసియేషన్ ఏర్పడ్డామని, అందరూ దాదాపుగా స్థిరపడిన వారే కనుక ప్రతినెలా కొంత మొత్తాన్ని నిధి ఏర్పాటు చేసుకున్నామని, ఆ నిధి ద్వారా ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న కుటుంబాలను ఆదుకోవాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మా స్నేహితుడైన తిరుమల నేడి రామనారాయణ మంచి కళాకారునిగా, క్రీడాకారునిగా, ఆధ్యాత్మిక గీతాల గాయకునిగా అందరికీ సుపరిచితుడన్నారు. నర్సీపట్నం షిరిడి సాయి ఆలయంలో లక్ష దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అటువంటి వ్యక్తి ఆర్థికంగా చితికి పోవడంతో అసోసియేషన్ తరపున ఆయనకు ఆర్థిక సాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కర్రి రాంగోపాల్, జీకేఆర్. కుమార్ బాబు, పిల్లా వెంకటేశ్వరరావు, టి.సత్యం నాయుడు, ఎస్. ప్రేమాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ పోలీస్ కమిషనర్‌కు 14 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఏ.రవిశంకర్ మంగళవారం డయల్ యువర్ సీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెల 1, 15వ తేదీల్లో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ 0891-252 3408 నంబరులో అందుబాటులో ఉండి 14 మంది కాలర్స్‌తో ఫోన్ మాట్లాడి, తమ సమస్యలను తెలుసుకొన్నారు.అనంతరం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలకు చట్టపరమైన చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఏడిసిపి ఏమార్కే రాజు,ఎస్బీ ఏడిసిపి నాగేంద్రుడు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గాజువాకలో మహిళ దారుణ హత్య.. పోలీసుల అదుపులో నిందుతుడు శ్రీనివాస్

గాజువాక, అక్టోబర్ 17,ప్రభాతవార్త



గాజువాకలో మహిళ దారుణహత్యకు గురైంది. న్యూ పోర్ట్ పోలిస్టేషన్ పరిధి పెదగంట్యాడ మండలం సీతానగరం గ్రామంలో మంగళవారం రాత్రి ఈ దారుణ సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల, పోలీసులు, తెలిపినవివరాలు ప్రకారం.. నగరంలోని మారికవలస గ్రామంలో నివాసం ఉంటున్న వివాహితుడు శ్రీనివాస్‌కు అదేగ్రామంలోఉన్న వివాహిత కోడూరు సుభాషిణి (36)తో గత కొంతకాలంగా సహజీవనం చేస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం గాజువాక కణితి రోడ్డులో సుభాషిణి ఒక ప్రైవేట్ ఇన్స్టట్‌లో టీటిఇగా చేరింది. అయితే ఆమె మారికవలస వెళ్లకుండా గాజువాకలోని స్నేహితులు ఇంట్లో తలడచుకుంటుంది. వారం అయినా మారికవలస రాకపోవడంతో అనుమానం వచ్చిన శ్రీనివాసరావు గాజువాకలో సీతానగరంలో ఆమె ఆచూకీ కనుగొని ఎందుకు రావడం లేదని అడగడంతో ఇద్దరమధ్య వాగ్వివాదం చేటుచేసుకుంది. దీంతో కోపొద్రుక్తుడైన శ్రీనివాస్ ఆమెను కత్తితో పొడిచి అతి దారుణంగా హత్య చేసాడు. సమాచారం అందుకున్న న్యూ పోర్ట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నిందుతుని అదుపులోకి తీసుకున్నారు. మృతురాలిని పోస్ట్ మార్టం కోసం కెజిహెచ్‌కు తరలించారు. హత్యకు గురైన మహిళకు గతంలో వేరే వ్యక్తితో వివాహం జరిగిందని, నిందుతుడు శ్రీనివాసరావుకు వేరే వ్యక్తితో వివాహం జరిగింది.ఆమె 2021లో అనారోగ్యంతో మరణించిందని పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉందని, కేసును హార్బర్ ఏసీపీ మోసెస్ పాల్ పర్యవేక్షణలో న్యూ పోర్ట్ ఎస్సైమన్మధరావు, ఎస్సై శ్రీనివాసరావు, ఇంచార్జ్ సిఐ ఈశ్వరావు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు న్యూ పోర్ట్ పోలీసులు తెలిపారు.

## శాఖా గ్రంథాలయంలో... విద్యార్థులకు శిక్షణ శిబిరం

గొలుగొండ, అక్టోబర్ 17, ప్రభాతవార్త



గొలుగొండ శాఖా గ్రంథాలయంలో దసరా సెలవులు సందర్భంగా ప్రత్యేక శిక్షణా శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు సందర్భముగా బుక్ రీడింగ్ స్టోరీ టెల్లింగ్ పై అవగాహన కల్పించి తగిన సూచనలు ఇస్తు న్నారు. సెలవుల్లో పిల్లలకు ఆట విడుపు కాకుండా గ్రంథాలయంలో ఆటలతో పాటు విద్యపై మక్కువ పెంచే విధంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో సిఆర్‌పి రామకృష్ణమాట్లాడుతూ గ్రంథాలయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ముఖ్యంగా పిల్లలకు నీతి కథలు చెప్పి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## పేదరిక నిర్మూలన కోసమే సంక్షేమ పథకాలు అమలు

7వ పేజీ తరువాయి..

బూరె బాబురావు తెలిపారు. ఈసందర్భంగా పౌష్టిక ఆహార స్టాల్ సహా ల్యాబ్ రక్త పరీక్షలు రోగి వివరాలు నమోదు చేసే స్టాల్‌లను ఆమె పరిశీలించారు అనంతరం అనురాధ సర్పంచ్ బూరె బాబురావు బిపి పరీక్షలు చేయించుకున్నారు. ఈకార్యక్రమాల్లో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, రెడ్డి జగన్మోహన్‌రెడ్డి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కర్రి సూరినాయుడు దాట్ల శివాజీ మండల జగనన్న సచివాలయాల కన్వీనర్లు సూరినాయుడు దాట్ల శివాజీ మండల జగనన్న సచివాలయాల కన్వీనర్ కోటాన వెంకటరమణ, ఏటుకూరి అప్పారావు, కోటపాడు ఐసీడీఎస్ పిఓ మంగతాయారు, స్పెషలిస్ట్ డాక్టర్లతో పాటు స్థానిక వైద్యాధికారులు లలిత హారిక, గోవిందరెడ్డి పంచాయితీ కార్యదర్శి జామి అప్పారావు, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ సచివాలయం స్టిబంది గ్రామ వాలంటీర్లు గ్రామ పంచాయితీ పాలకవర్గం గ్రామ పంచాయితీ పాలకవర్గం గ్రామ వైసీపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పన్నెండు అడుగుల రహదారిలో ....

7వ పేజీ తరువాయి..

నయానో భయానో తన దారికి తెచ్చుకుంటారన్న వాదనలు వినవస్తున్నాయి.

### 12 అడుగుల రహదారిలో 5 అంతస్తులు...

బిఏ నంబరు 1086/0520/బి/జెడ్8/బిఐఎం/2023తో నిర్మిస్తున్న సదరు భవన నిర్మాణంలో అన్నీ అవతవకలే కానవస్తున్నాయి. కేవలం 12 అడుగుల రహదారి మాత్రమే వుండడంతో స్టిల్ట్+జి+2 అంతస్తులకు మాత్రమే అనుమతులు లభించాయి. అయితే సదరు బిల్డరు యదేచ్చగా మరో అంతస్తును నిర్మించేస్తుండడం ఇప్పుడు వివాదంగా మారింది. అదనపు అంతస్తుతో కలిపి 5 అంతస్తులను నిర్మించేస్తుండడం పట్ల స్థానికులు తీవ్ర అభ్యంతరాలు వెలిబుచ్చుతున్నారు. ఇప్పటికే ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వుందని, ఇలా ఎవరికి వారు రూల్స్‌ను వ్యతిరేకిస్తు అంతస్తులను పెంచేస్తు నిర్మాణాలు చేపడితే తాము మరింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వుంటుందని వారు వాపోతున్నారు.

### గిఫ్ట్‌డీడ్ స్థలాన్ని వదలని వైనం...

సదరు బిల్డరు మరింత ఆక్షేపణీయంగా రహదారి విస్తరణకు గాను జివిఎంసికి గిఫ్ట్‌డీడ్ చేసిన స్థలాన్ని కూడా వదలకుండా నిర్మాణం చేపట్టేస్తుడడం గమనార్హం. సాధారణంగా 30 అడుగుల రహదారి లేకుంటే విస్తరణకు అనువుగా సంబంధిత స్థలంలో అవసరమైనంత స్థలాన్ని జివిఎంసికి గిఫ్ట్‌డీడ్ చేయాల్సి వుంటుంది. ఇది తప్పని సరి నిబంధన. లేకుంటే అనుమతులు మంజూరు కావు. ఈ లెక్కన సదరు బిల్డరు రోడ్డును ఆనుకుని సుమారు 25 గజాల స్థలాన్ని గిఫ్ట్‌డీడ్ చేసినట్టు తెలుస్తోంది. అయితే సదరు స్థలాన్ని కూడా విడిచిపెట్టకుండా 5 అంతస్తులు నిర్మించేస్తుండడం విస్మయానికి గురిచేస్తుంది. సెట్‌బ్యాక్‌ల విషయం ఇక చెప్పనక్కరలేదు.

### కొమ్ముకాస్తున్న సచివాలయం కార్యదర్శి....

స్థానికులు ఎంత మంది ఫిర్యాదు చేసినా కాకమ్మ కబుర్లు చెబుతూ స్థానిక సచివాలయం ప్లానింగ్ కార్యదర్శి అవినీతి అంతస్తుకు పూర్తి స్థాయిలో కొమ్ముకాస్తున్నట్టు ఆరోపణలు వినవస్తున్నాయి. ఎవరైనా ప్రశ్నిస్తే మరు నిమిషంలో ఆ విషయం సదరు బిల్డరుకు చేరవేయడంలో శ్రద్ధ చూపే సదరు కార్యదర్శి నిబంధనలు అమలు చేయడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నాడన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గిఫ్ట్‌డీడ్ స్థలాన్ని ఆక్రమించినా, యధేచ్ఛగా అదనపు అంతస్తు వేస్తున్నా, సెట్‌బ్యాక్‌లు, యూనిట్ల సంఖ్యను విస్మరిస్తున్నా కిమ్మనకుండా కొమ్ముకాస్తుండడం వెను భారీ మొత్తం చేతులు మారినట్టు వాఖ్యానాలు వినవస్తున్నాయి.

### ప్రభుత్వానికి అప్రతిష్ట....

అవినీతికి తావులేకుండా పరిపాలన సాగించేందుకే సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టామని చెబుతున్న వైసిపి ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించేలా సచివాలయ సిబ్బంది వ్యవహరిస్తుండడం పరిపాటిగా మారింది. ముఖ్యంగా కొందరు ప్లానింగ్ కార్యదర్శుల అవినీతి తీవ్ర స్థాయికి చేరిందని, ఉద్యోగంలో చేరిన కొద్ది నెలల్లోనే ముదురులుగా మారిపోయి దండిగా ఆర్జించే పనిలో పడ్డారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### ఫిర్యాదు చేసేందుకు సమాయత్తం....

సదరు అనధికార నిర్మాణంపై స్థానికంగా ఫిర్యాదు చేసినప్పటికి ఫలితం లేకపోవడంతో విసిగిపోయిన స్థానికులు స్పందనలోను జివిఎంసి కమీషనరుకు, జగనన్నకు చెబుదాం ప్రోగ్రామ్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధపడుతున్నట్టు వినికిడి.

### ప్లానింగ్ కార్యదర్శి వివరణ....

స్థానిక సచివాలయ ప్లానింగ్ కార్యదర్శి కిరణ్‌ను వివరణ కోరగా అనధికారికంగా అదనపు అంతస్తును నిర్మిస్తున్న మాట వాసవమేనన్నారు. గిఫ్ట్‌డీడ్ స్థలాన్ని కూడా ఆక్రమించేసారని అంగీకరించారు. మరి మీరేమి చేస్తున్నారని అడిగిన ప్రశ్నకు నీళ్ళు నములుతున్నారు. ఇప్పటికే నోటీసు ఇచ్చామని చెబుతున్న సదరు కార్యదర్శి నోటీసు ఇచ్చిన తర్వాత కూడా పనులు చేపడుతున్న వైనంపై వివరణ కోరగా తప్పించుకునే ధోరణి ప్రదర్శించడం గమనార్హం.

## రానున్న ఎన్నికల్లో ...

7వ పేజీ తరువాయి..

బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించారన్నారు. మొత్తం 175 సీట్లకు వైఎస్ జగన్ నేతృత్వంలో 151సీట్లలో విజయాన్ని ప్రజలు అందించారన్నారు. టీడీపీకి కేవలం 23 సీట్లు ఇచ్చి అసెంబ్లీలో, రాష్ట్రంలో మూలన కూర్చోబెట్టారన్నారు. అయిదేళ్ల అడ్డగోలు పరిపాలనకు టీడీపీ చెల్లించిన మూల్యం ఇదిన్నారు. నూతన రాజధాని అమరావతి పేరుతో, ఇంకా ఏపీ స్కిల్ డవలప్‌మెంట్ వంటి పేర్లతో చేసిన కుంభకోణాలపై ఆంధ్రా ప్రజలు ఇలా స్పందించారని ఆయన చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రగతితోపాటు ప్రజా సంక్షేమంపై అధికారంలోకి వచ్చిన మొదటిరోజు నుంచి దృష్టి పెట్టిందన్నారు. వృద్దాప్య పెన్షన్లను దశలవారీగా పెంచుతూ పోయే ఫైలుపైనే కొత్త సీఎం జగన్ 2019మే 30న లక్షలాది మంది ప్రజానీకం ముందు సంతకం చేశారన్నారు. పేద, దిగువ మధ్యతరగతి ప్రజల అభ్యున్నతికి రూపొందించిన అనేక నగదు బదిలీ పథకాలను గత నాలుగున్నరేళ్లుగా పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. మరో ఆరు నెలల్లో రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయని, జనాధరణ కరువైన టీడీపీ ఇప్పుడు నిరాశనిస్పృహాలతో చేస్తున్న వినా యసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. 2024 ఏప్రిల్-మే జరిగే సాధారణ ఎన్నికల్లో టీడీపీకి గట్టిగా బుద్ది చెబుతారన్నారు.ప్రధాన ప్రతిపక్షం టీడీపీ మాత్రం తన అనుకూల మీడియా సహాయంతో పాలకపక్షంపై దుష్ప ప్రచారం చేసే కార్యక్రమాన్ని 2019 వేసవి నుంచి నిరాటకంగా కొనసాగిస్తోందన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ చివర్లో స్కిల్ డవలప్‌మెంట్ అవినీతి కేసులో టీడీపీ అగ్రనేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అయినప్పటినుంచి ఒక పక్క కోర్టుల్లో న్యాయవిచారణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. వైఎస్సార్సీపీ మెజార్టీని 160 సీట్లు దాటించి ఇంకా ఎందాకా తీసుకువెళ్తాయనేదే ప్రస్తుతం రాజకీయ ఎన్నికల విశ్లేషకుల చర్చనీయాంశం జరుగుతోందన్నారు. తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ అన్ని సీట్లలో పోటీ చేయదటని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.. అభ్యర్థులు లేక అనుకోవాలా? 87 సీట్లలో మాత్రమే అభ్యర్థులను నిలబెడతామని అక్కడి పార్టీ అధ్యక్షుడు ప్రకటించారన్నారు. తెలంగాణ ప్రాంతానికి కూడా చంద్రబాబు తొమ్మిదేళ్లు సీఎంగా ఉన్నారని, ఏపీలో పచ్చపార్టీ పరిస్థితి ఇంకా దారుణంగా ఆయన అన్నారు.చేతులకు తాళ్లు , గొలుసులతో ప్రదర్శన చేసి పచ్చపార్టీ పరువు తీసుకుందని ఆయన విమర్శించారు. చంద్రబాబు అవినీతి కేసులో సాక్ష్యాధారాలతో అరెస్టు చేస్తే పనికిమాలిన కార్యక్రమాలను ఉన్న పరువును పోగొట్టుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. హక్కుల కోసం పోరాడే పేదలను అణిచివేయాలని చూసినప్పుడు పౌర సంఘాలు నిరసన తెలపడం చూశామని, అవినీతికేసు చంద్రబాబు అరెస్టు చేస్తే చేతులకు తాళ్లు, గొలుసులతో ప్రదర్శన చేయడం ఏమిటీని ఆయన దుయ్యబట్టారు. సంకెళ్ల ఫోటో షూట్, లైట్లు ఆర్పేసి కొవ్వొత్తులు వెలిగించే సెలెబ్రేషన్స్ ప్రజలకు చంద్రబాబు చేసిన స్కాంలు గురించి అవగాహన పెంచుతున్నాయన్నారు. నిరసన పేరుతో వీళ్ల డ్రామాలు చేసిన ప్రతిసారీ ఒక వర్గం వాళ్లే తల్లడిల్లిపోతున్నారన్నారు.చంద్రబాబు జైఉల పుణ్యాన వీళ్ల అసలు రూపాలు బయటపడుతున్నాయన్నారు.

## ప్రజా సంక్షేమమే...

విశాఖపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

57వ వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి నానాజీ ఆధ్వర్యంలో ఆశావానిపాలెం సచివాలయం శ్యామ్ నగర్ లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడీసీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా సుమారు 400మంది లబ్దిదారులకు జగనన్న బ్రౌచర్లను అందజేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ తమ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ప్రతి ఒక్కరి సమస్య నా సమస్యగా భావించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. నియోజకవర్గంలో భవిష్యత్తులో మరిన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ఆర్ పిలు పెద్ద ఎత్తున కార్యకర్తలు మహిళలు స్థానిక ప్రజానీకం, వాలంటీర్లు, గృహసారదులు, శినిటేషన్ సిబ్బంది హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## విశాఖను కొత్త హంగులతో తీర్చిదిద్దాలి

7వ పేజీ తరువాయి..

చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికార్లను ఆదేశించారు. వీఎంఆర్‌డిఏ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు ప్రాజెక్టులను త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డిఏ కార్యదర్శి రంగయ్య, జాయింట్ కమిషనర్ రవీంద్ర, ఇంజనీరింగ్ అధికార్లను తదితర్లు పాల్గొన్నారు.

## జీవీఎంసీ ఉద్యోగులకు కమిషనర్ అభినందన

విశాఖపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

విశాఖలోని జీవీఎంసీ ఉద్యోగులకు ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ లో చోటు దక్కడంపై అన్నీ వర్గాలు సంతోషిస్తున్నాయ ఆ సంఘంలో ఇక్కడి సూపరింటిండెంట్ అక్కర బోయిన అప్పలరాజు, జనరల్ సెక్రటరీగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ యువ్వల రవి ట్రెజరర్‌గా ఎన్నికైనందుకు జీవీఎంసీ లోని సహచర ఉద్యోగులు కూడా సంతోషించారు. ఈక్రమంలో ఇటీవల విజయవాడలో ని ఓ కార్యక్రమం నిర్వహించగా తాజాగా మంగళవారం జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ పదవులు పొందిన వారందర్నీ సత్కరించారు. అదే విధంగా బుధవారం సాయంత్రం జెమ్స్ భవనంలో మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అధ్యక్షుడు అప్పలనాయుడు ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు వామనరావు ఆధ్వర్యం పదవులు పొందిన వారంతా కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతులు తెలిపారు.

## ప్రజారోగ్య రక్షణే....

విశాఖపట్నం అక్టోబర్ 17, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధి 59వ వార్డు నక్కవానిపాలెం లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడీసీ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, అల్లూరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండి ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతోనే రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం చేపడుతున్న ఆరోగ్య శిబిరంలో చికిత్స చేయించుకున్నవారికి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో తెలుసుకొని మరలా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. దేశంలోనే అత్యున్నతమైన ప్రజా సంక్షేమ పథకం లో ఒకటైన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి లభించినటువంటి కాబోయే ఎమ్మెల్యే ఆడారి ఆనంద్‌కుమార్ మీకు దొరకడం అదృష్టమని వైవి సుబ్బారెడ్డి అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పశ్చిమంలో ఆరా రామన్న ని గెలిపించుకుంటే మనకు అభివృద్ధి సంక్షేమము రెండు దొరుకుతాయని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వాలంటీర్లు వైసీపీ నాయకులు అభిమానులు, కార్యకర్తలు అధికంగా పాల్గొన్నారు.

## ముంబైలో గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్

విశాఖపట్నం అక్టోబర్ 17, ప్రభాతవార్త

ముంబైలో జరుగుతున్న గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ లో విశాఖపట్నం పోర్టు అధారిటీ పలు ఎంవోయూలు కుదుర్చుకుంది కేంద్ర పోర్టులు నౌకా జలరవాణా శాఖా మంత్రి శరబానంద్ సోనోవాల్ సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు జరిగాయి. ప్రధాని నరేంద్ర మోడీ గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ 2023 ను ఢిల్లి నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో విశాఖ పోర్టు అధారిటతీ రెండు ఎంవోయులను కుదుర్చుకుంది నేషనల్ హైవే ఆథారిటీ ఆఫ్ ఇండియాతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా ప్రస్తుతం కాన్వెంట్ జంక్షన్ నుంచీషీలా నగర్ వరకూ ఉన్న నాలుగులైన్ల రోడ్డను ఆరులైన్ల రోడ్డుగా అభివృద్ధి చేయనున్నారు. ఇందుకోసం పోర్టు 501కోట్ల రూపాయలను వెచ్చించనుంది. ఔటర్ హార్బర్ ను అభివృద్ధి చేసేందుకు ఇండియన్ నేవీతో పోర్టు మరో ఒప్పందనాఇ్న కుదుర్చుకుంది ఈ ఒప్పందంలో భాగంగా ఔటర్ హార్బర్ లో నేవీ పలు అభివృద్ధి పనులు చేపట్టనుంచి రెండు ఎంవోయూలను పోర్టు తరపున చైర్‌పర్సన్ డా. ఎం అంగముత్తు , డిప్యూటీ చైర్‌పర్సన్ దుర్గేష్‌కుమార్, దూబె నేషనల్ హైవే ఆథారిటీ ఆఫ్ ఇఒండియా తరపున ఎంకే వాతోర్, జోనల్ ఆఫీసర్ వెస్ట్ జోన్ నేవీ తరపున అడ్మిరల్ నెల్సన్ డిసౌజా సీఎస్ఓ (టెక్) ఈ ఎన్సిలు ఎంవోయులపై సంతకాలు చేశారు. మరో ఎంవోయూ పోర్టు , ట్రయాన్ ప్రనాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య జరిగింది. ఇందులో భాగంగా పోర్టు శాలిగ్రామ పురంలోని భూమిని ట్రయాన్ సంస్థకు దీర్ఘకాలిక లీజుకు ఇవ్వనున్నారు. ఒప్పందం విలువ 900 కోట్ల రూపాయలు ఒప్పందంలో భాగంగా ఒప్పందంలో భాగంగా కన్వెనన్షన్ సెంటర్లు ఐటి టవర్లు నిరి ్మంచనున్నారు. పోర్టు తరపున చైర్‌పర్సన్ ట్రాయాన్ సంస్థ తరుపున రజనీష్ మహాజన్, డైరెక్టర్ లు సంతకాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్నాధ్ సమక్షంలో సంతకాలు జరిగాయి. గ్లోబల్ మారిటైం ఇండియా సమ్మిట్ 2023 లో భాగంగా విశాఖపట్నం పోర్టు ఏర్పాటు చేసిన స్టాల్ ఆహుతులను అమితంగా ఆకట్టుకుంటోంది ప్రపంచం నలుమూలల నుంచి సమ్మిట్ విచ్చేసిన ప్రతినిధులు విశాఖ పోర్టు అధికారులతో సంప్రదింపులు జరిపారు. వాణిజ్య సంబంధాలను మెరుగుపరచుకునేందుకు విశాఖపోర్టు లో ఉన్న అవకాశాలను అడిగి తెలుసుకుంటున్నారు. విశాఖ పోర్టు ఆథారిటి ఏపీ ప్రభుత్వం తో కలిసి ప్రత్యేకంగా స్టేట్ సెషన్ ను నిర్వహించింది ఈ సెషన్ ను పోర్టు చైర్‌పర్సన్ డా ఎం అంగముత్తు ప్రారంభించారు ఈ సెషన్ లో ఏపీ ప్రభుత్వం తరపున ఐటి పరిశ్రమలు పెట్టుబడులు వాణిజ్యం హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్ టైల్స మంత్రి గుడివాడ అమర్నాధ్ పాల్గొని ప్రసంగించారు. పలువురు ప్రతినిధులు ఈకార్యక్రమంలో పాల్గొని రాష్ట్రంలో ఉన్న వాణిజ్య అవకాశాలను ఆసక్తిగా తెలుసుకున్నారు.

## 13వ వార్డులో గడపగడపకు ....

విశాఖపట్నం అక్టోబర్ 17, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎం వి వి సత్యనారాయణ అన్నారు. ఈమేరకు మంగళవారం విశాఖ తూర్పు నియోజవర్గం స్థానిక జీవీఎంసీ 13వ వార్డు రామకృష్ణ పురం పైడితల్లి అమ్మవారి ఆలయం నుంచి స్థానిక కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ తో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన గురించి అడిగి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎం వి వి , రామకృష్ణ, కృష్ణాపురం రెండవ రోజు గడపగడపకు వెళ్లి 350 గడపలకు వెళ్ళి ఈ నాలుగేళ్ళలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై వివరించి ప్రజల అభిప్రాయం తీసుకొని అనంతరం ఎంవివి మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కులమత విచక్షణ లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా తన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అందరికీ సంక్షేమ పథకాలు అందజేశ్యారని అదే విధంగా రానున్న ఎన్నికలలో మరల ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకొని గెలిపించే దిశగా ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని వెల్లడించారు ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వ చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వెళ్లారు. ఈకార్యక్రమానికి ముందు తొలుతగా పైడి మాంబ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ,స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో 9వ వార్డు కార్పొరేటర్ ఉమ్మడి స్వాతిదాస్, 15వవార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య, గిరిధర్ ఏపిఐఐసి డైరెక్టర్ మొల్లి అప్పారావు, పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బొండా శ్రీనివాసరావు, వైసీపీ నగరకార్యదర్శి చొక్కర శేఖర్‌రావు, జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షుఉ బోని శివారామకృష్ణ, ఏపీ టూరిజం డైరెక్టర్ కారి శ్రీలక్ష్మి, శిరీష, వార్డు సీనియర్ నాయకులు బి వెంకటరెడ్డి, మారిక భాస్కర్ కాకర గోవింద్ వంకర బాబురావు, దుర్గారావు వీర్రాజు, పెద్దింటి మధులత తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించే సత్తా...

పాయకరావుపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త

గెలుపుఓటములు సమానంగా స్వీకరించే సత్తా ఒక్క క్రీడాకారులకు మాత్రమే సాధ్యమని అనకాపల్లి జిల్లా ఎస్పీ కెవిమురళీకృష్ణ తెలియచేసారు. పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థల నందు గత 3రోజులుగా నిర్వహిస్తున్న సిబిఎస్ఈ క్లస్టర్-7 ఖోఖోపోటీలు ఘనంగా ముగిసాయి. ఈపోటీలలో ఆంధ్రా అలాగే తెలంగాణా నుండి 1200మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీల ముగింపు కార్యక్రమానికి అనకాపల్లిజిల్లా ఎస్పి మురళీకృష్ణ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన బహుమతి ప్రధానసభలో ఆయన విద్యార్దులతో మాట్లాడుతూ ఈకార్యక్రమానికి అతిదిగా రావడం ద్వారా తనకు తన స్కూలులో చదివిన రోజులు గుర్తుకువస్తున్నాయన్నారు. క్రీడలు, ఆటలు తమ జీవితంలో లేనివిద్యార్దులు సంపూర్ణ అభివృద్ధి సాధించలేరని అన్నారు. క్రీడలద్వారా ఎన్నోవిషయాలు నేర్చుకోవచ్చునని క్రీడలలో ఓటమిచెందినవారు ఎప్పటికీ ఓటమిపాలైనవారుగా ఉండరని గెలుపుదిశగా ప్రయాణించడానికి అడుగులు వేస్తారని అలాగే గెలిచినవారు కూడా ఎప్పుడోఒకప్పుడు ఓటమి చవిచూస్తారని అందుకే గెలుపు ఓటములు సమానంగా స్వీకరించే సత్తా ఒక్క క్రీడాకారులకే సాధ్యమని చెప్పారు. నేర్చుకునే ప్రతిభ క్రీడలద్వారానే సాధ్యమవుతుందని కలిసికట్టుగా పోరాడితేనే విజయం సాధ్యమవుతుందనే విషయం విద్యార్దులకు క్రీడాస్ఫూర్తితోనే అలవడుతుందని అన్నారు. విద్యార్దులకు పాఠ్యపుస్తకాలకంటే బాహ్య ప్రపంచం నుండి చాలావిషయాలు నేర్చుకోవాలని దీనిని మించిన ఉత్తమ అభ్యాస వేదిక లేదని, విద్యార్ధి దశలో ఏమి నేర్చుకోవాలన్నా మిక్కిలి అభిరుచితో నేర్చుకుంటేనే రాణిస్తారని ఆటలలోనైనా చదువులలోనైనా పునాది చాలా ముఖ్యమని, మంచిపౌరులుగా రూపొందించడానికి సిబిఎస్ఈ పాఠ్యప్రణాళిక సరైన రీతిలో దోహదపడుతుందని, ప్రేరణ ఇచ్చే ఎపిజెఅబ్దుల్‌కలాం వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన జీవితం ఎక్కడ మొదలైనది, ఆయన ఎక్కడకు చేరుకున్నారనేది ప్రతి విద్యార్ధి అవగతం చేసుకోవాలని చెప్పారు. భారతదేశరాష్ట్రపతి అయిన తరువాత ఆయన అందరికీ తెలుసునని, రాష్ట్రపతి అయిన తరువాత కూడా ఆయన విద్యను అభ్యశించారని అటువంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. విద్యార్దులు భవిష్యత్‌లో చట్టాన్ని బాధ్యతగా చూసుకునే పౌరులుగా ఎదగాలని అన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతిప్రధానం చేసారు. విద్యాసంస్థల సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్ మాట్లాడుతూ వివిధ ప్రాంతాలనుండి ఈక్రీడలకు సుమారు 1200మంది విద్యార్దులు వచ్చారంటే మనం ముందుగా అభినందించాల్సింది వారి తల్లిదండ్రులనని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మూర్తి, అబ్జర్వర్ జిశ్రీనివాసరెడ్డి, సెక్రటరీ అఫ్ఖో-ఖో ఫెడరేషన్ సిహెచ్ఎల్ ఎం శ్రీనివాస్, వైస్‌ప్రిన్సిపాల్ అపర్ణ, నీలాదేవి, వ్యాయామ ఉపాధ్యాయులు, రిఫరీలు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధిత చిన్నారికి చేయూత

అగనంపూడి, అక్టోబర్ 17, ప్రభాతవార్త




బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న భరణికామ్ గ్రామంకు చెందిన రెండేళ్ల చిన్నారి సప్పడిస్మితకు స్పందన చేయూత ఫౌండేషన్ చైర్మన్ ఈపూరి బుచ్చిరాజు 5వేలు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే సర్వ హిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరా మస్తాన్ రెడ్డి ట్రస్ట్ నుంచి ఆ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసరకులు అందజేశారు. సమాచార హక్కు చట్టం ఉద్యమకర్త పట్టా రామఅప్పారావు పిలుపు మేరకు స్పందన చేయూత ఫౌండేషన్ వారికి సరసర్వహిత చారిటబుల్ ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ శేఖర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబ పోషణ భారమై జీవిస్తున్న సప్పా శివ పాపకు బ్లడ క్యాన్సర్ రావడం తెలుసుకుని వారి కుటుంబానికి ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు, అందించిన సేవా సంస్థలకు అభినందించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధిగా భరణికం గ్రామ సర్పంచ్ శేఖర్, స్పందన చేయూత ఫౌండేషన్ కోఆర్డినేటర్లు సుశీల గజేంద్రరావు, కడిమి హనుమంతురావు, ట్రస్ట్ సభ్యులు గోవిందరావు, లక్కరాజు రాము తదితరులు పాల్గొన్నారు.

## జిసిసి నూతన వెబ్‌సైట్ ప్రారంభం



జగదాంబ,అక్టోబర్ 17,ప్రభాతవార్త

గిరిజనులు, వినియోగదారులు, ఉద్యోగులకు అవసరమైన ఘ్ర సేవలు, మగ్ర సమాచారాన్ని అందించడంతోపాటు జిసిసి సహజ ఉత్పత్తుల ర్కెట్‌ను మరింత విస్తృతంచేసేందుకు గిరిజన సహకార సంస్థ (జిసిసి) నూతన వైబ్‌సైట్ దోహదపడుతుందని ఎపి డిప్యూటీ సిఎం , గిరిజన సంక్షే శాఖ మంత్ర పీడిక రాజన్నదొర తెలిపారు.గిరిజన సంక్షేమ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిసిసి నూతన వెబ్‌సైట్‌ను రాజన్నదొర బటన్ నొక్కి ప్రారంభించారు. రిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కాంతిలాల్ దాండే, గిరిజన సంక్షే శాఖ డైరెక్టర్ జె.మురళీ, సిసి వైస్‌చైర్మన్ అండ్ ఎండి జి.సురేష్‌కుమార్, ట్రైకార్ ఎండి వీంద్రబాబు, గిరిజన సంక్షేమ శా ఖిఖ ఇంజనీరింగ్‌చీఫ్ శ్రీనివాస్‌ఈ కార్యక్రంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం రాజన్నదొర మాట్లాడుతూ సిఎం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో గత నాలుగేళ్ళలో గిరిజనుల సాధికారత సాధనలో జిసిసి అనూహ్యమైన ,మంచి ఫలాలను గిరిజనులకు అందించిందన్నారు. జిసిసి గిరిజనుల నుండి టవీ, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుచేసి హోల్‌సేల్, రిటైల్ మార్కెట్‌లో విక్రయిచడంతో పాటు గిరిజనులకు ఆర్‌డిపోల ద్వారారేషన్ సరుకుల సరఫరా, పెట్రోలుబంకు ఏర్పాటు, వివిధ రాష్ట్రాల్లో రిటైల్ అవుట్‌లెట్ల ద్వారా ఉత్పత్తుల విక్రయాలు, వన్‌ధన్ వికాస కేంద్రాల ఏర్పాటు, అరకు వ్యాలీ కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంలో విశేషమైన కృషి చేస్తు ఫలితాలను సాధిసు ్తందన్నారు.జిసిసి సహజ ఉత్పత్తుల మార్కెట్‌ను మరింతగా విస్తరించేందుకు ఈ వెబ్‌సైట్ విశేషంగా దోహదపడగలదని ఆశాభావం వ్యక్తం చేసారు. జిసిసి వైస్‌చైర్మన్ అండ్ ఎండి జి.సురేష్‌కుమార్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సిసి అందిస్తున్న సేవలు, ఖర్చు పెడుతున్న నిధులు ప్రణాళికలు, ఫలితాలు వంటి వివరాలు అన్ని గణాంకాలతో సహానూతన వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరిగిందని చెప్పారు. గిరిజన సంక్షేమశాఖకార్యదర్శి కాంతిలాల్ దాండే, గిరిజన సంక్షే శాఖ డైరెక్టర్ జె.మురళీ, జిసిసి వైస్‌చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్‌కుమార్, ట్రైకార్ ఎండి రవీంద్రబాబు, గిరిజ న సం క్షేమ శాఖ ఇంజనీరింగ్ ఛీఫ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అందితే జుట్టు.... లేదంటే కాళ్ళు....ఇదే 'లేళ్ళ' సీక్రేట్..?

7వ పేజీ తరువాయి

కోటేశ్వరరావు పై ఆ వార్డులోని ప్రతీ నోట వినబడే మాటల తుటాలు. రెండు సార్లు వార్డు కార్పొరేటర్‌గా తెదేపా బి.ఫారంపై గెలిచిన 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు తన అవినీతి పునాదులు ఎక్కడ కదులుతాయోనని,అక్రమార్జన ఎక్కడ బయటపడుతుందోనని నేడు అధికారంలోఉన్న వైకాపాతో దోస్తీ కట్టి రెండు పార్టీలపై ప్రయాణం చేస్తూ,చివరకు తన కొడుకును వైకాపాకు తాకట్టు పెట్టి కమ్మకార్పోరేషన్ డైరెక్టర్ పదవి నొక్కేసి సిగ్గు లేని రాజకీయ జీవితం గడుపుతున్నాడనే మాటలు తన ఇంటి చుట్టు చక్కెర్లు కొడుతున్నా గు..ద..కు రాసుకొని తిరుగుతున్న వైనంపై ఇప్పటికే కొంతమంది సెటైర్లు వేసిన విషయం తెలిసిందే. తనకు అధికార పార్టీ ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని ప్రచారం చేసుకుంటు ఒక పక్క వార్డులో అక్రమ, అనధికార భవనాలను తనకు అనుకూలంగా మల్చుకుంటూ కోట్లు మూట గట్టుకుంటు,మరోప్రక్క వైకాపాను నీరుగార్చుతూ తన ఎదుగుదలకు నిచ్చెన వేసుకుంటున్నాడనే వాదన ఊరు..వాడా... బలంగా వినిపిస్తుంది. తన రాజకీయ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసిన తెదేపా కేడర్‌ను అయోమయంలో నెట్టేసి తాను మాత్రం వైకాపాతో గుట్టు చప్పుడు కాకుండా రాజకీయ పబ్బం గడిపేసుకుంటున్నాడు. వైసీపి అధికారం మరో నాలుగు నెలలు ఉంటుందో....పోతుందో తెలియని సమయంలో చంద్రబాబు అరెస్టును తనకు అవకాశంగా మల్చుకొని, తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఆధ్వర్యంలో ఏర్పాటైన సిబిఎన్ మిత్రమండలితో కలిసి ధర్నాలు నిర్వహిస్తున్నారు. లేళ్ళ కోటేశ్వరరావు చేస్తున్న మద్యం వ్యాపారానికి పూర్తిగా అండదండలు గాజువాక ఎమ్మెల్యే అని బహిరంగంగానే విమర్శలు వినబడుతున్నాయి. వార్డులో ఎవరు ఇళ్ళ నిర్మాణం చేపట్టిన సదరు కార్పొరేటర్‌ను కలవాల్సిందే, లేదంటే ఉన్నత అధికారుల ఆగ్రహానికి గురికాకతప్పదు. కోటేశ్వరరావును అటు వైసిపీ పెద్దలుగాని, ఇటు టిడిపి అధిష్టానం పట్టించుకున్న సంధర్భాలు లేవు. వార్డులో తన ఆధిపత్యానికి సహకారం అందిస్తున్న గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఒక్కసారి వదిలేస్తే లేళ్ళ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరి అని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఇప్పటికైన కోటేశ్వరరావుకు ఇచ్చే ప్రాధాన్యత కార్యకర్తలకు ఇస్తే వైసిపీ జెండా రెపరెపలాడుతుందని, గోడమీద పిల్లివాటం లాగా ఉండే కోటేశ్వరరావుకు విలువ ఇవ్వడం వలన పార్టీకి చెడ్డపేరు వస్తుందని పలువురు వైకాపా పార్టీ శ్రేణులు వాపోతున్నారు. 'కమ్మ' నైన మాటలతో తన రాజకీయ చతురతతో ఎమ్మెల్యేను తన బుట్టలో వేసుకోవడంలో కోటేశ్వరరావు సక్సెస్ అయ్యడనే విషయం కొసమెరుపు.

## వ్యర్థాల నిర్వహణతో పర్యావరణ రక్షణ

### పిసిబి చైర్మన్ సమీర్ శర్మ



అనకాపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

వ్యర్థాల నిర్వహణతో మాత్రమే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుంతుందని కాలుష్య యంత్రణ సంస్థ చైర్మన్ సమీర్ శర్మ చెప్పారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రసాయనిక అసుపత్రి వ్యర్థాల నిర్వహణ పూర్తి అవగాహనతో చేపట్టాలన్నారు. ఘన ద్రవ, రసాయన ప్లాస్టిక్ వ్యర్థాలను మెదట్లోనే వేరు చేయాలని ఆసుపత్రులు లేబరేటరీల వ్యర్థాలను వేరు చేయడంలో జాగ్రత్త వహించాలన్నారు. సీసాలు చిరంజీలు రసాయన బ్యాగులు, ప్లాస్టిక్‌లను విడదీసి వాటిలో ఉన్న ప్రమాదకర రసాయనాలను ధ్వంసం చేయాలని ఆసుపత్రులు లేబరేటరీల వ్యర్థాలను వేరు చేయడంలో జాగ్రత్త వహించాలన్నారు.ప్లాస్టిక వాడకాన్ని తగ్గించే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. వ్యర్థాలను విడదీసే ప్రదేశాలైన ఆసుపత్రులు మందులు షాపులు లేబరేటరీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి మాట్లాడుతూ జిల్లాలో వ్యర్దాల నిర్వహణ ఏ విధంగా జరుగుతున్నది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో వ్యర్థాల నిర్వహణను గూర్చి డిఎంహెచ్వో డాక్టర్ ఏ హేమంత్ తెలియజేశారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బిస్మరణ్ రాజ్, పిసీబీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### ఆంధ్రా- ఛత్తీస్‌ఘడ్

## సరిహద్దుల్లో ఎదురుకాల్పులు

### మావోయిస్టు అగ్ర నేత మృతి








పాడేరు, అక్టోబర్ 17, ప్రభాతవార

ఆంధ్రా - ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులో బీజ్‌పూర్ జిల్లా మద్దెడ్ ఏరియా కమిటీ ఇన్‌చార్జి డివిసిఎం నగేష్, కార్యదర్శి ఎసిఎం బుచ్చన్న, ఎసిఎం విద్వనాథ్, ఇతర 15-20 మంది సాయుధ మావోయిస్టులు మద్దెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొరంజెడ్ బందెపారా అడవుల్లో సమావేశమయ్యారన్న సమాచారం మేరకు డీఆర్జీ, బస్టర్ ఫైటర్, ఎస్‌టిఎఫ్, ఇతర పోలీసు బృందాలు విసృతంగా గాలింపు చర్యలు నిర్వహిస్తుండగా పోలీసు బృందాలను చూసి మావోయిస్టులు కాల్పులు ప్రారంభించడంతో పోలీసులు ప్రతిగా కాల్పులు జరిపారు. ఈ సంఘటనలో మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ ఇన్‌చార్జి నగేష్ పదం హతమయ్యాడు. సంఘటనా స్థలంలో మావోయిస్టు నగేష్ పదం మృతదేహంతో బాటు ఎకె 47 ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలంలో ఇతర పేలుడు సామగ్రిను స్వాధీనం చేసుకున్నారు. మృతుడుపై రూ.8 లక్షలు రివార్డు ఉందని పోలీసు అధికారులు ప్రకటించారు.



## దుడ్డుపాలెంలో ఎమ్మెల్యే పర్యటన

చోడవరం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

చోడవరం మండలం దుడ్డుపాలెం గ్రామంలో మంగళ వారం ఉదయం ప్రభుత్వ విప్ చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ వార్డు పర్యటనలో పాల్గొని అక్కడ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేపట్టిన కార్యక్రమాలు ఎంతవరకు పూర్తయ్యాయి, ఇంకా ఏ దశలో ఉన్నాయి వంటి వాటిపై స్థానిక నాయకులతో వార్డు ప్రజలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆ వార్డులో నెలకొన్న సమస్యలపై కూడా దృష్టి సారించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. రానున్న రోజులన్నీ అతి ముఖ్యమైనవి అని కాబట్టి ప్రతి ఒక్కరు మరల రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఇచ్చే విధంగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవిధంగా సహకారం అందించాలని కోరారు.

## అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గాదేవి

మాడుగుల/చోడవరం అక్టోబర్ 17, ప్రభాతవార్త



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజైన మంగళవారం శ్రీ దుర్గా దేవి అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మాడుగుల జీసిసి వద్ద వేంచేసి ఉన్న శ్రీ దుర్గాలమ్మవారు ఆలయంలో ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు నిర్వహించారు. అలాగే దుర్గాదేవి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. చోడవరం పాత బస్టాండ్‌లో వేంచేసి ఉన్న దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన నేపథ్యంలో హోమాది కార్యక్రమాలు కుంకుమ పూజలు నిర్వహించారు.



## నేడు పట్టుబడిన వాహనాలు వేలం

చోడవరం అక్టోబర్ 17, ప్రభాతవార్త

చోడవరం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో వివిధ సారా కేసుల్లో పట్టుబడిన మోటారు బైకులను ఈ నెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని ఇన్స్పెక్టర్ డిసి హెచ్ జోగమ్మ మంగళవారం తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు వాహనాలు పరిశీలించుకుని 3000 ధరావత్ చెల్లించి వేలంలో పాల్గొన వచ్చున్నారు. వేలం పాడుకున్న వ్యక్తులు వెంటనే మొత్తం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

## మాజీ మంత్రి రెడ్డిని పరామర్శించిన దేశ నాయకులు

మాడుగుల అక్టోబర్ 17, ప్రభాతవార్త



ఇటీవల అనారోగ్యానికి గురైన మాజీ మంత్రి రెడ్డి సత్య నారాయణను (మాష్టారు) మంగళవారం చీడికాడ మండలం పెద్దగోగడ ఆయన స్వగృహంలో మాజీ మంత్రి బండారు సత్య నారాయణమూర్తి మాడుగుల నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ పివిజి కుమార్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు, క్లస్టర్ ఇంఛార్జి పెరపు కొండ బాబు, రెడ్డి సన్యాసి నాయుడు, రెడ్డి రాము, ఎక్స్ మండల పార్టీ అధ్యక్షుడు బండారు రామారావు,పోతల రమణమ్మ కొల్లి నగేష్, తాటికొండ దేముడు నాయుడు తదితర నాయకులు పరామర్శించారు.

## పేదరిక నిర్మూలన కోసమే సంక్షేమ పథకాలు అమలు



### జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ

మాడుగుల,అక్టోబర్17, ప్రభాతవార్త

ఇంటిల్లపాదీ సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలనే ఆకాంక్షతో సీఎం జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వైసిపి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు, కే.కోటపాడు జడ్పిటిసి అనురాధ తెలిపారు. సోమవారం దేవరపల్లి మండలం లోని బోయిల కింతాడ, కోటపాడులోని చౌడువాడ గ్రామాలలో ఏర్పాటు చేసిన అరోగ్య సురక్ష శిబిరాలను అమె పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రులు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాయని తాను కూడా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్య సేవలు పొందుతనాని అమె తెలిపారు. వేల రూపాయల విలువ చేసే వైద్య సేవలను ఉచితంగా మారుమూల గ్రామాలలో కోట్ల మంది ప్రజలకు సైతం అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనాని సర్పంచ్ బూరె బాబురావు తెలి పారు. ఈ సందర్భంగా పౌష్టిక ఆహార స్టాల్ సహా ల్యాబ్, రక్త పరీక్షలు, రోగి వివరాలు నమోదు చేసే స్టాల్‌లను అమె పరిశీలించారు. అనంతరం అనురాధ, సర్పంచ్ బూరె బాబురావు, బిపి పరీక్షలు చేయిం చుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరీ భాస్కర రావు, రెడ్డి జగన్మోహన్, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కర్రి సూరినాయుడు, దాట్ల శివాజీ మండల జగనన్న సచివాలయాల కన్వీనర్ కోటాన వెంకటరమణ, ఏటుకూరి అప్పారావు కోటపాడు ఐసీడీఎస్ పిఒ మంగతాయారు, స్పెషలిస్ట్ డాక్టర్లతో పాటు స్థానిక వైద్యాధికారులు లలిత హారికా, గోవింద రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జామి అప్పారావు, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా సురక్ష కార్యక్రమాలు : విప్ ధర్మశ్రీ

చోడవరం అక్టోబర్ 17, ప్రభాతవార్త



సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దడమే ముఖ్య మంత్రి జగనన్న లక్ష్యమని ఆ దిశగా సంపూర్ణ ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారని, చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. మంగళవారం చోడవరం నియోజకవర్గ పరిధిలోని చోడవరం మం డలం భోగాపురం, బుచ్చయ్యపేట మండలం పెదపూడి, రావికమతం మండలం వీమలపాడు సచివాల యాల పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలలో ఆయన పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ స్టాల్స్‌ను సందర్శించి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ ఇంటింటికి వెళ్లి పట్టుకోవాలన్నారు. ఏ ఇంట్లో అనారోగ్య సమస్య ఉన్నా.. మీ గ్రామంలోనే ఉచితంగా వైద్య పరీక్షలు ?రక్త. షుగర్. కంటి. గుండె..... తదితర ఏదైనా రకాల పరీక్షలు? నిర్వహించి అవసరమైన మందులు అందజేసి.. ఓవరాల్‌గా పేషెంట్ ఆరోగ్యం పూర్తిగా కుదుటపడే వరకూ తోడుగా నిలబడటం ఈ కార్యక్రమం అంతిమ లక్ష్యం అని ధర్మశ్రీ అన్నారు. ప్రజల కోసం మంచి నిర్ణయం తీసుకొని వారి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఈ రాష్ట్ర ప్రజలంతా రుణపడి ఉంటారని వారు జీవితాంతం ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్లు హాయిగా ఆనందంగా జీవించాలని ధర్మశ్రీ పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు, మండల వైసిపి నాయకులు, గ్రామ పంచాయతీ, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే : ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక అక్టోబర్ 17,ప్రభాతవార్త



అభివృద్ధి, సంక్షేమం వైకాపాతోనే సాధ్యం అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగి రెడ్డి అన్నారు. నియోజక వర్గంలో జీవీఎంసీ 72వ వార్డు పరిధిలో సుమారు రూ.74.80 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గాజువాక నియోజక వర్గంలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలోనే గాజువాక నియోజక వర్గాన్ని సుందరంగా తీర్చి దిద్దుతామని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకోసం లక్షలాది రూపాయలు వెచ్చించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. వార్డు కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జి. ఆనంద్, డి.ఈ మణి కుమార్, ఏ.ఈ భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డివైడర్స్ ఏర్పాటు

మాధవధార, అక్టోబర్ 17, ప్రభాతవార్త



కంచరపాలెం బిఆర్‌టిఎస్ రోడ్డులో స్ప్రింగ్ డివైడర్స్ ఏర్పాటు కంచరపాలెం మెట్టునుండి ఎన్ ఏడి బ్రిడ్జి వరకు ఉన్నటువంటి బి.ఆర్.టి. ఎస్ రోడ్లో విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ఏ.రవిశంకర్ ఆదేశాల ప్రకారం బిఆర్‌టిఎస్ వారి సహకారంతో కంచరపాలెం మెట్టు జంక్షన్, ఊర్వశి జంక్షన్, ఐటిఐ జంక్షన్, ఇండస్ట్రీయల్ జంక్షన్, 104 ఏరియా జంక్షన్, మర్రిపాలెం జంక్షన్, కరాస జంక్షన్ ప్రాంతాల లో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ ఏడీసీపీ జి.శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఏసీపీ జి.రాజీవ్ కుమార్ పర్యవేక్షన్నలో బిఆర్‌టిఎస్ రోడ్డు సెంటర్ రోడ్డులో ట్రాఫిక్ విభజన కోసం స్ప్రింగ్ డివైడర్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. దీని ప్రకారం బిఆర్‌టిఎస్ రోడ్డులో వాహనదారులు లైన్ డిసిప్లేన్ పాటిస్తూ ఎవరి దారిలో వారు రోడ్డుకు ఎడమ వైపున ప్రయాణం చేయుటకు, వాహనదారులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండు టకు, వాహనదారులు ఉపయోగించుకున్న వాహనాలను ఓవర్ టేక్లు చేయకుండా ఉండు టకు, జంక్షన్‌లలో ట్రాఫిక్ జామ్స్ జరుగకుండా ట్రాఫిక్ ఒక క్రమ పద్ధతిలో వెళ్లేటట్లుగా ఉండుటకు గాను బిఆర్‌టిఎస్ రోడ్లో ఈ స్ప్రింగ్ డివైడర్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. వాహనదారులందరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించి ఎటువంటి రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని, రోడ్డుకు ఎడమ వైపు వారికి నిర్దేశించిన మార్గం ద్వారానే వాహనాలు ప్రయాణించాలని ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని, నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడునని కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు తెలియజేశారు.

## విండ్ బాల్ క్రికెట్ పోటీల గోడపత్రిక ఆవిష్కరణ



గాజువాక అక్టోబర్17, ప్రభాతవార్త

నియోజకవర్గంలోనిపాతకర్నవానిపాలెం బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు కార్యాలయంలో మంగళవారం విండ్ బాల్ క్రికెట్ పోటీల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ అక్టోబరు నెల 21 నుండి 23 వరకు గాజువాక హైస్కూల్ మైదానంలో జిల్లా స్థాయి పోటీలు గాజువాక హైస్కూల్ రోడ్డు యూత్ ఆధ్వర్యం లో జరుగుతాయని అన్నారు. ఈ పోటీలలో ఇరవై ఐదు టీంలు పాల్గొంటాయని అన్నారు. మొదటి స్థానంలో గెలుపొందినవారికి పదివేల రూపాయల నగదు బహుమతి రెండవ స్థానంలో గెలుపొందిన వారికి ఆరువేల రూపాయల నగదు బహుమతి ట్రోఫీలను మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని అన్నారు. ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ గూటూరు శంకరరావు క్రీడాకారులు సనాటి గణేష్, రౌతు భాస్కర్, నాయుడు, ఊరుకుటి మధు, నంబూరి రాజేష్, సీర శంకర్, కోలా దిలీప్, పొట్నూరు మనోజ్ పాల్గొన్నారు.

## 'జగనన్న సురక్ష'తో పేదల ముంగిటకే వైద్య సేవలు

గాజువాక అక్టోబర్ 17,ప్రభాతవార్త



ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య సేవలను చేరువ చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 65వ వార్డు, ప్రియదర్శిని కోలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా గాజు వాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి నాగిరెడ్డి పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ ప్రతి పథకం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అమలు చేసిందేనని చెప్పారు. వైద్య సేవలను ప్రతిఒక్కరూ ఉపయోగిం చుకోవాలని కోరారు. జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు జీవీఎంసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ నేత్ర పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

ములగాడ, అక్టోబర్17,ప్రభాతవార్త




మనిషి శరీర నిర్మాణంలో కళ్ళు ప్రధానమైనవని, వాటిపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు, శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎన్.జె. శిరీష అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఐ.క్యు.ఎ.సి. ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ..... కంటి విషయంలో సొంత వైద్యం పనికి రాదని, డాక్టర్ల సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అధ్యక్షత వహించి మాట్లాడుతూ....డాక్టర్ శిరీష తమ కళాశాల పూర్వ విద్యార్థిని కావడం తమకు ఎంతో గర్వకారణం అని అన్నారు. అనంతరం సుమారు 1000 మంది విద్యార్థినులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ సిబ్బంది బి.నవీన్ కుమార్, ప్రసన్న, తేజ, స్వరూప, వసుధ, మాధురి, ఆశ్న, శ్రావణి తదితరులు తమ సేవలు అందించారు. శిబిరం పట్ల విద్యార్థినులు హర్షం ప్రకటించారు.

## న్యాయానికి సంకెళ్లు.......ధర్మానికి చెరసాల



గాజువాక,అక్టోబర్ 17,ప్రభాతవార్త

వ్యవస్థలను అడ్డుపెట్టుకొని 40 రోజులుగా చంద్రబాబు నాయుడు పెట్టి వేధిస్తున్న ముఖ్యమంత్రి సైకో జగన్మో హన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు రాజకీయంగా భూస్థాపితం చేస్తారని గాజువాక నియోజవర్గ తెలుగు దేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళ వారం పాత గాజువాక దీక్షా శిబిరం వద్ద ప్లే కార్డ్స్‌తో నిరసన కార్యక్రమం చేపట్టారు. న్యాయానికి సంకెళ్లు-ధర్మానికి చెరసాల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి, రాష్ట్ర టిఎన్టిసి ఉపాధ్యక్షులు విల్లా రామ్మోహన్ కుమార్, షిప్ట్ యార్డ్ గుర్తింపు యూనియన్ అధ్యక్షులు మాడిష వెంకటరమణ, మహిళా నాయకులు సమ్మిడి ఉమా, కనితి సన్యాసమ్మ, స్వర్ణ పూడి రాంబాయి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ఆర్.ఎం.పిల ఆగడాలకు కళ్లెం...

### అర్హతలకు మించి రోగులకు వైద్యం -మూడు ప్రవేట్ ఆసుపత్రులు సీజ్...

ఏటపాక, అక్టోబర్ 17, ప్రభాతవార్త



మండల పరిధిలోని సీతపురం గ్రామంలో చింతూరు వైద్య అరోగ్య శాఖ డిఎం. అండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుల్లయ్య రెవెన్యూ అధికారులు అధ్వర్యంలో మంగళవారం ఆకస్మి కంగా తనిఖీ చేయగా హాస్పటల్‌లకు ఎటువంటి అనుమతులు లేకపోగా నిబంధనలకు విరుద్ధంగా అర్హతలకు మించి రోగులకు వైద్య చేస్తున్నారు అన్న ఆరోపణలతో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆసుపత్రులకు ఎటువంటి అనుమతులు లేకపోవడంతో ఆసుపత్రులను సీజ్ చేశాము అని అధికారులు పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ దాడుల్లో తహశీల్దార్ పృథ్వీ, డాక్టర్‌లు ప్రత్యూష్, దేవంగి, విష్ణు ప్రియ, రెవెన్యూ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




## అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ

మాధవధార, అక్టోబర్ 17, ప్రభాతవార్త

మాధవధార, సీతాన్నాగార్డెన్స్‌లో శ్రీ గాయత్రీదేవి శ్రీ కనకమహాలక్ష్మి శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో కనకదుర్గమ్మ శరన్నావరాత్రి ఉత్సవాలో మూడవ రోజు శ్రీ అన్నపూర్ణ దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారికి రోజు అర్చకులు సుబ్రహ్మణ్య శర్మచే పూజలు నిర్వహించ బడుతున్నాయి. ఈ పూజల్లో భాగంగా పలువురు భక్తులు అమ్మవారికి జలాభిషేకాలు చేశారు. అనంతరం కుంకుమార్చనలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసినట్టుగా ఆలయ ధర్మకర్త సనపల కీర్తి తెలిపారు.

## శ్రీ అన్నపూర్ణ దేవిగా చంద్రంపాలెం జాతరగట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు

పీఎం పాలెం, అక్టోబర్ 17, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవములు మూడవ రోజు ఘనంగా జరిగాయి. ముందుగా అమ్మవారి విరాట్‌కు పంచామృత సుగంధ ద్రవ్యాలు, జలాభిషేకములు జరిపించి అనంతరం ఈరోజు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరించి అనంతరం సహస్ర కుంకుమార్చనలు నీరాజన మంత్రపుష్పం ప్రసాదాలు వితరణ చేయడం జరిగింది. సూర్య నమస్కారాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు గాజుల పూజా జరిగింది. హోమం నీరాజన మంత్రపుష్పం మొదలగు కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరిప్రసాద్ శర్మ, బృందం నిర్వహించడం జరిగింది. ఈరోజు ఆలయంలో ప్రసాదాలు ఏర్పాటు చేసిన వారు చంద్రంపాలెం వాస్తవ్యులు సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు కుటుంబ సభ్యులు ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, కమిటీ ప్రతినిధులు పిళ్లా సూరిబాబు, ఎస్.ఎన్.మూర్తి, పి.వి.జి. అప్పారావు, నాగోతి తాతా రావు, పిళ్లా శ్రీనివాసరావు, పిళ్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పోతిన శివ, గూడేల రాజు, పిళ్లా సన్యాసిరావు, దుర్గాశి సోంబాబు, కేశనకుర్తి అప్పారావు, పొట్నూరి హరికృష్ణ, పిళ్లా రాజు, మరుపిల్లి ఆనంద్, బంక వాసు, నాగోతి అప్పలరాజు, పిళ్లా శ్రీను చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిళ్లా సత్యన్నా రాయణ, పీస రామారావు, బి.సత్యన్నారాయణ, జగుపిల్లి నాని, ఆలయ ముఖ్య సభ్యులు పిళ్లా పోత రాజు, జగుపిల్లి అప్పారావు, పిళ్లా వెంకటరమణ, పిళ్లా అప్పన్న, జగుపిల్లి రామతీర్థ ప్రసాద్, పిళ్లా అప్పారావు, గూడేల కామేశ్వరరావు, గరె రామారావు, శ్రీను, ఎస్.రమేష్, పి.రాంబాబు పాల్గొన్నారు.

## సామలింగపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

యలమంచిలి,అక్టోబర్ 17, ప్రభాతవార్త



యలమంచిలి మండలం పోతిరెడ్డిపాలెం రుక్మిణి పురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, బుధవారం ప్రారంభిం చారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ జగన్ అన్న సురక్ష ద్వారా నిరుపేదల ఇంటి వద్దకు వైద్యులు వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షలు ద్వారా అనారోగ్య సమస్యలను గుర్తించి వారికి ఉచితంగా వైద్యం మందులు అందించడంతోపాటు రోగులకు సలహాలు సూచనలు ఇస్తారని అన్నారు. పేదవాడికి అవసరమైన విద్య ఆరోగ్యం సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఏ పథకం పెట్టిన అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటుందని అందరు సద్వినియోగపరుచు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదేపు గోవిందు, తహశీల్దార్ రాణి అమ్మాజీ, మున్సిపల్ కమిషనర్, కర్రి శివ, ఎలమంచిలి వైఎస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్యదొర, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, వైసిపి నాయకులు శేఖర్, బాలికోన్నత పాఠశాల కమిటీ చైర్మన్ గంధం శివ, సచివాలయం ఉద్యోగులు, వెలుగు ఉద్యోగస్తులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## నక్కవానిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం



పీఎం పాలెం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

యుపిహెచ్‌సి నక్కవానిపాలెంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను మాజీ టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ప్రారంభించారు. డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు పాల్గొని అమూల్యమైన సూచనలు చేశారు. ఇవి గ్రామీణ ప్రాంతం ఐన ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల మామిడిలోవ, భీమిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల మూలకుద్దు, పట్టణ ఆరోగ్య కేంద్రములలో గల 21 సచివాలయాలలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతం 2 కేంద్రాలలో ఓపి సాయంత్రం 6గం.ల వరకు 1339 మంది, పట్టణ ప్రాంతంలో 4728 మందికి మొత్తం 6067 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. పైన చూసిన ఓపిలో స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు తెలియచేశారు. ఈ వైద్య శిబిరాల్లో డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, గౌరవ వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, బి.నాగభూషణం, ఎంపిహెచ్‌ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

### పద్మనాభం అనంతవరం గొల్లపేటలో

## విద్యుత్ లైన్‌మ్యాన్ రాధాకృష్ణ నిర్లక్ష్యంపై అధికారులు సస్పెన్షన్ వేటు

పీఎం పాలెం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

అనధికార అనుభవం లేని యువకులతో విద్యుత్తు సమస్యల పనులు చేయించినట్లు నిర్ధారణకు జోన్ 3 అధికారులు వచ్చారు. విద్యుత్తు షాక్‌కు గురైన విష్ణు అనే యువకుడును జూనియర్ లైన్ మ్యాన్ విద్యుత్తు పని చేస్తుండగా కరెంట్ షాక్ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యి పరిస్థితి విషమం కావడంతో కేజీహెచ్‌లో చికిత్స నిమిత్తం పంపడం జరిగింది. ఈ ఘటనపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీరియస్‌తో పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిర్ధారణ కావడంతో లైన్ మ్యాన్‌పై సస్పెన్షన్ వేటు వేసి లైన్‌మ్యాన్‌పై కేసు నమోదు పద్మనాభం పోలీసులు చేశారు.

## ప్రజలకు మేలు జరగాలంటే టీడీపీని గెలిపించుకుందాం

### బాబుతో నేను కార్యక్రమంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

ముంచంగిపుట్టు, అక్టోబర్ 17, ప్రభాతవార్త



అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం జోలపుట్టు పంచాయతీ బొండ్రు గూడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ మం డల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్ ఆధ్వర్యంలో జరిగిన బాబుతో నేను కార్యక్రమంలో అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మహిళాలు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో ప్రజలకు మేలు జరగాలంటే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని గిరిజన ప్రాంతంలో వైసీపీ ప్రభుత్వంలో దుర్మార్గ పాలనా చేస్తుందని గిరిజన ప్రాంతంలో గుండె కాయలాంటి జిఓ నెంబర్ 3 రద్దు చేసి గిరిజన ఉద్యోగ ఉపాధి రోడ్డున్న పడిన పరిస్థితి ఏర్పడిందని ఎక్కడ చూసిన అరాచకాల పాలనా తప్ప గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి చూసిందేమి లేదని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని రాబోయే ఎన్నికలో తెలుగుదేశం పార్టీని గెలిపించి వైసీపీ జగన్ రెడ్డి ప్రభుత్వనికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు,మండల ప్రధాన కార్యదర్శి జగత్ రాయ్, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి, శోభకోట సర్పంచ్ పలసి శశి భూషణం నాయుడు, పెదబయలు మండల మహిళలు అధ్యక్షురాలు కిముడు మహేశ్వరీ, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ చప్పలి శంకర్ రావు, దుంబ్రిగుడ మండలం క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్, టీడీపీ నాయకులు, కిల్లో లైకోన్, కిముడు రాందాసు, మండి కిషోర్, కూడా సుబ్రహ్మణ్యం, రఘుపతి పడల్, చెండా గోపాల్, గంగాధర్, ఉబ్బేటి శివ సాగర్, గడుతుల మురళి,చెండా బాపూజీ, వంతల నాగేష్, ఆనంద్, త్రినాధ్ సూర్యనారాయణ, నాగేష్, కృష్ణ టీడీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### పలువురు టీడీపీ నాయకులను పరామర్శించి,

## ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

ముంచంగిపుట్టు, అక్టోబర్ 17, ప్రభాతవార్త



అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు పంచాయతీ లబ్బురు గ్రామం మాజీ సర్పంచ్ రామస్వామి, టీడీపీ సీనియర్ నాయకుడు కిరసాని లైకోన్ పనసపుట్టు పంచాయతీ కడుతుల గ్రామంలో మాజీ సర్పంచ్ ములియా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ లబ్బురు, కడుతుల గ్రామాలలో చేరుకుని అనారోగ్యనికి బాధపడుతున్న వారికి పరామ ర్శించి అనారోగ్యనికి గల కారణాలను అడిగి తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలని సమయానికి మందులు వాడాలని ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని ధైర్యంగా ఉండాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు మాజీ మంత్రి వెంట అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు, మండల ప్రధాన కార్యదర్శి జగత్ రాయ్, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బా రావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,శోభకోట సర్పంచ్ పలసి శశి భూషణం నాయుడు, పెదబయలు మండల మహిళలు అధ్యక్షురాలు కిముడు మహేశ్వరీ, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ చప్పలి శంకర్ రావు, దుంబ్రిగుడ మండలం క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్,టీడీపీ నాయకులు,కిల్లో లైకోన్,కిముడు రాందాసు, మండి కిషోర్,కూడా సుబ్రహ్మణ్యం,గడుతుల భాస్కర్ రావు,రఘుపతి పడల్, చెండా గోపాల్,గంగాధర్, ఉబ్బేటి శివ సాగర్, గడుతుల మురళి, చెండా బాపూజీ, వంతల నాగేష్, ఆనంద్, త్రినాధ్ సూర్యనారాయణ, నాగేష్, కృష్ణ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

ముంచింగిపుట్టు, అక్టోబర్ 17, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా అంధత్వ నివారణ సంస్థ మణ్యం వారి సౌజ న్యంతో కిరసాని శ్యామసుందరం సేవ ట్రస్ట్ డైరెక్టర్ కిర సాని రామదాసు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం నిర్వ హించిన ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్యశాల ప్రముఖ వైద్యుల బృందంచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మండల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. శిబిరం లో మొత్తం 350 మంది కంటి రోగులను పరీక్షలు నిర్వహించారు. 46 మందికి కంటి ఆపరేషన్ ఎంపిక చేసి కంటి నరాలు చికిత్స కోసం ఇద్దరు, కంటి నీటి కాసుల చికిత్స కోసం ఇద్దరు, కంటి రెప్పల చికిత్స కోసం ఒక్కరు, కంటిపై పొర చికిత్స కోసం ఒకరు, చిన్నపిల్లల కంటి చికిత్స కోసం ఒక్కరు చొప్పున వైజాగ్ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి ప్రత్యేక వాహనంలో తరలించి అవసరమైన వారికి శంకర్ ఫౌండేషన్‌లో ఆపరేషన్ చేయించి కళ్లద్దాలు పంపిణీ చేస్తామని నిర్వాహకులు తెలిపారు. నాన్ పొలిటికల్ జేఎసి చైర్మన్ ప్రొఫెసర్ హన్మంతు లజపతిరాయ్, శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ సురేష్, క్యాంపు కోఆడినేటర్ అశ్వని కుమార్, నర్సింగ్ స్టాఫ్ శిరీష, వైద్య సిబ్బంది, మండల నాయకులు పాల్గొన్నారు.

## డి.భీమవరం సచివాలయంలో బాల్య వివాహాలపై అవగాహన



అడ్డతీగల,అక్టోబర్17, ప్రభాతవార్త

అడ్డతీగల మండలం డి.భీమవరం గ్రామ సచివాలయం నందు బాల్యవివాహాలపై సర్పంచ్ చెక్కా శంకర్ బాబు ఆధ్వ ర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపించిన ప్రోత్సహించిన చట్టరీత్యా నేరమని బాల్యవివాహాలు చేయడం వలన జరిగే అనర్థాలు వివరించారు. తల్లిదండ్రులు 18సం.లు వయస్సు వచ్చేవరకు అమ్మాయిలకు వివాహాలు చేయకూడదని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం బాల్య వివాహాలు లేని ఆంధ్రప్రదేశ్ నిర్మాణం ద్వారా బాల్య వివాహాలు లేని భారతదేశాన్ని కూడా నిర్మాణం చేయొచ్చని ఉద్దేశంతో గ్రామస్తులతో సచివాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అన్నపూర్ణ, రాహుల్ ఎంపీటీసీ నడిపల్లి లోవరాజు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### నేడు డి.భీమవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

అడ్డతీగల మండలం డి.భీమవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కిముడుపల్లి పంచాయతీలో సచివాలయం భవనం ప్రారంభం

పెదబయలు అక్టోబర్ 17ప్రభాతవార్త



పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయతీలో సచివాలయం భవనం ప్రారంభం చిన్న అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ ప్రారంభించారు. ఈ కార్యక్ర మం పెదబయలు ఎంపీపీ బోండా వరహాలమ్మ జడ్పీటీసీ సభ్యులు కూడ బొంజుబాబు స్థానిక సర్పంచ్ కొర్రా శోభారాణి ఎంపీటీసీ వి.కాసులమ్మ మండలపార్టీ అధ్యక్షులు వంతాల ఆనందరావు రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ మాజీ ఎంపీపీ సలాంగి ఉమామహేశ్వరావు వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కొర్రా కనకరాజు ఎస్‌టి సెల్ కార్యదర్శి కొర్రా తమన్నా మండల పరిషత్ అభిరుద్ధి అధికారి విగ్నేష్ లొండడా పూర్ణయ్య పంచాయతీరాజ్ జేఇ శివరామరాజ్ సచివాలయం కన్వీనర్ కొర్రా రాజారావు వంతాల అప్పారావు పాంగి హెసుబాబు నాయకులు పాంగి విశ్వనాథం తీమూరనాయుడు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## బాబుకు అండగా ఉంటాం బోనెల పిలుపు



పార్వతీపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

ఇకనైనా కక్ష సాధింపు చర్యలు మానుకోకపోతే ప్రజాక్షేత్రంలో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు ఎంతో దూరం లేదని నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర అనానరు. తెలుగుదేశం పార్టీ అధినాయకుడు చంద్రబాబునాయుడు అరకమ అరెసుటకు నిరసనగా తాము చేస్తున్న కార్యక్రమానికి మద్దతు కోరుతూ మంగళవారం స్థానిక వ్యాపార సంస్థల్లో నియోజకవర్గ ఇనచార్జి బోనెల విజయ్‌చంద్ర ఆధ్వర్యంలో దేశం పార్టీ శ్రేణులు ప్రచారాన్ని కొనసాగించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం సాగిస్తున్న ఆరాచకాన్ని ప్రశ్నిస్తామని, న్యాయం జరిగే వరకూ తమ పోరాటం వివిధ రూపంలో కొనసాగుతుందని విజయ్‌చంద్ర అన్నారు. చంద్రబాబునాయుడు విడుదలయ్యే వరకు పార్టీ పార్టీ అభిమానులు కార్యకర్తలు ఆయనకు అండగా నిలబడతామని అన్నారు. సీఎం జగన్ ఒక్క అవకాశం అంటూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. ఏదిఏమైన తమ అధినేత జైలు నుంచి తొందరగా బయటికి రావాలని రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో తెలుగుదేశానికి గెలిపిస్తే మరింతగా అభివృద్ధి ఏస్తానని అన్నారు. దానికి తగ్గట్టుగా ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలు మరింతగా శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, గొట్టాపు వెంకటనాయుడు, బర్నాల సీతారాం, కౌన్సిలర్ కోలా మధు, పోలీ సత్యనారాయణ, పట్టణ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టిన డోల

విజయనగరం అర్బన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన డోల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పిలుపు మేరకు విజయవాడలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డోల మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన కాంగ్రెస పార్టీకి తాను రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం ఆనందదాయకమన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర కమిటీ సూచనలు మేరకు పార్టీలో ఉన్న పెద్దల ఆశీస్సులు మేరకు పని చేస్తానని తిరిగి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు తమవంతు కృషి చేస్తానని అన్నారు. వెనుకబడిన జిల్లా అయిన విజయనగరం నుంచి తాను పార్టీకి చేస్తున్న కృషిని గుర్తించి ఈ బాధ్యతను అప్పగించడం నా కెంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చేందుకు తనవంతు శతవిధాల ప్రయత్నం చేస్తానని అందుకు జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా సహకరించాలని కోరారు.

## పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

తెర్లాం, అక్టోబర్ 17 ప్రభాతవార్త



పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు చిత్ర లేఖనం వంటి పోటీలు దోహదపడతాయని స్థానిక గ్రంథాలయాధికారి సి.హెచ్. కృష్ణమూర్తి అన్నారు. మంగలవారం స్థానిక గ్రంథాలయంలో చిత్ర లేఖనం పోటీలు పిల్లలకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సెలవులు నేపథ్యలో పిల్లలకు ఇటువంటి పోటీలను నిర్వహించి వారిలోని పిల్లల సృజనాత్మకను తెలియజేసి, కళా నైపుణ్యాన్ని వెలికి తీసి వారి వారి ప్రతిభను గుర్తించే విధంగా విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి పది మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు.

## 300 మందికి ఆరోగ్య తనిఖీలు



కొత్తవలస, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని పిహెచ్‌సి పరిధిలో రామలింగాపురం సచివాలయంలో చీడివలస, సుందరయ్యపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత మెగా వైద్య శిబిరంలో 380 మందికి తనిఖీలు చేసినట్లు వైద్యాధికారి డాక్టర గోపాలకృష్ణ సీతల్‌వర్మ తెలిపారు. సర్పంచ్ నెక్కల గౌరీనాయుడు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరం ఏరాష్టఉ చేసినట్లు సెక్రటరీ బి.సత్యవతి తెలిపారు. జగనన్న సురక్ష క్యాంపుకి ముఖ్య అతిథిగా ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నీలం గోపమ్మ, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## జగనన్నే ముఖ్యమంత్రి కావాలి ఎంపిపి చౌక్కాపు

రామభద్రపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమం కోసం నవరత్నాల పేరిట పథకాలు అమలు చేయడం కుల, మతాలకు అతీతంగా పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు వాలంటీర్లు సచివాలయం వ్యవస్థ ద్వారా అందరికీ అందించడం వల్ల ప్రజలు హృదయాల్లో నిలిపోయారని జగన్ మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని అందరూ చూస్తున్నారని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు అన్నారు. సోమవారం ఉదయం స్థానిక మండల కేంద్రంలోని వైకాపా పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అద్యక్షుడు అప్పికొండ లక్ష్మునాయుడుతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న జగనన్ననే ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలందరూ ఎదురు చూస్తున్నారని ఎన్నికలు ఎప్పుడు జరిగినా జగన్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకట చినఅప్పలనాయుడు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతమ్మ హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి అందరూ జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైకాపా నాయకుడు దర్రు పైడిరాజు, పెద్దింటి కృష్ణమూర్తి, సింగనపల్లి త్రినాథ్, ముల్లు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## భువనేశ్వరికి నారాయణస్వామి క్షమాపణ చెప్పాలి : సంధ్యారాణి

సాలూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త



ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి నారా భువనేశ్వరిపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని, ఆమె భోజనంలో విషయం కలుపుతున్నారని నారాయణస్వామి మాట్లాడటం చాలా దారుణమని దుర్మార్గమైన మనుషులు ఈ విధంగా మాట్లాడుతారని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మంగళవారం ఉదయం ఆమె నివాసం వద్ద విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జగన్ మంత్రులు సైకోల్లా తయారయ్యారని చంద్రబాబుకి వస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేక అక్రమ అరెస్టు చేశారని ఆరోపించారు. మా అదినేత ఆరోగ్యంపై జగన్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి ప్రజాగ్రహాన్ని చవిచూస్తున్న మంత్రులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని ప్రజలు తొందరలోనే మీకు మీ ప్రభుత్వానికి బుద్ధ చెబుతారని హెచ్చరించారు. చంద్రబాబు నిర్దోషిగా కడిగిన ముత్యంలా త్వరలోనే బయట కొస్తారని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ దంఖ మోగించి చంద్రబాబు ముఖ్యమంత్రి అవడం ఖాయమని స్పష్టం చేశారు. టీడీపీ పట్టణ అద్యక్షుడు నిమ్మాది చిట్టి, హర్షవర్ధన్, కొణిశి చిన్ని, డబ్బి కృష్ణ, రమణ, వైన శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల్లో వెలుగు చూసిన నకిలీ పింఛన్లు

మక్కువ, అక్టోబర్ 17 ప్రభాతవార్త



మండలంలోని 17వ సామాజిక తనిఖీని నిర్వహించారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పార్వతీపురం మన్యం జిల్లా డుమా పిడి కె.రామచంద్రరావు అధ్యక్షతన ప్రజా దర్బారు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్ పెన్షన్ కానుకతో పాటు ఉపాధి హామీ పనులపై కూడా సామాజిక తనిఖీలు నిర్వహించిన అధికారులు గ్రామాల వారి నివేదికను వెలువరించారు. ఇందులో వెంకట బైరపురం తారుమామిడి, కొయ్యన్నపేట గ్రామాల్లో నకిలీ వికలాంగ పత్రాలు పొంది, భర్త ఉండి కూడా ఒంటరి మహిళ పెన్షన్లు పొందుతున్న వారిని ఆడిట్లో గుర్తించడం జరిగిందని ప్రజాదర్బార్లో ఆయా డిఆర్పీలు నివేదిక సమర్పించారు. ఇటీవల నకిలీ వికలాంగులు పుట్టుకొస్తున్నారని దీనికి సంబందించి ఓ పెద్ద రాకెట్ ఉందని పలువురు మునుపై ఫిర్యాదు చేశారు. దాదాపు మండలంలో 8,192 మంది వేర్వేరు రూపాల్లో పింఛను పొందుతున్నారు. అలాగే ఉపాధి హామీ పనుల్లో కూడా మస్టర్లపై సంతకాలు వేలిముద్రలు లేకుండానే బిల్లులు చెల్లించిన అంశాలు మండలంలోని చెముడు, కవిరిపల్లి, దిబ్బగడ్డ, కొయ్యన్నపేట పంచాయతీల్లో కూడా వెలుగు చూశాయి. ఉపాధి హామీలో ఇరిగేషన్ కాలువలు ఇతర వ్యవసాయ సంబందిత పనులను చేర్చాలని తద్వారా రైతులకు మేలు చేయాలని ఆయన ఈ సందర్భంగా అధికారులను జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మావుడి రంగునాయుడు, ఎంపిపి మర్రి పారమ్మ, డి.శ్రీహరి, డిఆర్‌డిఒ పెన్షన్ ఏపీవో రత్నకుమారి, ఎంపిడిఒ సూర్యనారాయణ, సిఆర్పీలు ఉపాధి హామీ సిబ్బంది ప్రతినిధులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## భువనేశ్వరిపై డిప్యూటీ సీఎం నారాయణ స్వామి విమర్శలు అర్థరహితం

నెల్లిమర్ల, అక్టోబరు 17 ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పై డిప్యూటీ సిఎం నారాయణస్వామి తప్పుడు వ్యాఖ్యలు చేయడం దారుణమని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి విమర్శించారు. నెల్లిమర్లలో మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. నారా లోకేష్‌కు పదవీ ఆకాంక్ష పెరిగిందని నారాయణస్వామి ఆరోపించడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. తండ్రి శవాన్ని పక్కన పెట్టుకుని ఎంఎల్ఎలతో సంతకం పెట్టించుకున్న చరిత్ర వైసిపి అధినాయకుడిదని ఆమె విమర్శించారు. చంద్రబాబునాయుడు 75 సంవత్సరాల వయసులో యువకుడిలా కొన్ని వేల కిలోమీటర్ల ప్రయాణం చేస్తుండడం వెనుక భువనేశ్వరి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు కంటికి రెప్పలా చూసుకోవడం వల్లనేనని ఆమె పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ కేసులను భువనేశ్వరి ధైర్యంగా ఎదుర్కొంటున్నారని దొంగ ఏడుపులు ఏడ్చుకుంటూ తిరిగే వ్యక్తి కాదని వనజాక్షి స్పష్టం చేశారు. రాష్ట్రంలో మాయ మాటలతో ఎన్నికలకు వెళ్లే కుటుంబం ఎవరిదో ప్రజలందరికి తెలుసునని అన్నారు. భువనేశ్వరి పై మళ్లీ విమర్శలు చేస్తే ఊరుకునేదిలేదని వనజాక్షి హెచ్చరించారు

## స్వర్గీయ సింగుబాబు సేవలు చిరస్మరణీయం : టిడిపి జిల్లా అధ్యక్షుడు నాగార్జునత

నెల్లిమర్ల, అక్టోబరు 17 ప్రభాతవార్త



టిడిపి నేత, మాజీ జెడ్‌పిటిసి స్వర్గీయ దంతులూరి సీతారామరాజు (సింగుబాబు) సేవలు చిరస్మరణీయమని టిడిపి జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. మండలంలోని కొండవెలగాడ గ్రామంలో మంగళవారం స్వర్గీయ సింగుబాబు 73వ జయంతి వేడుకలు ఆయన కుమారుడు అజయ్‌బాబు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన నాగార్జున, బేబీనాయన, సువ్వాడ రవిశేఖర్ ,పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాగార్జున, బేబీనాయన, రవిశేఖర్ చేతుల మీదుగా పలువురు పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీచేశారు. అలాగే విజయనగరం రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో 100 మందికి పైగా యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నాగార్జున, రవిశేఖర్ తదితరులు మాట్లాడుతూ సింగుబాబు విలక్షణ నాయకుడు అని అన్నారు. విద్యావంతుడుగా, రాజకీయాల్లో విలువలకు కట్టుబడి వ్యవహరించారని అన్నారు. గ్రామాభివృద్ధికి ఎక్కువగా కృషిచేశారని అన్నారు. సింగుబాబును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు ఐవిపి రాజు, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు, నెల్లిమర్ల, భోగాపురం, డెంకాడ మండల కమిటిల అధ్యక్షులు కడగల ఆనంద్‌కుమార్, కర్రోతు సత్యనారాయణ, పల్లె భాస్కరరావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, కె.త్రిమూర్తుల రాజు, జిల్లా తూర్పుకాపు సాధికార కమిటి చైర్మన్ చింతపల్లి వెంకటరమణ, పాణిరాజు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, తెలుగుయువత మండల కమిటి అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, నేతేటి అప్పలనాయుడు, కాళ్ల రాజశేఖర్, గ్రామ నాయకులు మొయిద సీతంనాయుడు, చల్లా రాము తదితరులు పాల్గొన్నారు.

## గరికిపేట మాజీ సర్పంచ్ సింహాచలం మృతి

నెల్లిమర్ల, అక్టోబరు 17 ప్రభాతవార్త



మండలంలోని గరికిపేట వైసిపి నాయకుడు గుంటమాని రాజబాబు సతీమణి, మాజీ సర్పంచ్ , గుంటమాని సింహాచలం (59) ఆకస్మికంగా మృతి చెందారు. ఈమె రెండు సార్లు ఆ గ్రామానికి సర్పంచ్‌గా వ్యవహరించారు. ఈమె భర్త గుంటమాని రాజబాబు కూడా రెండు సార్లు గ్రామ సర్పంచ్‌గా వ్యవహరించారు. వీరికి వివాహితులైన ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. మాజీ సర పంచ్ సింహాచలం మృతి పట్ల వైసిపి పార్టీ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మరణం పట్ల ఎంపీపీ అంబళ్ల సుధారాణి, మండల వైసిపి అధ్యక్షుడు చనమల్లు వెంకటరమణ, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, నెల్లిమర్ల నాయకుడు చిక్కాల సాంబశివరావు, సర్పంచ్‌లు పతివాడ అప్పన్న, గుంటమాని గౌరి, పార్టీ నాయకులు లెంక గోవిందరావు, ఎడ్ల గోవిందరావు, అట్టాడ కృష్ణ, నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, గుంటమాని ఉమామహేశ్వరరావు, మహంతి పైడినాయుడు, కొండవెలగాడ పిఎసిఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు, మాజీ చైర్మన్ గిరిబాబు, కర్రోతు వెంకటరమణ, వాళ్లె అప్పలనాయుడు సంతాపం తెలిపారు.

## చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని కలిసిన 'నెల్లిమర్ల' నేతలు

నెల్లిమర్ల, అక్టోబరు 17 ప్రభాతవార్త



టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు అండగా నిలుస్తామని, అవసరమైతే మరింత ఉధృతస్థాయిలో పోరాటాలకు సైతం సిద్ధంగా ఉన్నామని టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, మాజీ మంత్రి పతివాడ నారాయణసా ్వమినాయుడు చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కి భరోసా ఇచ్చారు. నెల్లిమర్ల నియోజక వర్గ పార్టీ నాయకులు మంగళవారం ఉదయం రాజమండ్రి వెళ్లి భువనేశ్వరిని మర్యాద పూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమెతో పార్టీ పరిస్థితులు, చంద్రబాబు అరెస్టు తర్వాత తదనంతర పరిస్థితులు, చేపట్టిన పోరాటాల గురించి ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో బంగార్రాజు, నారాయణస్వామినాయుడులతో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, పార్టీ నాయకులు పతివాడ తమ్మినాయుడు, మహంతి శంకరరావు, పసుపులేటి గోపి, రెడ్డి వేణు తదితరులు పాల్గొన్నారు

## మంత్రుల బస్సు యాత్రను విజయవంతం చేయండి :ఎంఎల్ఎ అప్పలనర్సయ్య పిలుపు

గజపతినగరం, అక్టోబరు 17 ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వ సీనియర్ మంత్రుల బస్సు యాత్ర ఈ నెల 27న గజపతినగరం రానున్నదని ఎంఎల్ఎ బొత్స అప్పలనర్సయ్య వెల్లడించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 27వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు గజపతినగరం జంక్షన్‌లోని మెంటాడ రోడ్డులో బస్సు యాత్ర బహిరంగ సభ జరుగుతుందని వివరించారు. ఈ బస్సుయాత్రను విజయవంతం చేయాలని అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 19న గొట్లాం సత్య ఫంక్షన్ హాలులో నియోజక వర్గ స్థాయి విస్తృత కార్యకర్తల సమావేశం చేపడుతున్నామని అన్నారు. ఈ సమావేశానికి ఉత్తరాంధ్ర కన్వీనర్ వైవి సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని ఆయన చెప్పారు. అలాగే జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) , జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ, ఎంఎల్‌సిలు పాల్గొంటారని తెలిపారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి 'ఎందుకు ఆంధ్రకు జగన్ కావాలి కార్యక్రమం ప్రారంభించనున్నట్లు చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వైద్యసేవలు అందించగలిగామని అన్నారు. మరో ఆరు నెలల్లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటినుంచే పార్టీ నాయకులు, కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాల్సిన సమయం ఆసన్నమయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి పెనుమత్స సురేష్‌బాబు, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి నారాయణమూర్తి రాజు, ఎఎంసి చైర్మన్ వేమలిముత్యాలనాయుడు, జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఎంపీపీలు పీరుబండి హైమావతి, చల్లా చల్లంనాయుడు, సింహాద్రి అప్పలనాయుడు, జెడ్‌పిటిసి రాపాక సూర్యప్రకాశరావు, రౌతు రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, కృష్ణార్జునులు, జెసిఎస్ కన్వీనర్‌లు కనకల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాల అమలుపై బోర్డులు ఏర్పాటుచేయాలి : కమీషనర్ బాలాజీ ప్రసాద్

నెల్లిమర్ల, అక్టోబరు 17 ప్రభాతవార్త



వార్డు సచివాలయాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సం క్షేమ పథకాల వివరాలను, వాటి లబ్ధిపొందిన వారి వివరా లను తెలియజేసేలా బోర్డులు ఏర్పాటుచేయాలని నగర పంచాయితీ కమీషనర్ పి.బాలాజీప్రసాద్ సూచించారు. నగరపంచాయితీలోని వార్డు సచివాలయాల సంక్షేమ, అభివృద్ధి కార్యదర్శులతో ఆయన మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రభుత ్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాల కు సంబంధించి సచివాలయాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు పాల్గొన్నారు.



## నీటి ఎద్దడిని తట్టుకోవాలంటే మల్లికే ద్రావణాన్ని వాడాలి

గుర్ల, అక్టోబర్ 17 ప్రభాతవార్త

నీటి ఎద్దడిని తట్టుకోవాలంటే మల్తికే ద్రావణాన్ని వాడితే పది నుంచి 16 రోజులు నీటి ఎద్దడికి తట్టుకోవడం జరుగుతోందని జిల్లా వ్యవసాయ అధికారి వి.టి రామారావు తెలిపారు. మంగళవారం ఆయన చోడవరం, గరిడ గ్రామాల్లో పర్యటించి వరి పంటలను పరిశీలించారు. ప్రస్తుతం మండలంలో వర్షాలు లేకపోవడం వల్ల సుమారు 200 ఎకరాలకు వరి పంటకు నష్టం వాటిల్లిందని తెలిపారు. మరో 15 రోజులు వర్షభావ పరిస్థితి ఏర్పడితే 1500 వందల వరకు నష్టం వాటిల్లుతుందని ప్రాథమిక అంచనా వేశారు. అలాగే మొక్కజొన్న పంట కూడా వర్షాలులేక ఆశించిన దిగుబడులు రాయలేదని అన్నారు. వర్షాలు సకాలంలో పడితే ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్ల దిగుబడులు రావాలని అన్నారు. కాని వర్షాభావ పరిస్థితులు వల్ల పైరు పంటలులో తాజాగా పంతకోత ప్రయోజనం వల్ల 15 క్వింటాళ్ళ దిగుబడులు వచ్చాయని అన్నారు. దీంతో రైతులకు ఈ సంవత్సరం ఆశాజనకంగా పంటలు దిగుబడులు రాలేదని పరోక్షంగా తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఏడి కోటేశ్వరరావు, ఏఒ తిరుపతిరావు, ఆయా గ్రామ సర్పంచ్‌లు రైతులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ భవన నిర్మాణానికి సహకరించాలి

నెల్లిమర్ల, అక్టోబరు 17 ప్రభాతవార్త



మండలంలోని తంగుడుబిల్లిలో నిర్మిస్తున్న గ్రంధాలయ భవన నిర్మాణంలో దాతలు భాగస్వామ్యం కావాలని ఆ గ్రామ శ్రీరామ్ యూత్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. పుస్తక పఠనంపై ఆసక్తిని నెలకొల్పేందుకు స్వర్గీయ పి.నర్సింహం మాస్టారి స్ఫూర్తితో గ్రంధాలయాన్ని నిర్మిస్తున్నామని, నిర్మాణ దశ ముగింపునకు చేరుకుందని అన్నారు. దాతలు 8985493914,6305042755 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక

గజపతినగరం, అక్టోబరు 17 ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక సూచించారు. మండలంలోని మదుపాడ గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఆరోగ్యసురక్ష శిబిరాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులతోనూ, రోగులతోనూ మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వైద్య సేవలను తీసుకువెళ్లామని, ఈ విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. మెరుగైన ,నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు. రోగులకు ఉచితంగా ఆపరేషన్‌లతో పాటు ఉచితంగా మందులను కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గార తౌడు, ఎంపీడీఓ కె.కిషోర్‌కుమార్, సర్పంచ్ కె.పైడిపునాయుడు, ఎంపీటీసీ స్వామినాయుడు, వైద్యులు డాక్టర్ సాయికృష్ణారెడ్డి, సుష్మ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## లంచం ఇచ్చిన వారికి శ్రీనిధి డబ్బులు మంజూరు

దత్తిరాజేరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త



లంచం ఇచ్చిన వారికే శ్రీనిధి డబ్బులు మంజూరు చేస్తున్నారని వెలుగు ఎపిఎంపై గడసాం గ్రామ సర్పంచ్ నేతేటి దీపిక, కన్వీనర్ వెంకటరమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో ఎంపిడిఒకు ఫిర్యాదు చేశారు. మా గ్రామంలో 64 డ్వాక్రా సంఘాల గ్రూపులు ఉన్నాయని మా గ్రామానికి వెలుగు ఏపిఎం సిసి బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారని అర్హులైన డ్వాక్రా సంఘం సభ్యులకు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పతకాలు అందకుండా చేస్తూ శ్రీనిధి డబ్బులు కట్టిన వారికి రశీదులు ఇవ్వడం లేదని 2000 సంవత్సరంలో శ్రీ గణేష్ మహిళా సంఘం వారు శ్రీనిధి డబ్బులు రెండు లక్షలు వాడకున్నామని నేటికీ రెండు లక్షల 40 వేలు కట్టాం ఇంకా నలబై వేలు అప్పు చూపిస్తున్నారని గ్రామైక సంఘం అకౌంట్‌కి డబ్బులు జమ చేసుకుంటూ ఏపిఎం సిసిబుక్ కీపర్లు ఆ డబ్బులు ఇష్టానుసారంగా వాడుకుంటున్నారని గ్రామంలో డ్వాక్రా మహిళలు మీటింగ్‌లు పెట్టిన నాకు తెలియపరచడం లేదని మహిళా సంఘాల కట్టిన డబ్బులు ఎంఒ అవినీతి జరిగిందని 64 గ్రూపులులో కట్టిన డబ్బులకు విచారణ చేసి మాకు న్యాయం చేస్తారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే జగనన్న ముఖ్య లక్ష్యం

మెంటాడ, అక్టోబర్ 17 ప్రభాతవార్త



మండలంలోని జయతి గ్రామ పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ అయినా దేవర మహేశ్వరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీలో ఉన్న ప్రజలందరూ తమకున్న సమస్యలను డాక్టర్లుకు చూపించుకుని మెరుగైన వైద్యం అందించేలా మండల ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు సూచించారు. ఈ మేరకు వచ్చిన ప్రజలతో ప్రతీ టేబుల్ వద్దకు వెళ్ళి పరిశీలన చేసి జగనన్న సురక్ష కార్యక్రమంలో మెరుగైన వైద్యం ప్రజలందరికీ ఉచితంగా అందుబాటులో ఉంటుందని వైఎస్సార్ ఆరోగ్య వ్యాప్ అందరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వైస్ ఎంపిపిలు నాయకులు, వైద్య సిబ్బంది రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది, వాలంటరీ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## అమ్మా నీకు దండం మా భూములు తీసుకోకు

దత్తిరాజేరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని చినచామలాపల్లి రెవెన్యూలో సర్వే నెంబర్ 1,2,3,100,101లో యాభై ఎకరాలు భూమిని గొర్రెలు మేకలు పెంపకం వృత్తిదారులు భూములు తీసుకుని మాకు అన్యాయం చేయవద్దని ఆర్డీవో ముందు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా సీపీఎం జిల్లా కార ్యదర్శి రాకోటి రాములు రైతులతో దర్నా ఏసి ఆర్డీవో కారుని అడ్డుకుని తమ బాధలను వెళ్లబుచ్చుకున్నారు. మేము ఈ భూమి నమ్ముకుని బతుకుతున్నామని మా పొట్ట కొట్టవద్దని గొర్రెలు మేకలు ఈ భూమి మీద మేపుకుని జీవనం సాగిస్తున్నామని మాకు అన్యాయం చేయవద్దని రైతుల ఆర్డీవో ముందు తమ బాదలను తెలియజేశారు. ఈ భూమి మీకు ఇస్తానని రైతులకు చెప్పడంతో రైతుల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట తహశీల్దార్ రమేష్, సర్వేయర్లు తిరుపతిరావు విఆర్వో అప్పలనాయుడు, చిరంజీవి ఎరుకునాయుడు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

పాచిపెంట, అక్టోబర్ 17 ప్రభాతవార్త



ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి ప్రతినిధి పి.వీరంనాయుడు అన్నారు. మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా రాయి గుడ్డివలస సచివాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్యమే మహాబాగ్యమని ఆరోగ్యం ఉంటే అన్ని రంగాల్లో అన్ని విధాలుగా అభివృద్ధి చెందవచ్చనే ఒక మంచి సంకల్పంతో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని, అందులో భాగంగా మండలంలో అన్ని రోగాలకు ప్రజలకు సచివాలయం పరిధిలో వైద్య సేవలు అందిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్ అధ్యక్షతన జరిగింది. అలాగే పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషక పదార్థాలు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్లో వివిధ రకాలు పోషక పదార్థాలను ప్రదర్శించారు. అలాగే ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారిణి బి.అనంతలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలను నిషేదించాలని ఆమె కోరారు. ఈ బాల్య వివాహాలు వలన బాల్య వివాహాలు వల్ల అనేక నష్టాల సంభవిస్తునానయన్నారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలపై దృష్టి సారించి బాల్య వివాహలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల వారి విద్యాబ్యాసంతో పాటు వారి ఆరోగ్యం కూడా పాడవుతుందని ఆయన అన్నారు. విధిగా విధిగా 18 సంవత్సరాలు నుంచి 21 సంవత్సరాలోపు ఆడపిల్లలకు ప్రతి తల్లిదండ్రులు వివాహం చేయాలని అలాంటప్పుడు పరిపక్వత కలిగి వారి జీవితాలు మూడు పువ్వుల ఆరు కాయలుగా కొనసాగుతాయని అన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల పిల్లలు వారికి పుట్టిన పిల్లలు బరువు తగ్గడం అంధత్వంతో పిల్లలు జన్మించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా ప్రసవం సమయంలో అధిక రక్త స్రావం రక్తహీనత, కలిగి ప్రసవంలో మరణించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు జి.ముత్యాలనాయుడు, మండల వైస్ ఎంపిపి కొల్లి రవీంద్ర గ్రామస్తులు వివిధ శాఖల అధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు
ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి. నెం ABC – CS/006/2015
HO : ABCCS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650307.
BO: ABCCS: # 8-25-9, Sainagar, Thotapalem, Vizianagaram-535002, Ph: 08922-228822.
ఈ ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిష్టర్ పోస్ట్ విత్ ఏక్ నాలెడ్జ్ మెంట్ ద్వారా మా బ్యాంకు కు తెలియ పరచవలసినదిగా కోరుతున్నాము.

| Sl.No | Applicant Name & Present Address | Description of the Mortgaged Property |
|---|---|---|
| 1 | 1.SriGarlapati Satya Sai, GI no : 55737 S/o Late Visawanatham, 2.Smt Garlapati Anuradha GI no:55744 W/O G Satya Sai #311/71, Block no: 1, Srungavarapu Kota(V,GP&M), Vizianagaram -535002 Ph No:9849092761/9908716573 | The property an extent-of 548.88 Sq.yards of house site along with RCC roofed construction therein, in R.S No: 442, old Asst No: 881, new Asst No:10385, old Door Nos: 8-178, 8-178/1, 8-178/2, 8-178/3, new Door No:311/71, Block No:1, Situated at Srungavarapu Kota (V, GP & M), vizianagaram District. Value: Rs. 63.34 Lakhs. |
| VIZIANAGARAM Date: 16.10.2023 | | Branch Manager M V N MURTY Cell: 9281029462/8555833588 |

18-10 Pg 9cheli :Layout 1 1/1/02 6:26 AM Page 1



## నేటి అలంకరణ

# శ్రీ మహాలక్ష్మిదేవిగా దుర్గమ్మ



" లక్ష్మీం క్షీర సముద్రరాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీం
దాసీభూత సమస్తదేవ వనితాం లోకైక దీపాంకురాం
శ్రీమన్మంద కటాక్ష లబ్ద విభవద్బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియాం"

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో 4వ రోజున శుక్రవారం కమలాలను రెండు చేతులతో ధరించి, వరద హస్త ముద్రలను ప్రదర్శిస్తూ, ఇరు దిశలా గజరాజులు సేవిస్తుండగా శ్రీమహాలక్ష్మి రూపంలో అమ్మవారు దర్శమిస్తారు. మహాలక్ష్మి దేవి సర్వమంగళకారిణి. ఐశ్వర్యప్రదాయిని. అష్టలక్ష్ముల సమిష్టి రూపమే మహాలక్ష్మి. ఈ తల్లి క్షీరాబ్ధి పుత్రిక. చంద్రుని సహోదరి. శ్రీహరి పట్టపురాణి. డోలాసురుడనే రాక్షసుడ్ని సంహరించిన దేవత. శక్తిత్రయంలో ఈమె మధ్య శక్తి. ఈ దేవిని ఉపాసిస్తే ఫలితాలు శీఘ్రంగా కలుగుతాయని పురాణాలు చెపుతున్నాయి. 'యాదేవీ సర్వభూతేషు లక్ష్మీరూపేణ స ఒస్థితా' అంటే అన్ని జీవులలోను ఉండే లక్ష్మీ స్వరూపమే దుర్గాదేవి అని చండీసప్తశతి చెబుతోంది. కాబట్టి శరన్నవరాత్రులలో మహాలక్ష్మిదేవిని పూజిస్తే సర్వమంగళ మాంగల్యాలు కలుగుతాయి.

**అలంకారం :** అమ్మవారిని నెమలి పింఛం వర్ణం లేదా నీలి రంగు వర్ణం పట్టుచీరతో అలంకరిస్తారు. **మంత్రం:** ""ఓం శ్రీం హ్రీం క్లీం మహాలక్ష్మి స్వాహా" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. ఎరుపు రంగు పూలతో, లక్ష్మీ స్తోత్రాలు పఠిస్తూ లక్ష్మి యంత్రాన్ని పూజించాలి.

**నైవేద్యం:** శ్రీమహాలక్ష్మిదేవి అమ్మవారికి పూర్ణాలు నివేదన చేయాలి.

-భట్టిప్రోలు నటరాజకుమార్, **ప్రభాతవార్త, విజయవాడ**

# అనాథలకు అమ్మగా, విద్యార్థులకు టీచరమ్మగా..

**జీవితంలో ఓ అసంతృప్తి దానికి దూరమవ్వడానికి సేవను మార్గంగా ఎంచుకున్నారు నిర్మలా మరళి. నలుగురికి సాయపడటంలో ఉన్న ఆనందం అర్థమయ్యాక దాన్నో అలవాటుగా చేసుకున్నారు. మతిస్థిమితం లేని పిల్లలకు, అనాథలకు అమ్మగా, విద్యార్థులకు టీచరమ్మగా.. అవసరాన్ని బట్టి ఆయా పాత్రల్లోకిందిగిపోతున్నారు. తన సేవా ప్రయాణం. ఆవిడ మాటల్లోనే..**




మాది అనంతపురం డిప్లొమా పూర్తికాగానే 1999లో పెళ్లి చేసేశారు. మావారు పురుషోత్తమ మురళీకృష్ణ నిర్మాణ రంగంలో ఉన్నారు. నేను చదివింది సివిగ్ ఇంజినీరింగ్ విభాగమే కావడంతో పైచదువులకు ప్రోత్సహించారు. ఆయన సహకారంతోనేఎంటెక్ వరకూ చదివా. అన్ని విషయాలూ అంతే సాఫీగా సాగిపోతే జీవితమెందుకు అవుతుంది? పెళ్లై ఏళ్లు గడుస్తున్నా పిల్లలు కలగలేదు. బాధ, అసంతృప్తి కమ్మేశాయి. దీనికితోడు చుట్టూ ఉన్నవాళ్ల నుంచి సూటిపోటి మాటలతో బయటపడటానికని ఓ స్వచ్ఛంద సంస్థలో వలంటీర్‌గా చేరా. మతిస్థిమితం లేని, ఆటిజం లక్షణాలున్న పిల్లలు అక్కడ ఆశ్రయం పొందేవారు. ఉదయం వెళితే సాయంత్రం వరకూ అక్కడే! వారితోనే ఉండేదాన్ని. దాంతోపాటు వీలు కుదిరినప్పుడల్లా చిన్నచిన్న సేవా కార్యక్రమాలూ చేస్తుండేదాన్ని. అవన్నీ చాలా సంతృప్తినిచ్చేవి. ఆ చిన్న పిల్లల ప్రేమో, వాళ్ల తల్లిదండ్రుల ఆశీర్వాదమో తెలియదు కానీ.. పెళ్లైన ఏడేళ్లకు 2006లో బాబు పుట్టాడు. నేను చేసిన సేవకు ప్రతిఫలమే ఈ అదృష్టానికి కారణమనుకున్నా. అందుకే వాటిని కొనసాగించాలని నిర్ణయించుకున్నా.

బాబు పుట్టేనాటికి ఇంజినీరింగ్ మాత్రమే చేశా. అందుకే భారీగా సేవా కార్యక్రమాలు చేయడం నా ఉద్దేశం కాదు. నా ఆర్థిక పరిస్థితికి తగ్గట్టుగా వీలైనంత వరకూ సాయమందించాలనుకున్నా. అందుకోసమే ఉద్యోగంలోనూ చేరా. తెలిసిన వారు ఆపదలో ఉన్నా. ఆర్థిక సాయం అవసరమైనా సాధ్యమైనంత సాయమందించడానికి ప్రయత్నించేదాన్ని. ఉద్యోగం చేస్తూనే ఎంటెక్ చేశా. పూర్తయ్యాక స్థానిక ఇంజినీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్‌గా చేరాను. ఆ సమయంలో నా డిపార్ట్‌మెంట్‌లో సెమిస్టర్‌కి ఇద్దరు చొప్పున పేద విద్యార్థులను ఎంపిక చేసుకుని వారి చదువు పూర్తయ్యే వరకు ఆర్థిక సాయం అందించాను. సింగిల్ పేరెంట్ ఉన్న, ఆర్థికంగా వెనకబడిన వారిని ఎంచుకుంటా. వారంతా ఇప్పుడు మంచి స్థానాల్లో ఉన్నారు. మా దగ్గర బిసి, ఎస్సీ హాస్టళ్లలో పిల్లలకు చదువులో సాయం అవసరమనిపించింది. నా విద్యార్థులను పోగుచేసి వారితో వాళ్లకు ట్యూషన్లు చెప్పించేదాన్ని. ఇప్పటికీ దాన్ని కొనసాగిస్తున్నా. వాళ్లకి ఉన్నత చదువులు, ఇతర విషయాల్లో ఏమైనా సాయం అవసరమైతే చేస్తుంటా. నేను చేస్తున్న సేవను గమనించి బయట నుంచి విరాళాలూ మొదలయ్యాయి. పేదలకు అవసరమైన నిత్యావసర వస్తువులు వగైరా అందిస్తుంటా. వీరి సమాచారం ఇచ్చేవారికి నేను పంచేది హుండీలో డబ్బుతో సమానం. అవసరం అన్నవాళ్లకే వెళ్ళాలి అని చెబుతా. వీటన్నింటినీ సరైన దారిలో వినియోగించడానికి వేదిక అవసరమని నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశా.

**కరోనాతో కొత్తదారి....** సొంత డబ్బుతో 18 మందిని చదివించా. లాక్‌డౌన్‌లోనూ పేదలు, ఉపాధి కోల్పోయిన వారికి ఆహారం అందించా. ఆ సమయంలో మా వారూ కొవిడ్ బారిన పడ్డా సేవల్ని కొనసాగించా. నెలకు సరిపడా సరకులు స్వయంగా ప్యాకింగ్ చేసి పంపేదాన్ని. పదో తరగతి విద్యార్థులకు పుస్తకాలు, గ్రంథాలయాల ఏర్పాటు చేస్తున్నా. ప్రస్తుతం నెలకు సుమారు రూ. 60 వేల వరకూ ఖర్చు చేస్తున్నా. విరాళాల కన్నా సొంతంగా పెట్టేదే ఎక్కువ. కరోనా సమయంలో ఓ యువతి ఇంటికొచ్చింది. తను సినిమా థియేటర్‌లో స్వీపర్. పని లేక పస్తులతో నా దగ్గరకొచ్చింది. సాయం చేయగానే కాళ్లమీద పడిపోయింది. పుట్టినిల్లు కూడా లేని తనను అమ్మలా ఆదుకున్నానని ఏడుస్తూ చెప్పింది. అప్పుడొచ్చిందే పుట్టినిల్లు ఆలోచన. నా సేవా పరిధిని మరింత విస్తరించే ఆలోచన కలిగించిందీ ఘటన. ఒంటరి మహిళలకు ఆశ్రయమిస్తూ వారికి నచ్చిన దాంట్లో శిక్షణిప్పించి వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడేలా చేయడం ఉద్దేశం. భవనం ప్రస్తుతం నిర్మాణంలో ఉంది. సేవకు ఆటంకమని ఉద్యోగం మానేశా. పిహెచ్‌డి కూడా పూర్తైంది. మావారి సంస్థలో సాయం చేస్తున్నా. బదులుగా ఆయన్నుంచి కొంత తీసుకుంటా. వేడుకల సమయంలో ఆయనిచ్చినవీ, అమ్మావాళ్లు బంగారం కొనుక్కోమనిచ్చిన వాటినీ ట్రస్టుకే కేటాయిస్తా. డబ్బు, వస్తువులు, అన్నదానం.. ఇవే కాదు వృద్ధాశ్రమాలు, పేద అమ్మాయిల్లో ధైర్యం నింపుతుంటా. ఆత్మహత్యల వరకూ వెళ్లినవారిని కాపాడటం సంతృప్తినిచ్చే విషయం. మోటివేషనల్ క్లాసులూ తీసుకుంటుంటా. బ్లడ్ క్యాంప్‌లు నిర్వహించే పనిలోనూ ఉన్నా. ఇంత చదివీ.. ఇలాంటి కార్యక్రమాలెందుకు, ఉద్యోగం చేస్తే డబ్బులొస్తాయి కదా అంటుంటారు. వాళ్లతో.. నాకు ఒక్కడే బాబు. ఇంకొకరు పుడితే ఇద్దరికీ ఖర్చు చేయాలి. ఈ సేవా కార్యక్రమాలే నా రెండో బిడ్డని జవాబిస్తా. నా నుంచి సాయం పొందిన వారిని కోరేదొకటే తీసుకున్న సాయాన్ని వాళ్లకు వీలైనట్లుగా ట్యూషన్లు చెప్పడం, ఆశ్రమాలకు వెళ్లి గడపడం.. ఇలా తోచిన విధంగా సాయపడమనే ! ❑



## నేడు అట్ల బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో ఐదవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను నాలుగు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** వరిపిండితో చేసిన అట్లు

## బరువు తగ్గించే అపరాజిత టీ

అపరాజిత పూలు.. వీటినే శంఖం పూవ్వులు అంటారు. పీ ఫ్లవర్ టీ అని కూడా అంటారు. దీనిని ఆయుర్వేదంలో విరివిగా వాడుతుంటారు. వీటితో టీ కాచుకుని తాగడం వల్ల అనేక ప్రయోజనాలున్నాయట. వాటిని మనం ఓసారి చూసేద్దామా..



❖ ఇది జీవక్రియను మెరుగుపరచ డంలో సాయపడుతుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.

❖ రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించ డంలో సాయ పడుతుంది. మధుమేహం ఉన్నవారికి, వచ్చే అవకాశంఉన్న వారికీ ప్రయోజనకరంగా ఉంటుంది.

❖ దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీరాడికల్స్ ని నిరోధిస్తాయి. ఒత్తిడిని కూడా తగ్గిస్తాయి.

❖ వీటిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అజీర్తి, గ్యాస్ట్రిక్ సమస్యలను తగ్గిస్తాయి.

ఈ టీని తాగడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. ❑

## మెడ నొప్పికి నివారణోపాయం

నలభ య్యేళ్లు దాటిన స్త్రీలలో చాలామంది మెడ, నడుము, తుంటి నొప్పులతో అవస్థ పడటం చూస్తుంటాం. ఇలాంటి సమస్యలుంటే శలభాసనాన్ని ప్రయత్నించి లబ్ధి పొందండి.



**ఎలా చేయాలి...** బోర్లా పడుకోవాలి. ఊపిరి మెల్లగా తీసుకుని సాదాగా వదులుతుండాలి. పాదాలను వంచకుండా తిన్నగా ఉంచాలి. బరువును ఎక్కడో ఒకచోట కేంద్రీకరించకుండా శరీరమంతా పరచుకునేట్లు చూడండి. నుదురు కూడా కింద ఆనించి, రెండు కాళ్లూ దగ్గరగా పెట్టుకోవాలి. రెండు చేతులూ శరీరానికి దగ్గరగా తిన్నగా ఉంచి, అరచేతులను తొడల కింద పెట్టుకోవాలి. ఇప్పుడు మెల్లగా రెండు కాళ్లూ ఒకేసారి పైకి లేపాలి. కాళ్లను ఎంతవరకూ పైకి లేపగలిగితే అంతవరకూ లేపి, పది నుంచి ముప్పై క్షణాల వరకు అలాగే ఉండేందుకు ప్రయత్నించండి. ఇలా మూడు నుంచి ఆరుసార్లు చేయండి.

**ప్రయోజనాలు...** ఈ అసనం వల్ల నడుం కింది భాగానికి దృఢత్వం చేకూరుతుంది. నడుం నొప్పి రాదు. తొడల కండరాలకు బలం చేకూరుతుంది. తుంటి నొప్పి తగ్గుతుంది. ఈ నొప్పులు లేనివాళ్లు చేస్తే భవిష్యత్తులో రాదు. పొత్తికడుపు వద్ద చేరిన కొవ్వు తగ్గుతుంది. వెన్నెము దృఢమవుతుంది. కండరాలు బలపడతాయి. మెడ భాగానికి బలం చేకూరి మెడనొప్పి రాదు.

ఎవరు చేయకూడదు? నడుము, వెన్ను నొప్పులు మరీ ఎక్కువగా ఉన్నవారు, వెన్నెముక బెదిరినవారు శలభాసనం చేయకూడదు. ❑

## జీన్స్ వేస్తున్నారా ?

కొంతమంది అమ్మాయిలు ఏ సీజన్‌లోనైనా జీన్స్ ధరించడం మానరు. వారానికి నాలుగైదు రోజులు డెనిమ్ దగ్గరకు వెళ్లకుండా ఉండలేరు. ఇటువంటి డెనిమ్ గర్ల్స్ కోసంకొన్ని చిట్కాలు చెబుతున్నారు. నిపుణులు జీన్స్ ధరించినప్పుగడల్లా కొత్తగా కనిపించేదెలాగో వివరిస్తున్నారు.

**యాక్సరీస్..** జీన్స్‌తో జత కట్టే అవుట్‌ఫిట్‌కు యాక్సరీస్ మ్యాచింగ్ కుదరాలి. అప్పుడే అన్నీ కలిపి ప్రత్యేకంగా కనిపిస్తాయి. స్టైలిష్ బ్యాగు, నడుముకు మ్యాచింగ్ బెల్ట్, చెవులకు, చేతులకు ధరించే సింపుల్ సిల్వర్ జ్యువలరీ ఈ తరహా దుస్తులకు ఇట్టే నప్పుతాయి. మీ జీన్స్‌కు క్యాజువల్ లుక్ వచ్చేసినట్లే. బ్రాండెడ్ జీన్స్‌పూ తెలుపు లేదా లేతవర్ణం టాప్, దీనిపై బటన్స్ పెట్టకుండా వదులుగా వదిలేసే ప్రింటెడ్ సమ్మర్ షర్ట్ ధరించాలి. మెడలో సిల్వర్ లాకెట్ ఉన్న సన్నటి గోలుసు, టోట్ బ్యాగుతోపాటు సన్‌గ్లాసెస్ వేసుకొని చూడండి. దాంతోపాటు మీ షూస్ ముదురు వర్ణంలో ఉన్నా ఫరవా లేదు. మీకు గ్రాండ్ లుక్ వచ్చేసినట్లే.



**పాదరక్షల ఎంపికలో..** జీన్స్ ధరించేటప్పుడు పాదరక్షలు ఉన్నట్లే కనిపిస్తూ మిమ్మల్ని ప్రత్యేకంగా నిలపాలి. సందర్భానికి తగినట్టుగా బూట్ల ఎంపిక ఉండాలి. క్యాజువల్ లుక్ కనిపించాలంటే రెగ్యులర్ ఫిట్ జీన్స్‌తో లోఫర్స్ లేదా స్నీకర్స్ ఎంనిక బాగుంటుంది. ఇండో వెస్ట్రన్ లుక్ కోసం స్కిన్నీ బ్రాండెడ్ జీన్స్, ఖోలాపురీస్ నప్పుతాయి. ఆఫీస్‌కైతే స్లిమ్-ఫిట్ జీన్స్, బ్లాక్ మ్యూల్స్ సరిపోతాయి. సాయంకాలం పార్టీకి బూట్‌కట్ లేదా స్కిన్నీ బ్రాండెడ్ జీన్‌తో హీల్స్ అదిరిపోతాయి. నలుపు వర్ణ ఇష్టమైన వారికి బ్లాక్ జీన్స్‌పై గులాబీ లేదా లేత ఆకుపచ్చని వర్ణం టాప్ ఆకర్షణీయంగా కనిపించేలా చేస్తుంది. కొందరికి టైట్ జీన్స్ వేసుకోవడం ఇష్టం ఇటువంటివారు ట్రెండీగా కనిపించాలంటే దీనిపై వదులైన టాప్ వేసుకోవాలి. నాజూకుగా ఉండాలంటే మాత్రం బిగుతైన టాప్‌ను మ్యాచింగ్ చేసుకుంటే చాలు. వీటిపై టైట్ బూట్లు సరిపోతాయి. ❑

## సానుకూలంగామెలుగుతూ..

ఉద్యోగినులకు ఇంటా బయటా పనిభారంతో ఇబ్బంది అన్న సంగతి తెలిసిందే. ఆ ఒత్తిడి ఆందోళనగా మారితే అది ప్రత్యక్షంగానో పరోక్షంగానో భాగస్వామితో విభేదాలకు దారితీసే ఆస్కారముంది. అలాకాకుండా ఉండాలంటే సానుకూలంగా మెలుగుతూ సమస్యలను పరిష్కరించుకోమని హితవు చెబుతున్నారు ఫ్యామిలీ కౌన్సెలర్లు. కొన్ని సూచనలు కూడా చేశారు. పాటించి చూడండి.

❖ ముందుగా మీ పని సులువులేమిటో అన్వేషించి ఆచరణలో పెట్టండి. అప్పుడు త్వరగా అలసిపోరు. ఇక రెండోది భర్త నుంచి సాయం తీసుకోండి.



❖ ఇంటిపట్టునే ఉండే మహిళలు పనులన్నీ సొంతంగా చేసుకోవడమే తప్ప భర్త, పిల్లలకు చెప్పడం తక్కువ అందువల్ల మీ భర్తకు ఇంటి పనులు చేతకాకపోవచ్చు లేదా చేయాలనే ఆలోచన రాకపోవచ్చు. అలాంటప్పుడు నిష్టూరాలు, కోపతాపాలు పడేకంటే మీరొక్కరే చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా అలసిపోతున్న సంగతి విడమర్చి చెప్పండి. అందులోని కష్ట మేంటో తప్పకుండా అర్థమవుతుంది. అందాకా అలవాటు లేదు కనుక మొదట చిన్ని చిన్న పనులే అప్పగించండి.

❖ ఇంకొందరు పెళ్లయిన కొత్తలో మొహ మాటంతో పనులన్నీ ఒంటరిగా చేసుకుపోతారు. దాంతో అదే అలవాటుగా కొనసాగుతుంది. కనుక ముంగుతానే పనులను పంచుకుంటే సంసారం సాఫీగా సాగుతుంది.


❖ పనులు చేతకాకున్నా, చెడగొట్టినా విసుక్కుని లేదా వెక్కిరించి వదిలేయకుండా అర్థమయ్యేలా చెప్పండి. మీలా చేయలేదనో, మెల్లగా చేస్తున్నారనో వంకలు పెట్టొద్దు. సతమత మవుతూ ఒక్కరే చేసుకునే కంటే ఎంతో కొంత భారం తగ్గిందని సంతోషించండి.

❖ కూరగా యలు తరిగివ్వడం, పిల్లలకు తినిపించడం లాంటి నులు చేసినప్పుడు 'నేను చేయడం లేదా.. ఇది మామూలే' అనుకోకుండా మెచ్చుకోండి. కృతజ్ఞత తెలియజేయండి. అది మరింత చేసేలా ప్రేరేపిం స్తుంది.

❖ ఇంటా బయటా సమస్యలు ఎదురైతే మనసులోనే ఉంచుకుని కుమిలిపోయే బదులు భాగస్వామితో పంచుకోండి. ఒంటరిగా కంటే ఇద్దరు కలిసి ఆలోచించినప్పుడు పరిష్కారం సులువుగా లభిస్తుంది. అంత కంటే ముందు ఊరట, ఓదార్పు దొరుకుతాయి. ❑

## ఆందోళన పని పట్టేయండి !

తరచూ హార్మోనుల్లో వచ్చే మార్పులకు తోడు.. రోజువారీ పనుల్లో ఆలస్యం, అన్నింటినీ పక్కాగా చేయాలన్న తాపత్రయం.. మనకు ఆందోళన కలిగించే విషయాలెన్నో ! వాటికి బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు మంచి ప్రత్యామ్నాయమంటున్నారు నిపుణులు.



**1. దీర్ఘశ్వాస ...** రెండు చేతుల్నీ ఛాతిపై ఉంచండి. కాస్త తలపైకి ఎత్తి కళ్లు మూసుకొని ముక్కుతో దీర్ఘశ్వాస తీసుకొని నోటి ద్వారా వదలండి. ఇలా కొన్ని సార్లు చేస్తే చాలు. ఎక్కడైనా ఏ సమయంలోనైనా తేలిగ్గా చేయగలిగే ఈ వ్యాయామం ఆందోళన నుంచి త్వరగా ఉపశమనాన్ని కలిగిస్తుందట. కూర్చొని, నిల్చొని, పడుకొని ఎలాగైనా దీన్ని ప్రయత్నించొచ్చు.

2. ఫోకస్ చేస్తూ.. కడుపు ఉబ్బేలా గుండెల నిండా గాలిపీల్చాలి. నెమ్మదిగా నోటితో శ్వాసను బయటకు వదలాలి. ఆ సమయంలో మీ దృష్టంతా పొట్ట పరిమాణం మారడంపైనే ఉండాలి. వేరే ఆలోచనలైమైనా వస్తున్నా దీనిపైనే దృష్టి పెట్టాలి. మనసు తేలిక పడేంతవరకూ, గుండె వేగం సాధారణ స్థితికి చేరేవరకూ దీన్ని కొనసాగించాలి. దేనిమీదా ఫోకస్ పెట్టలేకపోతున్నా అనిపించినా దీన్ని ప్రయత్నించొచ్చు. దీన్ని కూర్చొనైనా, పడుకొనైనా చేయెచ్చు.

**3. రెండింటినీ..** నేలపై పడుకోవాలి. ఒక చేతిని గుండెపై, మరో చేతిన పొట్టపై ఉంచాలి. దీర్ఘశ్వాస తీసుకొని కొంచెంసేపు గాలిని బంధించి ఉంచాలి. తర్వాత నెమ్మదిగా వదులుతూ ఒకసారి పొట్ట కదలికలను గమనిస్తే, మరోసారి ఛాతి పొంగడం, సాధారణ స్థితికి రావడంపై దృష్టిపెట్టాలి. ఇది ఊపిరితిత్తుల సామర్థ్యాన్నీ మెరుగుపరుస్తుందట. ఒక్కోసారి అనుకోని భయం, ఆందోళన ఊపిరి ఆడనివ్వనట్లుగాచేస్తుంది. అప్పుడిది బాగా పనిచేస్తుంది. ఇవన్నీ సాధారణ ఆందోళనను దూరం చేస్తాయి. ఆ స్థాయి దాటి రోజువారీ కార్యకలాపాలు, నిద్రకు భంగం కలిగించడం, ప్రతికూల ఆలోచనలను పెంచడం వంటి తీవ్ర పరిస్థితులు కనిపిస్తే మాత్రం వైద్యులను సంప్రదించడం తప్పనిసరి. ❑

## ఈ కాలంలో ఆస్తమా సమస్యా?

వర్షకాలంలో చాలామందిని వేధించే సమస్య ఆస్తమా. వాతావరణంలో మార్పులతో శ్వాసకోశ వ్యాధులు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉబ్బసం అటాక్ అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మారుతున్న సీజన్‌లో ఆస్తమా రోగులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు చెబుతారు. లక్షణాలను సకాలంలో గుర్తిస్తే ఆస్తమాను నివారించుకోవచ్చు.

**ఇలా చేస్తే దగ్గు, జలుబు ఈజీగా తగ్గుతుంది...** చిటికెడు పసుపును నీళ్లలో వేసి మరిగించి ఆ ఆవిరిని రోజుకి పదిసార్లు పట్టాలి. పాలు, మిరియాలు పొడి పసుపు కలిపి మరిగించి రాత్రి పడుకునే ముందు తాగి, ముక్కు ముఖానికి విక్స్



వేపరబ్ పట్టించి దుప్పటి తలమీద వరకు కప్పుకుని పడుకుంటే ఉదయం లేవగానే ఎంతో రిలీఫ్‌గా ఉంటుంది. ఆకుల రసం తేనెతో కలిపి తీసుకుంటే జలుబూ గొంతు నొప్పి దగ్గు త్వరగా తగ్గుతాయి.

**జలుబు లేకపోయినా పొడి దగ్గు.. ఎందుకు? ....** శరీరంలో నీరు సరిపోక ఒంట్లో వేడి చేసినప్పుడు ఇలా దగ్గు వస్తుంది. ఇలా వచ్చే దగ్గు వెంటనే తగ్గదు. కానీ ఉప్పు నీళ్లు గొంతుదాకా పుక్కిలించడం, మిరియాల కషాయం, లేదా వెచ్చటి తెనె, నిమ్మరసం కలిపిన నీరు లాంటివి కొంత ఉపశమనాన్ని కలిగించవచ్చు. ఇక దాహం వేసినప్పుడల్లా అశ్రద్ధ చేయకుండా శరీరానికి సరిపడా నీళ్లు తీసుకోవడం అలవాటు చేసుకోవాలి.

**ఉబ్బసం వ్యాధిని అదుపులో పెట్టుకోవడం ఎలా... ?** కొన్ని రకాల పండ్లు, కూరగాయలు ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఉబ్బసం వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చు. విటమిన్ సి, ఈ, బెటాకెరోటిన్, ఫ్లేవనాయిడ్స్, మెగ్నీషియం, సెలీనియం, ఒమేగా 2 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా లభించే ఆహారాలను తీసుకోవడం ద్వారా ఉబ్బసం వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చు. కోడిగుడ్లు, పాలు క్రమం తప్పకుండా తీసుకోవాలి. వీటితో పాటు పాలకూర వంటి ఆకుకూరలను రోజువారి ఆహారంలో చేర్చుకోవాలి. ❑

### చెలి చిట్కా



కొన్ని చుక్కల వెనిగర్‌ను పొడివస్త్రం పై తీసుకొని ముఖం, మెడ, చేతులకు రుద్దండి దుమ్ము, ధూళి తొలగి చర్మం మృదువుగా మారుతుంది.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన కొత్తమ్మతల్లి ఉత్సవాలు



సంతబొమ్మాళి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

సంతబొమ్మాళి పంచాయతీ పరిధిలోని శివరాంపురం గ్రామంలో కొత్తమ్మతల్లి ఉత్సవాలు అంగరంగ వైభవంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటలకు గ్రామంలో అమ్మవారి తిరువీధి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయం సన్నిధిలో హోమం, కుంకుమ పూజలు జరిపించారు. భక్తులు అమ్మవారికి ముర్రాటలతో మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలు సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, యువత భక్తులకు సేవలు అందించారు. రాత్రి వేళ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## బాలికను రక్షిద్దాం... బాలికను చదివిద్దాం

పాతపట్నం, అక్టోబర్ 17 ప్రభాతవార్త



మండలంలోని బోరుభద్ర పంచాయతీలో బ్రెడ్స్ స్వచ్ఛంద సంస్థ, కైలాష్ సత్యార్ధి చిల్డ్రన్ ఫౌండేషన్ తరపున మండలం కోఆర్డినేటర్ జి.జగన్నాధం మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అందుకే బాలికను రక్షిద్దాం, బాలికను చదివిద్దాం అంటూ గ్రామంలో బాల్య వివాహాల నిషేదిత చట్టం 2006 ప్రాప్తికి బాల్యవివాహాలు చేయడం నేరమని, బాలలపై లైంగిక వేధింపులు ఆపాలని, బాలిక/మహిళలను అక్రమ రవాణా చేయడం, బాల కార్మికులు లేని పంచాయతీగా మార్చుదామని అన్నారు. బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్ధాలు గూర్చి చెప్పడం జరిగింది. అన్ని పంచాయతీల్లో కమిటీలు నిర్వహించాలనే ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నేడు బోరుభద్రలో 11 మందితో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామసర్పంచ్ చైర్మన్‌గా మరియు మహిళా పోలీస్ కన్వీనర్‌గా మరో 9 మంది సభ్యులతో ఏర్పాటు జరిగింది. అనంతరం బాల్య వివాహాల నిషేదంపై ప్రతిజ్ఞ చేయడమైంది.

## 23న ఎర్రముక్కాంలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

సోంపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలం ఎర్రముక్కాం గ్రామ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీశ్రీశ్రీ నవదుర్గ మహోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం క్రీడాకారులకు స్ఫూర్తినివ్వడంలో నేతాజీ యువజన సంఘం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని అధ్యక్షులు దుమ్ము నవీన్ తెలిపారు. 23వ తేదీ సోమవారం నాడు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతి 10వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 7వేలు రూపాయలు, తృతీయ బహుమతి 3వేల రూపాయలతో పాటు షీల్డ్‌ను అందజేస్తామని పూజా కమిటీ సభ్యులు హరి, వాసు, శివ తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ముందుగానే 8497995350, 628153912 ఫోన్ నెంబర్లుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రిఫరీలదే తుది నిర్ణయమని, ప్రవేశం 500 రూపాయలు అని పూజా కమిటీ సభ్యులు తెలిపారు.

## అన్నపూర్ణాదేవిగా నీలమణి అమ్మవారు

పాతపట్నం, అక్టోబర్ 17 ప్రభాతవార్త



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు నీలమణి దుర్గ అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, పంచాయతన దేవతా సమిత అష్టోత్తర శతనామ హోమములు జరిగాయని, సాయంత్రం సంధ్యా కాలార్చన, సహస్ర నామ కుంకుమార్చనలు, నీరాజన మంత్ర పుష్పములు, వేద స్వస్తి జరిగినట్లు కార్యనిర్వాహణాధికారి టి.వాసుదేవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, కమిటీ సభ్యులు సవిరిగాన కృష్ణారావు, పద్ద నేతాజీ, ఆలయ అర్చకులు, ఎక్స్ అఫీషియో మెంబర్ గానుగుల సంతోష్‌కుమార్ ఆచార్యులు తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా జలదీక్షలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కలమట

పాతపట్నం, అక్టోబర్ 17 ప్రభాతవార్త



తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసన తెలుపుతూ కొత్తూరు మండల తెదేపా నాయకులతో కలిసి వంశధార నదిలో పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్‌లు పాల్గొన్నారు. వంశధార నదిలో గంగమ్మ తల్లికి నమస్కరిస్తూ జగన్మోహన్‌రెడ్డికి మంచి మనసు కలగాలని అక్రమ కేసులు, అక్రమ దోపిడీ నుంచి ఆయన మనసు దూరం చేయాలని కోరారు. ఎటువంటి నేరం చేయని చంద్రబాబునాయుడును అన్యాయంగా కక్ష పూరితంగా సిఐడి ఆళికారులను వాడుకుని జగన్మోహన్‌రెడ్డి వేధిస్తున్నారని తెలిపారు. అరెస్ట్ చేసి ఎటువంటి ఆధారాలు చూపించకుండా సైకో ఆనందాన్ని జగన్మోహన్‌రెడ్డి పొందుతున్నారని తెలిపారు. అబద్ధపు హామీలు, మద్యపాన నిషేదం చేస్తామని అధికారంలోకి వచ్చి ఈ రోజు వరకు కూడా మద్యపాన నిషేదం కాదు కదా స్వయనా ప్రభుత్వమే అమ్ముతుంటే జగన్ 98 శాతం మేనిఫెస్టోని ఏ విధంగా అమలు చేశానని చెబుతున్నారో తెలిపాలన్నారు. మరో ఆరు నెలల్లో జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌కి ఆ తర్వాత కరాగారానికి మాత్రమే పరిమితం అవుతారని హెచ్చరించారు.

## మెట్టూరు జగనన్న ఆరోగ్య సురక్షలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త

కొత్తూరు మండలం మెట్టూరు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకుని ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశ్యమని ఆమె అన్నారు. అలాగే శిబిరానికి హాజరైన ప్రతి ఒక్కరికి ఆరోగ్య తనిఖీలు జాగ్రత్తగా నిర్వహించాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి వైద్యాధికారులకు సూచించారు. దేశంలోనే పేదల ఆరోగ్యం కోసం ఇంటింటికి డాక్టర్లును పంపించే ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని అటువంటి జగనన్నకి తోడుగా ఉంటూ రానున్న ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. అలాగే పేదల కోసం ఆరోగ్యశ్రీ గ్రామస్థాయిలో విలేజ్ క్లీనిక్‌లు, పిహెచ్‌సిలు, మెడికల్ కాలేజీలు ఇలా ఎన్నో రకాలుగా పేదల ఆరోగ్యం కోసం నిత్యం ఆలోచించే ముఖ్యమంత్రి మన జగనన్నేనని ఆమె ఈ సందర్భంగా ఆమె అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి కొత్తూరు ఎంపిడిఓ ఎం.పావని, కొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, వైకాపా జలిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి గండివలస ఆనందరావు ఎం.చక్రపాణి టి.కృష్ణమక్షమణ , పంకజ్‌దాస్, బమ్మిడి మాజీసర్పంచ్ బొడ్డేపల్లి రామకృష్ణ, ఎస్.వైకుంఠరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, వైకాపా నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చక్రధర్ మరణం మీడియాకు తీరని లోటు

ఆమదాలవలస, అక్టోబర్ 17 ప్రభాతవార్త



ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి సనపల చక్రధర్ అకాల మరణం మీడియాకు తీరని లోటని ఆమదాలవలస ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పైడి రాము అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చక్రధర్‌కు స్థానిక సీతారామ కళ్యాణ మండపంలో సంతాప సభ మంగళవారం నిర్వహించారు. ఈ సంతాప సభలో ఆమదాలవలస ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ మౌనం పాటించి సంతాపం తెలిపారు. చక్రధర్ కుటుంబానికి ఎల్లప్పుడూ మీడియా అండగా ఉంటుందని సభ్యులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు దుంపల నందికేశ్వరరావు, దవళ శ్రీనివాస్, తా ంద్ర అప్పలనాయుడు, గురుగుబెల్లి రమణమూర్తి, గురుగుబెల్లి ప్రసాద్, కూన రామ్మోహన్, టింకు, ఢిల్లీ, వాసు, అప్పలనాయుడు, పొన్నాడ రాము, పూర్ణారావు, తవుడు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షలో ఆకట్టుకున్న ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు

కొత్తూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త



కొత్తూరు మండలం మెట్టూరులో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం 4వ వారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు కూరగాయలు అమ్మకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయాలైన అంగాకర, బీర, వంగ, నేతిదొండ, ఆనప, అరటి, బొప్పాయి, మునగ, పొడవు చిక్కుడు, గుమ్మడి వంటి రైతులు పండించిన కూరగాయల అమ్మకాలు చేపట్టినట్లు ఎంటి సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు ప్రకటన రూపంలో తెలిపారు. కార్యక్రమానికి మెట్టూరు సర్పంచ్ ప్రతినిధి చక్రపాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి పురుగు మందులు, యూరియా, డిఏపి లేకుండా పండించిన ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. కార్యక్రమానికి మార్కెటింగ్ ఎన్ఎఫ్ శివాజీ, మార్కెటింగ్ మాస్టర్ శిక్షకులు శోభన్‌బాబు, మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌ఛార్జ్ రాములమ్మ, చిన్నమ్మి, గోవిందరావు, ఐసిఆర్ పి.ముఖలింగంలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి :ఎంపీడీఓ వాసుదేవరావు



ఆమదాలవలస, అక్టోబర్ 17 ప్రభాతవార్త

గ్రామాల్లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు అన్నారు. మంగళవారం చీమలవలస గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రోగులకు ఉచిత శస్త్రచికిత్సలు, ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, ఈఓపిఆర్‌డి దుంపల గోవిందరావు, సచివాలయ కార్యదర్శి పప్పల రాము, తొగరాం వైద్యాధికారి మెట్ట స్రవంతి, వైద్యసిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి సాగునీరు

### ప్రతి గ్రామానికి జలజీవన్ మిషన్ ద్వారా త్రాగునీరు -గంద్రేడు నుంచి రాపాక కొండపైకి నాగావళి నీటి సరఫరా -గంద్రేడు గ్రామ సమీపంలో నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు -త్రాగునీటి పథకానికి ఆమోదం తెలిపిన సిఎం

ఆముదాలవలస, అక్టోబర్ 17 ప్రభాతవార్త



ఆముదాలవలస నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి సాగునీరు, ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడమేతన అభిమతమని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. జిల్లాలో ప్రవహిస్తున్న రెండు ముఖ్య నదుల మధ్య ఉన్న ఆముదాలవలస నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి త్రాగునీరు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గంలో సాగునీరు అందని ప్రాంతాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వ్యవసాయ సాగునీరు అందించేందుకు చొరవ చూపినట్లు తెలిపారు. ఇప్పటికే పొందూరు మండలంలో లైదాం, తండ్యం గ్రామాల్లో ఎత్తిపోతల పథకం పనులు పూర్తి కావస్తున్నాయన్నారు. శ్రీకాకుళంలో ఆర్అండ్‌బి అతిథి గృహంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సభాపతి మాట్లాడారు. నారాయణపురం, వంశధార కుడి, ఎడమ కాలువల నుంచి ప్రవహించే నీటిని అప్లిఫ్ట్ చేయడం ద్వారా నియోజకవర్గ గ్రామాలకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. వీటి వలన వెన్నెలవలస, అన్నంపేట, అయ్యవారిపేట, కురగాం, పెద్దపేట, తిమ్మాపురం, మదనాపురం తదితర పరిసర గ్రామాల్లో సాగునీరు లభించనుందన్నారు. ఇప్పటి వరకు జలజీవన్ మిషన్ పనుల్లో భాగంగా నియోజకవర్గానికి 157 కోట్లు నిధులు మంజూరైనట్లు సభాపతి వివరించారు. వీటి ద్వారా నియోజకవర్గంలో జలజీవన్ మిషన్ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. వీటిలో కొన్ని గ్రామాల్లో పనులు పూర్తి కాగా మరికొన్ని గ్రామాల్లో పనులు కొనసాగుతున్నాయన్నారు. గంద్రెడు గ్రామం నుంచి బెలమాం, తాడివలస, కొంచాడ మీదుగా రాపాక గ్రామం వద్ద నాగావళి నీటిని పంపింగ్ చేయడం ద్వారా సమస్యకు పరిష్కారం లభిస్తుందని సిఎంకు వివరించానన్నారు. వెనువెంటనే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి త్రాగునీటి మంజూరుకు ఆమోదం తెలిపారన్నారు. రాపాక వద్ద కొండపై నాలుగు లక్షల లీటర్ల నీటిని నిల్వ చేసేలా నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టనున్నామన్నారు. నాగావళి నది తీరంలో గంద్రేడు గ్రామం వద్ద గల నీటిని శుద్ధి చేసేందుకు అవసరమైన నిర్మాణాలు చేపట్టనున్నామన్నారు. శుద్ధి చేసిన జలాన్ని రాపాక కొండపై నిర్మించే ట్యాంకులకు పంపింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం అయ్యాయన్నారు. దీనిని రెండు దశల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. రెండవ దశలో మజ్జిలిపేట, కోటిపల్లి, పెనుబర్తి, దల్లవలస పరిసర గ్రామాలకు ఈ పథకం ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పథకం నిర్మాణం పూర్తయితే కలుషిత భూగర్భ జలాల వలన అనారోగ్యం బారిన పడుతున్న ప్రజానీకానికి ఉపశమనం కలుగనుందన్నారు.

### ఆముదాలవలసలో త్వరలో ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవం

ఆముదాలవలస పట్టణంలో త్వరలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి పనులు ప్రారంభోత్సవం జరగనుందన్నారు. ఇందు కోసం 7 కోట్ల నిధులను మంజూరు చేస్తూ జీఓఆర్‌టి నెంబర్ 198 విడుదలైందన్నారు. ఈ నిర్మాణం పూర్తయితే ఆముదాలవలస క్రీడల హబ్‌గా రూపొందడం ఖాయమన్నారు. వాలీబాల్, సెటిల్‌బాల్, బ్యాడ్మింటన్, సెటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నీస్‌తోపాటు మరిన్ని క్రీడలకు ఇండోర్ స్టేడియం వేదికగా నిలవనుందన్నారు. వెయిట్ లిఫ్టింగ్ క్రీడల ద్వారా ఆముదాలవలస కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని, క్రీడల్లో మునుపటి వైభవాన్ని ఆముదాలవలసకి తీసుకు రావాలని సభాపతి ఆకాంక్షించారు. కరణం మల్లేశ్వరి, పూజారి శైలజ వంటి వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు ఆముదాలవలస చిత్రపటంలో చిరస్థాయిలో నిలుస్తారన్నారు. నీలంశెట్టి అప్పన్న వంటి కోచ్ ద్వారా వందలాది క్రీడాకారులను విరబూసిన నేలగా ఆముదాలవలసకు గుర్తింపు ఉందన్నారు. మునుపటి వైభవాన్ని తీసుకు వచ్చేందుకు ఇండోర్ స్టేడియం ఉపకరిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో నిర్వహిస్తున్న క్రీడలు, పలువురు క్రీడాకారులను తెలుగు నేలకు పరిచయం చేసిందన్నారు. నిజమైన జాతి పౌరుడు క్రీడా మైదానం నుంచే ఉద్భవిస్తాడు అనే నగ్న సత్యాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గుర్తిస్తూ క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. విద్య, వైద్యం, సాగునీరు, త్రాగునీరు, క్రీడలు ఇలా ప్రతి రంగంలోనూ ఆముదాలవలస నియోజకవర్గానికి అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేలా సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి, నియోజకవర్గ ప్రజానీకం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు.

## కోటేరుబంద ఆక్రమణలపై చర్యలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 17 ప్రభాతవార



మున్సిపాలిటీ పరిధి బెల్లుపడ కోటేరుబంద ఆక్రమణలపై చర్యలు తప్పవని పలాస ఆర్‌డిఓ టి.సీతారామ్మూర్తి హెచ్చరించారు. ఆయన సర్వే నెంబర్ 212లో చెరువు ఆక్రమణలు పరిశీలించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. మొత్తం చెరువు విస్తీర్ణం 35.22 ఎకరాలు కాగా 10.50 ఎకరాలు ఆక్రమణలకు గురైనట్లు గుర్తించారు. ఇందులో డి.పట్టా 2.29 ఎకరాలు, దేవుని మాన్యం 0.33 సెంట్లు కాగా ప్రస్తుతం గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ నిధులతో చెరువు అభివృద్ధికి 22.10 సెంట్లు భూమి సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ మొత్తాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అభివృద్ధి పనుల నిమిత్తం బదలాయించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆక్రమణలు చేసిన వారిపై, ఇల్లు కట్టిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో కమిషనర్ ఎన్.రమేష్, తహశీల్దార్ గురుప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరి, సర్వేయర్ తవిటినాయుడు, ఆర్ఐ శ్రవణ్‌కుమార్, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

## రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద నిరసనలో పాల్గొన్న స్థానిక నాయకులు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ చేసి ఉంచిన రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద నిరసన కార యక్రమంలో స్థానిక తెలుగుదేశం నేతలు పాల్గొన్నారు. ఎంఎల్‌సి ద్వారపు రామారావు, నందమూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆ పార్టీ బిసి రాష్ట్ర సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు. బాబుతోనేను కార్యక్రమంలో భాగంగా 11వ వార్డులో కౌన్సిలర్ ఆశి లీలారాణి కరపత్రాలు పంపిణీ చేసి మిస్డ్‌కాల్ కార్యక్రమం నిర్వహించారు. కేశపురంలో బాబుతో నేను కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎన్.హరికృష్ణ, పురుషోత్తం, భీమారావు, జగన్, శేషగిరి, లింగరాజు, డొంబురు, పాల్గొన్నారు.

## పురుషోత్తపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం



ఇచ్ఛాపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పురుషోత్తం గ్రామంలో 1, 2 మరియు 3 వార్డుల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాబూరావు, ప్రకాష్ పట్నాయక్, సాలిన ఢిల్లీ, నర్తు శివాజీ, నీలాపు ఢిల్లీ, పరపటి కోటి, తదితరులు పాల్గొన్నారు. అలాగే తులసిగాంలో కూడా శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానంద, దున్న గురుమూర్తి, పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, ఆశి పురుషోత్తం, రోకళ్ల పార్వతి, ఆర్.చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దేవీనవరాత్రి ఉత్సవాలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయం ఆవరణలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 3వ రోజు చంద్రఘంట ఆకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ నెల 20 శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం జ్ఞానసరస్వతి ఆలయంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. తులసిగాం బోహిదేవి అమ్మవారు అన్నపూర్ణదేవి అవతారంలో పూజలందుకున్నారు. గ్రామస్తులు కుంకుమపూజలు నిర్వహించారు. ఈదుపురం దుర్గానవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపంలో జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, ఉప్పాడ రాజారెడ్డి దంపతులు, సర్పంచ్ నర్తు వరప్రసాద్ తదితరులు పూజలు నిర్వహించారు. నీలాపువీధిలో గాయత్రిదేవి నవరాత్రి ఉత్సవాలు, ఫకీరుపేటలో దుర్గానవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## లాలాపేట ఉపాధ్యాయుడు సస్పెన్షన్

ఇచ్ఛాపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

పెళ్లి పేరుతో యువతిని మోసగించిన మున్సిపాలిటీ లాలాపేట ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయుడు వలిశెట్టి రాజేష్‌ను సస్పెన్షన్ చేస్తూ డీఈఓ కె.వెంకటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. వజ్రపుకొత్తూరుకు చెందిన రాజేష్ యువతిని మోసగించి మరో పెళ్లికి సిద్ధమవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. ఈయనకు రిమాండ్ విధించడంతో ఎంఈఓ కె.అప్పారావు ఇచ్చిన సమాచారం మేరకు సస్పెండ్ చేసినట్లు చెప్పారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు ఇంగ్లీష్‌లో శిక్షణ

సంతబొమ్మాళి, అక్టోబర్ 17 ప్రభాతవార్త



దసరా సెలవులు శిక్షణలో భాగంగా సంతబొమ్మాళి గ్రంథాలయంలో మంగళవారం విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్‌పై శిక్షణ ఇచ్చారు. అలాగే ఇంగ్లీష్ స్టోరీలను చదివి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమామహేష్, లైబ్రరీయన్ కె.రామకృష్ణ, నారాయణ, 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కలిసి పనిచేద్దాం



బూర్జ, అక్టోబర్ 17 ప్రభాతవార్త

బూర్జ మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు కొత్తకోట నాగేంద్ర ఆధ్వర్యంలో జనసైనికులతో పాటు మంగళవారం శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్‌ను మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఆ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాలు మాకు శిరోధార్యమని ఇక నుంచి తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన పార్టీ కూడా ప్రజల కోసం వారి సంక్షేమం కోసం కలిసి పని చేస్తుందని నాగేంద్ర అన్నారు. తెలుగుదేశం, జనసేన వేరు కాదని ఒక్కటేనని రవికుమార్ వారికి భరోసా ఇచ్చారు.

## కొత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో నాదేశం నా మట్టి కార్యక్రమం

కొత్తూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కొత్తూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎం.పావని ఆధ్వర్యంలో మంగళవారం నా దేశం నా మట్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. ప్రధానంగా భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఢిల్లీలో 100 ఎకరాల్లో అమృతవనాన్ని నాటుతున్న సంగతిని తెలియజేశారు. అమృతవనం ఉద్దేశాన్ని వివరిస్తూ దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులు పారా మిలటరీలో ప్రాణాలు పోయిన జవానుల పేర్లు మీద ఒక్కొక్క మొక్కను నాటుటకు దేశంలో ఉన్న ్రతి ఊరి నుంచి పిడికెడు మట్టిని సేకరించి అమృత వనంను తయారు చేయడమే ప్రధాని ప్రధాన లక్ష్యమన్నారు. అమృతవనం ప్రపంచ దేశాలు గర్వించదగ్గ టూరిజం స్థలంగా తయారు చేస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని మన భారతజాతి గొప్ప దనంగా అభివర్ణించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొత్తూరు ఎంపీపీ సవర సావిత్రి, మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్, మండల బిజెపి అధ్యక్షులు వలురౌతు ప్రసాదరావు, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి చోడవరపు నరసింహమూర్తి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంపై అవగాహన



కోటబొమ్మాళి,అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని దంత గ్రామంలో జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకానికి సంబంధించి గ్రామకంఠం రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్) పై మంగళవారం సర్పంచ్ గొండు చాందిని మురళి ఆధ్వర్యంలో గ్రామంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.నరేష్, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి,అక్టోబర్ 17 ప్రభాతవార్త



కోటబొమ్మాళిలోని కొత్తమ్మతల్లిని టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తన కుటుంబ సమేతంగా మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ ప్రధాన ద్వారం నుంచి గర్భ గుడి వరకు అచ్చెన్నాయుడుతోపాటు ఎంపీ రామ్మోహన్‌నాయుడును గర్భగుడి వరకు ఆలయ అధికారులు, అర్చకులు మంగళవాయిద్యాల మధ్య తోడ్కొని వచ్చారు. ఈయనతో పాటు సోదరుడు కింజరాపు హరివరప్రసాద్, టీడీపీ నాయకులు బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, వెలమల కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, గొండు లక్ష్మణరావు, తదితరులు ఉన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

కోటబొమ్మాళి,అక్టోబర్ 17 ప్రభాతవార్త

కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ మేరకు టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి కుటుంబ సభ్యులు డాక్టర్ కిల్లి కృపారాణి దంపతులు, రాష్ట్ర కళింగకార్పోరేషన్ చైర్మన్ పేడాడ తిలక్, ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ హేమసుందరరాజు, పేడాడ వెంకటరావు, తదితరులు దర్శించుకున్నారు.

## ఇరిగేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గౌరునాయుడు



వీరఘట్టం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

ఇరిగేషన్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్, హెల్త్, పంచాయతీ రాజ్ మరియు మున్సిపల్ ఉద్యోగుల రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శిగా వీరఘట్టం నీటిపారుదల శాఖ కార్యాలయంలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వి.గౌరునాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం పల్నాడు జిల్లా నరసారావుపేటలో జరిగిన ఎన్నికల్లో ఈరన్ను ఎన్నుకున్నారు. అలాగే అధ్యక్షునిగా కె.కలందర్, కోశాధికారిగా సి.కొండారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా డి.జి.ప్రసాద్‌తోపాటు మరో 22 మందితో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరునాయుడు విలేకర్లకు తెలిపారు.

## నా దేశం నా భూమి నా మట్టి

బూర్జ, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని ఉప్పినవలస గ్రామంలో నా భూమి నా దేశం నా మట్టి లో భాగంగా జెడ్పీటీసీ బెజ్జిపురం రామారావు, టిడ్కో రాష్ట్ర డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణనాయుడు, ఎఎంసి మాజీ చైర్మన్ గుమ్మడి రాంబాబు మంగళ వారం మట్టిని సేకరించి ప్రదర్శన చేశారు. నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం అంటూ అమర వీరులను స్మరించుకున్నారు. ఎంపీడీఓ రవీంద్రబాబు, తహశీల్దార్ ఎస్.రమణారావు, ఈఓపిఆర్‌డి విజయలక్ష్మి, వైఎస్ఆర్ సీపీ నాయకులు బొడ్డేపల్లి నాగరాజు, కోటేశ్వరరావు, ఆనందరావు, రాజారావు, వాలంటీర్లు పాల్గొన్నారు.



టెక్కలి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నూరల్‌కుమార్‌తో రాజకీయపార్టీలతో రేషనలైజేషన్‌కు సంబంధించిన విషయాలు గురించి సమావేశంలో టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు పాల్గొన్నారు.

18-10Pg10:Layout 1 1/1/02 6:27 AM Page 1





నగరిలో బాల్ బ్యాడ్మింటన్ పోటీల ఆహ్వాన పత్రికలను విడుదల చేస్తున్న ఎపి మంత్రి రోజా

## నగరిలో తొలిసారిగా రాష్ట్ర స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు శ్రీకారం: మంత్రి రోజా

**నగరి, అక్టోబరు 17 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలు క్రీడాకారుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి రోజా అన్నారు. నగరి మంత్రి కార్యాలయంలో రాష్ట్ర స్థాయిలో తొలి సారిగా నిర్వహించనున్న 8వ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల ఆహ్వాన పత్రికలను మంగళవారం మంత్రి రోజా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించడంతో పాటు వారిని వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా నాలుగేళ్లుగా ఏపీ సీఎం కప్, జగనన్న క్రీడా సంబరాలు, సాప్ క్రీడా పోటీలు, రోజా ఛారిటబుల్ ట్రస్టు క్రీడా పోటీలు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు అంటూ ఎన్నో పోటీలు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. నగరిలోని కేవీకే మైదానంలో రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను తొలి సారిగా ఈ నెల 22వ తేదీ నుంచి 24 తేదీ వరకు నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఈ పోటీలకు హాజరవుతారని అన్నారు. ఆంధ్ర, రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు ఇక్కడ నిర్వహించే పోటీల్లో ఎంపికయ్యే క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పి.బాలాజీ, ఉపాధ్యక్షులు డి.గోపి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి వి.సురేష్‌బాబు, నగరి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్, పీడీలు ఎన్.ఆర్.మణి, శ్రీనివాసతేజ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో మెరిసిన తెలుగు తేజం.. రియా

### జిమ్నాస్టిక్స్‌లో స్టేట్ ఛాంపియన్

### 3 బంగారు. 1 కాంస్య పతకంతో సత్తా

**హిందూపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** కర్ణాటకలో మన తెలుగుతేజం రియా జిమ్నాస్టిక్స్‌లో విజయ దరహాసం చేసింది. జిమ్నాస్టిక్స్ స్టేట్ లెవల్ సిఎం కప్ ఛాంపియన్ షిప్ సాధించి విజయభేరి మోగించింది. కర్ణాటక రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ సిఎం కప్ ఛాంపియన్‌షిప్ 2023 పోటీల్లో శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ వైసిపి ముఖ్యనేత చల్లావల్లి బాబురాజేంద్రప్రసాద్‌రెడ్డి (బాబురెడ్డి), ఉమాశ్రీల కుమార్తె 7వ తరగతి చదువుతున్న రియా ఈ అద్భుతమైన ఘనతను సాధించింది. జీవితంలో ఏదైనా సాధించాలన్న తపన, అంకితభావం వుంటే విజయం నీ వెంట వుంటుందనడానికి అత్యద్భుతమైన ఈ ప్రదర్శన ఉదాహరణగా చెప్పవచ్చు. బెంగుళూరులోని నేషనల్ పబ్లిక్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న రియా తన విద్యతో పాటు తనకెంతో ఇష్టమైన జిమ్నాస్టిక్స్‌పై ఎంతో ఆసక్తి పెంచుకుంది. దాదాపు మూడేళ్లుగా జిమ్నాస్టిక్స్-ఆర్టిస్టిక్‌లో శిక్షణ పొందుతోంది. గత ఏడాది నేషనల్ లెవెల్ సబ్ జూనియర్ అండర్-12 విభాగంలో ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించగా అందులో కర్ణాటక తరుపున రియా ప్రాతినిథ్యం వహించడంతో ఆ రాష్ట్రం నేషనల్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది దసరా ఉత్సవాల సందర్భంగా మైసూరులో ఈనెల 11 నుండి 14వతేదీ వరకు చాముండి విహార్ స్టేడియంలో రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలు నిర్వహించారు. ఓపెన్‌ఏజ్ క్యాటగిరి కింద జరిగిన ఈ పోటీల్లో బెంగుళూరు డివిజన్, కల్బుర్గి డివిజన్ తుంకూరు డవిజన్ తదితర డివిజన్ల నుండి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ పోటీల్లో కల్బుర్గి డివిజన్ తరుపున మహిళల విభాగం నుండి బరిలో దిగిన రియా సీనియర్ క్రీడాకారుల కన్నా అత్యున్నత ప్రదర్శనతో పైచేయి సాధించి క్రీడా విశ్లేషకులను సైతం సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. ఆర్టిస్టిక్‌లో ఫ్లోర్, అనివాన్ బార్ విభాగాల్లో గోల్డ్ మెడల్స్, వాల్ట్ నందు కాంస్య పతకం సాధించింది. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా నిలవడంతో మరో బంగారు పతకం కూడా ఆమె సొంతమైంది. 13 ఏళ్ల వయసులోనే ఈ ఘనత సాధించడం మన ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి కూడా ఎంతో గర్వకారణమని ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.



రియా అత్యుత్తమ ప్రదర్శన



సాధించిన 4 పతకాలతో రియా

## రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధి చేయడమే ఏకైక అజెండా

### కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆగమ్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 17,ప్రభాతవార్త:** రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధి చేయాలనే ఏకైక ఎజెండాతో తాము హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) ఎన్నికల బరిలో నిలిచామని కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆగమ్‌రావు తెలిపారు. ఈమేరకు మంగళవారం నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫ్యానల్ ఫర్ గుడ్ గవర్నెన్స్ తరపున సెక్రటరీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన తమ ప్యానల్‌లోని మిగతా సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆగమ్‌రావు మాట్లాడుతూ సుమారుగా 90ఏళ్ల హెచ్‌సిఎ చరిత్రలో జిల్లాలకు చెందిన ఒక్కవ్యక్తికూడా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాలేదని చెప్పారు. అలాంటిది తొలిసారిగా కరీంనగర్ జిల్లాకు చెందిన తనకు సంఘంలో ముఖ్యమైన పదవికి పోటీ చేసే అవకాశం వచ్చిందన్నారు. హైదరాబాద్‌కు ధీటుగా జిల్లాల్లోనూ క్రికెట్ టోర్నమెంట్లు అభివృద్ధి చేయాలనేది తమ ప్యానెల్ ఆకాంక్ష అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎందరో ప్రతిభావంతులు ఉన్నారని, వారిని వెలికి తీయాలంటే జిల్లాల్లో విరవిరిగా క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించాలని, అందులో గుర్తించి ప్రతిభావంతులకు నాణ్యమైన శిక్షణ అందించాలని, ఇవన్నీ చేయాలంటే జిల్లాల్లో క్రికెట్ మైదానాలు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.

ప్లేయర్ల ఎంపికలో నిష్పక్షపాతంగా వ్యవహరించడం, అక్రమాలు, అవినీతికి తావులేకుండా క్రికెటర్ల ప్రతిభకు పట్టం కట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న టోర్నమెంట్లు ఏమాత్రం సరిపోవడం లేదని, వర్ధమాన క్రికెటర్లు ఎన్ని ఎక్కువ మ్యాచ్‌లు ఆడితే అంత రాటుదేలుతారని అందుచేత మరిన్ని క్రికెట్ టోర్నిలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. తమ ప్యానెల్‌ను గెలిపించి హెచ్‌సిఎ అభివృద్ధి చేసేందుకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న అనిల్‌కుమార్, దల్జిత సింగ్, బసవరాజు, మహేంద్ర, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రసవత్తరంగా హెచ్‌సిఎ ఎన్నికలు

### బరిలో నాలుగు ప్యానల్స్.. పోటీలో నిలిచిన హేమాహేమీలు

### జగన్మోహన్‌రావు ప్యానెల్‌కు కెటిఆర్, హారీష్‌రావు, కవితల మద్దతు



**హైదరాబాద్ :** ప్రతిష్టాత్మకైనమైన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఎన్నికలకు రంగంసిద్ధమైంది. అక్టోబర్ 20న హెచ్‌సిఎ ఎన్నికలు జరగున్నాయి. సుప్రీంకోర్టు నియమించిన జస్టిస్ ఎల్.నాగేశ్వర్‌రావు ఏకసభ్యకమిటీ పర్యవేక్షణలో ఈఎన్నికలు జరగన్నాయి. ఈసారి ఆరుపోస్టులకోసం పోటీ జరగనుండగా నాలుగు ప్యానల్స్ బరిలో దిగాయి. భారత మాజీ క్రికెటర్లు శివలాల్- అర్షద్ ఆయూబ్ ,జగన్మోహన్‌రావు ప్యానెల్‌ల మధ్య గట్టిపోటీ ఉంది. బరిలో మరో రెండు ప్యానల్‌లు ఉన్నా ఈరెండింటిపైనే అందరి దృష్టి నిలిచింది. జగన్మోహన్‌రావుకు అధికార బిఆర్‌ఎస్ పార్టీనుంచి మంత్రుల కెటిఆర్, హరీష్‌రావు, ఎంఎల్‌సిత మద్దతు ప్రకటించారు. ఇక బిజెపి నేత వివేక్ వెంకటస్వామి ప్యానల్ కూడా హెచ్‌సిఎ ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరిక్షించుకోనుంది. అలాగే శివలాల్ ప్యానల్‌కు హైదరాబాద్ క్రికెట్‌పై గట్టిపట్టుంది. శివలాల్, అర్షద్‌లు ఇప్పటికే హెచ్‌సిఎలో పలు కీలక పదవులు నిర్వహించారు. దీంతో ఈసారి కూడా తమప్యానెల్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**బరిలో నిలిచిన హేమాహేమీలు ..**

హెచ్‌సిఎ ఎన్నికల్లో మొత్తం ఆరు పదవులకోసం ఎన్నికలు జరుగుతుండగా ..నాలుగు ప్యానల్‌లు బరిలో నిలిచాయి. అధ్యక్ష పదవికోసం అరిసనపల్లి జగన్మోహన్‌రావు, అమర్‌నాథ్, డాక్టర్ కె.అనిల్‌కుమార్, పి.ఎల్ శ్రీనివాస్, ఉపాధ్యక్ష పదవికోసం సి.బాబురావు, గుండాల శ్రీనివాస్‌రావు, పి.శ్రీధర్, సర్దార్ దల్జీత్‌సింగ్, కార్యదర్శి పదవికోసం,దేవరాజ్, హరినారాయణరావు, భాస్కర్, ఆగమ్‌రావు, సంయుక్త కార్యదర్శి పదవికోసం చిట్టి శ్రీధర్, నోయల్ డేవిడ్, సతీష్ చంద్ర శ్రీనివాస్‌రావు, సంజీవ్‌రెడ్డి, గెరార్డ్‌కర్, మహేంద్ర కౌన్సిలర్ పదవికోసం వాల్టర్, అన్సార్, అహ్మద్ ఖాన్, సునీల్ కుమార్, వినోద్‌కుమార్‌లు పోటీ పడుతున్నారు.

**జగన్మోహన్‌రావుకే ఛాన్స్. ?**

హెచ్‌సిఏ ఎన్నికలోన్ల బిఆర్‌ఎస్ మద్దతుతో పోటీపడుతున్న జగన్‌మోహాన్‌రావుకు గెలుపు అకకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. హెచ్‌సిఏలోని మెజార్టీ క్లబ్‌లు ఆయనే మద్దతు తెలుపుతున్నట్లు సమాచారం. మంత్రులు కెటిఆర్, హారీష్‌రావు, ఎంఎల్‌సి కవితకు ఇప్పటికే మద్దతు ప్రకటించడంతో ఆయన ధీమాతో ఉన్నారు. కాగా శుక్రవారం జరగనున్న ఎన్నికల్లో 173మంది తమ ఓటు హాకు వినియోగించుకోనున్నారు. సాధారణ మెజార్టీ సాధించాలంటే 87ఓట్లు అవసరం. హెచ్‌సిఏ ఓటర్ల జాబితాలో 40 ఇన్‌స్టిట్యూషన్స్, 9జిల్లాల అసోసియేషన్లు, 15మంది అంతర్జాతీయ క్రికెటర్లు ఉన్నారు. కాగా ప్రభుత్వ సూచనల మేరకు హెచ్‌సిఏ ఎన్నికల్లో ఓటు హాక్కును వినియోగించుకునే అనవాయితీ వస్తుంది. ఈసారి ఇనిస్టిట్యూషన్ల జగన్మోహన్‌రావుకే మద్దతుగా ఉండే అవకాశాలు ఉన్నాయి. దీంతో అధ్యక్ష రేసులో జగన్మోహన్‌రావు అందరికంటే ముందంజలో ఉన్నారు.

## టిసిఎస్ ఉద్యోగులకు డ్రెస్ కోడ్!


**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** ఉద్యోగులు ఇంటి నుంచి పని చేసే విధానానికి ప్రముఖ టెక్ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీస్ (టిసిఎస్) స్వస్తి పలికింది. ఈ మేరకు ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా సమాచార మిచ్చింది. దీంతో సెప్టెంబర్ 1 నుంచి సిబ్బంది కార్యాలయాల నుంచి పనిచేయనున్నారు. ఈ తరుణంలో సిబ్బంది ధరించే దుస్తుల విషయంలో మరిన్ని ఆదేశాలు జారీచేసింది. వర్క్ ఫ్రం హోం ముగింపు పలికిన టిసిఎస్, తాజాగా ఉద్యోగులకు మరోసారి మెయిల్స్ పంపింది. ఆఫీస్‌కి వచ్చే ఉద్యోగులు ఎట్టి పరిస్థితుల్లో సంస్థ సంప్రదాయాన్ని మరువకూడదని గుర్తుచేసింది. ముఖ్యంగా వేషధారణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ (సిహెచ్‌ఆర్ఒ) మిలింద్ లక్కడ్ ఉద్యోగులకు పంపిన మెయిల్స్‌లో పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా టిసిఎస్ వాటాదారులు సంస్థ సంప్ర దాయాలను గౌరవించేలా ఈ నిర్ణయం తీసుకుంటాం. డ్రెస్ కోడ్ పాలసీలో భాగంగా సిబ్బంది విధులు నిర్వహించే సమయంలో సరైన వస్త్రధారణ ఉండేలా మార్గదర్శకత్వం చేస్తున్నట్లు లక్కడ్ తెలిపారు. ఈ సందర్భంగా నా సహచరులు దాదాపు రెండేళ్ల పాటు ఇంటి వద్ద నుంచే పని చేశారు. ఇప్పుడు కార్యాలయాల నుంచి పనిచేయడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. అదే సమయంలో క్లయింట్ల ఉద్యోగులు డ్రెస్ కోడ్ గురించి స్పష్టత ఇచ్చేలా లక్కడ్ ఉద్యోగులు మెయిల్స్ చేశా రంటూ పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఉద్యోగుల కోడ్ విషయానికి వస్తే పురుషులు తప్పనిసరిగా ఫుల్-స్లీవ్డ్ షర్టులతో టక్ చేసు కోవాలి. మహిళా ఉద్యోగులు సోమవారం నుంచి గురువారం వరకు సెమినార్‌లు, క్లయింట్ మీటింగ్‌లలో బిజినెస్‌ఫార్మల్స్ తప్పనిసరి. శుక్రవారం హాఫ్ స్లీవ్ షర్టులు, టర్టిల్‌నెక్, ఖాళీ చొక్కాలు, చినోలు, కుర్తీ, సల్వార్‌లను మాత్రమే అనుమతిస్తు న్నట్లు నివేదికలు హైలెట్‌చేశాయి. ఉద్యోగుల డ్రెస్ కోడ్ నిబంధనలపై టిసిఎస్ యాజమాన్యం అధికారిక ప్రకటన ఇవ్వాల్సి ఉంటుంది.





## నాలుగు బ్యాంకులకు ఆర్‌బిఐ ఫైన్

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గత కొన్ని రోజులుగా నియమాలను అతిక్రమిస్తున్న బ్యాంకుల లైసెన్స్ రద్దు చేయడం, భారీ జరిమానా విధించడం వంటివి చేస్తోంది. ఈ నేపథ్యంలో భాగంగా తాజాగా మరో నాలుగు బ్యాంకులకు జరిమానా విధించింది. ఆర్‌బిఐ ఫైన్ వేసిన బ్యాంకుల జాబితాలో గుజరాత్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, నాగరిక్ సహకారి బ్యాంకు లిమిటెడ్, మరకపురా ఇండస్ట్రియల్ ఎస్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ అండ్ ది సెవలియా అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ ఉన్నాయి. గుజరాత్‌లోని అహ్మదాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న 'గుజరాత్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ బ్యాంకు' డిపాజిట్ ప్లేస్‌మెంట్స్‌కు సంబంధించి మాత్రమే కాకుండా, క్యాష్ రిజర్వ్ రేషియో మెయింటెనెన్స్‌కు సంబంధించి రూల్స్ పాటించనందుకు ఆర్‌బిఐ రూ.4.50 లక్షలు ఫైన్ వేసింది. గుజరాత్‌లోని బాబ్రా కేంద్రంగా పని చేస్తున్న నాగరిక్ సహకారి బ్యాంకుకు కూడా రూ.2 లక్షలు జరిమానా విధించింది. బ్యాంకింగ్ రెగ్యులేటరీ యాక్ట్-1949 లోని కొన్ని ఆర్‌బిఐ మార్గదర్శకాలను ఉల్లంఘించిన కారణంగా ఈ ఫైన్ వేసినట్లు తెలుస్తోంది. ఆర్‌బిఐ మార్గదర్శకాలను ఉల్లంఘించడం, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్‌కు పంపాల్సిన నగదును పంపకపోవడం వల్ల మరకపురా ఇండస్ట్రియల్ ఎస్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకుకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ది సెవాలియా అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకులకు ఆర్‌బిఐ రూ.50వేలు జరిమానా విధించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలను పాటించకపోవడమే ఫైన్ వేయడానికి ప్రధాన కారణమని ఆర్‌బిఐ స్పష్టం చేసింది.



## జిసిసి కంపెనీలపై టెక్కీల ఫోకస్..

**ముంబై, అక్టోబరు 17:** ప్రస్తుతం దేశీయ టాప్ టెక్ కంపెనీలైన టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ అతిపెద్ద ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు కష్టకాలంలో ఉద్యోగుల తీరు కూడా పెద్ద తలనొప్పిగా మారిందని దేశీయ ఐటి సేవల సంస్థలు వాపోతున్నాయి. ఇండియన్ టెక్ కంపెనీలు ప్రస్తుత గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ (జిసిసి) వల్ల కొత్త సమస్యలు ఎదుర్కొంటున్నాయి. బహుళజాతి కంపెనీల భారతీయ డెలివరీ కేంద్రాల ఉనికి పెరుగుతోంది. అంతర్జాతీయంగా ఆర్థిక వ్యవస్థ అంతంత మాత్రంగా ఉన్న సమయంలో భారతీయ ఐటి సేవల కంపెనీలు ఇటీవల జీతాల పెంపును ఆలస్యం చేయడం, వేరియబుల్ వేతనాలను తగ్గించడం, ప్రమోషన్లను నిలిపివేయడం వంటి చర్యలు తీసుకుంటున్నాయి. దీంతో టెక్కీలు వేరే ఉద్యోగాలు వెతుక్కుంటూ జిసిసి కంపెనీలకు చెక్కేస్తున్నారు. భారత్ టెక్ కంపెనీలు వ్యాపార పరిస్థితుల కారణంగా కొతనత నియామకాలను నిలిపివేసిన తరుణంలో ఉన్న టెక్కీలు హ్యాండ్ ఇచ్చేస్తున్నారు. ప్రస్తుతం భారత దేశంలోని జిసిసి కంపెనీల్లో 16.8 లక్షల మంది పని చేస్తున్నారు. ఈ సంఖ్య 2026 నాటికి రెట్టింపు అవుతుందని అంచనాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో కొత్త జిసిసి శాఖలు ప్రారంభంతో పాటు ఉన్న వాటి విస్తరణ కూడా కొనసాగుతోంది. ఈ అవకాశాన్ని దేశీయ టెక్కీలు సరైన సమయంలో అందిపుచ్చుకునేందుకు ప్రస్తుతం పనిచేస్తున్న సంస్థలకు స్వస్తి చెబుతున్నారు. ఈ క్రమంలో టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ లలో 4-10 యేళ్ల అనుభవం ఉన్న ఐటి ఉద్యోగులు 30-40శాతం జీతాల పెంపుతో జిసిసి కంపెనీలకు మారుతున్నారు. దీంతో ఉద్యోగుల అట్రిషన్ రేటు పెరుగుతూ కొత్త ఉద్యోగుల నియామకానికి కంపెనీలు ఎక్కువ మొత్తాన్ని ఖర్చు చేయాల్సి వస్తోంది. హెచ్‌సిఎల్, ఇన్ఫోసిస్ డిసెంబర్ త్రైమాసికంలో తమ ఉద్యోగులకు జీతాల పెంపును అందిస్తామని చెప్పాయి. సెప్టెంబర్‌లో ఐటి సేవల కంపెనీల మొత్తం ఆదాయంలో జీతాల ఖర్చుల వాటా 56.6 శాతంగా ఉంది.



## ఎంఐయుఐకి షావోమి గుడ్‌బై

**చైనా, అక్టోబరు 17:** చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ షావోమీ ఫోన్లు వాడే వారందరికీ ఎంఐయుఐ సుపరిచితమే. ఎంఐ, రెడ్‌మీ, సిరీస్ ఫోన్లతో పాటు పోకో ఫోన్లలోనూ ఈ యూజర్ ఇంటర్‌ఫేస్ ఉంటుంది. యేళ్లుగా ఎంఐ ఫోన్లు వాడే వారు వేరే ఫోన్లకు షిఫ్ట్ అవ్వలేకపోవడానికీ ఓ విధంగా ఈ యూఐనే కారణమని అంటుంటారు. అలా దీనికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఇప్పుడు ఎంఐయుఐకి షావోమి గుడ్‌బై చెప్తోంది. దాని స్థానంలో కొత్తగా హైపర్ ఓఎస్‌ను తీసుకొస్తోంది. షావోమి ఫోన్లలో ఇకపై హైపర్ ఓఎస్ తీసుకొస్తున్నట్లు కంపెనీ వ్యవస్థాపకుడు, సిఇఒ లీజున్ పేర్కొన్నారు. యేళ్ల శ్రమకు ఫలితమని ఈ హైపర్ ఓఎస్ అని చెప్పారు. త్వరలో తీసుకురాబోయే షావోమి 14 సిరీస్ స్మార్ట్‌ఫోన్లలో హైపర్ ఓఎస్‌ను అందించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతానికి చైనాకు మాత్రమే పరిమితమైనప్పటికీ, భవిష్యత్‌లో చైనా వెలుపల కూడా ఈ ఓఎస్‌ను పరిచయం చేయనున్నారు. దశలవారీగా షావోమీ ఫోన్లలో వీటిని తీసుకు రానున్నారని తెలుస్తోంది. ఎంఐయుఐ స్థానే కొత్త ఓఎస్‌ను షావోమి డెవలప్ చేస్తోందంటూ లీకులు వచ్చాయి. ఇప్పుడు పేరు ప్రకటించారు. షావోమి ఫోన్లలో ఎంఐయుఐను ఏళ్లుగా మెరుగుపరుస్తూ వస్తోంది. తొలి తరం యుఐతో పోలిస్తే ఇప్పటికీ ఎంతో తేడా కనిపిస్తుంది. అయితే కొన్నాళ్లుగా వస్తున్న అప్‌డేట్స్‌లో చెప్పుకోదగ్గ మార్పులు కనిపించడం లేదు. మరోవైపు ఒప్పో కలర్ ఓఎస్, వివో ఫన్‌టచ్ ఓఎస్ షావోమికి పోటీనిస్తున్నాయి. శాంసంగ్ కూడా తన వన్ యుఐతో యూజర్లను ఆకట్టుకుంటోంది. దీంతో యుఐపరంగా భారీమార్పులకు శ్రీకారం చుట్టేందుకు హైపర్ ఓఎస్‌తో షావోమి సిద్ధమైంది.

## వాణిజ్యం

## తగ్గుముఖం పట్టిన పసిడి ధరలు

**ముంబై, అక్టోబరు 17:** గాజా సరిహద్దుల్లో కాల్పుల విరమణకు బాటలు పడిన వేళ ఆందోళనలు తగ్గడంతో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. దీంతో 10 రోజుల వరుస ర్యాలీకి బ్రేక్ పడింది. 22 క్యారెట్ల పసిడి ధరలు 10 గ్రాములకు రూ.150 మేర తగ్గాయి. దీంతో చెన్నైలో రూ.55,150, ముంబైలో రూ.54,950, ఢిల్లీలో రూ.55,100, కోల్‌కతాలో రూ.54,950, బెంగళూరులో రూ.5,950, కేరళలో రూ.54,950, వడోదరలో రూ.55 వేలు, జైపూర్‌లో రూ.55,100, కోయంబత్తూరులో రూ.55,150, సూరత్‌లో రూ.55 వేలు, మంగళూరులో రూ.54,950, నోయిడాలో రూ.55,100, నాసిక్‌లో రూ.54,980 వద్ద కొనసాగుతున్నాయి. ఇక 24 క్యారెట్ల బంగారం ధరలు 10గ్రాములకు రూ.160తగ్గాయి. ఈ క్రమంలో చెన్నైలో రూ.60,160, ముంబైలో రూ.59,950, ఢిల్లీలో రూ.60,100, కోల్‌కతాలో రూ.59,950, బెంగళూరులో రూ.59,950, కేరళలో రూ.59,950, వడోదరలో రూ.60వేలు, జైపూర్‌లో రూ.60,100, కోయంబతూరులో రూ.60,160, సూరత్‌లో రూ.60వేలు, మంగళూరులో రూ.59,950, నోయిడాలో రూ.60,100, నాసిక్‌లో రూ.59,980గా ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్లు రూ.54,950గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,950గా ఉన్నాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల పసిడి ధర రూ.54,950గా ఉండగా, 24 క్యారెట్ల పసిడిధర రూ.59,950గా ఉన్నాయి. ఇక వెండి ధర రూ.500 తగ్గి కేజీకి రూ.77 వేలుగా కొనసాగుతున్నాయి.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. దీంతో మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్‌పడింది. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూలసంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మరింత విస్తరించే అవకాశాలు లేవనే సంకేతాలు కూడా సూచీలకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 261.61 పాయింట్లు పెరిగి 66,428.09 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 79.75 పాయింట్లు పెరిగి 19,811.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.26 వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టెక్ మహీంద్రా, ఐటిసి, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీఎయిర్ టెల్, నెస్లే ఇండియా, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటామోటార్స్, ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టిసిఎస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో మెరుగైన ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేరు ఇంట్రాడేలో రెండు శాతానికి పైగా లాభపడింది. చివరికి 0.84 శాతం పెరిగి రూ.1,542 వద్ద నిలిచింది. సెప్టెంబరు త్రైమాసిక ఫలితాలను టాటా మెటాలిక్స్ మంగళవారం ప్రకటించింది. నికర లాభం మూడొంతులు పెరిగి రూ.44.16 కోట్లకు చేరింది. కంపెనీ షేరు 0.75శాతం పెరిగి రూ.958.10 వద్ద నిలిచింది. పెన్నాంట్ టెక్నాలజీస్‌లో బజాజ్ ఫైనాన్స్ 26శాతం వాటాలను కొనుగోలు చేయనుంది. కంపెనీ షేరు 0.77శాతం పెరిగి రూ.8,097.50 వద్ద నిలిచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.